శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యమ్

మఙ్గళాచరణమ్

శ్రియః కాన్తాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ ।
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

శ్రీవేంకటాచలాధీశం శ్రియాఽధ్యాసితవక్షసమ్।
శ్రితచేతనమందారం శ్రీనివాసమహం భజే ॥

## శ్రీ వరాహ పురాణ పూర్వభాగే

## త్రయస్త్రింశోఽధ్యాయః

### శ్వేతవరాహకల్పవృత్తాన్త కథనమ్

**వరాహస్తుతిః :-**

శ్రీమతే భూవరాహాయ నమః కృత్స్నా వసున్ధరా ।
ఉద్ధృతా యేన పాతాళాత్ వాసార్థం సర్వదేహినామ్ ॥ 1

నమో యజ్ఞవరాహాయ కృష్ణాయ శతబాహవే ।
నమస్తే వేదవేదాన్త వపుషే విశ్వరూపిణే ॥ 2

**మునయః :-**

భగవన్! సూత! ధర్మజ్ఞ! వేదవ్యాసకృపానిధే ।
విష్ణుస్థానేషు సర్వేషు స్వయంవ్యక్తస్థలేషు చ ॥ 3

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యము

మంగళాచరణము

లక్ష్మీదేవికి భర్తయును సమస్త శుభములకు నిధివంటి వాడును పేదల పాలిటి పెన్నిధియై శ్రీవేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక!

శ్రీ వేంకటాచలాధిపతియును, లక్ష్మీదేవిచే నధిష్ఠింపబడిన వక్షస్థలము కలవాడును, తననాశ్రయించిన చేతనుల కోర్కెలను దీర్చుటలో కల్ప వృక్షమును బోలినవాడునునగు శ్రీనివాసుని నేను సేవించుకొనుచున్నాను.

## శ్రీ వరాహ పురాణ పూర్వభాగమున

## ముప్పది మూడవ అధ్యాయము

### శ్వేతవరాహ కల్పవృత్తాంత కథనము

**వరాహస్తుతి:-**

సర్వప్రాణి నివాసమునకై పాతాళలోకమునుండి భూమినంతను ఉద్ధరించిన (భూవరాహ మూర్తియగు) భూలోకమున వరాహ రూపమును ధరించిన శ్రీమన్నారాయణునకు నమస్కారము. 1

నూరు భుజముల ధరించినట్టియు, వేదములను వేదాంతములనే తనకు విధేయము, ధార్యము, నియామ్యమునగు శరీరముగా కలిగినట్టియు ప్రపంచమునంతను వ్యాపించిన యజ్ఞవరాహమూర్తి యగు శ్రీకృష్ణునకు, మహదానంద స్వరూపునకు నమస్కారము. 2

**మునులు:-**

పూజ్యుడవగు నోసూతా! ధర్మముల చక్కగా నెఱింగినవాడా! వేద వ్యాసునికృపకు నిధియైనవాడా! విష్ణు స్థలములయందన్నిటి యందును, విష్ణువు స్వయముగా నవతరించిన స్థలములయందును. 3

యత్ర విష్ణోరతిప్రీతిర్యత్ర సిధ్యన్తి సిద్ధయః ।
అత్యద్భుతం చ చారిత్రం యత్ర విష్ణోః ప్రవర్తతే ॥ 4

మనుష్యాణాం చ వసతాం యత్ర దృశ్యో భవేద్ధరిః ।
శ్రవణానన్దజనకో వృత్తాన్తో యస్య వా భవేత్ ॥ 5

తాదృశం వైష్ణవం క్షేత్రమద్భుతం ప్రియదర్శనమ్ ।
అస్మాకం బ్రూహి యచ్ఛ్రుత్వా శ్రోతవ్యాంశో న విద్యతే ॥ 6

ఇతి పృష్టస్తదా సూతస్తపోధ్యానసమాధిమాన్ ।
ధ్యాత్వా ముహూర్తమాత్రం తు ప్రోవాచ మునిసత్తమాన్ ॥ 7

అహో! పృష్టమపూర్వం చ కౌతుకం భవతామహో !
మమాపి వాఞ్ఛా మహతీ వక్తుం తత్తు వదామి వః ॥ 8

శృణుధ్వం మునయో యూయం సావధానతయా త్విమమ్।
క్రీడారసేషు సక్తస్య హరేః క్రీడాసమన్వితమ్ ॥ 9

వివిధైస్తస్య చారిత్రైరుపేతం సర్వసిద్ధిదమ్ ।
సర్వైశ్వర్యకరం నృణాం సర్వాశ్చర్యప్రదం శుభమ్ ॥ 10

పుణ్యం పవిత్రమాయుష్యం సర్వమఙ్గళకారకమ్ ।
వారాహకల్పవృత్తాన్తం శేషాచలసమాశ్రయమ్ ॥ 11

కథా ప్రారమ్భః

పురా హి సాగరైస్సర్వైరేకీభూతే మహీజలే ।
కల్పాదౌ భగవాన్ విష్ణుః వటపత్రసమాశ్రయః ॥ 12





శ్రీమన్నారాయణునకే స్థలమనిననత్యంత ప్రీతికలదో, కోరిన కోరిక లేస్థలమున సిద్ధించునో విష్ణుచరితమెచ్చట అత్య ద్భుతముగా ప్రవర్తించుచున్నదో, 4

నిత్యనివాసముచే మనుష్యులకెచ్చట శ్రీమన్నారాయణుడు సాక్షాత్కరించునో, ఏ ప్రదేశమున శ్రీమహావిష్ణుచరితము వీనుల విందొనరించునో, 5

దేనిని గురించి వినినచో నికవినవలసిన విశేషమెద్దియు మిగిలియుండదో అట్టి యద్భుతమును చూపులకింపగునట్టి విష్ణుస్థలమునుగుఱించి మాకెఱింగింపుమని మునులు సూతుని ప్రార్థించిరి. 6

ఇట్లడుగబడి సూతుడు తపోధ్యానమగ్నుడై క్షణకాలము మాత్రము ధ్యానించి మునిపుంగవులతో 7

ఆహా! ఏమియాశ్చర్యము! మిక్కిలి యపూర్వ విషయమును ప్రశ్నించితిరి. మీకీ విషయమున కుతూహలమును కలదు. నాకును చెప్పవలెనని మిక్కిలి కోరికగానున్నది. 8

మీరు సావధానముగా దీనిని వినుడు. క్రీడారసముల యందాసక్తి గల శ్రీమన్నారాయణుని క్రీడలతో కూడినట్టియు, 9

శ్రీమన్నారాయణుని చరిత్రములనేకములతోకూడి యున్నట్టియు, సకలాభీష్ట ప్రదమును, సకలైశ్వర్యములనొసంగు నట్టియు, మనుష్యుల కాశ్చర్యమును కలిగించునట్టియు శుభావహమును, 10

పుణ్యమునిచ్చునదియు, పవిత్రమైనదియు, ఆయుష్కరమును, సర్వమంగళ దాయకమును శేషాచలమున (తిరుపతి కొండపై) జరిగినట్టి వరాహకల్ప వృత్తాంత మును మీకు తెలిపెదను. 11

**కథ ఆరంభము**

పూర్వము కల్పాంతమందు సాగరములన్నిటిచే భూమియంతయు జలమయము కాగా భగవంతుడగు శ్రీ మహావిష్ణువు జలమునందు మఱ్ఱియాకుపై పవళించియుండి జలసంపూరితమగు మహర్లోకముననుండి వేయి యుగముల 12

మహర్లోకం సమాశ్రిత్య స్థితం చ జలసమ్ప్లవమ్ ।
విచిన్త్య యుగసాహస్రం జలావస్థానమద్భుతమ్ ॥
యథాపూర్వం జగత్స్రష్టుముద్యుక్తః సర్వశక్తిమాన్ ॥ 13

సర్వస్య ధాతా ప్రవరో మహాత్మా
సర్వాత్మగస్సర్వజగత్స్వరూపః ।
సర్వేశ్వరస్సర్వవిధానయత్నం
చకార బుద్ధ్యా తరుణామ్బుజాక్షః॥ 14

ఇతీరితాస్తే మునయస్తదానీం
సవిస్మయోత్ఫుల్లహృదమ్బుజాశ్చ ।
సూతం మహాన్తం మునిసఙ్ఘసేవ్యం
తమబ్రువన్ వేదవిదాం వరిష్ఠమ్॥ 15

అతీతానాగతజ్ఞానప్రకాశితహృదమ్బుజ ।
ఉద్యోగానన్తరం విష్ణుః కృతవాన్ కిం రమాపతిః ॥ 16

### మునిగణకృత హిరణ్యాక్షవధ వృత్తాన్తబీజ ప్రశ్నః

కీదృశః ప్రళయః కల్పః సర్గో వా కీదృశః పునః ।
ఏతావద్వా జలం కస్మాదాగతం వద సువ్రత ॥ 17

కుత్ర వా ధరణీ యాతా గిరయో వా మహోన్నతాః?
తత్సర్వం శంస భగవన్! శ్రోతుం కౌతూహలం హి నః!
ఇతి పృష్టః పునః ప్రాహ సూతస్తాన్ మునిపుఙ్గవాన్ ॥ 18

మునయః! శ్రూయతాం పూర్వం సఙ్గ్రహేణ జలాగమః ।
చతుర్యుగసహస్రాణి ప్రమాణం దివసస్య చ ॥ 19

నిశాయా స్తావదేవాస్య నిర్దిష్టస్సమయో విధేః ।
దినావసానసమయే బ్రహ్మణో భగవాన్ రవిః ॥ 20





వరకును జలమట్లద్భుతముగా నిలిచియుండుట నాలోచించి సర్వశక్తి మంతుడును, సకల జగత్పరిత్రాతయు, ఉత్తమ పురుషుడును, మహాత్ముడును, సకల ప్రాణుల యందంతరాత్మగనుండువాడును, సకలప్రపంచమును తనకు శరీరముగాకలిగి యుండువాడును, సకలప్రాణి నియంతయు, సకలసృష్టికర్తయు, సద్యోవికసిత పుండరీకదళ నేత్రుడునునగు శ్రీమహావిష్ణువు పూర్వమువలెనే జగత్తునంతను సృష్టింపవలెనని సంకల్పించెను. 14

అని యిట్లు సూతుడు తెలుపగా నాశ్చర్యముచే వికసించిన హృత్పుండరీకములు కలవారై మునులప్పుడు పరమ పూజ్యుడును, ముని సంఘములచే సేవింపబడువాడును, వేదవేత్తలలో నగ్రగణ్యుడునగు సూతునితో 15

భూతభవిష్యత్తుల నెఱుంగు జ్ఞానముచే ప్రకాశించుచున్న హృదయ పుండరీకముగల సూతా! శ్రియఃపతియగు శ్రీమహా విష్ణువాప్రయత్నానంత రము (సంకల్పానంత రము)ఏమిచేసెను? 16

### హిరణ్యాక్షుని సంహరించిన కథాసందర్భమును మును లడుగుట

ప్రళయమనగానెట్టిది? కల్పమననేమి? సృష్టి యెట్టిది? ఇంతగా జలమెచ్చట నుండి వచ్చినది? 17

పూజ్యుడా! భూమి యెచ్చటకేగినది? మిక్కిలి ఎత్తగు పర్వతము లెచ్చటకేగినవి? దానినంతయు విశదీకరింపుము. మాకు విన కుతూహలముగానున్నదని యడుగగా మరల సూతుడా మహర్షివర్యులతో 18

మునులారా! జలమెట్లువచ్చెనో సంగ్రహముగా వినుడు. బ్రహ్మకు నాలుగువేల యుగములొక పగలు. 19

అట్లే నాలుగువేల యుగములొకరాత్రియని నిర్దేశింపబడినది. బ్రహ్మయొక్క పగలు గడచి సాయంసమయముకాగా పూజ్యుడగు సూర్యభగవానుడు 20

సహస్రరశ్మిస్తపతి త్రిమూర్త్యాత్మా త్రిలోచనః ।
వమత్యగ్నిం మహాఘోరం ఘర్మదీధితిరంశుభిః ॥ 21

కతిచిద్వత్సరానేవం వృష్టిర్నైవ భవేత్తదా ।
భూలోకవాసిన స్సర్వే మునయశ్చ తపోధనాః ॥ 22

వసేయుర్జనలోకే హి యావద్బ్రహ్మనిశా తదా ।
వనాని పర్వతాశ్చాపి దగ్ధాః కాలాగ్నినా తదా ॥ 23

భస్మీభూతా భవన్త్యేవ వాయుస్సర్వాత్మకో మహాన్ ।
హాయనాన్ కతిచిద్వాతి పశ్చాన్మేఘా మహాబలాః ॥ 24

స్థూణాకారాస్సృజన్త్యేవ తోయధారా స్సమన్తతః !
సన్తతం వత్సరానేవం కతిచిత్తు నిశాముఖే ॥ 25

ద్రవీభూతా మహాభూమిః పాతాళతలగామినీ ।
సాగరా స్సప్త చాన్యోన్యం భవేయుస్సంయుతాస్తదా ॥ 26

మహర్లోకం సమాక్రమ్య తిష్ఠన్త్యేకోదకాస్తదా ।
తథైవ యుగసాహస్రం బ్రహ్మణ శ్శర్వరీ భవేత్ ॥ 27

నిశావసానే గోవిన్దస్సృష్టిస్థిత్యన్తకారకః ।
చతుర్ముఖశివాశక్యం భూమేరుద్ధరణం హరిః ॥ 28

కర్తుకామస్తదా విష్ణుః వటపత్రతలే స్థితః ।
శ్వేతం వరాహదేహం చ సర్వయజ్ఞమయం శివమ్ ॥ 29

అతిభీమం మహారౌద్రమాసాద్య తరసా తదా ।
ప్రవిశ్య జలమధ్యం తు క్షోభయామాస వై తదా ॥ 30

సంవర్తమేఘనిర్ఘాతబృంహితం చ వహన్ ముహుః ।
ప్రవివేశ మహాపోత్రీ పాతాళం జలపూరితమ్ ॥ 31





వేయి కిరణములు కలిగి త్రిమూర్తుల రూపమును ధరించి త్రిలోచనుడై ప్రచండ కిరణములతో మహాఘోరముగా నగ్నిని వర్షించును. 21

ఇట్లు కొన్ని సంవత్సరములు జరుగగా వర్షములు కురియ కుండును. అపుడు భూలోకమున నివసించు తపోధనులగు మునులందరును 22

బ్రహ్మకు రాత్రి గడుచునంతవరకు జనలోకముననే నివసిం తురు. అట్టి సమయమున కాలాగ్నిచే వనములు, పర్వతము లును దహించబడి భస్మములగును. 23

అనంతరము సర్వవ్యాపియగు వాయువు కొన్నిసంవత్సరములు వీచును. అనంతరము మహాబలశాలులగు మేఘములు 24

స్తంభములవంటి నీటిధారలనంతటను కొన్ని సంవత్సరముల వరకు తెగక వర్షించును. రాత్రి ప్రారంభ సమయమున 25

విశాలమగు భూమియంతయు కరిగిపోయి పాతాళమున ప్రవే శించును. ఆ సమయమున నేడు సముద్రములును కలసి పోవును. 26

మహర్లోకమంతయు జలమయమై నాలుగువేల యుగములు బ్రహ్మకు రాత్రిగా నుండును. 27

రాత్రి తెల్లవారగనే వటపత్రమున పవళించియున్నట్టియు, సృష్టి స్థితి లయ కారకుడగు శ్రీమన్నారాయణుడు బ్రహ్మరుద్రాదుల కశక్యమగు భూమాత నుద్ధరింప 28

గోరి సర్వయజ్ఞ స్వరూపమును, మంగళకరమును, 29

మహాభయంకరమును, మహారౌద్రమునగు శ్వేతవరాహ రూప మును వెంటనే ధరించి జలమధ్యమున ప్రవేశించి యానీటి నప్పుడు క్షోభింపచేయసాగెను. 30

మరియు పుష్కలావర్తక మేఘములనుండి వచ్చు పిడుగుల వంటి గర్జనముల నొనరించుచు జలమయమగు పాతాళమున నామహావరాహము ప్రవేశించెను. 31

అన్వేషయామాస తదా రసాతలమశేషతః ।
తత్ర యుద్ధం మహాఘోరం హిరణ్యాక్షసమాశ్రయమ్ ॥ 32

అభూదభూతపూర్వం చ తుములం రోమహర్షణమ్ ।
చిరకాలం చ బాహుభ్యాం మల్లయుద్ధమవర్తత ॥ 33

తతః క్రుద్ధో మహాపోత్రీ దంష్ట్రాగ్రేణ మహాసురమ్ ।
ద్విధా తం పాటయామాస మేరుతుల్యమహోన్నతిమ్ ॥ 34

తద్రక్తసంప్లవేనైవ తజ్జలం రక్తమాబభౌ ।
తద్దృష్ట్వా మునయ స్సర్వే జనలోకనివాసినః ॥ 35

మహజ్జలమిదం రక్తమద్భుతం కిమిదం భవేత్ ?
ఇత్యాశ్చర్యవిలోలాక్షా స్సమాధిధ్యానయోగతః ॥ 36

జ్ఞాత్వా శ్వేతవరాహస్య ప్రభావం మునయోఽస్తువన్ ।
తతశ్శ్వేతవరాహశ్చ పాతాళతలగామినీమ్ ॥ 37

దంష్ట్రాగ్రేణైవ తాం భూమిం సర్వసత్త్వసమాశ్రయామ్ ।
ఉద్ధృత్య తరసా పోత్రీ విక్షోభ్య చ మహజ్జలమ్ ॥ 38

నిధాయ పాదం శేషస్య భోగోపరి మహాప్రభుః ।
జనలోకం సమాశ్రిత్య తస్థౌ పర్వతసన్నిభః ॥ 39

### హిరణ్యాక్ష వధ ప్రసన్న బ్రహ్మాది వరాహస్తుతిః

బ్రహ్మాదయో దేవగణాస్సిద్ధాశ్చ పరమర్షయః
అస్తువన్ వేదమన్త్రైశ్చ స్తోత్రైశ్చ వివిధైః పరైః ॥ 40

వవర్షుః పుష్పవర్షాణి ననృతుశ్చాప్సరోగణాః ।
దేవదున్దుభయో నేదుర్వీణామురజమర్దళాః ॥ 41





అచ్చట పాతాళలోకమునందంతటను వెదుకసాగెను. అచ్చట హిరణ్యాక్షునితో మహాఘోరమును, 32

మున్నెన్నడును కని, విని యెఱుంగనట్టియు, సంకులమును, గగుర్పాటును కలిగించు బాహువులతో మల్లయుద్ధమెంతో కాలము జరిగెను. 33

అనంతర మా మహావరాహము కోపించి మేరు పర్వతమువలె మహోన్నత రూపుడగు నారాక్షసుని రెండుగా చీల్చివేసెను. 34

ఆ రాక్షసుని రక్తము కలియుటచే నా జలమంతయు రక్తమయ మాయెను. దానిని చూచి జనలోకమున నివసించు ముని లందరును 35

ఈ జలమంతయు నిట్లు రక్తమయమగుటకు కారణమేమి? యని యాశ్చర్య చకితలోచనులై సమాధియందుండి ధ్యానించి, దానివలన 36

శ్వేతవరాహ ప్రభావమును తెలిసికొని దానిని స్తుతించిరి. అంతట నా శ్వేతవరాహము

సకల ప్రాణులకు నివాసస్థానమై పాతాళతలమున ప్రవేశించిన ఆ భూమిని దంష్ట్రాగ్రముచే వెంటనే లేవనెత్తి, మహాజలమును, క్షోభింపచేసి, 38

శేషునిపై పాదమునుంచి, పర్వతాకారముతో జనలోకము నాశ్రయించి నిలచెను.

### హిరణ్యాక్షునివధచే ప్రసన్నులైన బ్రహ్మాదులు వరాహమూర్తిని స్తుతించుట

బ్రహ్మాదులు, దేవగణములు, సిద్ధులు, పరమర్షులు వివిధములగు నుత్కృష్ట వేదమంత్రములతోను, స్తోత్రములతోను స్తుతించిరి. 40

పుష్పవర్షములను కురిపించిరి. అప్సరోగణములాడిరి. దేవదుందుభులును. వీణలును, మురజములును, (సన్నవై పొడవుగానుండు మద్దెలవంటివి) మద్దెలలు మ్రోగినవి. 41

జయ దేవ మహాపోత్రిన్ ! జయ భూమిధరాచ్యుత!
హిరణ్యాక్షమహారక్షోవిదారణవిచక్షణ! ॥ 42

త్వమనాదిరనన్తశ్చ త్వత్తః పరతరో న హి ।
త్వమేవ సృష్టికాలేఽపి విధిర్భూత్వా చతుర్ముఖః ॥ 43

సృజస్యేతజ్జగత్సర్వం పాసి విష్ణుస్సమన్తతః ।
కాలాగ్నిరుద్రరూపీ చ కల్పాన్తే సర్వజన్తుషు ॥ 44

అన్తర్యామీ భవాన్ దేవ! సర్వకర్తా త్వమేవ హి ।
నిష్కృష్టం బ్రహ్మణో రూపం న జానన్తి సురాస్తవ ॥ 45

ప్రసీద భగవన్! విష్ణో! భూమిం స్థాపయ పూర్వవత్ ।
సర్వప్రాణినివాసార్థమస్తువన్ విబుధవ్రజాః ॥ 46

ఇతి శ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
శ్వేతవరాహకల్పకథనం నామ త్రయస్త్రింశోఽధ్యాయః.





దేవతాసమూహములన్నియు "మహావరాహరూపధర!" ప్రభూ! సర్వోత్కృష్టుడవై వెలుంగుదువుగాక! భూమాతృద్ధారకా! ఆశ్రిత సంరక్షకా! హిరణ్యాక్షుడను రక్కసుని ద్రుంచుటలో సమర్థుడా! సర్వోత్కృష్టుడవై వెలుగొందుదువుగాక! 42

ప్రభూ! ఆదిమధ్యాంత రహితా! నీకంటె పరాత్పరులెవ్వరును లేరు. నీవే సృష్టి కాలమున చతుర్ముఖరూపధారివై 43

ఈ జగత్తునంతను సృజించుచున్నావు. విష్ణురూపధారివై జగత్తునంతను పాలించుచున్నావు. ప్రళయకాలమున అగ్ని స్వరూపుడగు రుద్రరూపధారివై జగమునుసంహరించు చున్నావు. 44

సర్వప్రాణులయందంతరాత్మవై వెలుగొందు దేవుడవు నీవేకదా! సకల జగత్కర్తయునీవే. దేవతలైనను నీసర్వోత్కృష్ట నిజరూపము నెఱుంగజాలరు. 45

శ్రీమన్నారాయణా! సకల కల్యాణగుణైకనిధీ! అనుగ్రహింపుము. సకల ప్రాణినివాసమునకై భూమిని పూర్వము వలెనే స్థాపించు"మని స్తుతించిరి. 46

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
శ్వేతవరాహకల్ప కథనమను ముప్పదిమూడవ అధ్యాయము.

# అథ చతుస్త్రింశోఽధ్యాయః

## శ్రీవైకుణ్ఠాత్ భగవత్క్రీడాచలానయనమ్

తతశ్శ్వేతవరాహశ్చ స్థాపయిత్వా ధరాం తదా ।
విభజ్య సాగరాన్ సప్తలోకాన్ సప్త చ పూర్వవత్ ॥ 1

చతుర్ముఖం సమాహూయ 'సృజ పూర్వం యథా జగత్'।
ఇత్యువాచ మహాక్రోడ స్సర్వయజ్ఞమయో హరిః ॥ 2

సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్
ధరావరాహదేవోఽపి లోకానుగ్రహకామ్యయా ॥ 3

భూమౌ స్థాతుం స్థలం దివ్యం బుద్ధ్వా నిశ్చిత్య మాధవః।
గరుడం ప్రేషయామాస గిరిమానేతుమద్భుతమ్ ॥ 4

'వైనతేయ! మహాసత్త్వ! గచ్ఛ త్వ మతివేగతః ।
గత్వా తు పరమం ధామ క్రీడాచల మిహానయ ॥ 5

సర్వాన్ పారిషదాంశ్చాపి విష్వక్సేనముఖాన్ సురాన్ ।
ఇత్యుక్తో గరుడ స్సాక్షాత్ ఉత్పపాత విహాయసమ్ ॥ 6

గతే తు గరుడే తస్మిన్ ఆనేతుం పర్వతోత్తమమ్ ।
పోత్రిరూపీ హరిర్భూమిం స్థాపయిత్వా చ పూర్వవత్ ॥ 7

పద్భ్యాం భూమిం సమాక్రమ్య గోమతీతీరమాగతః ।
తస్యాస్తు దక్షిణే భాగే షష్టియోజనదూరతః ॥ 8

పూర్వాబ్ధేః పశ్చిమే భాగే పఞ్చభిర్యోజనైర్యుతే ।
దేశే పుణ్యజనాఽఽకీర్ణే రుక్మనద్యాస్తథోత్తరే ॥ 9

ఆగత్య తస్థౌ దేవోఽపి గరుడాగమనోన్ముఖః ।
వైనతేయోఽపి పరమం ధామ గత్వా దదర్శ హ ॥ 10





# ముప్పదినాల్గవ అధ్యాయము

## శ్రీవైకుంఠమునుండి భగవంతుని క్రీడాపర్వతమును తెచ్చుట

అంతట శ్వేతవరాహము భూమిని మునుపటివలె నిలిపి సప్తసాగరములను సప్తలోకములను వేరు వేరుగా విభజించి 1

చతుర్ముఖుని పిలచి మునుపటివలెనే జగత్తును సృజింపుమని సకల యజ్ఞ సమారాధ్యుడగు వరాహమూర్తి పలికెను. 2

విధాతయు సూర్యచంద్రాదులనన్నిటిని వెనుకటివలెనే సృజించెను. భూవరాహ రూపధారియగు శ్రీమహావిష్ణువును లోకానుగ్రహమును చేయగోరి 3

తాను భూలోకమున వసింపదగిన దివ్యమైన స్థలమును మనస్సున నిశ్చయించుకొని యద్భుతమగు పర్వతమును తెచ్చుటకై గరుడుని 4

వినతాసుతా! మహా బలసంపన్నా! నీవతివేగముగానేగి గొప్ప స్థలవిశేషమగు క్రీడాచలమును, 5

విష్వక్సేనాది పరివారజనమును, దేవతలను నిటకు తోడ్తెమ్మని పంపిరి. అంతట గరుడుడాకాశముపై కెగిరెను. 6

గరుడుడు పర్వతోత్తమును తెచ్చుటకు వెడలినంతనే వరాహరూప ధారియగు శ్రీమహావిష్ణువు భూమిని పూర్వమువలెనే సుస్థిరముగా నిలిపి 7

పాదములతో భూమిని ఆక్రమించి గోమతీనదీ తీరమునకేతెంచి దానికి దక్షిణభాగమున నరువది యోజనముల దూరమునను 8

తూర్పు సముద్రమునకు పశ్చిమ భాగమున నైదు యోజన ప్రమాణముతో కూడినట్టియు పుణ్యజనులచే నిండినట్టియు, రుక్మ (బంగారు) నదికుత్తర భాగమగు ప్రదేశమునకు వచ్చి 9

గరుడునిరాకకై యెదురుచూచుచునిలచెను. వైనతేయుడు నుత్కృష్టస్థానమున కేగి 10

## క్రీడాచల వర్ణనమ్

అప్రాకృతమమేయం చ సర్వరత్నమయం గిరిం ।
హిరణ్మయం మహాశృంగం పంచోపనిషదాత్మకమ్ ॥ 11

పున్నాగచమ్పకాశోకతాలహిన్తాలశోభితమ్ ।
సురద్రుమముఖైః వృక్షైరన్యైః కాఞ్చనరూపకైః॥ 12

శోభితం పక్షిసంఘైశ్చ శుకకోకిలహంసకైః ।
శ్రవణానన్దజనకమధురాలాపసంభ్రమైః॥ 13

మల్లికామాలతీభిశ్చ నన్ద్యావర్తాదిభిస్తథా ।
లతాభిః పుష్పితాగ్రాభిః దివ్యసౌరభశాలిభిః ॥ 14

సింహశార్దూలమాతంగశరభక్రోడవానరైః ।
శోభితం కిన్నరీభిశ్చ గాయత్కిన్నరపంక్తిభిః ॥ 15

అనేకనిర్ఝరాకీర్ణం మానసాహ్లాదకారకమ్ ।
ముక్తైర్నిత్యైః కామరూపైః నానారూపైశ్చ సేవితమ్ ॥ 16

నారాయణగిరిం నామ్నా క్రీడాద్రిం పరమేష్ఠినః ।
యోజనత్రయవిస్తారం త్రింశద్యోజనమాయతమ్ ॥ 17

శేషాకారం హరేశ్శేషం శేషిణం సర్వదేహినామ్ ।
దివ్యాకారం మహాపుణ్యం పశ్యతాం మోక్షదాయకమ్ ॥ 18

ఏవం రూపం గిరిశ్రేష్ఠం స్కన్ధదేశే నిధాయ తమ్ ।
పరివారైరుపేతం చ భగవత్పరిచారకై ః ॥ 19

ఆజగామ మహావేగాత్ గరుడః కాఞ్చనప్రభః ।
తత స్ససమ్భ్రమో వాయు రుదభూచ్చ విహాయసి ॥ 20





## క్రీడాపర్వత వర్ణనము

అప్రాకృతమును, ఇట్టిదని నిర్దేశింప శక్యముకాని వైభవము కలదియు సర్వరత్నమయమును, బంగారు మయమైనదియును, ఉన్నత శిఖరములు కలదియు, పంచోపనిషత్స్వరూపమును, 11

పున్నాగ, సంపెంగ, అశోక, తాల, హింతాళములచే నొప్పు నదియు, కల్పకాది ద్రుమశోభితమును, బంగారువర్ణముకల వృక్షరాజోపశోభియు, 12

చిలుకలు, కోకిలలు, హంసలు చేయు వీనులవిందొనరించు మధుర భాషణములచే కలకలాడి ప్రకాశించునదియు, 13

పుష్పించి పరమళించుచున్న మల్లికా మాలతీ నందివర్ధనాది లతా వృక్షముల చేతను,

సింహ, వ్యాఘ్ర, మదగజ, శరభాదిమృగములచేతను, ముళ్ళ పందులు, వానరముల చేతను విలసిల్లునదియు, గానము చేయుచున్న కిన్నెర మిథునములచే నింపొనరించునదియు, 15

అనేక సెలయేళ్ళచే వ్యాపింపబడినదిగాన, మనస్సునకానందము నొనగూర్చునదియు, కామరూపులగు ముక్తులు,నిత్యులచేతనేకరూపములతో సంసేవింపబడునదియు,

శ్రీమన్నారాయణుని క్రీడాపర్వతమైనట్టియు, మూడు యోజనముల (వెడల్పు) కలిగి, ముప్పది యోజనముల నిడుపు కలిగినట్టియు, 17

ఆదిశేషుని యాకారముననున్నట్టియు, హరికి మాత్రమే వశమై యుండునదియు, సర్వప్రాణులకు సంసేవ్యమైనట్టియు, దివ్యమైన ఆకారమును కలిగినట్టియు, మహాపుణ్యప్రదమును, చూచిన మాత్రముననే మోక్షదాయకమైనదియును, 18

అగు నిట్టిరూపముగల గిరిశ్రేష్ఠమగు నారాయణాద్రిని భగవత్పరిచారకాది పరివారముతో గూడ తన మూపులపైనుంచుకొని 19

బంగారు వర్ణముగల గరుడుడు మహావేగమున విష్ణుసాన్నిధ్యమున కేతెంచుచుండ నాకాశమున వాయువపరిమిత వేగముతో వీవనారంభించెను. 20

ధున్వన్ వృక్షాంస్తతో భూమౌ సూర్యకోటిరివాఽఽబభౌ।
తేజోరూపస్తత శ్రీమాన్ ఆగతో విష్ణువాహనః ॥ 21

ఆగతం గరుడం వీక్ష్య స్థాపయేహ ఖగేశ్వర!
ఇత్యువాచ హరి స్సోఽపి స్థాపయామాస తం తథా ॥ 22

తతో గిరిం సమారుహ్య శ్వేతపోత్రీ హరిః స్థితః ।
స్వామిపుష్కరిణీతీరే పశ్చిమే పుణ్యకాననే ॥ 23

విమానే విమలే దివ్యే కోటిసూర్యసమప్రభే ।
అనేకరత్నఖచితగోపురాయుతశోభితే ॥ 24

రత్నస్తమ్భసమోపేత శ్రీమహామణిమణ్డపే ।
వాచామగోచరే సర్వనయనానన్దకారకే ॥ 25

తతో జాతు తటే స్వామిపుష్కరిణ్యాస్తు దక్షిణే ।
మధ్యే విమానం పద్మాక్షః శ్రీనివాసః పరాత్పరః ॥
అతిష్ఠద్దేవదేవోఽపి శంఖచక్రగదాధరః । 26

ఇతి శ్రీ వారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వైకుణ్ఠాత్
క్రీడాచలానయనకథనం నామ చతుస్త్రింశోఽధ్యాయః





గరుడుడు తన రెక్కలచే భూమియందలి వృక్షరాజముల పెల్లగించి వైచుచు కోటి
సూర్యులు అవతరించిరో యనునట్లు ప్రకాశించుచు తేజోరూపుడై వచ్చిచేరెను. 21

వచ్చిన గరుడుని వీక్షించి శ్రీమహావిష్ణువు "విహగేశ్వరా! పర్వతమునిటనే
యుంచుమ"ని యాజ్ఞాపింపగా వైనతేయుడట్లె యొనరించెను. 22

అనంతరము గిరినధిరోహించి శ్వేత వరాహరూపుడగు స్వామి తటాకతీరమున
పడమర దిశలోనున్న పుణ్యకాననమున 23

కోటిసూర్య ప్రభాభాసమానంబును, అనేకరత్నములచే చెక్కబడిన పెక్కు
గోపురములచే ప్రకాశించునదియు, స్వచ్ఛమైనదియు, దివ్య మైనదియును, 24

రత్న స్తంభములచే కూడిన శ్రీమహామణిమంటపము కలదియు, వర్ణింపనలవి
కానిదియు, సకలజనములకు కనులపండువొనర్చు నదియునగు రత్నస్తంభములచే

దివ్యవిమానముయొక్క మధ్యలో గూడిన శ్రీమహామణిమండపము గలదియునగు
స్వామిపుష్కరిణీ దక్షిణభాగమున పరాత్పరుడగు, శ్రీనివాసుడు శంఖ చక్రగదాధారియై
దేవదేవుడై నిలచి యుండెను. 26

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
వైకుంఠమునుండి క్రీడాపర్వతమును తెచ్చుటయనెడు
ముప్పది నాల్గవ అధ్యాయము.

# అథ పఞ్చత్రింశోఽధ్యాయః

## దేవాదికృతశ్వేతవరాహ ప్రార్థనా

తత్ర దేవాస్సగన్ధర్వా బ్రహ్మాద్యా మునయోఽపి చ ।
ఆజగ్ముః లోకపాలాశ్చ శంకరః పార్వతీప్రభుః ॥ 1

ఋషయస్సప్త వసవో రుద్రాదిత్యా మరుద్గణాః ।
తుష్టువుశ్చ హృషీకేశం వాసుదేవం జగత్ప్రభుమ్ ॥ 2

'జయ లక్ష్మీశ! లోకేశ! జయ భూమిధరాచ్యుత! ।
జయ విష్ణో! హిరణ్యాక్షవిధ్వంసనవిచక్షణ ॥ 3

దంష్ట్రాకరాళవదన! భ్రుకుటీకుటిలేక్షణ ।
భయంకరమిదం రూపమత్యుగ్రం ఘోరదర్శనమ్ ॥ 4

జ్వలదస్త్రభుజానేకపార్శ్వద్వయవిరాజితమ్ ।
దృష్ట్వా తద్వ్యథితాస్సర్వే సురాశ్చ పరమర్షయః ॥ 5

అనుగ్రహీతుం లోకాన్ వై త్వయాఽత్ర స్థీయతాం గిరౌ ।
భయఙ్కరం త్వదీయం వై రూపమద్భుతదర్శనమ్ ॥ 6

తద్దృష్ట్వోద్విగ్నహృదయా భవేయురదృఢా నరాః
దేవతానాం మనుష్యాణాం వాసార్థం చోద్ధృతా ధరా ॥ 7

తస్మాన్మనుజరక్షార్థం సౌమ్యరూపం హి ధారయ ।
ధ్యానయోగేష్వశక్తానామశక్తానాం చ కర్మసు ॥ 8

అస్మాకం మనుజానాం చ స్త్రీశూద్రాణాం తథైవ చ ।
దృశ్యస్త్వం వరదో భూత్వా వస నిత్యమిహైవ భోః' ॥ 9





# ముప్పది యైదవ అధ్యాయము

## దేవాదులొనరించిన శ్వేతవరాహ ప్రార్థన

అచ్చటకు గంధర్వులతో గూడిన దేవతలును, బ్రహ్మాదులును, మునులును, లోకపాలురును, పార్వతీపతియగు శంకరుడును వచ్చిరి. 1

సప్తఋషులును, అష్టవసువులును, ఏకాదశరుద్రులును, ద్వాదశాదిత్యులును నలుబదితొమ్మిది వాయువులును చనుదెంచి హృషీకేశుడును, వాసుదేవుడును జగత్ప్రభువునగు శ్రీవరాహరూపధారియగు మహావిష్ణువును స్తుతించిరి. 2

"శ్రియఃపతే! లోకనియంతా! భూమాతోద్ధారకా! అచ్యుతా! సర్వవ్యాపీ! హిరణ్యాక్షుడను రాక్షసుని విధ్వంసన మొనర్చిన దక్షుడా! నీకు జయమగుగాక! 3

కోరలచే భయంకరమగు ముఖము కలవాడా! కనుబొమలు ముడివైచుటచే కుటిలముగా నొనర్చిన నేత్రములు కలవాడా! భయంకరమును, ఘోరమును నగు నీ రూపము దుర్నిరీక్ష్యమై యున్నది. 4

మండుచున్న అస్త్రములతోకూడిన అనేక భుజములను రెండు పార్శ్వముల యందు కలిగి ప్రకాశించునట్టి యీ రూపమును వీక్షించి, దేవతలును మహర్షులును భీతిల్లుచున్నారు. 5

లోకములననుగ్రహించుటకై నీవీ పర్వతమునందే నిలచి యుండుము. భయంకరమును, అద్భుత దర్శనముగల 6

నీ రూపమునుగాంచి దుర్బలులగు నరులు భయవిహ్వల చిత్తులై ధైర్యమును విడుచు చున్నారు. స్వామీ! దేవ మనుష్యాది నివాసమునకై గదా భూమినుద్ధరించితివి. 7

కావున మనుజ రక్షణార్థమై సౌమ్యరూపమును ధరించుము, ధ్యానయోగము నాచరించుటకశక్తులును, కర్మయోగానుష్ఠానమున అశక్తులునునగు 8

మాకును, మనుష్యులకును, స్త్రీశూద్రులకును దర్శన మొసంగుచు వరప్రదుడవై నిత్యమిచ్చటనే నిలచియుండు" మని స్తుతించిరి. 9

ఇత్యుక్తస్తైః ప్రసన్నాత్మా సౌమ్యరూపీ చతుర్భుజః ।
శ్రీభూమిసహితస్తస్థౌ పుణ్డరీకనిభేక్షణః ॥ 10

శరత్పూర్ణేన్దువదనస్సర్వాభరణభూషితః ।
శ్రీనివాసస్సురాన్ సర్వాన్ సమాహూయేదమబ్రవీత్ ॥ 11

'వైకుణ్ఠాత్పరమో హ్యేష వేఙ్కటాఖ్యో నగోత్తమః ।
అత్రైవ నివసామ్యేవ శ్రీభూమిసహితో హ్యహమ్ ॥ 12

దదామి ప్రార్థితానర్థాన్ మనుజేభ్యస్సదా సురాః!'
ఇత్యుక్త్వా త్రిదశాన్ సర్వాన్ బ్రహ్మేన్ద్రప్రముఖానపి ॥ 13

యథార్హం సమనుజ్ఞాప్య తత్రైవాన్తరధీయత ।
దేవాశ్చ మునయస్సర్వే ప్రతిజగ్ముస్స్వకాలయాన్ ॥ 14

## సూతకృతస్వామిపుష్కరిణీమాహాత్మ్యవర్ణనమ్

'సూత! పూర్వం గిరౌ తస్మిన్ "స్వామిపుష్కరిణీ" తి వై।
ప్రసఙ్గాత్కథితా సా తు కీదృశీ మునిసత్తమ!
గిరౌ తస్యాశ్చ మాహాత్మ్యం వక్తవ్యం భవతానఘ' ॥ 15

శ్రీసూతః:-
మునయశ్శ్రూయతాం కిఞ్చిదుత్తరం సావధానతః ।
స్వామిపుష్కరిణీ పుణ్యా సర్వపాపప్రణాశినీ ॥ 16

వైకుణ్ఠాత్ భగవత్క్రీడావాపీ శ్రీభూమిలాలితా ।
అప్రాకృతజలౌఘా చ సుగన్ధా సుమనోహరా॥ 17

గఙ్గాదిసర్వతీర్థానాం జన్మభూమిశ్శుభోదకా ।
ఆనీతా వైనతేయేన క్రీడార్థం తత్ర తిష్ఠతి ॥ 18





ఇట్లు వారు ప్రార్థింపగా శ్రీ మహావిష్ణువు శాంతించి నాల్గుభుజములతోను, శ్రీభూమి నాయికలతోను, పద్మపత్రములవంటి నేత్రములతోను 10

శరత్కాల పూర్ణచంద్రునిబోలు నెమ్మొగముతోను సర్వాభరణ భూషిత సౌమ్య రూపము గలవాడై దర్శనమొసంగి ఆ శ్రియఃపతి దేవతలనందరను పిలచి యిట్లనియెను.

'ఈ వేంకటాచలము వైకుంఠముకంటె నుత్తమమైనది. నేను శ్రీ భూ దేవులతో నిచ్చటనేయుందును. 12

మనుజుల యీప్సితార్థముల నొసంగుచుందున'ని పలికి బ్రహ్మేంద్రాది దేవతలనందరను 13

ఉచితరీతినాజ్ఞాపించి యచ్చటనే యంతర్ధానమయ్యెను. దేవతలు మునులు అందరును నిజ నివాసములకేగిరి. 14

## సూతుడొనరించిన పుష్కరిణీ మాహాత్మ్య వర్ణనము

ఇట్లు సూతుడు తెలుపగా మునులందరును "మునిశ్రేష్ఠా! పాప దూరా! సూతా! మున్ను క్రీడాశైలమున 'స్వామి పుష్కరిణి' కలదని ప్రసంగవశమున చెప్పితివి కదా! అది యెట్టిది? దాని మాహాత్మ్యమును మా కెఱింగింపుము"ని యడిగిరి. 15

శ్రీసూతుడు :-
మునులారా! మీరడిగిన దానినిగూర్చి తెలిపెదను. సావధానముగా వినుడు. స్వామిపుష్కరిణి పుణ్యప్రదము. సర్వపాపక్షయకరము. 16

వైకుంఠమున భగవంతునకు క్రీడార్థమై క్రీడాసరస్సుగనుండి శ్రీభూదేవులచే నుపయోగింపబడునది. అప్రాకృతమగు విస్తారమగు జలముకలది. మంచి పరిమళముకలది. మిక్కిలి మనోహరమైనది. 17

గంగాది సర్వతీర్థములకు జన్మస్థానమైనది. పవిత్రోదకము కలది. గరుత్మంతునిచే కొని రాబడి భగవత్క్రీడకై నిర్ణయింపబడినది. 18

విరజావత్ రజోదోషప్రముఖాఘవినాశినీ ।
స్వర్ణస్తేయసురాపానదోషప్రముఖనాశినీ ॥ 19

ఐహికార్థప్రదా నిత్యం స్నానమాత్రేణ సర్వదా ।
దర్శనాత్ స్పర్శనాత్ పానాత్ స్మరణాత్ సర్వసిద్ధిదా ॥ 20

స్నానాదిష్టప్రదా చేతి కిము వక్తవ్యమఞ్జసా ।
తతస్తస్యాస్తు మాహాత్మ్యం వక్తుం దేవోఽపి న ప్రభుః ॥ 21

దేవేభ్యస్తత్సమీపస్థా మనుజా భాగ్యశాలినః ।
కిన్తు జానన్తి తస్యాస్తు వైభవం నైవ మానుషాః ॥ 22

ప్రాకృతాచలవద్భాతి మానుషాణామయం గిరిః ।
తథాపి తేషాం భక్తిస్తు శుద్ధా భవతి తద్గిరౌ ॥ 23

యస్య యస్య యథా భక్తిః తస్య సిద్ధిశ్చ తాదృశీ ।
స్వామిపుష్కరణీస్నానం సద్గురోః పాదసేవనమ్ ॥ 24

ఏకాదశీవ్రతం చాపి త్రయమత్యన్తదుర్లభమ్ ।
దుర్లభం మానుషం జన్మ దుర్లభం తత్ర జీవనమ్ ॥ 25

స్వామిపుష్కరిణీస్నానం త్రయమత్యన్తదుర్లభమ్ ।
అతస్తస్యాస్తు మాహాత్మ్యం వక్తుం శేషోఽపి న ప్రభుః ॥ 26

యత్తు స్వామిసరస్స్నానం మహాపాతకనాశనమ్ ।
తచ్చాపి దృష్టం బహుధా తారకాసురసూదనే ॥ 27

ప్రాయశ్చిత్తప్రవృత్తానాం నరాణాం సులభా త్వియమ్ ।
స్వామిపుష్కరిణీ పుణ్యా తథా కామ్యప్రదాయినీ ॥ 28





విరజానదివలె బహిష్టు దోషాది మహాపాపములను నశింప జేయునది. బంగారమును దొంగిలించుట, కల్లుత్రావుట మొదలగు దోషముల హరించునది. 19

నిత్యమెల్లవేళలయందును స్నానమాత్రముననే యైహికభోగముల నొసంగునది. చూచినగాని, తాకినగాని, త్రాగినగాని, తలచినగాని సర్వాభీష్టముల నొసంగునదనిన

నిక స్నానమొనరించిన వెంటనే యాప్సితార్థముల నొసంగునని వేరుగ చెప్ప వలెనా? కావున దేవాదిదేవునకైనను దాని మహాత్మ్యము చెప్పనలవికానిది. 21

దేవతలకంటెను పుష్కరిణీ సమీపమున నివసించు మనుష్యులే భాగ్యశాలురు. కాని వారు దాని వైభవము నెఱుంగజాలరు. 22

మనుష్యుల కీపర్వతము సామాన్య పర్వతమువలెనే కన్పట్టును. అయినను వారికాపర్వతమున భక్తిభావము పరిశుద్ధమగు చున్నది. 23

ఎవరెవరేవిధముగ భావించి స్వామి పుష్కరిణియందు స్నాన మాడుదురో వారట్టి ఫలమునందుదురు. స్వామి పుష్కరిణిలో స్నానమొనరించుట, సదాచార్యులకు శుశ్రూషలొనరించుట, 24

ఏకాదశీ వ్రతము అనునీమూడును మిక్కిలి దుర్లభములు. మనుజుడుగా జన్మించుటయే దుర్లభము. ఆ పుష్కరిణీతీరమున జీవించుట మహాదుర్లభము. (ఇవి లభించినను) 25

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించుట సుదుర్లభము. కావున దాని మాహాత్మ్యమును చెప్పుటకు శేషునకైనను శక్యము కాజాలదు. 26

స్వామిపుష్కరిణిలో స్నానము చేయుట మహాపాప వినాశకమను నది తారకాసురుని సంహరించుటలో కార్తికేయునియందు ప్రత్యక్షసిద్ధమే కదా! 27

పాపపరిహారమునకై ప్రాయశ్చిత్త మొనర్చుకొనగోరువారికీ పుష్కరిణీ స్నానమత్యంత సులభమైనది. ఈప్సితార్థముల నొసంగునది. 28

వేఙ్కటాద్రేః విశేషేణ దర్శనం యచ్చ వర్తతే ।
నిత్యం నైమిత్తికం కామ్యం ప్రాయశ్చిత్తం చ తద్భవేత్ ॥ 29

'విష్ణోః కర్మాణి పశ్యే'తి శ్రుతిరేషా సనాతనీ ।
నైమిత్తికం తత్కుర్వీత స్వామిపుష్కరిణీతటే ॥ 30

అఙ్గవైకల్యదోషాశ్చ న స్యుస్స్వామిసరస్తటే ।
వాసవాదిష్వమోఘం చ దృష్టం కర్మాఽత్ర దృశ్యతే ॥ 31

బహునేహ కిముక్తేన ధర్మార్థాదిఫలేషు చ ।
వాఞ్ఛావతాం మనుష్యాణాం స్త్రీశూద్రాణాం చ పాపినామ్॥ 32

సాఙ్గకర్మక్రియాఽశక్తనరాణాం చ విశేషతః ।
నాన్యా గతిః వేఙ్కటాద్రేస్సత్యం సత్యం న సంశయః ॥ 33

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
దేవాదికృత శ్వేతవరాహ ప్రార్థనాదికథనం
నామ పఞ్చత్రింశోఽధ్యాయః





వేంకటాచలమును విశేషముగా దర్శించిన నిత్య, నైమిత్తిక, కామ్య ప్రాయశ్చిత్తాదికర్మలు సక్రమముగా నొనరించినట్లగును. 29

"విష్ణోః కర్మాణి పశ్య" అను నీయనాది శ్రుతిననుసరించి నైమిత్తిక కర్మలను స్వామిపుష్కరిణీ తీరమున నాచరింపవలెను. 30

స్వామిపుష్కరిణీ తీరమున నివసించుటచే తను నచ్చట గావించిన సత్కర్మలచేతను, అంగవైకల్యాది దోషములు నశించును. ఇంద్రాదుల విషయమున నీ విషయము సుదృఢముగా కనుపించుచున్నది. 31

పెక్కు మాటలేల? ధర్మము, అర్థము మొదలగు ఫలముల యందిచ్ఛగల మనుష్యులకును, పాపాత్ములగు స్త్రీ శూద్రులకైనను, 32

సాంగముగా కర్మయోగ క్రియల నాచరింపజాలని మనుష్యుల కును, వేంకటాచలముకంటె వేరొండు గతి లేదనుటలో సంశయములేదు. 33

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున దేవాదులచే నొనర్పబడిన
శ్వేతవరాహ ప్రార్థనాదులను తెలుపుటయనెడు
ముప్పది ఐదవ అధ్యాయము.

# అథ షట్త్రింశోఽధ్యాయః

## క్రీడాద్రిప్రవిష్టశ్రీవరాహదివ్యవైభవవర్ణనమ్

పరావరజ్ఞ! సర్వజ్ఞ! సర్వభూతహితే రత!
మునే! సూత! మహాభాగ! కిఞ్చిత్ పృచ్ఛామ తద్వద॥ 1

వరాహరూపీ భగవాన్ ధరాముద్ధృత్య కిం పునః
తదైవ శేషశైలేంద్రే న్యవసత్కరుణాలయః ॥ 2

కాలాన్తరే వా తత్రైత్య స్థితవాన్ సర్వదా ను కిమ్ ?
అకరోద్వాఽథ కిం తత్ర కిం దత్తం కస్య వా' త్వితి ॥ 3

శ్రీ సూతః :-
బ్రవీమి తదశేషం చ శృణుధ్వం మునిసత్తమాః!
ఆస్థాయ శ్వేతపోత్రిత్వం ఉజ్జహార ధరాం యదా॥ 4

తదైవానాయ్య వైకుణ్ఠాదచలం గరుడేన వై ।
కల్పాదావేవ భగవాన్ లీలారసమహోదధిః ॥ 5

విహరన్ రమయా సార్ధం దరీనిర్ఝరసానుషు ।
ప్రకాశశ్చాప్రకాశశ్చ తిష్ఠత్యేవ సదా గిరౌ ॥ 6

యావత్కల్పం వసత్యేవ ప్రోక్తం చ పరమేష్ఠినా ।
కదాచిత్పుణ్యశీలేభ్యో దర్శనం వితరత్యసౌ ॥ 7

కల్పే కల్పే చ ధరణీముద్ధరత్యేవమేవ హ ।
శ్వేతవారాహరూపేణ ధరణీ చోద్ధృతా యతః ॥ 8





# ముప్పది ఆరవ అధ్యాయము

## క్రీడాద్రియందు వెలసిన శ్రీవరాహ దివ్య వైభవమును వర్ణించుట

వేదాది శాస్త్రములను స్మృతి ఇతిహాస పురాణాదుల నెఱింగి, పరతత్త్వమేదియో అపర తత్త్వమేదియో సర్వము తెలిసినవాడా! సకలప్రాణి హితమునందాసక్తి కలవాడా! సూతమునీ! పుణ్యశీలా! మేము కొంచెము ప్రశ్నింతుము, దయయుంచి చెప్పుము. 1

వరాహరూపధారియగు దయామయుడగు శ్రీమహావిష్ణువు భూమాతనుద్ధరించి మరలనప్పుడే శేషశైలమున నివసించెనా? 2

కాలాంతరమునందచ్చటకు వేంచేసి సర్వదా నివసించెనా? పిమ్మట నచ్చట నా పరాత్పరుడేమి యొనరించెను? ఏ భక్తుల కెట్టి వరముల నొసంగెనో మాకు తెలుపుమని మునులు సూతునడిగిరి. 3

**సూతుడిట్లనియె:-**
మునిశ్రేష్ఠులారా! మీరడిగినదంతయు తెలిపెదను. సావధానముగా వినుడు. శ్వేతవరాహరూపధారియై భూదేవి నుద్ధరించినప్పుడే శ్వేతవరాహరూపము నుపసంహరించుకొనెను. 4

ఆ సమయముననే గరుడుడు వైకుంఠమునుండి క్రీడాపర్వతమును తెచ్చియుండెను. క్రీడారసనిధియగు భగవంతుడు కల్పాదియందే 5

కొండచరియలనుండి ప్రవహించు సెలయేరుల ప్రాంతమున లక్ష్మీదేవితో విహరించుచునొక సమయమున దర్శనమొసంగుచు నొకతరి యంతర్ధానము నందుచు నా పర్వతమునందే నిరంతరము నివసించియుండెను. 6

కల్పాంతము వరకు నా పర్వతమునందే యుండునని బ్రహ్మ తెలిపెను కదా! పుణ్యాత్ములకప్పుడప్పుడు దర్శనమొసంగు చుండును. 7

ప్రతి కల్పమునందునిట్లె భూమాతనుద్ధరించుచుండును. శ్వేతవరాహ రూపముతో భూదేవి నుద్ధరించుటచే 8

శ్వేతవారాహకల్పస్యాదాఖ్యయా మునయో హ్యయమ్।
సాధూనాం చ యదా బాధా ధర్మశ్చాప్యవసీదతి ॥ 9

యదా త్వధర్మో హ్యధికో దుష్టాశ్చ బలినో యదా ।
తదా కాలానురూపేణ నరదేవాదిరూపతః ॥ 10

సృష్ట్వాఽఽత్మానం మహావిష్ణుస్సంహరత్యహితాంస్తదా।
అధర్మం సర్వముత్సార్య సుధర్మం పాలయత్యసౌ ॥ 11

రక్షత్యేవ చ సాధూంశ్చ వేదవిద్యాశ్చ వర్ధయన్।
స్వయం చ సర్వభూతానాం దృశ్యస్తిష్ఠతి కుత్రచిత్ ॥ 12

సర్వదా శేషశైలేన్ద్రే విహరన్ రమయా సహ ।
నిత్యైః ముక్తైశ్చ దేవైశ్చ కామరూపైశ్చ సంయుతః ॥ 13

తిష్ఠత్యేవ సదా తస్మిన్ వేఙ్కటాఖ్యే నగోత్తమే ।
వైకుణ్ఠస్వర్గసూర్యేభ్యస్స్వగేహేభ్యోఽధికప్రియః ॥ 14

అయం భగవతో హృద్యః పర్వతః పుణ్యకాననః ।
మన్త్రసిద్ధిః తపస్సిద్ధిః యజ్ఞసిద్ధిస్తథైవ హి ॥ 15

## క్రీడాద్రేః భగవత్సాన్నిధ్యేన మహిమాధిక్యవర్ణనమ్

కామ్యస్య కర్మణస్సిద్ధిః ఏవమన్యాశ్చ సిద్ధయః ।
భవన్త్యత్ర నరాణాం చ న హి విఘ్నాదికం క్వచిత్ ॥ 16

అల్పేన తపసాఽభీష్టం సిద్ధ్యత్యస్మిన్ గిరౌ వరే ।
సర్వతీర్థాని సతతం పుణ్యాన్యత్రైవ సన్తి హి ॥ 17

య ఏనం సేవతే నిత్యం శ్రద్ధాభక్తిసమన్వితః ।
జ్ఞానార్థీ జ్ఞానమాప్నోతి ద్రవ్యార్థీ కనకం బహు ॥ 18





ఈ కల్పమునకు శ్వేతవరాహ కల్పమనుపేరు కలిగెను. సజ్జనులకు బాధ కలిగినను, ధర్మము నశించినను, 9

అధర్మము ప్రబలినను, దుర్జనులు బలవంతులైనను, సమయాను సారముగా మనుష్య దేవాదిరూపమున, 10

శ్రీమహావిష్ణువవతరించి దుష్టుల పరిమార్చి యధర్మమునంతను తొలగించి సద్ధర్మమును స్థాపింపజేయును. 11

సజ్జనులను రక్షించును, వేదవిద్యలను వృద్ధిపొందించును. తాను సర్వప్రాణులకు దర్శనమొసంగుచు నొకచో నిలచియుండును. 12

సకల వేళలయందును శేషశైలమున లక్ష్మీదేవితోకూడి విహరించుచు నిత్యులతోను, ముక్తులతోను, స్వేచ్ఛారూపధారులగు దేవతలతోను గూడియుండి, 13

శ్రేష్ఠమైన నా వేంకటాచలమునందే నివసించుచు తన స్వగృహమగు వైకుంఠము, స్వర్గము, నిత్యసూరులయందుకంటె, నత్యధికప్రేమతో నివసించును. 14

పుణ్య విపినములుగల యీ పర్వతము భగవంతునకు మిక్కిలి హృద్యమైనది. మంత్రసిద్ధి, తపస్సిద్ధి, యజ్ఞసిద్ధియు, నిచట సిద్ధించును. 15

## క్రీడాద్రికి భగవత్సాన్నిధ్యము వలన మహిమ మిక్కుటమగుటనువర్ణించుట

కామ్యకర్మలు సిద్ధించుటయు, నితరములగుననేక సిద్ధులును ఇచ్చట సిద్ధించును. ఇచ్చట మనుష్యులకెట్టి విఘ్నములును కలుగజాలవు. 16

ఈ పర్వతశ్రేష్ఠమున నత్యల్ప తపస్సుచేతనే యభీష్టము సిద్ధించును. పవిత్రములగు సర్వతీర్థము లెల్లవేళలయందును, నీ పర్వతమున నివసించియున్నవి. 17

నిత్య మీ పర్వతమును శ్రద్ధాభక్తులతో సేవించుచు జ్ఞానమును పొందగోరువాడు జ్ఞానమును, ద్రవ్యమును కోరువాడు విపులమగు ధనమును బొందును. 18

పుత్రార్థీ పుత్రమాప్నోతి నృపో రాజ్యం చ విన్దతి ।
వ్యఙ్గశ్చ సాఙ్గసద్రూపం పశూన్ ధాన్యాని విన్దతి ॥ 19

యం యం కామయతే మర్త్యః తం తమాప్నోతి సర్వథా।
చిన్తితస్య చ సిద్ధ్యా తు చిన్తామణిమిమం విదుః ॥ 20

## క్రీడాద్రేః కారణభేదేనానేకనామానువర్ణనమ్

❀కేచిత్ జ్ఞానపదత్వాచ్చ జ్ఞానాద్రిరితి తం విదుః ।
సర్వతీర్థమయత్వాచ్చ తీర్థాద్రిం ప్రాహురుత్తమాః ॥ 21

❀పుష్కరాణాం చ బాహుల్యాత్ గిరావస్మిన్ సరస్సు వై ।
పుష్కరాద్రిం ప్రశంసన్తి మునయస్తత్త్వదర్శినః ॥ 22

❀గిరావస్మింస్తపస్తేపే ధర్మోఽపి స్వాభివృద్ధయే ।
తస్మాదాహుః వృషాద్రిం తం మునయో వేదపారగాః ॥ 23

❀శాతకుమ్భస్వరూపత్వాత్ కనకాద్రిం చ తం విదుః ॥
ద్విజో నారాయణః కశ్చిత్తపః కృత్వా మహత్పురా ॥ 24

❀ఐచ్ఛదస్య స్వనామ్నా చ వ్యపదేశం మురారితః ।
తస్మాత్ నారాయణాద్రిం తం విదురుత్తమపూరుషాః ॥ 25

❀వైకుణ్ఠాదాగతత్వేన వైకుణ్ఠాద్రిరితి స్మృతః ।
హిరణ్యాఖ్యవినాశాయ ప్రహ్లాదానుగ్రహాయ చ ॥ 26

❀నారసింహాకృతిర్జజ్ఞే యస్మాదస్మాత్స్వయం హరిః ।
సింహాచల ఇతి ప్రాహుస్తస్మాదేనం మునీశ్వరాః ॥ 27

❀అఞ్జనా చ తపః కృత్వా హనూమన్తమజీజనత్ ।
తదా దేవాస్సమాగత్య దేవసాహాయ్యకారకమ్ ॥ 28





పుత్రులను కోరువాడు పుత్రులను, రాజు రాజ్యమును పొందును. అవిటి యంగములు కలవాడు సర్వావయవములతో సుందరుడగును. పశువులను ధాన్యములను పొందును. 19

మనుష్యుడెద్దానిని కోరిన దానినన్నివిధముల పొందును. చింతించినంత మాత్రముననే ఫలము సిద్ధించుటచే నీ పర్వతమును చింతామణియందురు. 20

## క్రీడాద్రికి కారణములభేదముచేననేక పేర్లు వచ్చుట

❀ ఒక భక్తునకు జ్ఞానము నిచ్చుటచే జ్ఞానాద్రియనియును, సర్వతీర్థమయమగుటచే తీర్థాద్రియనియు పెద్దలందురు. 21

❀ ఈ పర్వతమును దర్శించిన మునిపుంగవులీ పర్వత సరస్సుల యందు తామర పుష్పములెక్కువగా నుండుటచే పుష్కరాద్రియని యందురు. 22

❀ వేదములను సంపూర్ణముగా నెఱింగిన మునీశ్వరులు, ఒకానొకతరి తనయభివృద్ధికై ధర్ముడుకూడ నీ పర్వతమున తపమాచరించి యుండుటచే దీనిని వృషాద్రియని యనిరి. 23

❀ బంగారువలె నుండుటచే కనకాద్రియనియు చెప్పుదురు. పూర్వకాలమున నారాయణుడనునొక విప్రుడు గొప్పతపము నాచరించి, 24

❀శ్రీమహావిష్ణువు వలన తనపేరుతో నా పర్వతము వ్యవహరింప బడవలెనని కోరియుండుటచే నారాయణాద్రియనియు పూజ్యులందురు. 25

❀ వైకుంఠమునుండి కొనిరాబడుటచే వైకుంఠాద్రియనియు, హిరణ్యాసురుని సంహరించి ప్రహ్లాదుననుగ్రహించుటకై 26

❀ స్వయముగా శ్రీమన్నారాయణుడే యిచ్చట నరసింహరూపము నవతరించుటచే సింహాచలమనియు, మునులు దీనినందురు. 27

❀ అంజనాదేవి తపమునాచరించి హనుమంతుని కనినంతనే దేవతలందరు నరుదెంచి దేవతలకు సహాయము నొనరించునట్టి 28

❀యస్మాత్ పుత్రమసూతాఽసౌ జగుస్తస్మాదిమం గిరిమ్ ।
అఞ్జనాద్రిం, వరాహాద్రిం వరాహక్షేత్రలక్ష్మతః ॥ 29

❀నీలస్య వానరేన్ద్రస్య యస్మాన్నిత్యమవస్థితిః ।
తస్మాత్ నీలగిరిం నామ్నా వదన్త్యేనం మహర్షయః ॥ 30

❀వేఙ్కారోఽమృతబీజన్తు కటమైశ్వర్యముచ్యతే ।
అమృతైశ్వర్యసఙ్ఘత్వాత్ వేఙ్కటాద్రిరితి స్మృతః ॥ 31

❀యతః కదాచిద్దేవానాం శ్రీనివాస ఇహాబభౌ ।
శ్రీనివాసగిరిం ప్రాహుస్తస్మాదేనం దివౌకసః ॥ 32

❀ఆనన్దాద్రిమిమం ప్రాహుః వైకుణ్ఠపురవాసినః ।
ప్రాహుర్భగవతః క్రీడాప్రాచుర్యాత్తు తథా సురాః ॥ 33

❀శ్రీప్రదత్వాత్ శ్రియో వాసాత్ శబ్దశక్త్యా చ యోగతః ।
రూఢ్యా శ్రీశైల ఇత్యేవం నామ చాస్య గిరేరభూత్ ॥ 34

❀బహూని చాన్యనామాని కల్పభేదాద్భవన్తి హి ।
యావదుక్తా భగవతః కల్యాణగుణరాశయః ॥ 35

❀తావన్తోఽస్య గిరేస్సన్తి గుణాః పరమపావనాః ।
అస్య వేఙ్కటశైలస్య మాహాత్మ్యం యావదస్తి హి ॥ 36

❀తావద్వక్తుం చ కార్త్స్న్యేన న సమర్థశ్చతుర్ముఖః ।
షణ్ముఖశ్చ సహస్రాస్యః ఫణీ దేవాః పరే కిము? ॥ 37

❀శ్రుత్వా సూతముఖాచ్చైవం మునయో హృష్టమానసాః' ।
న తృప్తి మాయయుస్తే హి భూయశ్శ్రవణకౌతుకాత్ ॥ 38

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే క్రీడాద్రిప్రవిష్ట
శ్రీవరాహదివ్యవైభవాదివరణం నామ షట్త్రింశోఽధ్యాయః





❀పుత్రునిగనినది కాన నీ పర్వతమున కంజనాద్రియను నామముంచిరి. అందుచే నిది యంజనాద్రియనియు,వరాహక్షేత్ర లక్షణముండుటచే వరాహాద్రియనియు నందురు. 29

❀నీలుడను వానరేంద్రుడిచ్చట నిత్యనివాసముగా నుండుటచే నీలగిరి యనియు, దీనిని ఋషులు వ్యవహరింతురు.త 30

❀"**వేం**" అనగా అమృత బీజమగును. "**కట**" మనగా నైశ్వర్యమర్థము. కాన "**వేంకట**" అనగా తరుగని యైశ్వర్యరాశియగుటచే వేంకట్రాదియనియు చెప్పబడుచున్నది. 31

❀ఒకానొక సమయమున దేవతలకు శ్రీనివాసుడిచ్చట ప్రత్యక్షమగుటచే, శ్రీనివాసగిరియనియు దేవతలు దీనినందురు. 32

❀వైకుంఠవాసులు దీనిని భగవంతుని యనేక క్రీడలకావాస మగుటంజేసి యానందాద్రియనియు నందురు. 33

❀ ఐశ్వర్యము నిచ్చుటచేతను, లక్ష్మికి నివాసమగుటచేతను, శబ్దశక్తిచేతను, అర్థశక్తిచేతను, రూఢశక్తి మూలముననను, నీ పర్వతమునకు శ్రీశైలమనియు పేరు వచ్చెను. 34

❀ఇట్లే కల్పముల భేదముచేత నితరములగు నామములెన్నియో కలవు. భగవంతుని కల్యాణగుణము లెట్లు అసంఖ్యాకములో, 35

❀అట్లె యీ పర్వతమునకును పరమపవిత్రములగు నెన్నో గుణములు కలవు. ఈ వేంకటాద్రియొక్క మాహాత్మ్యమునంతను 36

❀చెప్పుటకు, చతుర్ముఖునకైన నశక్యమనిన నిక ఆరుముఖములు గల కుమారస్వామికిని, వేయి ముఖములుగల అనంతునకును, దేవతలకును శక్యముకాదని చెప్పవలెనా? 37

❀ అని యిట్లు సూతుడు తెలుపగా మునులు మిక్కిలి సంతసించిన మనస్సు కలవారై మరియు వినవలెనను కుతూహలముతో తృప్తిని జెందనివారైరి. 38

**ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున క్రీడాద్రిని ప్రవేశించిన వరాహస్వామి దివ్యవైభవాదులను వర్ణించుటయనెడు ముప్పదియారవ అధ్యాయము.**

# అథ సప్తత్రింశోఽధ్యాయః

## మహర్షియజ్ఞవాటం ప్రతి భగవదాగమనమ్

"తద్గిరౌ కిం కృతం తేన వేఙ్కటేశేన తద్వద" ।
ఇత్యుక్తం యచ్చ యుష్మాభిస్తత్ర కిఞ్చిత్ వదామ్యహమ్॥ 1

శ్రీ సూత ఉవాచ:-
మాయినా సర్వశక్తేన లీలాపరవశేన చ ।
కృతం తు వక్తుం కార్త్స్న్యేన కేన శక్యం తపోధనాః ॥ 2

స కదాచిన్మహామాయీ విటవేషం వహన్ముదా ।
గిరావుత్తరదిగ్భాగే చచార రమయా సహ ॥ 3

తత్ర కేచిన్మహాభాగా మునయస్తత్త్వదర్శినః ।
గిరేరస్య తు మాహాత్మ్యం శ్రుతవన్తస్తపోధనాః ॥ 4

అయం గిరిర్మహాపుణ్యస్సర్వసత్త్వసమాశ్రయః ।
నిర్బాధః ఫలమూలాఢ్యస్సర్వవృక్షసమావృతః ॥ 5

నానాప్రస్రవణోపేతో యాజ్ఞియైశ్చ మహీరుహైః ।
అన్యైః తాపసయోగ్యైశ్చ పాదపైరపి సఙ్కులః ॥ 6

నయనానన్దజనకో హృదయాఽహ్లాదకారకః ।
అస్మాభిస్సర్వదా వాసః కర్తవ్యోఽత్ర మహాగిరౌ ॥ 7

ఇతి నిశ్చిత్య మనసా తత్రాఽగత్య తపోధనాః ।
చక్రుర్యజ్ఞం యథాశాస్త్రం విష్ణుముద్దిశ్య కౌతుకాత్ ॥ 8

సోఽపి మాయీ స్త్రియా సార్థం యజ్ఞవాటముపాగమత్।
సువర్ణచిత్రితం వస్త్రం వసానశ్శుభదర్శనః ॥ 9





# ముప్పదియేడవ అధ్యాయము

## మహర్షుల యజ్ఞవాటికకు భగవంతుడు వచ్చుట

ఆ పర్వతమున వేంకటేశ్వరుడేమిచేసెనో దానిని తెలుపుమని యడుగగా మీరడిగిన దానిని నాకు తెలిసినంతలో కొంత తెలిపెదనని మరల సూతుడిట్లు చెప్పదొడంగెను.

**శ్రీసూతుడు చెప్పెను :-**
మునీశ్వరులారా! సర్వశక్తిమంతుడును, జగత్తును వ్యామోహ పరచువాడును, లీలారసస్వరూపుడునునగు శ్రీమన్నారాయణుఁడొనరించిన కృత్యములను పూర్ణముగా నెవఁడు వచింపగలడు? 2

ఆ మహామాయావియగు శ్రీమన్నారాయణుడు విటవేషముతో సంతోషముగా మహాలక్ష్మితో గూడ పర్వతమునకుత్తరభాగమున నొకసారి సంచరించుచుండెను. 3

ఆ సమయమున తత్వదర్శులును, మహాపూజ్యులగు తపోధనులు కొందరీ పర్వత మాహాత్మ్యమును వినినవారై 4

"ఈ పర్వతము పుణ్యప్రదము. సర్వప్రాణి నివాసయోగ్యము. బాధలు లేనిది. ఫలమూలములతో సమృద్ధమైనది. సకలవిధ వృక్ష సంభరితమైనది. 5

అనేక సెలయేళ్ళతో కూడినది. యజ్ఞమునకు సంబంధించినట్టియు, తపోధనులు నివసించుటకు వీలగునట్టియు వృక్షరాజములతో నిబిడముగానున్నట్టిది. 6

నేత్రానందము నొనరించునది. మానసోల్లాసకరమైనది. కావున మనమీ గొప్ప పర్వతరాజమున నిత్యము నివసించవలెను". 7

అని మనసున నిశ్చయించి, తపోధనులచ్చటకేతెంచి విష్ణువునుగూర్చి కుతూహలము వలన యథాశాస్త్రముగా యజ్ఞము నొనరించిరి. 8

ఆ మాయారూపియగు శ్రీమహావిష్ణువు కూడ మంచిరంగుచే చిత్రీ కరింపబడిన వస్త్రములను ధరించి, చూచుటకు మిక్కిలి యింపయి నవాడై శ్రీదేవితోగూడి, యాయజ్ఞవాటమునకేతెంచెను. 9

సోష్ణీషశ్చ కరేణైవ వామేన ఛురికాం దధత్ ।
తామ్బూలేన శుచిస్నిగ్ధమన్దస్మితముఖామ్బుజః ॥ 10

మృగోత్థమదగన్ధేన సురభీకృతదిఙ్ముఖః ।
పుణ్డరీకవిశాలాక్షః కమ్బుగ్రీవో మహాభుజః ॥ 11

జగన్మోహనసౌన్దర్యస్సాక్షాత్ కన్దర్పసన్నిభః ।
హేమయజ్ఞోపవీతాఙ్గః కోమలాఙ్గో మనోహరః ॥ 12

ప్రవివేశ సభాం యాజ్ఞీం మధ్యేబృన్దం మహాత్మనామ్ ।
దృష్ట్వా చ మునయస్సర్వే పుణ్డరీకనిభేక్షణమ్ ॥ 13

వేశ్యావేషం ధారయన్తీం లీలామ్బుజకరామ్బుజామ్ ।
తప్తహాటకసఙ్కాశాం పఙ్కజోదరసప్రభామ్ ॥ 14

హరిద్రాన్తరతుల్యాభాం దీవ్యన్తీం కుటిలాలకామ్ ।
శరత్పూర్ణేన్దువదనాం తామ్బూలేన మనోహరామ్ ॥ 15

కర్ణాన్తనేత్రయుగళాం విడమ్బితరవిప్రభామ్ ।
అభూతపూర్వసౌన్దర్యాం సాక్షాత్ లక్ష్మీమివ స్థితామ్ ॥ 16

దృష్ట్వా చ మునయస్సర్వే విస్మయోత్ఫుల్లమానసాః ।
కోఽసౌ రాజసుతస్త్వేషః పృథివీం భోక్తుమర్హతి ॥ 17

ద్వాత్రింశల్లక్షణోపేతస్సాక్షాద్రామ ఇవాఽపరః ।
"కిమర్థమాగతస్త్వం" తు పృచ్ఛామ ఇతి చాబ్రువన్ ॥ 18

"ఆవాసః కుత్ర తే మాతా కా వా తే జనకః కుతః ? ।
నామధేయం చ కిం వా తే బ్రూహి రాజన్ అశేషతః"॥ 19





తలపాగను ధరించి, యెడమచేతియందు కత్తినిబూని, తాంబూల చర్వణముచే నింపగు మనోహరమైన చిరునగవుతోకూడిన వదనకమలము కలిగినవాడును, 10

కస్తూరీ పరిమళముచే దిక్కులను పరిమళింపజేయువాడును, సద్యోవికసిత పద్మ పత్రనేత్రుడును, శంఖమునుబోలిన కంఠము కలవాడును, మహాభుజములు కలవాడును, 11

జగత్తును మోహింపజేయు సౌందర్యము కలిగినవాడును, మన్మథాకారుడును, బంగరు యజ్ఞోపవీతధారియు, సుకుమారములగు నవయవములు కలవాడును, మనోహరుడునునగు శ్రీహరి 12

యజ్ఞవాటికలో మహాత్ములందరు గుమిగూడియుండు మధ్య భాగమున ప్రవేశించెను. మునులందరును కమలనయనుని కనులారగాంచియు, 13

వేశ్యవలె వేషమును ధరించి, చేతియందొక కమలమును విలాసముగబూని, మేలిమిబంగారు ఛాయకలిగి, పద్మమధ్యము నందలి వర్ణమువంటి కాంతి కలిగినదానిని, 14

పచ్చనికాంతికలిగి, ప్రకాశించుచున్నదై, కుటిలకుంతలయై, శరత్కాలచంద్రునిబోలు ముఖముకలదై, తాంబూలముచే మనోహరురాలైనదానిని, 15

ఆకర్ణాంత విశాలనేత్రములుకలదై సూర్యతేజము ననుకరించు చున్నదై, మునుపెన్నడు కని విని యెఱుంగని సౌందర్యముకలదై, సాక్షాల్లక్ష్మివలెనున్న యామెను, 16

కాంచియు మునులందరును మహదాశ్చర్యావిష్టమానసులైరి. ఈ రాజ కుమారుడెవరు? ఈతడు భూమినేలుటకు తగియున్నాడు. 17

ముప్పది రెండు లక్షణములతోగూడి సాక్షాత్ శ్రీరామచంద్రునివలె రాణించు చున్నాడు. "నీవిట కెందులకేతెంచితి"వని యడుగుదుమా యని తమలో తాము సంప్రదించుకొనిరి. 18

మునులిట్లనిరి, "రాజా! నీ నివాసమెచ్చట? నీ తల్లిదండ్రులెవరు? నీ పేరేమి? సర్వము నెఱుంగబల్కుమ"ని యడిగిరి. 19

శ్రీ భగవాన్ -
“నాహం రాజా న వా విప్రః కాచిజ్జాతిశ్చ నైవ మే ।
న చ మాతా న చ పితా నైవాఽఽవాసశ్చ కుత్రచిత్ ॥ 20

సర్వావాసస్సర్వభక్షః స్సర్వగస్సర్వరూపధృత్ ।
నిర్నామా నిర్గుణశ్చాఽహం యుష్మాన్ ద్రష్టుమిహాగతః॥ 21

భవన్తస్తపసా శ్రేష్ఠా వేదవేదాన్తపారగాః ।
వదన్త్వౌదుమ్బరీ సర్వా వేష్టితా వ్యాఘ్రవాససా ॥ 22

స్పృష్ట్వోద్గానం కథం త్వత్ర సమ్భవేన్మునయోఽమలాః”।
ఏవమాదిక్రియాలోపం పృష్టవాన్ యజ్ఞసంసది ॥ 23

మునయస్తేఽథ సమ్భూయ “వపాకాలస్తు గచ్ఛతి” ।
ఇతి తే త్వరితాస్సర్వే సమిద్ధే జాతవేదసి ॥ 24

పుణ్యగన్ధం వపాహోమం చక్రుశ్శాస్త్రోక్తమార్గతః ।
సోఽపి వేగాత్తత్ర గత్వా శఙ్ఖచక్రగదాధరః ॥ 25

శ్రీవత్సవక్షా నిత్యశ్రీః సర్వాభరణభూషితః ।
వపాం జగ్రాహ పాణిభ్యాం కోటిసూర్యసమప్రభః ॥ 26

తదా తు మునయస్సర్వే ప్రభయా స్తిమితేక్షణాః ।
తస్థుస్తపోధనాస్తత్ర క్షణం చిత్రార్పితా ఇవ ॥ 27

‘ప్రీతోఽహ’ మితి తాన్ సర్వానుక్త్వాఽదృశ్యో బభూవ హ।
మునయశ్చ తదా ప్రీతాః ‘సాక్షాద్విష్ణుస్సమాగతః ॥ 28





**శ్రీభగవానుఁడిట్లనియెను.**
“నేను రాజునుకాను. బ్రాహ్మణుడను కాను. నాకే జాతియునులేదు. నాకు తల్లి లేదు. తండ్రి లేదు. నాకెచ్చటను యిల్లులేదు. 20

అంతటను నివసించియుండువాడను, సర్వభక్షకుడను, అంతటను తిరుగుచుండు వాడను, సమస్త రూపములను ధరించువాడను. (అనేక వేషములను వేయువాడను) ఇదే పేరని నిర్దేశింపబడని వాడను. (నాకొకపేరు లేదు) ఎట్టి హేయగుణములును లేనివాడను. మిమ్ము దర్శించుటకై యిటకేతెంచితిని. 21

మీరు తపస్సుచే శ్రేష్ఠమైనవారు. వేదవేదాంతములనాసాంతముగ చదివిన వారు. కాని దీనికి ప్రత్యుత్తర మొసంగుడు. యీ ఔదంబరీ యంతయు పూర్తిగా పులిచర్మముచే చుట్టబడియున్నదిగదా! 22

దానిని స్పృశించి యుద్గానమొనర్చుట యెట్లు సంభవించునో నాకు చెప్పుడు. “మీరు మునులైనను తెలివితప్పినట్లున్నారే” అని యిట్లాయజ్ఞ సదస్సులోనిట్టి క్రియాలోపమును జూపి ప్రశ్నించెను. 23

అంత నా మునులేకీభవించి వపాయజ్ఞ కాలము గడచుచున్నదని త్వరపడిన వారై అగ్నిహోత్రమును మండింపజేసి, 24

శాస్త్రోక్తరీతిగా పవిత్ర పరిమళముగల వపాహోమమును చేయు చుండగా శ్రీమన్నారాయణుడా హోమగుండమును సమీపించి, శంఖచక్రగదాధారియై,25

శ్రీవత్సచిహ్నిత వక్షస్థలుడై, నిత్యశోభాయుక్తుడై, సర్వాభరణ భూషి తుడై, కోటిసూర్య ప్రభాభాసమానుడై వపను చేతులతో తీసికొనెను. 26

అపుడు మునులందరును వాని ప్రభచే మిరుమిట్లు గొలుపబడిన నేత్రములుకలవారై చిత్రించబడిన బొమ్మలవలె క్షణకాలము నిలచిపోయిరి. 27

అంతట శ్రీమహావిష్ణువు “మునులారా! నేను తృప్తిచెందితినని వారందరితో పలికి యంతర్ధానమయ్యెను. మునులు సాక్షాత్ శ్రీమన్నారాయణుడే వచ్చెనని సంతసించిరి.

అస్మాకం భాగ్యమతులం జీవితం చ సుజీవితమ్' ।
ఇతి యాగక్రియాశేషం చక్రుః కౌతుకసమ్భ్రమాత్ ॥ 29

ఏతత్సర్వం సమాఖ్యాతం జాబాలిమునినా పురా ।
అన్యచ్చ కథితం తేన తచ్చాహం కథయామి వః ॥ 30

### వృద్ధస్య కుమారధారాస్నానేన కౌమారప్రాప్తిః

పురా తు వేఙ్కటాధీశః చచార గిరిమూర్ధని ।
కుమారస్సన్విశాలాక్షః కోమలాఙ్గో మనోహరః ॥ 31

వృద్ధః కశ్చిద్ద్విజో దృష్టః తేన జర్ఘరితాకృతిః ।
భగ్నదృష్టిర్భగ్నజానుః క్షుత్తృష్ణాపరిపీడితః ॥ 32

మార్గభ్రష్టో వనే తత్ర కుత్రచిచ్ఛైలమాశ్రితః ।
'క్వ వా గతోఽసి కౌణ్డిన్య? శతవృద్ధం విహాయమామ్' ॥ 33

ఇతి జల్పన్ముహుశ్శుష్కకణ్ఠోష్ఠపుటతాలుకః ।
తత్రస్థేన కుమారేణ 'కిమర్థమిహ జల్పసి ॥ 34

న కశ్చిదత్ర మనుజః కౌణ్డిన్యః కుత్ర తిష్ఠతి'? ।
ఇత్యుక్తః ప్రాహ వృద్ధశ్చ నితరాం మృతవానహమ్ ॥ 35

కథం గచ్ఛామ్యహం తావదాశ్రమం దూరతస్స్థితమ్ ।
శౌచాచారక్రియాఽశక్తం రిక్తం బన్ధువివర్జితమ్ ॥ 36

కిమర్థం స్థాపయత్యస్మిన్ లోకే మాం దుర్బలం విధిః' ।
ఏవం బ్రువతి తస్మింస్తు నిర్హేతుకదయానిధిః ॥ 37





మరియు "మాభాగ్యమే మహాభాగ్యము. మాజీవితమే ధన్యజీవితమని కుతూహలముతోను సంభ్రమముతోను మిగిలిన యాగక్రియలను సమాప్తి గావించిరి. 29

ఈ చరిత్ర అంతయు పూర్వము జాబాలిమునిచే చెప్పబడినది. ఇంకను నాతడు చెప్పినదానిని మీకు వినిపింతు"నని మరల సూతుడు చెప్పనారంభించెను. 30

### ముదుసలి కుమారధారలో స్నానముచేసి యువకుడగుట

పూర్వమొకప్పుడు వేంకటాచలపతి విశాలవక్షస్థలము కలిగి సుకుమారావయవములు కలిగి మనోహరమగు బాలునిరూపము ధరించి క్రీడాద్రియందు విహరించుచుండెను.

అప్పుడు శిధిలమగు నాకారముకలిగి, చూపుమందగించి, కాళ్ళ పట్లు సడలి ఆకలిదప్పులచే బాధింపబడుచుండు నొక బ్రాహ్మణ వృద్ధుడు గానుపించెను. 32

దారిని తప్పి యావనమున నొకానొక పర్వత ప్రదేశమున కూర్చుండి యావృద్ధుడు కౌండిన్యా! నూరేండ్ల వృద్ధుడనగు నన్ను విడచి యెచటికేగితివి? 33

అని గొంతుయెండిపోవ, పెదవులు, దవడలు తడియారుచుండ, పైవలెనే పలుమారుచ్చరించుచు, విలపించుచుండెను. 34

అంత నా కుమారరూపధారియగు వేంకటాచలపతి యావృద్ధుని సమీపించి "అయ్యా! ఎందులకిట్లు పలుమారుచ్చరించుచున్నావు? ఇచ్చట మనుష్యుడే కానరాకున్నాడు. ఇక కౌండిన్యుడను వాడెచ్చట? 35

అని అడుగగా నా వృద్ధుడు "అయ్యో! చచ్చితిని. దూరముగానున్న ఆశ్రమమునకు నేనెట్లు చేరుదును? శాస్త్రోక్తమైన శౌచక్రియలను, ఆచారములను, చేయుటకశక్తుడను, దరిద్రుడను, బంధు శూన్యుడను. 36

బలహీనుడనగు నన్ను చతుర్ముఖుడేల యీ లోకమున జీవింప జేయుచున్నా"డని విలపింపసాగెను. అతడిట్లేడ్చుచుండగానంత నిర్హేతుక కృపానిధియగు వేంకటాచలపతి కుమారరూపముతో నుండి 37

కుమారః ప్రాహ తం వృద్ధం సోపహాసమిదం వచః ।
‘తవ విప్ర! శరీరం చ జరితం పలితం తథా ॥ 38

లమ్బతే పక్ష్మణీ త్వక్చ న చ పశ్యసి కిఞ్చన ।
అతః పరం చ విప్రేన్ద్ర జీవనేచ్ఛా తవాఽస్తి కిమ్? ॥ 39

న వా పూర్వోక్త వాక్యం తు సత్యం వా వద సువ్రత’
ఇత్యుక్తః ప్రాహ విప్రోఽపి ‘నాస్తీచ్ఛా జీవనే మమ ॥ 40

కిన్తు నిత్యాని కర్మాణి జ్యోతిష్టోమముఖాని చ ।
నాఽనుష్ఠితాని దేవానామృణీ కథమహం పునః ॥ 41

త్యక్ష్యామి దేహం భో రాజన్! సత్యమేవ బ్రవీమి తే’
ఇత్యుక్తః ప్రాహ తం విప్రం గృహాణేమం కరం’ త్వితి ॥ 42

సోఽపి తత్కరమాలమ్బ్య శనైస్తేన జగామ చ ।
క్వచిత్ప్రస్రవణం పుణ్యం దర్శయిత్వా శుభోదకమ్ ॥ 43

‘స్నానం కుర్వత్ర గచ్ఛావః తవాఽశ్రమపదం తతః ।
ఇత్యుక్తస్తేన విప్రేన్ద్రః స్నాత్వా తత్రోత్థితః పునః ॥ 44

అభూదభూతపూర్వశ్చ కుమారః షోడశాబ్దకః ।
కుమారోఽపి సహస్రాక్షః సహస్రవదనోఽభవత్ ॥ 45

సహస్రమూర్ధా విశ్వాత్మా సహస్రభుజమణ్డితః ।
తత్ర దేవాస్సమాజగ్మురాకాశే విస్మితాః పునః ॥ 46

పుష్పవృష్టిర్మహత్యాసీత్ దేవదున్దుభయస్తదా ।
నేదుస్సర్వేఽపి తం దేవాః తుష్టువుః స్తోత్రసత్తమైః ॥ 47





యా వృద్ధునితో పరిహాసపూర్వకముగా “బ్రాహ్మణుడా! నీ శరీరము శిథిలమై యున్నది. ముసలితనముచే తెల్లగా పాలిపోయున్నది. 38

కనుతెప్పలు చర్మము వ్రేలాడుచున్నవి. నీ కనులకేదియు కానరాకున్నది. ఇంకను బ్రాహ్మణశ్రేష్ఠా! నీకు జీవించవలెనని యాశగా నున్నదా? 39

లేదా? నీవిపుడాడిన మాట సత్యమేనా? తెలుపుమ”ని యడుగగా నావృద్ధుడు ‘రాజా! నాకు జీవింపవలెనను నాశలేదు. 40

కాని నిత్య కర్మలనుగాని జ్యోతిష్టోమాదులనుగాని చేసినవాడను కాను. దేవతలకు ఋణపడియున్నాను. 41

కావున నేనెట్లు శరీరమును విడచుటకు సమ్మతింతును? నామాట నిజమేయని తెలిపెను. అంత వేంకటాచలపతి “అయినచో నో విప్రా! ఈ నా చేతిని పట్టుకొనుమ”ని చెప్పెను. 42

వృద్ధుడును వారి చేతిని పట్టుకొనిన పిమ్మట నెమ్మదిగా నాతనితోనేగి, యొకచో నిర్మలోదకములుగల ప్రవహించుచున్న పవిత్రనదిని చూపి (శ్రీహరి యిట్లనియెను)

“ఇచ్చట స్నానముచేసిన పిమ్మట నీ ఆశ్రమమున కేగుదమ”ని పలుకగా నా వృద్ధుడు నందు స్నానమాచరించిలేచెను. 44

వెంటనే పూర్వమెన్నడునులేని పదునారు సంవత్సరములుకల బాలుడుగానాయెను. కుమారరూపధారియగు వేంకటాచలపతియు వేయికనులును వేయిముఖములును గలవాడాయెను. 45

వేయిశిరస్సులు కలిగి ప్రపంచమునకంతయు నంతరాత్మయై వేయిభుజములచే నొప్పుచు ప్రకాశించెను. దేవతలాశ్చర్యమునుజెంది యాకాశమున నిలచియుండిరి.

గొప్ప పుష్పవర్షము కురిసెను. దేవదుందుభులు మ్రోగెను. దేవతలందరును నాతని నుత్కృష్టస్తోత్రములచే స్తుతించిరి. 47

దేవః ప్రాహ ద్విజం వృద్ధం 'కురు కర్మాణి సర్వతః ।
కర్మానుష్ఠానసిద్ధ్యర్థే ధనం దత్తం చ తే బహు' ॥ 48

ఇత్యుక్త్వా తం ద్విజశ్రేష్ఠం తత్రైవాఽన్తరధీయత ।
సమ్భూయ దేవాస్సర్వేపి ప్రోచుర్వాక్యమిదం తదా ॥ 49

'అయం వృద్ధః కుమారోఽభూద్యస్మాత్తస్మాదియం నదీ ।
కుమారధారే'తి సదా లోకే ఖ్యాతిం గమిష్యతి ॥ 50

త్రికాలమత్ర యస్స్నాతి త్రిమాసం విజితేన్ద్రియః
బలీ పలితనిర్ముక్తో వజ్రకాయో భవేన్నరః ॥ 55

సర్వపాపవినిర్ముక్తో యాతి విష్ణోః పరం పదమ్'
ఇత్యుక్త్వా త్రిదశాస్సర్వే జగ్ముర్విస్మితమానసాః ॥ 52

ఇతి జాబాలికథితం తదుక్తం భవతాం మయా ।
య ఇదం శృణుయాన్మర్త్యో లభతే స్నానజం ఫలమ్ ॥ 53

*ఇతిశ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే మహర్షియజ్ఞవాటం*
*ప్రతి రూపాన్తరేణ భగవదాగమన జలధారాదివర్ణనం*
*నామ సప్తత్రింశోఽధ్యాయః.*





అంతట దివ్యరూపుడగు వేంకటాచలపతి యావృద్ధునితో "అయ్యా! ఇక నీవు నిత్యనైమిత్తికాదులనొనర్పుము. వాటికివలయు నధికమగు ద్రవ్యమును కూడ నీకొసంగితిని. 48

అని యా బ్రాహ్మణునితోబలికి యచ్చటనే యంతర్ధానమాయెను. అంతట దేవతలందరును కలసి యిట్లనిరి. 49

వృద్ధుడిట స్నానమాచరించి కుమారుడయ్యెనుగాన, నీనదికి "కుమారధార" యనుపేరు లోకమున సుప్రసిద్ధము కాగలదు. 50

మూడుమాసములేనరుడింద్రియ నిగ్రహముకలిగి మూడువేళల యందీనదియందు స్నానమాచరించునో యాతడు ముసలితనముచే వచ్చిన ముడుతలు, వైవర్ణ్యము మొదలగునవిలేక వజ్రకాయు డగును. 51

సర్వపాప విదూరుడై మోక్షసామ్రాజ్యమునందగలడ"ని పలుకుచు దేవతలందరును ఆశ్చర్యహృదయులై తమ తమ లోకములకేగిరి. 52

ఓ మునిశ్రేష్ఠులారా! ఇట్లు జాబాలిచే చెప్పబడినదానిని మీకు తెలిపితిని. దీనిని భక్తిశ్రద్ధలతో వినిన మనుజుడు కుమారనదీస్నాన ఫలమునందగలుగును. 53

**ఇది శ్రీవరాహ పురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున**
**మహర్షి యజ్ఞవాటమును గూర్చి మారురూపమున భగవంతుడువచ్చుట, జలధారాదులను**
**వర్ణించుటయను ముప్పదియేడవ యధ్యాయము.**

# అథ అష్టత్రింశోఽధ్యాయః

## భ్రష్టరాజ్యస్య శంఖణనృపస్య రాజ్యప్రాప్తిక్రమః

శ్రీ సూతః :-
వాల్మీకినా మునీన్ద్రేణ కిఞ్చిదుక్తం శ్రుతం మయా ।
తదుచ్యతే మయా యూయం శృణుధ్వం మునిసత్తమాః॥ 1

సాఙ్కాశ్యే సోమవంశీయః శఙ్ఖణః పృథివీపతిః ।
అనేకదేశసహితం బహువిస్తారసంయుతమ్ ॥ 2

పరమ్పరాగతం రాజ్యం చక్రేఽఖణ్డపరాక్రమః ।
స కదాచిన్మహారాజః కృతపుణ్యవిపర్యయాత్ ॥ 3

సామన్తరాజభిస్సర్వైః హృతరాజ్యో మహీపతిః ।
తస్మాత్సభార్యస్సామాత్యో దేశాన్నిర్గత్య దుఃఖితః ॥ 4

దక్షిణాం దిశమాసాద్య రామసేతుం దదర్శ హ ।
తత్ర స్నాత్వా శనైః పశ్చాత్ ఆజగామ నదీం తతః ॥ 5

సువర్ణముఖరీం తత్ర స్నాత్వా చోత్తరతీరతః ।
పాద్మం సరస్సమాగమ్య తత్ర స్నానం చకార సః ॥ 6

నిత్యం చ విధివత్కృత్వా న్యవసద్దుఃఖపీడితః ।
"రాజ్యాద్భ్రంశో వనే వాసః స్వామిత్వం చ హృతం పరైః ॥ 7

పారతన్త్ర్యం మహద్దుఃఖం మరణాదతిరిచ్యతే ।
భవితా జీవనం కస్మాత్ క్వ వా గచ్ఛామి కా గతిః" ॥ 8

ఇతి శోకసమావిష్టః తస్థౌ నిద్రాముపాగతః ।
అశరీరా జగాదైనం తదానీం శోకపీడితమ్ ॥ 9





# ముప్పది ఎనిమిదవ అధ్యాయము

## రాజ్య భ్రష్టుడగు శంఖణ రాజునకు మరల రాజ్యము లభించుట

శ్రీ సూతుడు :-
సూతుడు శౌనకాది మహామునులతో "మునిశ్రేష్ఠులారా! మునీంద్రుడగు వాల్మీకియొక విషయమును చెప్పగావింటిని. దానిని మీకు తెలిపెదను వినుడు. 1

సాంకాశ్యమున చంద్రవంశీయుడగు శంఖణనృపతి అనేక దేశములతో కూడి మిక్కిలి విస్తారమును, 2

వంశక్రమాగతమునగు రాజ్యమునద్వితీయ పరాక్రమముతో పాలించెను. కొంత కాలమున కారాజు తానొనర్చిన పాప మూలమున, 3

సామంతరాజులచే రాజ్యము హరింపబడి, భార్యతోడను, మంత్రుల తోడను దేశమునుండి బహిష్కరింపబడి మిక్కిలి, దుఃఖించుచు, 4

దక్షిణ దిక్కునకేతెంచి, శ్రీరామచంద్రుడు నిర్మించిన సేతువును సందర్శించి, యందు స్నానమాచరించి, యనంతరము 5

సువర్ణముఖరీనదికి మెల్లిగానేగి యచ్చటను స్నానమొనర్చి, యుత్తరతీరమునందలి పద్మసరోవరమున మునింగి, 6

యథావిధిగ నిత్యకర్మలనాచరించి దుఃఖపీడితుడై "అయ్యో! రాజ్యమా పోయినది. వనమున నివాసమొనర్పవలసి వచ్చినది. సామంతులచే నా యాధిపత్యమ పహరింపబడినది. 7

పరాధీనముగానుండి బ్రతుకుట మరణముకంటె క్లిష్టమైనది. దేని వలన జీవిత నిర్వాహమొనర్తును? ఎచటికేగుదును? ఏమి గతి?" 8

యని మిగుల విలపించుచు నిద్రించెను. అంత నొక యశరీర వాణి వానికిట్లు విన్పించెను. "మహాత్మా! నీవు దుఃఖించవలదు. నీవు బుద్ధిమంతుడవు. 9

"మా శుచస్త్వం మహాబాహో ధైర్యమాలమ్బ్య బుద్ధిమాన్।
త ఉత్తరదిగ్భాగే క్రోశమాత్రే మహాగిరిః ॥ 10

వేఙ్కటాచల ఇత్యేవ ప్రథితః పృథ్వీతలే ।
ఆపన్నకామధేనుర్యః శోకార్తానాం సురద్రుమః॥ 11

చిన్తామణిరివార్తానాం తత్రాఽస్తే కమలాపతిః ।
నిర్హేతుకదయాపూర్ణః శ్రితానామిష్టదః సదా ॥ 12

తత్రాఽస్తే పద్మినీ కాచిత్ ఫుల్లపఙ్కజశోభితా ।
"స్వామిపుష్కరిణీ" త్యేవ నామతః ప్రథితా శుభా ॥ 13

తత్పశ్చిమతటే శ్రీమాన్మహావల్మీకభూధరః ।
ఉత్తిష్ఠ తత్ర గచ్ఛ త్వం తత్తీరే కుటికాం కురు ॥ 14

తత్ర స్థిత్వా త్రిసన్ధ్యం వై తత్రైవ స్నానమాచరన్ ।
తత్ర స్థితం వేఙ్కటేశం భావయిత్వా చ బుద్ధితః ॥ 15

చతుర్భుజం శఙ్ఖచక్రే దధానం వరదం హరిమ్ ।
అభ్యర్చయన్మాసషట్కం శ్రద్ధాభక్తిసమన్వితః ॥ 16

నివస త్వం మహాబాహో స్వామిత్వం ప్రాప్స్యసి ధ్రువమ్"।
తచ్ఛ్రుత్వా వచనం తస్యా గతశోకః ప్రసన్నధీః ॥ 17

ఆరురోహ గిరేశ్శృఙ్గం పుణ్యం పరమపావనమ్ ।
చమ్పకాశోకపున్నాగచూతధాత్రీసమన్వితమ్ ॥ 18

చన్దనాగరుహిన్తాలరక్తచన్దనభాస్వరమ్ ।
చమరీమృగసాహస్రం కస్తూరీమృగసేవితమ్ ॥ 19





ధైర్యమవలంబింపుము. ఇటనుండి నీవు ఉత్తరదిక్కుగా క్రోశమాత్ర దూరముననున్న

వేంకటాచలపర్వతమని భూలోకమున విఖ్యాతిని గాంచినదియు, దీనులపాలిటి కామధేనువైనదియు, దుఃఖపీడితులకు కల్పవృక్షమును, 11

ఆపదలోనున్నవారికి చింతామణియు, నగు పర్వతరాజము కలదు. ఆ పర్వతమున నిర్హేతుకకృపానిధియు, ఆశ్రితుల కభీష్టి తములనొసంగు శ్రియఃపతి నివసించు చున్నాడు. 12

ఆ పర్వతముననే సద్యోవికసిత పద్మశోభితమగు "స్వామి పుష్కరిణి"యను పేరుగల సుప్రసిద్ధమైన, మంగళ ప్రదమగు సరోవరమొందుగలదు. 13

దానికి పడమటి తీరమున గొప్ప వల్మీక పర్వతముకలదు. నీవులెమ్ము. అచటికేగి చిన్న కుటీరమును నిర్మించుకొని 14

అక్కడ నివసించి యుండి మూడువేళలయందు నానదియందు స్నానమొనర్చుచు, వేంకటాచలపతిని మనమున ధ్యానించుచు, 15

చతుర్భుజుడును శంఖచక్రధారియు భక్తాభీష్టప్రదుడునునగు శ్రీహరిని భక్తిశ్రద్ధలతో నారుమాసములు పూజించుచున్నచో 16

నీవు తప్పక మరల రాజ్యాధిపత్యమునందకలుగుదువ"ని యాకాశవాణి వినుపించెను. ఆ మాటలను విని రాజు శోకమును వీడి నిర్మలాంతఃకరణుడై 17

పరమ పావనమైనట్టియు, సంపెంగ, అశోక, కొండమల్లి, మామిడి, ఉసిరి చెట్లతో కూడినదియు, 18

చందనాగరువృక్షములచే ప్రకాశించునదియు, అనేక వేల చమరీ మృగములచే సందడించునదియు, కస్తూరీమృగసంకులమును, 19

శుకకోకిలసన్నాదమయూరస్వనశోభితమ్ ।
ఏవం మనోహరం శృఙ్గమారుహ్య కనకోపమమ్ ॥ 20

మృగయామాస తత్తీర్థం చిహ్నైతస్తత్ర తత్ర వై ।
దదర్శ సరసీం తత్ర నిర్మలస్ఫటికోపమామ్ ॥ 21

తిలకాశోకపున్నాగవకుళైశ్చ విశోభితామ్ ।
రమ్యోపవనసంశుద్ధాం రక్తరాజీవరాజితామ్ ॥ 22

మత్స్యకచ్ఛపసమ్బాధాం తీరస్థతరుభాస్వరామ్ ।
పుష్పితాఽఽమ్రవనోపేతాం కేకికేకారవాకులామ్ ॥ 23

తిలకైర్బీజపూరైశ్చ వరైః శుక్లద్రుమైస్తథా ।
పుష్పితైః కరవీరైశ్చ భాణ్డీరైర్నిచుళైస్తథా ॥ 24

అశోకై స్సప్తపర్ణైశ్చ కేతకైరతిముక్తకైః ।
అన్యైశ్చ వివిధైర్వృక్షైః పుష్పితైశ్చ మనోహరామ్ ॥ 25

స్వామిపుష్కరిణీం దృష్ట్వా ప్రముమోద మహామనాః ।
కృత్వా తు కుటికాం తత్ర నివాసమకరోద్బుధః ॥ 26

స్నానం త్రిషవణం కుర్వన్ వేఙ్కటేశం సమర్చయన్ ।
వ్రతీ చ నియతాహారో మాసషట్కమవర్తత ॥ 27

తతస్స్వామిసరోమధ్యాదుదతిష్ఠన్మహాద్భుతమ్ ।
అనేక సూర్యసఙ్కాశం శోభయచ్చ దిశో దశ ॥ 28

దివ్యం విమానం తత్రైవ తస్థౌ దేవః శ్రియఃపతిః ।
శఙ్ఖచక్రగదాపాణిః శ్రీభూమిసహితః పరః ॥ 29

తత్ర దేవాస్సమాజగ్ముః బ్రహ్మాద్యా మునయోఽపి చ ।
సిద్ధా విద్యాధరాశ్చైవ కిన్నరాశ్చ దిశాధిపాః ॥ 30





చిలుకలు, కోకిలలు, నెమళ్ళుల సుస్వర ప్రతిధ్వనితమును, నగుచునిట్లు మనోహరమగు బంగరువంటి పర్వతశిఖరము నధిరోహించి 20

యచ్చటి చిహ్నములచే స్వామి పుష్కరిణీనదిని వెదకి నిర్మలమై స్ఫటికమణిని బోలిన యాతీర్థమును దర్శించెను. 21

అశోక, పున్నాగ, పొగడవృక్షశోభితమైన రమణీయములగు ఉప వనములచే సంవేష్ఠితమై, ఎఱ్రకలువలచే ప్రకాశించుచున్నదిన్ని, 22

మత్స్యములు, తాబేళులచే నిండినదియు, తీరమునందలి, వృక్ష రాజములచే రాజిల్లునదై, పూచిన పూతీగలుగల మామిడిచెట్లచే సుశోభితమై, ఆడ మగ నెమలికూతలచే సుమనోహరమైనదియు, 23

మాదీఫలవృక్షములు, బొట్టుగుచెట్లు గలదియు, పుష్పించిన తెల్లగన్నేరు, ఎఱ్రగన్నేరు, భాండీరాది వృక్షసందోహములు గలది, 24

అశోక వృక్షములతోను, ఏడాకుల అరటిచెట్లతోను, మిక్కిలి వికసించిన పువ్వులుగల మొగలిపొదలును, మరియు ననేకవృక్షములచే నందముగ నలరారుచున్నదియునగు

స్వామిపుష్కరిణీ నదిని గాంచి మిక్కిలి సంతసించెను. అచటనే చిన్న కుటీరమును నిర్మించుకొని నివసింపసాగెను. 26

మూడువేళల యందును పుష్కరిణిలో స్నానమాచరించి, వేంకటేశుని పూజించుచు, బ్రహ్మచర్యాది నియమములుకలిగి, ఆహార నియమమును పాటించుచు, ఆరు నెలలుండెను. 27

అంతనొకనాడు స్వామిపుష్కరిణీ మధ్యభాగమునుండి మహాద్భుతమును, కోటిసూర్యప్రభాభాసురమై పదిదిక్కులను వెలిగించుచుండు 28

ఒక దివ్యమగు విమానము బయటికివచ్చెను. ఆ విమానమున పరాత్పరుడైన శ్రియఃపతి శంఖచక్రగదాధారియై శ్రీభూ నీళా దేవులతో గూడియుండెను. 29

అచ్చటికి బ్రహ్మాది దేవతలును, మునీశ్వరులు, సిద్ధులు, విద్యాధరులు, కిన్నరులు, అష్టదిక్పాలకులు నందరును విచ్చేసిరి. 30

వసవ స్సప్తమునయః సాధ్యా రుద్రాస్సమాగతాః ।
భేరీమురజవాద్యాని నేదుశ్చాకాశవర్త్మని ॥ 31

గీతం నృత్తం చ వాద్యం చ చక్రుస్సర్వాశ్చ దేవతాః ।
తుష్టువుః పరమోదారై ర్వేదమన్త్రైర్దివౌకసః ॥; 32

ససమ్భ్రమం సముత్థాయ శఙ్ఖణః ప్రణిపత్య చ ।
స్తుత్వాఽథ దేవదేవేశం వ్యజిజ్ఞపదిదం నృపః ॥ 33

'దేవదేవ! జగన్నాథ! జగద్రక్షణతత్పర! ।
భవద్దత్తం క్రమాఽఽయాతం స్వామిత్వం మమ కేశవ! ॥ 34

హృతం రాజభిరాక్రమ్య రాజ్యాద్భ్రష్టోస్స్మభాగ్యతః ।
రక్ష మాం కరుణాసిన్ధో! మహోదార జగత్పతే! ॥ 35

న జానే వ్రతశీలం చ నియమం వా జపాదికమ్ ।
దిష్ట్యా దృష్టో మయా స్వామిన్నమోఘం దర్శనం తవ"
ఇత్యుక్తః కాలమేఘాభో బభాషేఽథ శ్రియః పతిః ॥ 36

శ్రీనివాసః :-

'మా శుచస్త్వం మయా దత్తం స్వామిత్వం పూర్వమాగతమ్।
యస్మాత్తవ మహాభక్తిః స్వామిపుష్కరిణీజలే ॥ 37

యే కేచన సమాగత్య స్నానం కుర్వన్తి సంయతాః ।
స్వామిపుష్కరిణీ తీర్థే స్వామిత్వం ప్రాప్నుయుర్నరాః ॥ 38

తేషాం వ్రతానుగుణ్యేన స్వామిత్వం భవతి ధ్రువమ్ ।
స్యాద్ధి తేషాం పరాధీనభావలేశః కదాఽపి న ॥ 39





వసువులు, సనకసనందనాది మహర్షులు, సాధ్యులు, రుద్రులు గూడ వేంచేసిరి. ఆకాశమార్గమున భేరీమృదంగాదివాద్యములు మ్రోగెను. 31

దేవతలందరు నృత్యగీతాదుల నొనరించిరి, గొప్పవేదమంత్రము లగు శ్రీసూక్తులచే స్తుతించిరి. 32

అనంతరము శంఖణనృపతియు సంభ్రమముతో లేచి సాష్టాంగముగ నమస్కరించి శ్రియఃపతిని స్తుతించి యిట్లని విజ్ఞాపించెను. 33

దేవాధిదేవా! జగద్రక్షకా! కేశవా! నీదయవలనే నాకు వంశ క్రమమున రాజ్యాధిపత్యము లభించినది. 34

సామంతరాజులు నా రాజ్యమును హరించిరి, దురదృష్ట వశమున రాజ్యభ్రష్టుడనైతిని. మహోదారా! జగత్ప్రభూ! కరుణానిధే! నన్ను రక్షింపుము. 35

వ్రతనియమములనుగాని, జపతపాది నియమములనుగాని యెఱుంగను. భాగ్యవశమున నిన్ను దర్శించితిని. నీ దర్శనము వ్యర్థముకాజాలదని ప్రార్థించెను. ఆ ప్రార్థనను విని నీలమేఘ శ్యాముడగు శ్రియఃపతి ఇట్లనియెను. 36

శ్రీనివాసుడు :-
"రాజా! నీవు విచారింపవలదు. నీకు పూర్వమునుండి వచ్చిన స్వామిత్వము మరల లభించినది. ఇదియంతయు నీకు స్వామిపుష్కరిణీ తీర్థమునందుగల భక్తికి ఫలమే".

ఎవరైనను సరియే, స్వామిపుష్కరిణీ తీర్థమున నింద్రియ నిగ్రహముకలవారై, నియమోపేతులై, స్నానమాచరించిన, మనుష్యులు స్వామిత్వమును బడయుదురు.

వారి వారి శ్రద్ధాభక్తుల ననుసరించి వారికి స్వామిత్వము సిద్ధించును. ఎన్నడును పరాధీన జీవిత మిసుమంతయును వారికి కలుగజాలదు. 39

త్వం చ గత్వా మహీపాల! కురు రాజ్యమకణ్టకమ్ ।
సమక్షం దేవదేవానామిత్యుక్త్వాఽన్తరధీయత ॥ 40

'స్వామిపుష్కరిణీశబ్దో రూఢస్తస్మిన్ సరోవరే ।
వ్యుత్పత్తిః కథితా యస్యాస్తీర్థానాం స్వామినీ యతః ॥ 41

స్వామిపుష్కరిణీత్యేవ తస్మాత్పూర్వం పురాతనైః ।
ప్రోక్తేదానీం భగవతా వ్యుత్పత్తిస్తస్య సమ్మతా ॥ 42

స్వామిత్వస్య ప్రదానాచ్చ స్వామిపుష్కరిణీత్వియమ్ ।
అహో! మహత్త్వం తీర్థస్య దర్శనం పాపనాశనమ్ ॥ 43

ధన్యాస్త్వేతే మహాభాగా ఏతద్విషయవాసినః ।
ఇత్యుక్త్వా త్రిదశాస్సర్వే యయుః ఫుల్లహృదమ్బుజాః ॥ 44

శఙ్ఖణోఽపి మహారాజస్సభార్యో హృష్టమానసః ।
అవరుహ్య గిరేస్తస్మాత్ స్వం చ దేశం జగామ హ ॥ 45

తత్రాజ్యహారిణస్సర్వే పరస్పరజిగీషయా ।
"మమ రాజ్యమిదం రాజ్యం మమై"వేత్యుద్యతాయుధాః ॥ 46

అన్యోన్యమాహతాస్సన్తః పరిక్షీణాశ్చ తేఽభవన్ ।
'మధ్యేఽస్మాకం న కస్యాఽపి రాజ్యం తస్యైవ తద్భవేత్ ॥ 47

ఇతి నిశ్చిత్య మనుజాః ప్రేరితా రాజభిస్తదా ।
గోదావరీతీరదేశే శఙ్ఖణం దదృశుర్ముదా ॥ 48





రాజా! నీవు వెళ్ళి రాజ్యమును నిరాటంకముగ పాలించు కొనుమని దేవతలందరు వినుచుండగా పలికి యచ్చటనే యదృశ్యుడాయెను. 40

ఆ సరోవరమునకు స్వామిపుష్కరిణీ తీర్థమను శబ్దము రూఢము(ముఖ్యము), నా సరోవరమన్ని నదులకు స్వామిని యగుటచే "స్వామినీ చాసౌ పుష్కరిణీ చ"యను వ్యుత్పత్తిచే నీ పేరు సార్థకము. 41

అందువలననే పూర్వులు దీనిని స్వామిపుష్కరిణియనియే చెప్పు చుందురు. ఇపుడా పుణ్యనదికి భగవంతున కభీష్టమగు వ్యుత్పత్తి, స్వామినం కరోతి పుష్కరిణీతి స్వామిపుష్కరిణీ. 42

అనగా దీనియందు స్నానమాచరించినవారికి స్వామిత్వము సిద్ధించుటచే, నిది స్వామిపుష్కరిణి యాయెను. ఈ తీర్థమహాత్మ్య మెంతయాశ్చర్యకరము? ఎంతటి పాపములనైనను దర్శన మాత్రముచేతనే పరిహరించు పుణ్యనది ఇది. 43

ఈ పుష్కరిణియందు స్నానమాచరించుచు నిచటనే నిత్యనివాస మొనర్చు మహాత్ములు ధన్యులు కదా! అని పలుకుచు దేవతలందరును ప్రహృష్టమానసులై తమ నివాసములకేగిరి. 44

శంఖణనృపతియు చాలా సంతసించినవాడై భార్యతోగూడ నా పర్వతము నుండి దిగి, తన దేశమునకేగెను. 45

శంఖణనృపతి రాజ్యమును హరించిన రాజులందరును పరస్పర జయకాంక్షతో ఈ రాజ్యము "నాది నాది" యని శస్త్రపాణులై, 46

ఒకరినొకరు హింసించుకొని నశించిపోయిరి. మధ్యలో మరెవరికిని యీ రాజ్యము రాజాలదు. ఇది శంఖణుని రాజ్యముగాన నాతనికే యిది లభింపగలదు. 47

అని ప్రజలందరును నిశ్చయించుకొని పెద్దలచే ప్రేరేపింప బడినవారై గోదావరీతీర దేశమున సంతోషముతో శంఖణుని గాంచిరి. 48

'తవ రాజ్యం మహాభాగ తుభ్యం దత్తం చ రాజభిః ।
ఆగచ్ఛ భుఙ్క్ష్వ రాజ్యం త దిత్యుక్తస్తైర్మహీపతిః ॥ 49

స్వకం దేశం యయౌ రాజా కామ్బోజం నామ నామతః।
తతస్సర్వేఽపి రాజానశ్శఙ్ఖణం చ వరాసనే ॥ 50

స్థాపయిత్వా జలైః పూతైరభిషిచ్య యయుః పురాత్ ।
సోఽపి స్వదేశమాసాద్య స్వామిత్వం ప్రాప్య పూర్వవత్ ॥ 51

వేఙ్కటేశప్రసాదేన చక్రే రాజ్యమకణ్టకమ్ ।
శ్రుతం మహత్త్వం తీర్థస్య మునయః కిం తపోధనాః? ॥ 52

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే భ్రష్టరాజ్యస్య శఙ్ఖణనృపస్య రాజ్యప్రాప్తిక్రమవర్ణనం నామ అష్టత్రింశోఽధ్యాయః.





"శంఖణ రాజా! నీ రాజ్యము రాజులచే మరల నీకే యొసంగబడినది. దానిని నీవువచ్చి యనుభవించు"మని యా పెద్దలచే రాజు ప్రార్థింపబడెను. 49

శంఖణుడును కాంభోజమను తన రాజ్యమునకేగెను. అచటి సామంతరాజులందఱు నాతనిని సింహాసనమున గూర్చుండ బెట్టిరి. 50

పవిత్రోదకములచే నభిషేక మొనరించి రాజ్యమున నాతనిని స్థాపించి స్వస్థానముల కేగిరి. శంఖణుడు పూర్వమువలె రాజ్యాధిపత్యము నొంది సుఖమందెను. 51

వేంకటాచలపతి దయతో శంఖణుడు ఇట్లు నిష్కంటకమగు రాజ్యమును బొంది సుఖించెను. ఓ తపోధనులగు మునీంద్రులారా! స్వామిపుష్కరిణీతీర్థ మాహాత్మ్యమును వింటిరి గదా! 52

ఇది శ్రీవరాహ పురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున రాజ్యభ్రష్టుడగు శంఖణ నృపతికి రాజ్యప్రాప్తిని వర్ణించుటయనెడు ముప్పదియెనిమిదవ యధ్యాయము.

# అథ ఏకోనచత్వారింశోఽధ్యాయః

## ఆత్మారామాఖ్య విప్రస్య సమ్పత్ప్రాప్తి క్రమః

శ్రీసూతః :-

వాల్మీకినా మునీన్ద్రేణ యదుక్తం తన్మయాఽపి హి ।
ఉక్తం తేనాఽన్యదుక్తం తత్ వక్ష్యతే శ్రూయతాం బుధాః॥ 1

మధ్యదేశే ద్విజః కశ్చిత్ ఆత్మారామ ఇతి శ్రుతః ।
మహాకులప్రసూతశ్చ దేవబ్రాహ్మణపూజకః ॥ 2

పితా చ తస్య ప్రథితః పృథివ్యాం బ్రాహ్మణోత్తమః ।
అత్యన్తం విష్ణుభక్తశ్చ వేదవేదాన్తపారగః ॥ 3

అసావపి వినీతశ్చ సర్వవిద్వత్పరిగ్రహః ।
పితర్యుపరతే తస్య క్రమాయాతం ధనం గతమ్ ॥ 4

వృత్తిశ్చ శిథిలా జాతా పూజ్యతా న చ కుత్రచిత్ ।
"మహాకులప్రసూతస్య మమేయం వృత్తిరీదృశీ॥ 5

అపకీర్తిర్మహత్యేషా పూర్వేషాం మమ సర్వదా ।
కిం కుర్మః కుత్ర గచ్ఛామ" ఇతి చిన్తామహామ్బుధౌ ॥ 6

మగ్నశ్శనైర్జగామాఽసౌ వేఙ్కటాద్రేస్సమీపగమ్ ।
ఆగత్య కాపిలం తీర్థం కపిలేశ్వరసన్నిధౌ ॥ 7

తత్ర స్నాత్వా తదారభ్య తీర్థేషు దశ సప్తసు ।
క్రమేణ స్నాతుమారేభే సమారుహ్య గిరిం వరమ్ ॥ 8

స్నానేన గతపాపశ్చ చిత్తనైర్మల్యసంయుతః ।
అధిత్యకాయామాసీనః చిన్తాశోకపరాయణః ॥ 9





# ముప్పది తొమ్మిదవ అధ్యాయము

## ఆత్మారామునకు సంపదలభించుట

శ్రీసూతుడు :-

మునిపుంగవులారా! వాల్మీకి మహర్షిచే చెప్పబడిన మరియొక వృత్తాంతమును చెప్పెద నాకర్ణింపుడని సూతుడునిట్లు చెప్పనారంభించెను. 1

మధ్యదేశమున మంచికులీనుడును దేవబ్రాహ్మణ పూజాతత్పరు డునునగు ఆత్మారాముడను బ్రాహ్మణుడుండెను. 2

ఆతని తండ్రియు నత్యంత విష్ణుభక్తుడై వేదవేదాంతపారగుడై భూమియందు మిక్కిలి ప్రఖ్యాతిని గనిన ద్విజశ్రేష్ఠుడైయుండెను. 3

ఈ పుత్రుడగు నాత్మారాముడు గూడ వినయ విధేయతలు గలిగి విద్వజ్జనులచే గౌరవింపబడుచు, కాలమును గడుపు చుండెను. కాని తండ్రి చనిపోయిన తరువాత పిత్రార్జిత ధనమంతయు తరిగిపోయెను. 4

కులవృత్తియు వానికి సన్నగిల్లెను. గౌరవమెచ్చటను లేకుండ పోయెను. అందుచే నాతడు "అయ్యో! గొప్ప కులమునపుట్టిన నాకిట్టి గతి సంప్రాప్తించెనుకదా!" అని దుఃఖించెను. 5

నా యిప్పటి స్థితి నా పూర్వులకు మిక్కిలి యపఖ్యాతికరము, ఏమి చేయుదును? ఎచటికేగుదునని చింతాసాగరమున మునింగెను. 6

అంతనొకనాడు యాదృచ్ఛికముగా, వేంకటాచల సమీపమున నున్న కపిలతీర్థమునకు వచ్చి కపిలేశ్వరుని దర్శించుకొనెను. 7

ఆ కపిల తీర్థమునందు స్నానమాచరించి, యటనుండి పర్వతము నధిరోహించి యటగల పదునేడు తీర్థములయందును క్రమముగా స్నానమొనరించుటకు ప్రారంభించెను. 8

అట్లు స్నానమొనరించుటచే పాపములు పోయి మనోనైర్మల్యము నందియు, పర్వత సమీపభూమిలో కూర్చుని, పశ్చాత్తాపమును, దానివలన కలిగిన దుఃఖమునందును నిమగ్నుడైయుండెను. 9

తత్సమీపగుహామధ్యే ధ్యానయోగపరాయణమ్ ।
సనత్కుమారం యోగీన్ద్రం దదర్శ జ్వలనోపమమ్ ॥ 10

'అదృష్టపూర్వో యోగీన్ద్రో వేత్తి సర్వమయం బుధః ।
పృచ్ఛామ్యేనం హితం కిఞ్చి' దితి కృత్వా ప్రణమ్య తమ్ ॥ 11

నిరయాధికదుఃఖేన దుఃఖితః పాపకర్మకృత్ ।
త్వామహం శరణం ప్రాప్తస్త్వం వేత్థ బ్రూహి మే హితమ్ ॥ 12

ఇతి భూమౌ పపాతాఽసౌ సాష్టాఙ్గం తస్య సన్నిధౌ ।
సోఽపి ధ్యాయంశ్చిరం కాలం వ్యాజహార మితాక్షరమ్ ॥ 13

'ఉత్తిష్ఠ వత్స కిం శేషే కృత్వా ఘోరం పురా భవే ।
పాపమస్మిన్ భవే పక్వే తస్మిన్ శోచసి కిం వృథా ॥ 14

పురా తు దానవిఘ్నాశ్చ ప్రత్యూహాశ్చ ప్రతిగ్రహే ।
సుఖస్థితానాం పీడాశ్చ త్వయా నానావిధాః కృతాః ॥ 15

కిఞ్చిత్ కిఞ్చిత్ ద్విజేభ్యో వా విత్తం దత్తం న తు త్వయా ।
గృహం క్షేత్రం పశుర్ధాన్యం వస్త్రమాభరణం తథా ॥ 16

అనాచారాః కృతా స్తత్ర న త్వాచారలవస్త్వయా ।
ప్రణతార్తిహరే విష్ణౌ ప్రణతాభీష్టదాయిని ॥ 17

న కృతో భక్తిలేశోఽపి కథం సౌఖ్యం భవిష్యతి ?
తథాఽప్యస్తి తవోపాయో వదామి శృణు సాదరమ్' ॥ 18

ఇతి కర్ణామృతం శ్రుత్వా వచః ప్రాహ కృతాఞ్జలిః ।
"దుఃఖసాగరమగ్నస్య మమ పోత ఇవాగతః ॥ 19





అచటనే సమీపమునందలి గుహమధ్యభాగములో ధ్యానయోగ పరాయణుని యగ్నిహోత్రునివలె ప్రకాశించుచున్న సనత్కుమార యోగీంద్రుని దర్శించెను. 10

ఇట్టి యోగీంద్రుని మున్నెన్నడును చూచి యుండలేదు. ఈతడు సర్వజ్ఞుడు. ఈతనిని నాకెద్దియైన హితమును తెలుపుమని వేడుకొందునని తలంచి ఆతని సమీపమునకేగి నమస్కరించెను. 11

ఆత్మారాముడిట్లనియెను "తపోధనా! నేను పాపాత్ముడను. నరకము కంటె అత్యధిక దుఃఖముతో దుఃఖించుచున్నాను. నిన్ను శరణు వేడుచున్నాను. నీవన్నియు నెఱుంగుదువు. నీవు నాకు హితమును తెలుపు"మని వేడుకొనెను. 12

ఇట్లనుచు నాతడు సాష్టాంగముగ భూమిపై పడెను. ఆ ముని పుంగవుడును చాలకాలమాలోచించి మితముగా నిట్లు పలికెను. 13

నాయనా! లెమ్ము. పూర్వజన్మమునచేసిన ఘోరమైనపాపము ఈ జన్మమున ఫలోన్ముఖముకాగా అనుభవించుచున్నావు. వగచి యేమి ప్రయోజనము? 14

పూర్వము నీవనేక దానములను చెడగొట్టితివి. నీవు స్వీకరించుటయందు ననేక విఘ్నముల నొనర్చితివి. సుఖముగా నుండువారల కనేకబాధలను చేకూర్చితివి. 15

నీవు కొంచెము కొంచెముగనైనను, ధనమును బ్రాహ్మణులకు దానము నీయ జాలవైతివి. గృహదాన, భూదాన, గోదాన, ధాన్యదాన, వస్త్రాభరణ దానములలో నొకటియైనను చేయనైతివి. 16

అనేకములగు ననాచారముల నాచరించితివి. ఆచారలేశమైనను నీయందు కానరాదు. ఆర్తత్రాణపరాయణుడును, భక్తాభీష్టప్రదు డునునగు 17

భగవంతునియందు భక్తి నీకు లేశమైనను లేకుండెను. అట్టి నీకు సౌఖ్యమెట్లు చేకూరును? అయినను నీకొక యుపాయమును చెప్పెదను. వినుము. 18

ఇట్లు మహర్షి పలుకగా ఆ అమృతమువంటి సాదరవాక్యములను విని యాత్మారాముడు జేతులుజోడించి "దుఃఖ సముద్రమున మునింగిన నాకు నీవు నావవలె లభించితివి. 19

ఆతపక్లిన్నసస్యానాం యథా వృష్టిస్తథా భవాన్ ।
నిధిర్యథా నిర్ధనానాం రోగిణాం వా యథా భిషక్ ॥ 20

తథా మయా భాగ్యలేశాత్ ఆప్తస్త్వం హి దయానిధిః ।
రక్ష మాం పాపినం ఘోరం దయయేక్షస్వ చక్షుషా" ॥ 21

ఇత్యుక్తః ప్రాహ యోగీన్ద్రః కారుణ్యాబ్ధితరఙ్గిత ః ।
"మహద్రహస్యం తత్త్వార్థం శృణు వత్స బ్రవీమి తే ॥ 22

## సనత్కుమారకథిత వ్యూహలక్ష్మీమన్త్రోద్ధారక్రమః

శ్రీ సనత్కుమారః :-
దయాలోలతరఙ్గాక్షీ పూర్ణచన్ద్రనిభాననా।
జననీ సర్వలోకానాం మహాలక్ష్మీ ః హరిప్రియా ॥ 23

సర్వపాపహరా సైవ ప్రారబ్ధస్యాఽపి కర్మణః ।
సంహృతౌ తు క్షమా సైవ సర్వసమ్పత్ప్రదాయినీ ॥ 24

తస్యా వ్యూహప్రభేదాస్తు లక్ష్మీః కీర్తిర్జయేతి చ ।
తత్ర యా వ్యూహలక్ష్మీః సా ముగ్ధా కారుణ్యవిగ్రహా ॥ 25

అనాయాసేన సా లక్ష్మీః సర్వపాపప్రణాశినీ ।
సర్వైశ్వర్యప్రదా నిత్యం తస్యా మన్త్రమిమం శృణు ॥ 26

వేదాదిమాయై మాత్రే చ లక్ష్మ్యై నతిపదం వదేత్ ।
పరమేతి పదం చోక్త్వా లక్ష్మ్యా ఇతి పదం తతః ॥ 27

విష్ణువక్షస్థితాయై స్యాన్మాయా శ్రీతారికా తతః ।
వహ్నిజాయాన్తమన్త్రోఽయమభీష్టార్థసురద్రుమః ॥ 28





ఎండవేడిమికి వడలియున్న సస్యములకు వర్షమువలెను. దరిద్రు నకు నిధివలెను, రోగులకు వైద్యునివలెను నాకు లభించితివి. 20

నాయదృష్టలేశమున దయానిధివగు నీవు లభించితివి. క్రూరపాపి నగు నన్ను రక్షింపుము. కరుణాకటాక్షమును నాపై ప్రసరింప చేయుము"ని ప్రార్థించెను. 21

ఆ ప్రార్థన కామునీంద్రుడు దయ ముప్పిరిగొనగా "నాయనా! బిడ్డా! ఇది పరమ రహస్యము. యదార్థవిషయమును తెలిపెదను. వినుము. 22

## సనత్కుమారుడు తెలిపిన వ్యూహలక్ష్మీమంత్రోద్ధారక్రమము

శ్రీ సనత్కుమారుడు:-
"కరుణారసము చొప్పిల్లెడు నేత్రములుకలదియు, పూర్ణచంద్రుని బోలు ముఖముకలదియు, సర్వలోకైక జననియునగు శ్రీ మహాలక్ష్మి శ్రీహరికత్యంత ప్రియభామిని. 23

బలవత్ప్రారబ్ధములగు సర్వపాపములను పోగొట్టుటలో సమర్థురాలా లక్ష్మియే. సకల సంపదల నిచ్చునదామెయే. 24

లక్ష్మి, కీర్తి, జయాయనునవి యామె వ్యూహభేదములు. వ్యూహలక్ష్మి రూపము ముగ్ధమును, కరుణామయముగను నుండును. 25

ఆమె అనాయాసముగనే సర్వపాపములను పరిహరింప చేయును. సర్వదా సకలైశ్వర్యముల నిచ్చును. ఆమెను జపించు మంత్రమును జెప్పెద వినుము. 26

"వేద" అనుపదము, "మాత" అనుపదము, "లక్ష్మ్యైనమః" అనుపదము, పిదప "పరమలక్ష్మ్యై" అనుపదమును 27

"విష్ణువక్షస్సి తాయై" అనుపదము, "మాయాశ్రీ తారికా" అను పదము, "వహ్నిజాయై" అను పదములను జేర్చి మంత్రముచ్చరింప వలెను. ఇది సర్వకామములకు కల్పద్రుమము. 28

ద్విభుజా వ్యూహలక్ష్మీః స్యాద్బద్ధపద్మాసనప్రియా ।
శ్రీనివాసాఙ్గమధ్యస్థా సుతరాం కేశవప్రియా ॥ 29

తామేవ శరణం గచ్ఛ సర్వభావేన సత్వరమ్" ।
ఇతి మన్త్రముపాదిశ్య దదృశే న చ కుత్రచిత్ ॥ 30

భీతోఽసౌ విస్మితశ్చైవ సన్తోషపులకాఞ్చిత ః ।
"అద్య మే రజనీ వృష్టా శుభా జన్మ చ సత్ఫలమ్" ॥ 31

ఇతి మన్త్రం శుచిర్భూత్వా జపన్నారుహ్య పర్వతమ్ ।
తత్ర తత్ర గిరౌ పశ్యన్ ఝరాన్ పర్వతనిర్గతాన్ ॥ 32

స్వామిపుష్కరిణీం ప్రాప శనైర్దిష్ట్యా మహాద్భుతామ్ ।
ఆకాశాదవరుహ్యాత్ర స్థితాం మన్దాకినీమివ ॥ 33

విరజామివ పాపఘ్నీం పుణ్యదాం పుణ్యసేవితామ్ ।
ఆత్మారామస్తథా తత్ర సస్నౌ శాస్త్రే యథోదితమ్ ॥ 34

స్నానే కృతే తస్య దేహో భారపాతే యథా లఘుః ।
తత ఉత్థాయ తత్పుణ్యం దదర్శ వనముత్తమమ్ ॥ 35

తత్ర దృష్టం మహద్ధామ విమానం సిద్ధసేవితమ్ ।
అనేకగోపురోపేతం మణ్డపానన్త్యసంయుతమ్ ॥ 36

అనేకరత్నఖచితం తప్తహాటకనిర్మితమ్ ।
గన్ధర్వనగరప్రఖ్యం దృష్టిచిత్తాపహారకమ్ ॥ 37

నృత్తవాదిత్రరుచిరం సురసఙ్ఘనిషేవితమ్ ।
"కిమిదం నిర్జనే దృష్టంవనేఽస్మిన్మహదద్భుతమ్" ॥ 38





ఆ వ్యూహలక్ష్మి రెండుభుజములుగలది. పద్మాసనమునుండి శ్రీనివాసుని వక్షస్థలమున నివసించునదై శ్రీ మహావిష్ణున కతిప్రియతమయై యుండును. 29

నీవన్ని విధములచేత నామెనే వెంటనే శరణువేడుము, అని యిట్లు వ్యూహలక్ష్మీ మంత్రమునుపదేశించి యంతర్హితు డాయెను. (ఎచ్చటను కాన్పించలేదు)30

ఆత్మారాముడంతట భయాశ్చర్యములుకలిగి సంతోషముచే నొడలంతయు పులకించుచుండ "నేడు కదా నాకు సుప్రభాతము. నాజన్మ చరితార్థమైనది. (నాకు సత్ఫలము సిద్ధించినది)". 31

అని తలంచి శుచిగానుండి మంత్రమును జపించుచు పర్వతము నధిరోహించుచు దారిలో యచ్చటచ్చట పర్వతమునుండి ప్రవహించుచుండెడి సెలయేరుల గాంచెను.

మెల్లమెల్లగా నడచుచు నాకాశమునుండి దిగివచ్చిన మందాకిని వలె నున్న స్వామిపుష్కరిణిని సమీపించెను. 33

విరజానదివలె పాపములను పోగొట్టునదియు, పుణ్యముల నిచ్చు నదియు, పుణ్యులచే సేవించబడునదియునగు నాతీర్థము నందాత్మారాముడు యథాశాస్త్రముగా స్నానమాచరించెను. 34

స్నానము నొనరించినంతనే బరువును దించిన శరీరమువలె నతిలాఘవముగా నయ్యెను. అంత నాతడులేచి పవిత్రమును, శ్రేష్ఠమునగు వనమును వీక్షించెను. 35

అందు సిద్ధపురుష సంసేవ్యమై అనేక గోపురములతోగూడి, శతాధికమండపములు కలదగు మహామందిరమొందు గాన్పించెను. 36

ఆ మందిరమనేక రత్నములచే చెక్కబడినదియు, పుటము పెట్టిన బంగారముచే నిర్మింపబడి గంధర్వ నగరమువలె ప్రఖ్యాతిని గాంచినదియు, కనులను, మనస్సును హరించునది యునై యున్నది. 37

నృత్తవాద్యాదులతో నలరారుచున్నదియు, దేవసంఘములచే సేవించ బడుచున్నదియు నగు నామందిర విమానముగాంచి నిర్జనవనమున నిట్టిమహాద్భుత విమానమెట్లు కనుపించెనని యాశ్చర్యపడెను. 38

ఇతి విస్మయసమ్ఫుల్లహృదయామ్భోరుహస్తదా ।
ద్రష్టుం విమానం తద్దివ్యం యయౌ పుణ్యఫలోదయః ॥ 39

దదర్శ తత్ర పుల్లాబ్జనయనం వేఙ్కటేశ్వరమ్ ।
శఙ్ఖచక్రధరం శ్రీశం వరావనతహస్తకమ్ ॥ 40

కిరీటమకుటోపేతం కుణ్డలాభ్యాం విరాజితమ్ ।
సర్వాభరణసమ్పూర్ణం పీతామ్బరధరం విభుమ్ ॥ 41

కోటికన్దర్పలావణ్యం శ్రీభూమిసహితం పరమ్ ।
“త్వమేవ పరమం ధామ త్వమేవ పరమా గతిః ॥ 42

త్వమేవ జగతాం స్రష్టా ధాతా హర్తా మహేశ్వరః” ।
ఇతి స్తుతం శివేనాపి విధినాఽపి స్తుతం సదా ॥ 43

ప్రణమ్యోత్థాయ సన్తోషాత్స్తోతుం గద్గదకణ్ఠధృత్ ।
సర్వం త్వమేవ జానాసి సర్వాత్మంస్త్వాం నమామ్యహమ్॥ 44

ఇతి ప్రణమ్య భూయోఽపి తూష్ణీం పశ్యన్ స్థితోఽగ్రతః ।
సర్వజ్ఞః కరుణారూపః శ్రీనివాసః పరాత్పరః॥ 45

జ్ఞాత్వా ముగ్ధశ్చ తం ప్రాహ ‘మా భైషీర్మా శుచః పునః ।
క్షాన్తం త్వయా కృతం సర్వం వ్యూహలక్ష్మీం విమృశ్య తత్॥ 46

ఐశ్వర్యం సుమహద్దత్తం దీర్ఘకాలానుబన్ధనమ్ ।
దీర్ఘమాయుశ్చ తే దత్తమారోగ్యం జ్ఞానశీలతా ॥ 47

మయా దత్తాన్ ద్విజశ్రేష్ఠ! భుఙ్క్ష్వ భోగాన్ బహూనపి’ ।
ఏవం బ్రువతి దేవేశే ప్రణనామ పునశ్చ తమ్ ॥ 48





అట్లాశ్చర్యపడి ఆ దివ్యవిమానమును, సమీపమునుండి జూచు వేడ్కతో తన జన్మసాఫల్యము సిద్ధించు కాలమాసన్న మగుటంజేసి దానివద్ద కేగెను. 39

అందు చక్కగా వికసించిన పద్మపత్రములవంటి నేత్రములు కలవాడును, శంఖ చక్రధారియు, శ్రియఃపతియు, (నభయ హస్తము కలవాడును) క్రిందకు వంగిన శ్రేష్టమగుచేయిని కలవాడునునగు శ్రీ వేంకటేశ్వరుని దర్శించెను. 40

కిరీట మకుటాలంకృతుడును, రెండుకుండలములచే ప్రకాశించువాడును, సర్వాభరణాలంకృతగాత్రుడును, పీతాంబరమును ధరించినవాడును, సర్వవ్యాపియును,

కోటి మన్మధులవంటి శరీరలావణ్యము కలవాడును, శ్రీ, భూదేవు లతో కూడిన వాడును, పరాత్పరుడును. బ్రహ్మ రుద్రాదులచే, ‘నీవే పరంజ్యోతి స్వరూపుడవు. నివే పరమగతి. 42

నీవే జగత్తునకు సృష్టినొనరించు బ్రహ్మయు, సంహారము నొనరించు రుద్రుడ’వని సన్నుతింపబడువాడును, నగు వేంకటాచలపతి నట సేవించుకొనెను. 43

సాష్టాంగముగ నమస్కరించి లేచి గద్గద కంఠముతో “సర్వము నెఱింగిన వాడవు నీవే. సర్వాంతర్యామియగు నీకు నమస్కార మ”ని స్తుతించెను. 44

అని, మరల నమస్కరించి మాటాడజాలక చూచుచు ముందు నిలచియుండెను. సర్వజ్ఞుడు కరుణాస్వరూపుడు పరాత్పరుడునగు, శ్రీనివాసుడు 45

ఆత్మారాముని నిష్కాపట్యము నెఱింగి “నాయనా! నీవు భయపడవలదు. విచారించ వలదు. వ్యూహలక్ష్మిని నీవు స్తుతించుటచే నీవు చేసిన పాపమంతయు క్షమింపబడినది. 46

నీకు చాలకాలమువరకు సుస్థిరముగానుండెడు గొప్ప యైశ్వర్య మీయబడినది. దీర్ఘమగు నాయుర్దాయము, ఆరోగ్యము, జ్ఞానము నొసంగబడినవి. 47

ఓ బ్రాహ్మణోత్తమా! నాచే నీయబడిన యీ భోగముల నన్నిటిని గూడ ననుభవించు మనెను. అంత, నాత్మారాముడు మరల నమస్కరించి, 48

ఉత్థాయ భూయో దేవం చ నాఽపశ్యత్పుణ్యకాననమ్ ।
అతిభీతః పరిక్రమ్య సరస్తీరం విమృశ్య చ ॥ 49

"స్వప్నో మతిభ్రమో వాఽపి మాయా వా సత్యమేవ వా?
న జానే దేవదేవేశ ! సత్యమేవ భవేత్తు వా" ॥ 50

ఇతి బ్రువన్ద్విజస్తస్మాదవరుహ్య గిరేస్తతః ।
పర్యన్తే వేఙ్కటాద్రేస్తు వాసం చక్రే ప్రసన్నధీః ॥ 51

యథేప్సితం సుఖం రేమే దీర్ఘకాలేన వై ద్విజః ।
ఇతి వాల్మీకినా పూర్వముక్తముక్తం మయా పున ః ॥ 52

*ఇతి శ్రీ వారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే*
*ఆత్మారామాఖ్య విప్రస్య సమ్పత్ప్రాప్త్యాదివర్ణనం*
*నామ ఏకోనచత్వారింశోఽధ్యాయః*

# అథ చత్వారింశోఽధ్యాయః

## కాపిలాదిసప్తదశతీర్థమాహాత్మ్యమ్

ఋషయః :-
వరాహాద్రికథా నృణాం శ్రోతౄణామమృతోపమా ।
వైకుణ్ఠాద్రేః కథాం శ్రోతుం భూయ స్తృష్ణా వివర్ధతే ॥ 1

దశసప్త చ తీర్థాని విద్యన్తే కనకాచలే ।
ఇతి పూర్వం త్వయా సూత! కీర్తితం హి ప్రసఙ్గత ః ॥ 2

బ్రూహి తేషాం తు తీర్థానాం మాహాత్మ్యం పుణ్యవర్ధనమ్ ।
ఇతి పృష్టః పునః ప్రాహ మునీనాహూయ సాదరమ్ ॥ 3





లేచి చూడగా నచ్చట వేంకటాచలపతినిగాని, పుణ్యవనమును గాని గన్పింపక పోయెను. అందువలన మిక్కిలి భయపడి సరస్తీరమునకు తిరిగి వచ్చెను. 49

"నేను కలగాంచితినా? లేక నాకు మతి భ్రమించినదా? ఇది అసత్యమా? సత్యమా? దేవాధిదేవా! ఇది సత్యమేయగునేమో! 50

అని తలంచుచు పర్వతమునుండి దిగి నిర్మలచిత్తముతో వేంకటాచలమువద్దనే తన నివాసమేర్పరచుకొనెను. 51

చాలకాల మావిప్రుడు సకలాభీష్టములను పొంది సుఖించెనని వాల్మీకి తెలిపిన యాత్మారాముని చరితమును మీకు తెలిపితినని సూతుడు పలికెను. 52

**ఇది శ్రీ వరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున**
**నాత్మారాముడను బ్రాహ్మణునకు సంపదలు ప్రాప్తించుటయనెడు**
**ముప్పది తొమ్మిదవ యధ్యాయము.**

# నలుబదియవ అధ్యాయము

## కపిలతీర్థాది పదునేడు తీర్థముల మాహాత్మ్యము

ఋషులు :-
ఋషులు సూతుని గాంచి యిట్లనిరి – వరాహాద్రికథ వినునట్టి మనుష్యులకు అమృతోపమానమై యుండును. ఈ వైకుంఠాద్రి కథ వినుటకు మాకు మిక్కిలి కుతూహలముగానున్నది. 1

కనకాచలమున పదునేడు తీర్థములున్నవని నీవు ప్రసంగవశమున మాకు చెప్పియుంటివి. 2

పుణ్యమును వృద్ధిపొందించెడు ఆ తీర్థముల మాహాత్మ్యమును తెలుపుమని యడుగగా సూతుడు మునులను సాదరముగా పిలిచి యిట్లనియెను. 3

శ్రీసూతః:-
తీర్థానాం చైవ మాహాత్మ్యం తేషాం వక్తుం చ కృత్స్నశః।
న శక్యం లేశతస్తేషాముచ్యతే శ్రూయతామిదమ్ ॥ 4

గిరేరధఃప్రదేశే తు కాపిలం లిఙ్గముత్తమమ్ ।
పాతాళే పూజితం పూర్వం కపిలేన మహాత్మనా ॥ 5

కుతశ్చిత్కారణాత్తత్తు లిఙ్గం పరమపావనమ్ ।
భిత్వా తు ధరణీం తస్మాన్నిర్గతం పూజితం సురైః ॥ 6

తల్లిఙ్గం స్థాపితం భూమౌ ప్రార్థితం సర్వదైవతైః ।
తదగ్రే భువముద్భిద్య నిర్గతా కపిలా పురా ॥ 7

తద్బిలం కాపిలం తీర్థం సర్వపాపప్రణాశనమ్ ।
తదూర్ధ్వదేశే శక్రస్య తీర్థం పరమపావనమ్ ॥ 8

అహల్యాసఙ్గసమ్భూతశాపమోక్షస్తు యత్ర తత్ ।
విష్వక్సేనసరస్తస్మాదూర్ధ్వం పుణ్యవివర్ధనమ్ ॥ 9

వరుణస్యాऽత్మజో యత్ర తపః కృత్వా సుదుస్తరమ్ ।
సారూప్యం చ హరేః ప్రాప్య సైనాపత్యమవాప హి॥ 10

పఞ్చాయుధానాం తీర్థాని తదూర్ధ్వం భాన్తి సత్తమాః ।
తదూర్ధ్వమగ్నికుణ్డం స్యాత్ దురారోహముపర్యతః ॥ 11

బ్రహ్మతీర్థం మహాహత్యామోచనం పుణ్యవర్ధనమ్ ।
మునీనాం చైవ సప్తానాం పుణ్యతీర్థాని సన్త్యతః॥ 12

దశాధికఫలం తేషాం తీర్థానాముత్తరోత్తరమ్ ।
ఏతేషాఞ్చైవ మాహాత్మ్యం మయా వక్తుం న శక్యతే ॥ 13





శ్రీసూతుడు:-
తీర్థరాజముల మాహాత్మ్యము నంతయు నెఱింగించుటకు శక్యము కాదు. వాటి మాహాత్మ్యమును కొలదిగ నెఱింగింతును. వినుడు. 4

పర్వతమునకు క్రింది ప్రదేశమున పాతాళమున కపిల లింగమును కపిలమహర్షి పూజించెను. 5

ఏదో యొక కారణమున నా పరమపావనమగు లింగము పాతాళమును భేదించి బయటకువచ్చి దేవతలచే పూజింపబడెను. 6

దేవతలందరిచే ప్రార్థింపబడి యాలింగము భూమియందు ప్రతిష్ఠింపబడెను. దానికి ముందుగా భూమినుండి పెల్లగిలి కపిలతీర్థముగూడ ఉద్భవించెను. 7

ఆ బిలమునకు కపిలతీర్థమను పేరు కలిగి పరమపావనమై యున్నది. దానికి పైన శక్రతీర్థమను పవిత్ర తీర్థమున్నది. 8

దేవేంద్రునకు అహల్యాసంగమమున కలిగిన శాపమా శక్రతీర్థమున తీరుటచేనది శక్రతీర్థమాయెను. దానికి పైన విష్వక్సేన తీర్థము పుణ్యప్రదమైయున్నది. 9

వరుణుని పుత్రుడు గొప్ప తపమునాచరించి హరియొక్క సారూప్యమును, సేనాధిపతిత్వమును పొందిన స్థలమా విష్వక్సేన తీర్థము. 10

దానిపై పంచాయుధముల తీర్థరాజములున్నవి. దానిపై నగ్ని కుండము కలదు. కాని దాని నెక్కుట కసాధ్యమైయున్నది. 11

దానిపై బ్రహ్మహత్యాది దోషముల పరిహరించి పుణ్యమును వృద్ధిపొందించు బ్రహ్మతీర్థము గలదు. దానిపై సప్తమహర్షుల పుణ్యతీర్థములు కలవు. 12

ఆ తీర్థములొకదానికంటె నొకటి పదిరెట్లు ఫలము నొసంగునవి. వీటి మాహాత్మ్యము నేను తెలుపుట కసమర్థుడను. 13

పురాఽభవద్ద్విజః కశ్చిత్తీర్థయాత్రాకృతోద్యమః
తమాహ కమలాధీశః 'కిమర్థం గచ్ఛసి ద్విజ! ॥ 14

అస్మిన్ పుష్కరశైలేన్ద్రే సన్తి దివ్యాని సప్త చ ।
దశతీర్థాని తత్రాద్యం కాపిలం సర ఉత్తమమ్ ॥ 15

స్నాత్వా చైతేషు విప్రేన్ద్ర! శాస్త్రోక్తజ్ఞానపూర్వకమ్ ।
కృత్స్నతీర్థఫలం పుణ్యం ప్రాప్స్యసి త్వం న సంశయః' ॥ 16

ఇతి శ్రుత్వా ద్విజః పూర్వం స్వప్నే చోత్థాయ విస్మితః ।
నివృత్తస్తీర్థయాత్రాతః ప్రాప్య శ్రీవేఙ్కటాచలమ్ ॥ 17

తేషు తీర్థేషు దశసు సప్తసు క్రమశో గతః ।
స్నాత్వా తథైవ విప్రేన్ద్ర! ఆప్తవానితి మే శ్రుతమ్ ॥ 18

తిస్రః కోట్యోఽర్ధకోటీ చ తీర్థాని భువనత్రయే ।
తేషాం ప్రకృతిభూతాని తీర్థాన్యస్మిన్ హరేర్గిరౌ ॥ 19

భూమిప్రదక్షిణే వాఞ్ఛా యద్యస్తి మునిసత్తమా ః ।
సర్వతీర్థమయం సర్వపుణ్యక్షేత్రమయం గిరిమ్ ॥ 20

వేఙ్కటాహ్వం నరో గత్వా కుర్యాత్తస్య ప్రదక్షిణమ్ ।
భూమిప్రదక్షిణే పుణ్యం యత్తత్పుణ్యమవాప్నుయాత్ ॥ 21

వేఙ్కటాచలశృఙ్గాగ్రే దృష్టమాత్రే హలాయుధః ।
తీర్థయాత్రాఫలం కృత్స్నం ప్రాప్తవానితి మే శ్రుతమ్ ॥ 22

## పాణ్డవతీర్థమాహాత్మ్యమ్

పాణ్డవా ధర్మపుత్రాద్యాః కృష్ణేనాఽక్లిష్టకర్మణా ।
ఉపదిష్టాస్సమాగమ్య వేఙ్కటాఖ్యం నగోత్తమమ్ ॥ 23

కస్మింశ్చిత్పుణ్యతీర్థే హి క్షేత్రపాలాభిరక్షితే ।
కుర్వన్తః స్నానపానాదీన్ అవసన్నబ్దమాత్రకమ్ ॥ 24





పూర్వ మొకప్పుడొక బ్రాహ్మణుడు తీర్థయాత్రల నొనర్చు ప్రయత్న ముతో నుండగా శ్రియఃపతి యాతని కలలో, బ్రాహ్మణోత్తమా! నీ వెందులకు వెడలుచున్నావు? 14

ఈ పుష్కరశైలమున పదునేడు దివ్యతీర్థములున్నవి. అందు మొదటి పవిత్ర తీర్థము కపిలతీర్థము. 15

ద్విజేంద్రా ! ఇందు శాస్త్రోక్తరీతిగా స్నానమాచరించిన సకల తీర్థస్నానఫలితము నందగలవు, సందియము లేదు, 16

అని పలుకగా కలలో విని బ్రాహ్మణుడు నిద్రనుండి లేచి తీర్థ యాత్రోద్యమమును మాని వేంకటాచలమునకేగెను. 17

ఆ పదునేడు తీర్థములయందును క్రమముగా స్నానము నాచరించి తీర్థయాత్రాఫలితమును పొందెనని వింటిని. 18

భూలోకమున మూడుకోట్లన్నర తీర్థములు కలవు. వాటికి మూలభూతములగు తీర్థములీ వేంకటాచలమున గలవు. 19

మునీంద్రులారా! భూప్రదక్షిణము చేయవలెనని యాశయున్న మనుజునకు సర్వతీర్థమయము, సర్వ పుణ్యక్షేత్రమయమగు 20

వేంకటాచలమునకేగి ప్రదక్షిణ మొనరించిన భూ ప్రదక్షిణ పుణ్యము సిద్ధించును. 21

వేంకటాచల పర్వత శిఖరమును చూచినంతనే బలరాముడు గూడ తీర్థయాత్రా ఫలమునంతను పొందెనని విందును. 22

## పాండవతీర్థమాహాత్మ్యము

ధర్మరాజాది పంచపాండవులును సులభోపాయశీలుడగు కృష్ణు నిచే నుపదేశింపబడి వేంకటాచలమును నీ పర్వతరాజమున కేతెంచిరి. 23

క్షేత్రపాలునిచే రక్షింపబడుచున్న ఇందు యొక పుణ్యతీర్థమున స్నానమొనరించుచు నొక సంవత్సర కాలముండిరి. 24

తదా కదాచిద్ధర్మోఽపి దదర్శ స్వప్నముత్తమమ్ ।
యస్మాదస్మిన్మహాతీర్థే స్థితం వత్సరమాత్రకమ్ ॥ 25

అనేన పుణ్యయోగేన భవన్తః క్షీణకల్మషాః ।
యుద్ధే జయం తథా రాజ్యం గమిష్యన్తి క్రమాగతమ్ ।
తదా ప్రభృతి తత్తీర్థం పాణ్డవఙ్చ విదుర్బుధాః ॥ 26

## జరాహరాది తీర్థత్రయమాహాత్మ్యమ్

జరాహరం వలిఘ్నం చ రసాయనమితి త్రికమ్ ।
తీర్థానాం వర్తతే తస్మిన్ చిన్తామణిగిరౌ తథా ॥ 27

స్వామిపుష్కరిణీపూర్వదేశే పర్వతగహ్వరే ।
ద్వావింశచ్ఛరపాతే తు కిన్తు మాయాతిరోహితమ్ ॥ 28

న జానన్తి బుధాస్తీర్థం తత్తు విస్మయకారకమ్ ।
అష్టానాం ఖనయస్సన్తి లోహానాం కనకాచలే ॥ 29

యుగభేదేన దృశ్యన్తే నరాణాం పుణ్యకర్మణామ్ ।
వేఙ్కటాద్రౌ పరాం భక్తిం వహన్ గచ్ఛతి చేద్గిరిమ్ ॥ 30

పఙ్గుర్జఙ్ఘాల ఏవ స్యాత్ అచక్షుః పద్మలోచనః ।
మూకో వాచస్పతిర్దూరశ్రావీ తు బధిరో భవేత్ ॥ 31

వన్ధ్యా తు బహుపుత్రా చ నిర్ధనస్సధనో భవేత్ ।
ఏతత్సర్వం గిరౌ భక్తిమాత్రేణైవ భవేద్ధ్రువమ్ ॥ 32

తత్త్వతో వేఙ్కటాద్రేస్తు స్వరూపం వేత్తి కః పుమాన్ ?
శ్రీనివాసగిరిశ్చాయం కదాచిత్కనకాచలః ॥ 33

కదాచిద్జ్ఞానరూపోఽయం కదాచిద్రత్నరూపకః ।
శ్రీనివాస ఇవాఽఽభాతి కదాచిద్భూషణోజ్జ్వలః ॥ 34





అంత నొకదినమున ధర్మరాజు–"ఈమహాతీర్థమున నొక సంవత్సరమువరకు స్నానమాచరించుటం జేసి యొకనాడు స్వప్నమొందు గాంచెను, 25

అందు "మీ పాపములుపోయినవి. క్రమముగా మీకు యుద్ధములో జయమును, రాజ్యమును లభింపగలవ"ని ధర్మరాజునకు చెప్పినట్లాయెను. అప్పటి నుండియు నా తీర్థము పాండవతీర్థమని పండితులు పలుకుచున్నారు. 26

## జరాహరమను మూడు పుణ్యతీర్థముల మాహాత్మ్యము

జరాహరము, వలిఘ్నము, రసాయనము ననుమూడు తీర్థములు చింతామణి పర్వతమున నున్నవి. 27

స్వామిపుష్కరిణికి తూర్పుననుండు పర్వతగుహయందు నిరువది రెండు బాణములు పట్టునంతచోటులో నుండెడివి. కాని తరువాత మాయచే నంతర్హితమైనవి 28

ఎవరికిని కానరాకున్నవి, అది మిక్కిలి యాశ్చర్యకరమగు విషయము. కనకాచలమున అష్టలోహ నిధులున్నవి. 29

పుణ్యమునుచేసిన మనుష్యులకు యుగభేదముచే (ఒకానొక యుగమున) కనుపించుచున్నవి, వేంకటాద్రియందు మిక్కిలి భక్తివిశ్వాసములు కలిగి యా పర్వతము నెక్కినచో 30

కుంటివాడు పరుగులెత్తకలుగును. గ్రుడ్డివాడు కమలలోచను డగును. మూగవాడు బృహస్పతియగును. చెవిటివాడెంత దూరము నుండియైన వినగలుగును. 31

గొడ్రాలు బహు సంతానవతియగును. దరిద్రుడు ధనికుడగును. ఇవియన్నియు కేవలము పర్వతమునందలి భక్తి మాత్రము చేతనే సిద్ధించును. నిశ్చయము. 32

ఏ మనుజుడు వేంకటాద్రియొక్క మాహాత్మ్యమునంతను నెఱుంగగలడు? ఈ వేంకటాచలమొక పర్యాయము కనకాచలము వలె కానుపించును. 33

ఒక పర్యాయము జ్ఞానరూపముగను, ఒక పర్యాయము రత్నములప్రోవుగను, ఒక పర్యాయము సాక్షాత్తు శ్రీనివాసుని వలెను, ఒక పర్యాయము సర్వభూషణాలంకృతముగను దర్శనమొసంగును. 34

కాలభేదేన కేషాఞ్చిత్త్రాకృతాచలరూపధృక్ ।
తస్మాదస్య గిరేః పుణ్యం మాహాత్మ్యం వేత్తి కః పుమాన్ ॥ 35

శ్రుతేషు కిఞ్చిద్దృష్టేషు మయోక్తం భవతామిదమ్ ।
శ్రుతశ్చ సర్వవృత్తాన్తః శక్యో వక్తుం మయా న హి ॥ 39

ఇతి శ్రీ వారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే కాపిలాది
సప్తదశతీర్థమాహాత్మ్యాదివర్ణనం నామ చత్వారింశోఽధ్యాయః.

# అథ ఏక చత్వారింశోఽధ్యాయః

## శ్రీ వేంకటాద్రిం ప్రతి శ్రీరామాగమనమ్

మునయః:-
"వేఙ్కటాద్రేస్తు మాహాత్మ్యం జనకర్ణరసాయనమ్ ।
శ్రుణ్వతాం నాస్తి తృప్తిస్తు మునీనాం నో బుధోత్తమ॥ 1

భూయః కథయ వృత్తాన్తం శ్రుతం కిఞ్చిత్త్వయా పురా"।
ఇత్యుక్తః ప్రాహ సూతోఽపి శ్రుతం చ మునిపుఙ్గవాన్ ॥ 2

శ్రీ సూతః :-
పుత్రో దశరథస్యాఽసీద్రామో రాజీవలోచనః ।
స సర్వలక్షణోపేతః సర్వశాస్త్రవిశారదః ॥ 3

రావణస్య వధార్థాయ పురా సౌమిత్రిణా సహ ।
హనూమతా వేగవతా సుగ్రీవేణ మహాత్మనా ॥ 4

సహ సైన్యైర్యదా పమ్పాతీరాచ్ఛోభితపాదపాత్ ।
నిర్జగామ తదా రామః శుభే శ్రీ వేఙ్కటాచలే ॥ 5





కాలభేదముచే కొందరకు మామూలు కొండవలెను కనుపించు చుండటం జేసి దీని మాహాత్మ్యము నెవ్వరు నెఱుంగజాలరు. 35

కొన్ని వినిన వాటినుండియు, కొన్ని చూచిన వాటినుండియు నేను మీకు తెలిపితిని. వృత్తాంతమునంతను వింటినిగాని నేను చెప్పజాలను. 36

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున కపిలతీర్థాది
పదునేడుతీర్థముల మాహాత్మ్యమును వర్ణించుటయనెడు నలుబదియవయధ్యాయము.

# నలుబదియొక్కటవ అధ్యాయము

## శ్రీ వేంకటాద్రికి శ్రీరాముడు వచ్చుట

మునులిట్లనిరి :-
"వేంకటాద్రియొక్క మాహాత్మ్యము జనులకు శ్రవణానందకరమైనది. ఓ సూతా! వినుచున్న మాకింకను తృప్తి కలుగుటలేదు. 1

మున్ను నీవు విన్నదానిని కొంచెమైనను మాకు మరల తెలుపుమ"ని యడుగగా సూతుడు తాను విన్నదానిని మునులకు తెలుపు చున్నాడు. 2

శ్రీసూతుడు:-
దశరథునకు సర్వలక్షణోపేతుడును, సర్వశాస్త్ర విశారదుడును, రాజీవలోచనుడగు రాముడను పుత్రుడు కలడు. 3

అతడు రావణ వధకై లక్ష్మణునితోను, వేగముగల హనుమంతుని తోను, మహాత్ముడగు సుగ్రీవునితోను గూడి, 4

సైన్యములతోను, వృక్షరాజములచే ప్రకాశించెడు పంపానదీ తీరమునుండి శ్రీ వేంకటాచలమున కేగెను. 5

స్వామిపుష్కరిణీతీర్థే స్నాత్వా పశ్చాద్రణే రిపుమ్ ।
రావణం సగణం హత్వా జయమాపేతి మే శ్రుతమ్ ॥ 6

తత్సర్వం కథయిష్యామి శ్రోతవ్యమవధానతః ।
ఋశ్యమూకాచలాత్తస్మాత్ వానరైర్బహుభిర్వృతః॥ 7

రావణస్య వధార్థాయ కృతోద్యోగః సకార్ముకః ।
శేషాచలసమీపే తు యదా రామః సమాగతః ॥ 8

తదా సత్యఞ్జనా దేవీ వాయుసూనోర్మహాత్మనః ।
జననీ పురతో గత్వా రామం రక్తాన్తలోచనమ్ ॥ 9

నమస్కృత్య మహాభాగా వచనం చేదమబ్రవీత్ ।
"ప్రతీక్షన్తీ మహాబాహో త్వదాగమనమద్భుతమ్ ॥ 10

తిష్ఠామ్యస్మిన్ గిరౌ రామ మునయోఽపి చ కాననే ।
తపః కుర్వన్తి సతతం త్వదాగమనకాఙ్క్షయా ॥ 11

తాన్సర్వాన్సమనుజ్ఞాప్య గన్తుమర్హసి సువ్రత"! ।
ఇత్యుక్తః ప్రాహ రామోఽపి హనుమాన్మాతరం ప్రతి ॥ 12

శ్రీరామః :-
'కాలాత్యయో భవేద్దేవి మయి తత్ర సమాగతే ।
మమేదానీం వరారోహే కార్యస్య మహతీ త్వరా ॥ 13

పునరాగమనే దేవి! తథా భవతు సున్దరి' ! ।
ఇత్యుక్తం రాఘవేణైతద్వాక్యం శ్రుత్వా మహామతిః ॥ 14

హనూమాన్ ప్రణతో భూత్వా వాక్యం చైతదువాచ హ ।
'స్థాతవ్యమత్ర భవతా యత్ర కుత్రాఽపి సర్వదా ॥ 15





స్వామిపుష్కరిణియందు స్నానమొనరించి యనంతరము యుద్ధమున రావణుని బంధుజనముతో గూడ సంహరించి జయమును పొందెనని వింటిని. 6

దానినంతను చెప్పెదను. సావధానముగా వినుడు. ఆ ఋష్యమూక పర్వతమునుండి యనేక వానరులతో గూడి 7

రావణుని చంపుటకై ప్రయత్నించి ధనుర్బాణములను ధరించి రాముడు శేషాద్రి సమీపమునకు విచ్చేసెను. 8

అప్పుడు పూజనీయుడగు హనుమంతుని జననియగు పతివ్రతా లలామయైన అంజనాదేవి ఎఱ్ఱని నేత్రాంతములుగల శ్రీరామచంద్రునకు 9

నమస్కరించి యిట్లనియెను. తండ్రీ ! అద్భుతమగు నీ రాకకై యెదురు చూచుచుంటిని. 10

ఈ పర్వతమున నీ రాకకొరకై నిరీక్షించుచు నివసించుచున్నాను. నీ రాకనేగోరుచు మునీంద్రులు గూడ నీ యరణ్యమున నిరంతరము తపమాచరించుచున్నారు. 11

నీవు వారినందరి నాదరించి వెళ్ళవలసినదని ప్రార్థించుచున్నాన"ని పలికెను. దానిని విని రాముడామెతో- 12

శ్రీరాముడు :-
"అమ్మా ! నేనిపుడచటికి వచ్చిన కాలమతిక్రమించును. నేనిపుడు నా కర్తవ్యమున కెంతయో త్వరపడవలసియున్నది. 13

మరల తిరిగివచ్చునపుడు తప్పక రాగలన"ని పలుకగా మహాప్రాజ్ఞుడగు హనుమంతుడు 14

వినమ్రుడై యిట్లనియెను. "రామా! నీవిపు డెచ్చటనైనను విశ్రమించవలసియే యున్నది గదా ! 15

యస్మాచ్ఛ్రాన్తా మహాసేనా వానరాణాం తరస్వినామ్ ।
అయం చ మార్గ ఏవాద్రిః సదా పుష్పఫలద్రుమః ॥ 16

బహుప్రస్రవణోపేతో బహుకన్దరసానుమాన్ ।
సుస్వాదుకన్దమూలోఽయం అఞ్జనాఖ్యో మహాగిరిః ॥ 17

మధూని సన్తి వృక్షేషు బహూని గిరికన్దరే ।
వేత్థ సర్వం మహాబాహో యథేచ్ఛసి తథా కురు' ॥ 18

ఇత్యుక్తో వాయుపుత్రేణ శ్రీరామః ప్రహసన్నసౌ ।
'జానేఽహమఞ్జనాసూనో! తథాఽపి వచనం తవ ॥ 19

శ్రోతవ్యం హి మహాబాహో గచ్ఛాగ్రే త్వం హరీశ్వర' ।
ఇత్యుక్త్వా వాహినీం తాం చ కర్షన్ పర్వతమాయయౌ ॥ 20

నాగకేసరమాలూరపున్నాగతరుశోభితమ్ ।
చమ్పకాశోకవకులచూతకింశుకరాజితమ్ ॥ 21

మయూరశారికాలాపైః కోకిలానాం స్వనైరపి ।
శుకమఞ్జులనాదైశ్చ కపోతస్వనహుఙ్కృతైః ॥ 22

శోభితం ఫలపుష్పైశ్చ వేఙ్కటాఖ్యం నగోత్తమమ్ ।
నిర్లోమా నామతః కశ్చిద్విప్రో వేదవిదాం వరః ॥ 23

స్వయమ్భువం సముద్దిశ్య బ్రహ్మలోకజిగీషయా ।
తపశ్చకార ధర్మాత్మా పర్వతోత్తరదేశతః ॥ 24

ఆగత్య భగవాన్ బ్రహ్మా తమాహ ద్విజసత్తమమ్ ।
"రామం దృష్ట్వా ససౌమిత్రిం బ్రహ్మలోకమవాప్స్యసి" ॥
ఇత్యుక్తో బ్రహ్మణా పూర్వం దృష్ట్వా రామం పరాత్పరమ్ ॥ 25





తొందరగవచ్చుటచే వానర సేనయంతయు చాల బడలిక కలిగి యున్నది. పుష్పఫలములతో గూడిన చెట్లుగల నీపర్వతము మనమేగు మార్గము లోనిదే. 16

సెలయేఱులతోను, యనేక గుహలతోను, పర్వత చరియలతోను, గూడి తియ్యని కందమూలాదులుకల యీ మహాపర్వతము నంజనాద్రి యందురు. 17

గిరిగుహలయందు చెట్లకు తేనెపట్టులు కలవు. (ఇది నివాసయోగ్య మగునది) అంతయు నీకే తెలియును. నీ యిచ్చవచ్చిన రీతి నొనరింపుమ"ని పలికెను. 18

ఆ మాటలను విని శ్రీరామచంద్రుడు నవ్వుచు "గొప్ప భుజములు గల ఆంజనేయా! నాకు తెలియును నీ మాటలు. 19

వినతగినవే, నీవు ముందుగా నేగుచుండుమ"ని పలికి సేనను నడిపించు కొనుచు పర్వతము పైకివచ్చెను. 20

నాగకేసర, మారేడు, పున్నాగ వృక్షములతో శోభితమును, సంపెంగి, అశోక, పొగడ, మామిడి, కింశుక (మోదుగ) చెట్లతో ప్రకాశించు నట్టియు, 21

నెమళ్ళయొక్కయు, గోరువంకలయొక్కయు. కోకిలలయొక్క, చిలుకల యొక్కయు కలకూజిత విరాజితమును, పావురముల ధ్వనులతో ప్రతిధ్వనించుచున్నదియు, 22

## బ్రహ్మ నిర్లోమునకు వరము నొసంగుట

ఫలపుష్పశోభితమగు వేంకటాచలమను పర్వతశ్రేష్ఠమున "నిర్లోము"డను పేరుగల నొక వేదవేత్తయగు విప్రుండు 23

బ్రహ్మలోకమును పొందవలెనను కోర్కెతో నా ధర్మాత్ముడు బ్రహ్మను గూర్చి ఆ వెంకటాద్రి కుత్తరదిశలో తపమొనరించెను. 24

ఆయనకు బ్రహ్మ ప్రత్యక్షమై "బ్రాహ్మణోత్తమా! నీవు లక్ష్మణునితో గూడిన శ్రీరాముని దర్శించిన పిదప బ్రహ్మలోకమును పొంద గలవ"ని చెప్పెను. అట్లె ఆ బ్రాహ్మణోత్తముడు పరాత్పరుడగు శ్రీరాముని గాంచి. 25

ఫలమూలాశనైః సమ్యక్ పూజయిత్వా తమబ్రవీత్ ।
“అద్య మే సఫలం జన్మ త్వన్ముఖామ్భోజదర్శనాత్ ॥ 26

చిరకాలార్జితం స్వామిన్ ! ఫలితం తప ఉత్తమమ్ ।
అనుజ్ఞాపయ మాం రామ! బ్రహ్మలోకం ప్రతీశ్వర”! ॥ 27

ఇత్యుక్తః స తు ధర్మాత్మా “తథైవాఽచర భో ద్విజ”! ।
ఇత్యుక్త్వా తం తు విప్రేన్ద్రమారురోహ నగోత్తమమ్ ॥ 28

శాపమోక్షం చ యక్షాణాం కేషాఞ్చిత్ పర్వతోత్తమే ।
దత్త్వా రామోఽఞ్జనాదేవ్యా ఆశ్రమం పుణ్యవర్ధనమ్ ॥ 29

ఆకాశగఙ్గానికటే ప్రతిపేదే మహామనాః ।
తయా స పూజితః సమ్యక్ తస్యై దత్త్వా వరోత్తమమ్ ॥ 30

ఆపృచ్ఛ్య తాం మహాభాగాం స్వామిపుష్కరిణీం యయౌ ।
తత్ర రామో మహాతేజాః సౌమిత్రిర్మారుతాత్మజః ॥ 31

సుగ్రీవశ్చాఙ్గదశ్చైవ జామ్బవాన్ నీల ఏవ చ ।
చక్రుః స్నానం మహాతీర్థే సర్వత్ర విజయప్రదే ॥ 32

ఫలమూలాని చాఽనీయ రామో ధర్మభృతాం వరః ।
చకార దానం తత్రైవ మునిభ్యః శాస్త్రవర్త్మనా ॥ 33

తస్యా నైరృతిదిగ్భాగే కుటీం కృత్వా పృథక్పృథక్ ।
సుస్వాదుఫలమూలాని మధూని సుబహూని చ ॥ 34

ఆనీయ వాయుపుత్రస్తం పూజయామాస రాఘవమ్ ।
తతో రామః సంప్రహృష్టః సుగ్రీవప్రముఖైః సహ ॥ 35





ఫల మూలాద్యాహారములచే లెస్సగ పూజించి “రామా ! నీ వదన కమల సందర్శన భాగ్యమబ్బుటచే నా జన్మ నేటికి చరితార్థమైనది. 26

స్వామీ! చిరకాలమునుండి సంపాదించిన ఉత్తమమగు తపఃఫలము లభించినది. ప్రభో! నాకు బ్రహ్మలోకమున కేగుట కనుజ్ఞ నొసంగుమ”ని ప్రార్థించెను. 27

శ్రీరామచంద్రుఁడును నా బ్రాహ్మణుని “బ్రహ్మలోకమున కేగుమ”ని యనుగ్రహించి, తాను పర్వతోత్తమము నధిరోహించెను. 28

**ప్రముఖులగు వానరులతో శ్రీరామచంద్రుడంజనాదేవికి దర్శనమొసంగుట**

అట్టే ఆ పర్వతశ్రేష్ఠమున కొందరు యక్షులకు శాపమోక్షము నొసంగి పుణ్యమునభివృద్ధి పరచు 29

ఆకాశగంగ సమీపమున నున్న అంజనాదేవి యాశ్రమమును సమీపించెను. ఆమెచే నచ్చట చక్కగా పూజింపబడి ఆమెకుత్తమ వరముల నొసంగి, 30

ఆ పూజ్యురాలగు నంజనాదేవి నుండి సెలవుగొని మిక్కిలి తేజస్సుతో వెలుంగు నా రామచంద్రుడు, లక్ష్మణస్వామి, ఆంజనేయులునూ స్వామిపుష్కరిణీ తీరము జేరిరి. 31

సుగ్రీవ, అంగద, జాంబవంత, నీలాదులతోగూడి అందరును విజయప్రదమగు స్వామి పుష్కరిణిలో స్నానమాచరించిరి. 32

శ్రీరామచంద్రుడు ఫల మూలాదులను దెప్పించి యథాశాస్త్రముగ మునీంద్రులకు దానము నొసంగెను. 33

అనంతరము స్వామిపుష్కరిణికి నైరృతి దిగ్భాగమున వేరువేరుగా కుటీరములను నిర్మించి, రుచికరములగు ఫలమూలములను అనేకములగు మధువులను,34

తీసికొనివచ్చి ఆంజనేయుడు శ్రీరామచంద్రుని పూజించెను. అంత నా రాముడు మిక్కిలి సంతసించి సుగ్రీవాదులతో గూడి యచ్చట 35

న్యవసత్సుసుఖం రామః స్వగేహ ఇవ తత్ర వై ।
వానరాశ్చ మహాత్మానో గోలాఙ్గూలా మహాబలాః ॥ 36

సర్వతస్తత్ర పుష్పాణి మూలాని చ ఫలాని చ ।
మధూని స్వాదుతీర్థాని భక్ష్యజాతాన్యనేకశః ॥ 37

భక్షయిత్వా మదోన్మత్తాః చేరుస్తత్ర సహస్రశః ।
ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవఙ్గమాః ॥ 38

శృఙ్గాచ్ఛృఙ్గం గిరేస్తత్ర వృక్షాద్వృక్షం వనాద్వనమ్ ।
చేరుస్తే వానరాః సర్వే ముదితా బలగర్వితాః ॥ 39

కేచిదారురుహుస్తత్ర వానరాన్ వానరోత్తమాః ।
కాంశ్చిత్పుచ్ఛప్రదేశే తు గృహీత్వా వానరాన్ క్వచిత్ ॥ 40

కర్షన్తి స్మ తదా కాంశ్చిత్ కేచిత్కర్ణం చుచుమ్బిరే ।
'దృష్ట్వైవ రావణం సఙ్ఖ్యే హన్యామ ససుహృద్గణమ్ ॥ 41

లఙ్కాం సమూలముత్పాట్య త్రికూటం వా మహాగిరిమ్ ।
ఆనేష్యామో వయం సిన్ధుం బహునక్రసమాకులమ్ ॥ 42

తరామో బాహువేగేన గృహ్ణీమశ్చన్ద్రభాస్కరౌ ।
పాటయామో గిరీన్ సర్వాన్ రామార్థే భూరుహానపి ॥ 43

పాతాళం వా మహర్లోకం ప్రవిశామ రసాతలమ్ ।
గచ్ఛామో రావణో యత్ర తిష్ఠత్యవినయాన్వితః ॥ 44

తమేవ హన్మః శూరం తు సగణం లోకకణ్టకమ్ ।
చిరాయతే శిరచ్ఛేదే రామః పరమధార్మికః' ॥ 45





తన గృహమునందున్నటులే సుఖముగా నుండెను. అంతట వానరములు, గొప్ప బలశాలులగు కొండముచ్చులునూ, 36

ఆ కొండయందలి పుష్పములను, కందమూలములను, ఫలము లను, తేనెలను, రుచికరమైన నీటిని, అనేకములగు తిను పదార్థము లను 37

భుజించి, యా వానరులందరును మదోన్మత్తులై గెంతుచు దుముకుచు గర్జించుచుండిరి. 38

అచ్చట కొండ శిఖరమునుండి మరియొక కొండ శిఖరమునకును, ఒక చెట్టునుండి మరియొక చెట్టునకును బరుగులిడుచు సంతోషించుచు, బలముచే గర్వించుచుండిరి. 39

ఒక వానరము వీపుపై నొక వానర మధిష్ఠించుచు, కొన్ని వానరములను తోకలను పట్టుకొని 40

లాగుచుండెను. కొన్ని కోతుల చెవులను కొన్ని కోతులు ముద్దు పెట్టుకొనుచుండెను. "రావణుని చూచినట్లుగనే యుద్ధమున మిత్ర బృందముతో చంపుదుమ"నియు,41

లంకను సమూలముగా పెల్లగించి కాని త్రికూట పర్వతమును పెరికిగాని తెత్తుమనియు, అనేక మొసళ్ళతోగూడిన సముద్రమును 42

దాటుదుమనియు, బహు వేగముతో చంద్రసూర్యులను గ్రహింతు మనియు శ్రీరామచంద్రునికై పర్వతములనన్నిటిని భేదింతు మనియు, వృక్షములను పెకలింతుమనియు, 43

పాతాళమునుగాని మహర్లోకమునుగాని, రసాతలమునుగాని వినయ విదూరుడగు రావణుడుండెడు ఏ ప్రదేశమునైనను ప్రవేశింతుమనియు, 44

ఎంత పరాక్రమవంతుడైనను లోక కంటకుడగు రావణుని బంధు జనముతో సంహరింతుమనియు, పరమ ధర్మాత్ముడగు రాముడు రావణుని తల నరకుట కాలసించుచున్నాడు కదా ! అనియు 45

ఇతి బ్రువన్తస్తే సర్వే వానరాః పర్వతోపమాః ।
తస్మిన్ దివ్యే మహాపుణ్యే వేఙ్కటాద్రౌ వనేచరాః ॥ 46

కోటికోట్యర్బుదాస్తత్ర పరార్ధా బలశాలినః ।
పరస్పరమసమ్బాధం న్యవసన్ సుసుఖం గిరౌ ।
అహో గిరిప్రభావోఽయం వర్ణనీయః కథం బుధైః ॥ 47

*ఇతి శ్రీ వారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీ వేఙ్కటాచలం ప్రతి శ్రీరామాగమన అంజనాప్రార్థనాదివర్ణనం నామ ఏకచత్వారింశోఽధ్యాయః.*

# అథ ద్విచత్వారింశోఽధ్యాయః

## వైకుణ్ఠాఖ్య గుహాప్రవిష్ట వానరవృత్తాన్తః

**శ్రీసూతః -**

స్వామిపుష్కరిణీ యత్ర తత ఈశాన్యభాగతః ।
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః ॥ 1

మైన్దశ్చ ద్వివిదశ్చైవ సుషేణశ్చ మహామతిః ।
కాఞ్చిద్గుహాం తమోరుద్ధాం ప్రవిష్టాస్తత్ర వానరాః ॥ 2

ఉన్నిద్రనేత్రాః సర్వేఽపి సింహతుల్యపరాక్రమాః ।
జగ్ముస్తే తమసాఽఽవిష్టాం సుదూరం తాం గుహాం తదా॥ 3

దదృశేఽత్ర మహాజ్యోతిః సూర్యకోటిరివోదితా ।
జ్యోతిర్గణానాం తటితాం మిళితానామివాబభౌ ॥ 4

తత్ర కాచిత్పురీ రమ్యా తప్తహాటకనిర్మితా ।
కవాటతోరణవతీ రమ్యోద్యానశతైర్యుతా ॥ 5





పలుకుచు, దివ్యమును, మహా పవిత్రమునగు వేంకటాచలమున పర్వతములవలె మహాకాయులగు వానరులందరును 46

కోటాను కోట్లర్బుద సంఖ్యలు గలవారలై ఒకరు నివసించుటచే మరి యొకరికి బాధ కలుగకుండునట్లు సుఖముగా నుండిరి. ఆహా! వేంకటాచల ప్రభావమెంతటి పండితోత్తములకైనను వర్ణనాతీతమే కదా ! 47

***ఇది శ్రీ వరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున శ్రీవేంకటాచలమునకు శ్రీరాముడు వచ్చుట, అంజనాదేవి ప్రార్థన అనెడు నలుబదియొకటవ యధ్యాయము.***

# నలుబదిరెండవ అధ్యాయము

## వైకుంఠమనెడు గుహలో ప్రవేశించిన వానరుల వృత్తాంతము

**శ్రీ సూతుడు :-**

స్వామిపుష్కరిణి కీశాన్యభాగముగా గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గంధమాదనుడు, 1

మైందుడు, ద్వివిదుడు, మహా బుద్ధిమంతుడగు సుషేణుడును వెడలి యచ్చట గాఢాంధకారమయమగు నొక గుహలో ప్రవేశించిరి. 2

వారందరును సింహసదృశ పరాక్రమము కలవారై, మిక్కిలి జాగ రూకతతో తమోమయమగు నా గుహలో చాలదూర మేగిరి. 3

అచ్చట కోటి సూర్యులుదయించిన రీతిని అనేక కాంతుల పుంజమైన విద్యుల్లతల ప్రకాశములతో మిళితమైన యొకగొప్పజ్యోతిని గాంచిరి. 4

అచ్చట పుటము వేసిన బంగారముచే నిర్మింపబడినదియు, తలుపులుగల బహిర్ద్వారములు గలదియు, అనేక రమణీయోద్యాన ములతో పరివృతమును,5

స్ఫటికోపలవచ్ఛుద్ధజలనద్యా సమావృతా ।
రత్నమాణిక్యవైదూర్యముక్తానిర్మితగోపురా ॥ 6

అనేకమణ్డపైర్యుక్తా ప్రాసాదశతసఙ్కులా ।
మహావీథీశతోపేతా రథమాతఙ్గసంయుతా ॥ 7

వరనారీగణోపేతా సర్వమఙ్గళశోభితా ।
శఙ్ఖచక్రధరాస్తత్ర సర్వే చైవ చతుర్భుజాః ॥ 8

సశుక్లమాల్యవసనాః సర్వాభరణభూషితాః ।
దివ్యచన్దనలిప్తాఙ్గాః పరమానన్దపూరితాః ॥ 9

తన్మధ్యే సుమహద్దివ్యం విమానం సూర్యసన్నిభమ్ ।
అత్యున్నతమహామేరుశృఙ్గతుల్యం మనోహరమ్ ॥ 10

బహుప్రకాశసమ్పన్నం మణిమణ్డపసంయుతమ్ ।
భేరీమృదఙ్గపణవమర్దలధ్వనిశోభితమ్ ॥ 11

నృత్తవాదిత్రసమ్పన్నం కిన్నరస్వనసంయుతమ్ ।
దదృశుస్తత్ర పురుషం పూర్ణచన్ద్రనిభాననమ్ ॥ 12

చతుర్బాహుముదారాఙ్గం శఙ్ఖచక్రధరం పరమ్ ।
పీతామ్బరధరం సౌమ్యమాసీనం కాఞ్చనాఽసనే ॥ 13

ఫణామణిమహాకాన్తివిరాజితకిరీటినమ్ ।
భోగిభోగే సమాసీనం సర్వాభరణభూషితమ్ ॥ 14

ఆసనోపరి విన్యస్తవామేతరకరామ్బుజమ్ ।
ప్రసార్య దక్షిణం పాదముద్ధృతే వామజానుని ॥ 15

ప్రసార్య వామహస్తాబ్జం శ్రీభూమిభ్యాం నిషేవితమ్ ।
సేవితం నీళయా దేవ్యా వైజయన్త్యా విరాజితమ్ ॥ 16





తెల్లని రాళ్ళవలె పరిశుభ్ర జలముగల నదితోకూడినదియు, రత్న, మాణిక్య వైఢూర్య ముత్యములచే నిర్మింపబడిన గోపురము గలదియు, 6

అనేక మండపములచే గూడినదియు, అనేక దేవభవనములచే నిబిడమైనదియు, పలువిధములగు వీధులతో గూడినదియు, రథములు, యేనుగులతో గూడినదియు,7

అనేకులగు స్త్రీలతోను, పురుషులతోను కూడియున్నట్టియు, సర్వవిధ మంగళ సుశోభితమైయున్నట్టియు పట్టణము నొందుగాంచిరి. అచటి వారందరును శంఖ చక్రధారులును చతుర్భుజులును నైయుండిరి, 8

వారు శుక్లాంబర శుక్ల మాలాలంకృతులును, సర్వాభరణ భూషితులును, దివ్య చందన చర్చితాంగులును, సంతోషాతిశయ సంశోభితులునునైయుండిరి. 9

దాని మధ్యభాగమున మహాదివ్యమును, సూర్యసమానకాంతి యుతమును, మిక్కిలి యున్నతమగు మేరుశిఖరమును బోలినదియు, మనోహరమైనదియు, 10

మిక్కిలి ప్రకాశించునదియు, మణిమండపములతో కూడినదియు, భేరీ, మృదంగ తప్పెట, మద్దెలల ధ్వనులతో సుందరమైనదియు నగునొక చిత్రమగు విమానమును వీక్షించిరి. 11

అది నృత్తవాద్యములతోను, కిన్నరనాదములతోను నిండి యుండెను. అందు నిండు చందమామను బోలిన నెమ్మొగము కలిగినట్టి యొకమహాపురుషుని దర్శించిరి. 12

ఆయన నాలుగుభుజములు గలిగి, చక్కని యవయవ నిర్మాణముకలిగి, శంఖ చక్రముల ధరించి, పీతాంబరధారియు, శాంత స్వరూపుడునునై యుండెను. 13

ఆదిశేషుని పడగయందలి మణులకాంతిచే ప్రకాశించుచున్న కిరీటముగలిగి యుండెను. ఆదిశేషునిపై వేంచేసి యున్న, సర్వాభరణ భూషితుడు అతడు. 14

ఆయన దక్షిణకరము శయ్యయగు శేషుని పడగపైనున్నది. ఆయన కుడి పాదమును ఎత్తియుంచిన నెడమ మోకాలిపై నుంచుకొనెను. 15

ఆయన తన ఎడమ చేతినిజాపి శ్రీభూ నీళా దేవులచే సేవింపబడుచుండెను. కంఠమున వైజయంతిమాల ప్రకాశించుచుండెను. 16

శ్రీవత్సకౌస్తుభోరస్కం వనమాలావిభూషితమ్ ।
కృపారసతరఙ్గౌఘపూర్ణనేత్రామ్బుజద్వయమ్ ॥ 17

శశిప్రభాసమచ్ఛత్రం చామరవ్యజనే శుభే ।
హస్తాభ్యాం ధారయన్తీభిః నారీభిః సేవితం ముదా ॥ 18

దృష్ట్వా తే వానరాః సర్వే విస్మితాః శుభలోచనాః ।
అత్రాన్తరే మహాభాగః పురుషః పరమాద్భుతః ॥ 19

చతుర్భుజో దణ్డహస్తో దృష్ట్వా త్వరితవిక్రమః ।
దణ్డముద్యమ్య తాన్ సర్వాన్ భర్త్సయామాస వై తదా ॥ 20

తే సర్వే వానరా భీతా నిర్జగ్ముర్గిరిగహ్వరాత్ ।
నిర్గత్య సహసా తేభ్యః ప్రోచుర్దృష్టం యథా తథా ॥ 21

'రావణస్తు మహామాయీ కామరూపీ చ వఞ్చకః ।
అన్యో వా రావణో వాఽథ శోధనీయః ప్రయత్నతః' ॥ 22

ఇత్యుక్త్వా వానరాస్తే చ సర్వే సమ్భూయ సమ్భ్రమాత్ ।
యత్ర పూర్వం గుహా దృష్టా తత్రాగచ్ఛన్వనౌకసః ॥ 23

నాపశ్యన్నగరీం తత్ర చిహ్నం వా దృష్టపూర్వకమ్ ।
భ్రమాత్తమఞ్జసా శైలం విచిన్వన్తశ్చ సర్వతః ॥ 24

'భ్రమ' ఇత్యేవ నిశ్చిత్య తూష్ణీమాసన్ వనౌకసః ।
తతః ప్రభాతే విరతే రామో రాజీవలోచనః ॥ 25

లక్ష్మణేన సహ భ్రాత్రా వానరేన్ద్రేణ ధీమతా ।
సహ సైన్యైర్మహాతేజాః ప్రతస్థేఽరిజిగీషయా ॥ 26

జిత్వా చ రావణం యుద్ధే ప్రాప్య సీతాం మహాబలః ।
అయోధ్యాం పునరభ్యేత్య భ్రాతృభిః సహితోఽనఘః ॥ 27





శ్రీవత్సకౌస్తుభాలంకృత వక్షస్థలమును, వనమాలాలంకారమును, కృపారసముచే వెలుగొందు నేత్రకమలములను కలిగియుండెను. 17

ఆయన కిరువంకల, చంద్రునివంటి ధవళకాంతి కలిగిన శ్వేత ఛత్రమును, రెండు శుభమగు చామరములను, చేతులతో ధరించిన స్త్రీలు, ఆనందముతో సేవించుచుండగా, బంగరు సింహాసనముపై నాసీనుడై యుండెను. 18

ఆ మహాపురుషునిగాంచి వానరులందరును ఆశ్చర్యపడిన వారైరి. ఇంతలో మహాపూజ్యుడును, మిక్కిలి యాశ్చర్యకరుడును, 19

చతుర్భుజుడును, దండహస్తుడును, నగు వొక పురుషుడు వీరిని గాంచి అతి త్వరితముగ దండమునెత్తి వారినందరను బెదరించెను, 20

ఆ వానరులందరును భయపడి గుహనుండి బయటకువచ్చి మిగిలిన వానరులందరకును. నా విశేషమున్నది యున్నట్లు ఎఱింగించిరి. 21

అంత వానరులందరును "రావణుడు మహా మాయల నేర్చినవాడు. కోరిన విధముగా రూపములను ధరించువాడు. వంచకుడు, ఆతడే ఇట్టి గుహలోనుండెనో, వీడు మరియొక రావణుడో యత్న పూర్వకముగా విచారించవలెను." 22

అని పలికి వానరులందరును కలసి త్వరగా హడావిడిగా నా గుహవద్దకు వెళ్ళిరి. 23

ఈవానరులచట పట్టణముగాని పూర్వము చూచిన చిహ్నములు గాని కానజాలరైరి. భ్రమచే వెంటనే నా పర్వతమునంతను వెదకిరి. 24

భ్రమయనియే నిశ్చయించి యూరకుండిరి. అంతట తెల్లవారగనే పద్మపత్రనేత్రుడగు శ్రీరామచంద్రుడు 25

తమ్ముడగు లక్ష్మణునితోడను, సుగ్రీవునితోడను, సైన్యములతోడను శత్రు సంహారార్థమై బయలుదేరెను. 26

మహా బలశాలియగు శ్రీరామచంద్రుడు రావణుని యుద్ధమున జయించి సీతతో మరల అయోధ్య కేతెంచి సోదరులతో గూడి యుండెను. 27

ప్రాప రాజ్యం స్వయం రామః స్వామితీర్థస్య వైభవాత్ ।
ఇతి శ్రుతం మయా పూర్వమబ్రువం భవతామహమ్ ॥ 28

## వైకుణ్ఠగుహాప్రభావవర్ణనమ్

మునయః :-

'వైకుణ్ఠాద్రౌ గుహా దృష్టా కాచిద్వానరసత్తమైః ।
ఇత్యుక్తం భవతా సూత! వేదవేదాఙ్గపారగ!।
గుహా కా ? వద నో బ్రహ్మన్! శ్రోతుం కౌతూహలం హి నః'॥ 29

శ్రీ సూతః :-

శ్రూయతామభిధాస్యామి దేవమాయా మయా శ్రుతా ।
వైకుణ్ఠాఖ్యా గుహా సా తు దుర్జ్ఞేయా మునియోగిభిః ॥ 30

దుర్జ్ఞేయా సా తు దేవైశ్చ మాయయా పరమాత్మనః ।
లీలయా విష్ణునా పూర్వం వానరాణాం ప్రకాశితా ॥ 31

తస్యాం గుహాయాం యే దృష్టాః శఙ్ఖచక్రధరా అపి ।
తే తు ముక్తాస్తథా నిత్యాః పరమానన్దరూపిణః ॥ 32

భుఞ్జతే బ్రాహ్మమానన్దమావిర్భూతగుణాశ్చ తే ।
సఞ్చరన్తః కామరూపా లోకాన్ భగవతా సహ ॥ 33

ఆనన్దరూపాః కైఙ్కర్యం కుర్వన్తో బ్రహ్మణో హి తే ।
వసన్తి తత్ర సతతం బ్రహ్మణా పరమేష్ఠినా ॥ 34

యదా యదా కలిః కాలో యదా వా జనతా గిరౌ ।
తదా గుహాయాం తస్యాం తు వసిష్యన్తీతి నః శ్రుతమ్ ॥ 35





స్వామిపుష్కరిణీతీర్థ మాహాత్మ్యమున తిరిగి తన రాజ్యమును బొందెనని మున్ను నేను వినిన దానిని మీకు తెలిపితిని. అని సూతుడు శౌనకాది మహా మునులకు తెలిపెను. 28

## వైకుంఠగుహ ప్రభావ వర్ణనము

మునులు:-

వానరోత్తములచే వైకుంఠాద్రియందు నొక గుహ చూడబడెనని చెప్పితివి కదా! వేదవేదాంతపారగా! సూతా! ఆ గుహయేమి? దానిని గూర్చి తెలుపుము, మాకు వినవేడుకయగుచున్నదని ముని లడుగగా సూతుడు చెప్పుటకారంభించెను. 29

శ్రీసూతుడు :-

అది దేవమాయయని నేను వింటిని. ఆ వైకుంఠగుహ మునీశ్వరుల కైనను తెలియరానిది. 30

అది దేవతలకును తెలియరానిది. పరమత్ముని మాయచే, విష్ణులీలచే పూర్వము వానరులకు ప్రకాశింప జేయబడినది. 31

ఆ గుహలో గానుపించిన శంఖచక్రధారులగు వారందరును పరమానంద స్వరూపులగు ముక్తులును, నిత్యులును నై యుండిరి. 32

వారు బ్రహ్మానందము ననుభవింతురు. కర్మావరణ తొలగుటచే బయట పడిన అపహత పాప్మత్వాది గుణములు కలవారు. కామ రూపులై భగవంతునితో గలసి లోకములందు సంచరింతురు. 33

ఆనందరూపులగువారు పరమాత్మ కనవరత కైంకర్యము నొనర్చు కొనుచు పరమ పదమందున్న పరమాత్మతోగూడ సర్వదా అతని సన్నిధానముననే ఉందురు. 34

కలియుగము వచ్చినపుడు, జనసమ్మర్ద మెక్కువగా నుండునపుడును వారా గుహలో నివసింతురని మేము వినియుంటిమి. 35

ఏవంప్రభావః శేషాద్రిః వసత్యస్మిన్ జగన్మయః ।
క్రీడతే లీలయా యుక్తో నిత్యైర్ముక్తైశ్చ సూరిభిః ॥ 36

నీలమేఘనిభం శ్యామం నీలోత్పలవిలోచనమ్ ।
నీలాద్రిశిఖరస్థం తం భజామ్యత్రైవ సుస్థితమ్ ॥ 37

గుహాఖ్యానం శ్రుతం కిం వా ? యుష్మాభిర్వీతకల్మషైః ।
శృణ్వతామిదమాఖ్యానం కలిదోషమలాపహమ్ ।
ధన్యం యశస్యమాయుష్యం పుత్రపౌత్రాభివర్ధనమ్ ॥ 38

ఇతీరితః శేషగిరేః ప్రభావః శ్రుతో మయా యోగివరేభ్య ఆదరాత్ ।
సమస్తజీవాత్మసమష్టిరూపిణో హరేః ప్రభావోఽపి కరీన్ద్రగోప్తుః ॥ 39

ఇతి శ్రీ వారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
వైకుణ్ఠగుహా ప్రవిష్టవానరవృత్తాన్తాదివర్ణనం
నామ ద్విచత్వారింశోఽధ్యాయః.

## అథ త్రిచత్వారింశోఽధ్యాయః

### రావణాదిపీడితదేవర్షీణాం క్షీరార్ణవబ్రహ్మలోకాదిగమనమ్

మునయః :-
'విశ్వవిశ్రుతవిశ్వార్థవిబోధనవిచక్షణ! ।
వక్తుమర్హసి తత్సూత ! యత్పృచ్ఛామో వయం పునః॥ 1

వేఙ్కటాద్రావిదానీం తు సర్వప్రత్యక్షగోచరః ।
ఆస్తే హ్యఞ్జనశైలాభః సర్వాభీష్టఫలప్రదః ॥
కస్య వా పుణ్యశీలస్య రూపమేతత్ప్రదర్శితమ్? ॥ 2





శేషాద్రి మాహాత్మ్య మిట్టిది. ఈ పర్వతమున జగదంతరాత్మయగు పరమాత్మ లీలాస్వరూపుడై నిత్యసూరులతోకూడి క్రీడించును. 36

నీలమేఘమువలె నల్లని వర్ణుడును, సుందరుడును, నల్లకలువరేకుల వంటి నేత్రములు కలవాడును, నీలాద్రియందు నివసించియున్న ఆ పరమాత్మను నే నిచ్చటనుండియే నమస్కరించుచున్నాను. 36

మునీంద్రులారా! పాపరహితులగు మీరు గుహను గూర్చిన కథను వింటిరికదా ! కలి దోషములను పారద్రోలు నీకథ వినినవారిని ధన్యులజేయును. 37

ఇది కీర్తికరము, ఆయుఃప్రదము, పుత్రపౌత్రాభి వృద్ధికరము. ఇట్లు శేషాద్రియొక్క ప్రభావము యోగీంద్రులవలన నేను శ్రద్ధాభక్తులతో వినిన దానిని. సకల చేతన సమష్టి స్వరూపుడును, గజేంద్ర రక్షకుడు నగు వేంకటాచలపతి ప్రభావమును ఆదరముతో తెలిపితినని సూతుడు పలికెను. 39

ఇది శ్రీవరాహ పురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
వైకుంఠగుహాప్రవిష్టులగు వానరవృత్తాంతమును వర్ణించుట యనెడు
నలుబది రెండవ అధ్యాయము.

## నలుబదిమూడవ అధ్యాయము

### రావణాదులచే పీడింపబడిన దేవర్షులు పాలసముద్రము బ్రహ్మలోకాదులకేగుట

మునులు :-
ప్రపంచమునందు విఖ్యాతినిగాంచిన విషయములనన్నిటిని తెలియుగల సామర్థ్యముగల సూతా! మేమడగబోవు దానిని జెప్ప వేడెదము. 1

ఇపుడు వేంకటాచలమున నందరకును ప్రత్యక్షముగ కానుపించు, సకల ఫలప్రదాయియగు అంజనాద్రియున్నది కదా! 2

వక్తవ్యం తదశేషేణ శృణ్వతాం నో మహామునే'! ।
ఇత్యుక్తో మునిభిస్తైస్తు సూతః ప్రాహ మునీన్ ప్రతి ॥ 3

శ్రీ సూతః :-
శృణుధ్వం మునయో యూయం వేఙ్కటేశకథాం పరామ్।
వ్యాసేన మునినా ప్రోక్తాం మహ్యం పూర్వం స్వయమ్భువః ॥ 4

ప్రదర్శితమిదం రూపమితి తత్కథయామ్యహమ్ ।
వృత్తాన్తమాదితః కృత్వా శృణ్వన్తు మునిసత్తమాః ॥ 5

పురా కదాచిజ్జాబాలిః కాశ్యపో గౌతమస్తథా ।
అగస్త్యో వామదేవశ్చ శతానన్దో మునిస్తథా ॥ 6

యోగినః సనకాద్యాశ్చ వాసవాద్యా దివౌకసః ।
హిరణ్యకశిపోర్వంశసమ్భవైశ్చ దురాత్మభిః ॥ 7

దైత్యైశ్చ పీడితాః కేచిత్ విష్ణవే తన్నివేదితుమ్ ।
నిర్జగ్ముస్తేఽథ సమ్భూయ విచేతుం విష్ణుమవ్యయమ్ ॥ 8

క్షీరాబ్ధేరుత్తరం తీరం గత్వా దేవం జనార్దనమ్ ।
తుష్టువుర్వివిధైః స్తోత్రైః అగస్త్యాద్యాః సురాశ్చ తే ॥ 9

'క్షీరోదశాయిన్! భగవన్! సర్వకారణకారణ! ।
సూక్ష్మప్రకృతిసంలీనజీవతత్త్వైర్యుత! ప్రభో ॥ 10

సృష్టికాలే భవానేవ త్వత్తోఽన్యన్న హి విద్యతే ।
స్రష్టా త్వమేవ సర్వస్య జఙ్గమస్థావరాత్మనః ॥ 11

త్వమేవ దృశ్యసే విష్ణో! జగద్రూప నమోఽస్తు తే ।
అఙ్గీకృత్య భవానేవ జగత్పాలనకర్మ చ ॥ 12





ఏ పుణ్యాత్మున కీరూపము ప్రదర్శింపబడినదో దానిని సమగ్రముగా శ్రద్ధతో వినుచున్న మాకెఱింగింపుమని మునీంద్రు డడుగగా సూతుడిట్లు చెప్పదొడంగెను. 3

**శ్రీ సూతుడు :-**
మునీంద్రులారా! వ్యాసమహర్షిచే నాకు మున్ను చెప్పబడిన వేంకటాచలపతి కథను వినుడు. బ్రహ్మకు 4

వేంకటాచలపతి తన రూపము నా పర్వతమున నెట్లు చూపెనో మొదటి నుండియు వివరింతును, వినుడు. 5

పూర్వమొకానొకప్పుడు జాబాలి, కాశ్యప, గౌతమ, అగస్త్య, వామదేవ, శతానందాది మునులునూ, 6

సనకాది మహా యోగీంద్రులును, దేవేంద్రాది దేవతలును, హిరణ్య కశిపుని వంశమున పుట్టిన దురాత్ములగు 7

రాక్షసులచే పీడింపబడి శ్రీ మహావిష్ణున కాసంగతిని నివేదించు కొనుట కాతనిని వెదకుచు నొక సంఘముగా బయలుదేరిరి. 8

ఆ మహర్షి యోగిగణములందఱునూ, పాలసముద్రపుటుత్తర తీరమున నిలచి భగవంతుడగు జనార్దనుని వివిధ స్తోత్రములచే నిట్లు స్తుతించిరి. 9

క్షీరాబ్ధిశయనా! అన్ని కారణములకును కారణమైనవాడా! సూక్ష్మ ప్రకృతిలో నంతర్భూతములగు జీవతత్త్వములతో కూడినవాడా! ప్రభో! 10

సృష్టికాలమున నీవు తప్ప యితరులెవ్వఱును లేకుందురు. నీవే చరాచరాత్మక సృష్టికర్తవు. 11

జగత్పరిపాలనా విధానము నంగీకరించి జగద్రూపుడవై వెలుగొందు స్వామీ ! నీకు నమస్కారము. 12

శేషే శేతే శ్రియా సార్ధం నిశ్చితం మధుసూదన! ।
జాగరూకః సదా త్వం తు జగత్పాలనకర్మణి ॥ 13

విచారయసి నాస్మాంస్త్వం కిమర్థం? మధుసూదన! ।
ప్రసీద భగవన్! విష్ణో ! ప్రసీద త్వం సురేశ్వర! ॥ 14

ప్రసీద కరుణాసిన్ధో ! ప్రసీద వరదామల!”
ఏతస్మిన్నన్తరే కశ్చిత్ శంఖచక్రగదాధరః ॥ 15

షార్షదః పరమేశస్య వ్యోమ్ని చాஉగత్య వై మునీన్ ।
పురుషః సోஉబ్రవీదేవం శ్రూయతామితి తాన్మునీన్ ॥ 16

‘ఆస్తే భూమౌ గిరౌ క్వాపి మాయావీ కమలాపతిః ।
కిమర్థమాగతం సద్భిర్యుష్మాభిః సనకాదిభిః ॥ 17

తత్రైవ యూయం గచ్ఛధ్వ’ మితిచోక్త్వా యయౌ పునః ।
నివృత్య తరసా తస్మాత్ దేశాద్వై సురసత్తమాః ॥ 18

సమ్భూయ తే విచార్యాథ ‘కిమర్థం కమలాపతిః ।
ముక్త్వా క్షీరాబ్ధిమధ్యం తు వసేద్భూమౌ సనాతనః’? ॥ 19

ఇతి సఞ్చిన్త్య మనసా వైకుణ్ఠం లోకముత్తమమ్ ।
యయుస్తే మునయః సర్వే యోగినస్త్రిదశా అపి ॥ 20

గచ్ఛన్తో మార్గమధ్యే తు దదృశుర్నారదం మునిమ్ ।
మహతీం వాదయన్తం చ వీణాం స్ఫటికసన్నిభమ్ ॥ 21

కర్పూరధూలి సదృశపుణ్డ్రోద్భాసితవిగ్రహమ్ ।
వైకుణ్ఠలోకాదాయాన్తం దృష్ట్వా తం మునయోஉబ్రువన్ ॥ 22





మధుసూదనా! నిశ్చింతగా చల్లని ఆదిశేషునిపై లక్ష్మీదేవితో పవళించియుండియు సృష్టి పరిపాలనా విషయమున జాగరూకుడవై యుందువు. 13

మమ్ముల నెందుల కుపేక్షించుచున్నావు? షడ్గుణాఢ్యా! పూజ్యుడా! దయామయా! మమ్మనుగ్రహించుము. 14

దయానిధే! అనుగ్రహించుము. కామిత దాయకా! నిర్మల స్వభావా! దయచూడుము’ అని యిట్లు స్తుతించుచుండగానింతలో ఒక శంఖ చక్రగదాధరుడగు 15

పరమేశ్వరుని సేవకుడొకడాకాశముపై నిలచి ఆ మునులతో వినుడని యిట్లు పలికెను. 16

ఆశ్చర్యచేష్టలుగల శ్రియఃపతి భూలోకమున నేదోయొక పర్వతమున నున్నాడు. మీరెందుల కిచటికేతెంచితిరి ? 17

అచ్చటకే యేగుడనిపలికి వెడలిపోయెను. వెంటనే యా యుత్తమ దేవతలందరు నచటినుండి మరలిరి. 18

అందరును కలసి సనాతనుడగు శ్రియఃపతి పాలకడలిని వదలి భూలోకమున వసించుటకు కారణమేమి ? 19

అని మునులును, యోగులును, దేవతలును, విచారించి ఉత్తమమ్మైన వైకుంఠలోకమునకేగిరి. 20

మార్గమధ్యమున స్ఫటికమువలె మిక్కిలి తెల్లగనున్నట్టియు, మహతీ యను వీణను మ్రోగించుచున్న నారద మహర్షిని గాంచిరి. 21

కర్పూర పరాగమును బోలిన నూర్ధ్వపుండ్రములచే ప్రకాశించు నామహర్షి వైకుంఠమునుండి వచ్చుచుండెను. ఆ నారదుని గాంచి యా మునులిట్లనిరి. 22

‘క్వాసి నారద పుణ్యాత్మన్ ! త్రైలోక్యం విదితం తవ ।
న తవావిదితం కిఞ్చిత్త్రిషు లోకేషు విద్యతే ॥ 23

క్వ వా వసతి లక్ష్మీశః? శంస విద్వన్! మహామునే! ।
శ్రీ శైలస్య సమీపే తు దైత్యాః కేచన మాయినః ॥ 24

బాధన్తే మనుజాంస్త్రీవ్రం తాపసాన్ యోగినో మునీన్ ।
రావణః సగణో నిత్యం బాధతే బలగర్వితః ॥ 25

ఏతేషాం నిగ్రహే శక్తో విష్ణురేవ మహాబలః ।
తమేవ శరణం యామః స తు కుత్ర వసే’ దితి ॥ 26

పృష్టః ప్రాహ మునీన్ద్రోఽపి తాన్మునీన్ ప్రతిపూజ్య చ ।
“నారాయణమహం ద్రష్టుం దివ్యకల్యాణవిగ్రహమ్ ॥ 27

అగమం పరమం ధామ పరమానన్దకారణమ్ ।
తదా కశ్చిత్సమభ్యేత్య తత్ర మాముక్తవానిదమ్ ॥ 28

‘భూమౌ క్వాపి గిరౌ విష్ణుర్లక్ష్మ్యా సహ విమోదతే’ ।
ఇతి శ్రుత్వా వచః సమ్యక్ ఆగచ్ఛామీహ తాపసాః ॥ 29

బ్రహ్మలోకం గమిష్యామః సర్వే వయమతః పరమ్ ।
స ఏవ వేత్తి తత్సర్వం సర్వలోకపితామహః” ॥ 30

ఇత్యుక్త్వా నారదేనైవ సహ లోకం స్వయమ్భువః ।
యయుః శీఘ్రం సురాః సర్వే మునయో యోగినోఽపి చ॥ 31

బ్రహ్మలోకం సమాగమ్య దదృశుస్తేఽమితౌజసః ।
చతుర్ముఖం చతుర్బాహుం జ్వలన్తమివ పావకమ్ ॥ 32





“నారదా! నీవు ముల్లోక విషయములు తెలిసినవాడవు. ముల్లోకములయందు నీ
నెఱుంగని దేమియులేదు. 23

శ్రియఃపతి యెచ్చటనున్నాడు? మహామునీ! మా కెఱింగింపుము. శ్రీశైల
సమీపమున కొందరు మాయావులగు రాక్షసులు 24

మనుజులను, తపస్సులో నున్నవారిని యోగాభ్యాసపరులను, భగవద్ధ్యానమున
నున్నవారిని మిక్కిలి బాధించుచున్నారు. 25

రావణుడును తన సైన్యముతోగూడి బలగర్వితుడై బాధించు చున్నాడు. వీరి
నణచుటకు మిక్కిలి బలాఢ్యుడగు శ్రీ మహావిష్ణువే సమర్థుడు. కాబట్టి యాతనినే
శరణుజొచ్చెదము. ఆతడెచ్చట నున్నాడో తెలియకున్నద”ని పలికిరి. 26

ఇట్లడుగబడినవాడై నారదుడు వారిని పూజించి “నేను శ్రీమన్నారాయణుని
దివ్యకళ్యాణ విగ్రహుని జూడవలెనని 27

పరమానంద నిలయమగు పరమపదమున కేతెంచితిని. అప్పుడొక పురుషుడువచ్చి
నాతో 28

భూలోకమున నేదో పర్వతమున శ్రీమన్నారాయణుడు లక్ష్మీదేవితో గూడి
క్రీడించుచున్నాడ”ని తెలిపెను. అది విని తిన్నగాయిటు వచ్చుచున్నాను. 29

ఇక మనమందరము బ్రహ్మలోకమున కేగిన సకల లోక పితామహుడగు బ్రహ్మయే
సర్వము నెఱుంగగలుగున”ని చెప్పెను. 30

ఇట్లు నారదుఁడు పలుకగా దేవతలును, యోగీశ్వరులును ముని లందరును
నారదునితో గూడ వేగముగ బ్రహ్మలోకమున కేగిరి. 31

అచ్చట నా తేజోమూర్తులగు దేవత ప్రముఖులందఱును రెండవ యగ్ని హోత్రమువలె
ప్రజ్వరిల్లు చున్నవాడును, చతుర్భుజములు కలిగిన చతుర్ముఖములుగల బ్రహ్మదేవుని
దర్శించిరి. 32

సముఋాయ వేదశాస్త్రౌఘం మూర్తిమన్తమివ స్థితమ్ ।
గాయత్ర్యా చైవ సావిత్ర్యా సరస్వత్యా చ సేవితమ్ ॥ 33

కిన్నరోరగగన్ధర్వసిద్ధసఙ్ఘనిషేవితమ్ ।
వేదైః సవిగ్రహైశ్చైవ శాస్త్రైరపి చ సేవితమ్ ॥ 34

సేవితఞ్చ దిశాపాలైరాసీనం పరమాసనే ।
ఉపసృత్య తు తం దేవాః ప్రణేముర్మునయోఽపి చ ॥ 35

ఆసనేషూపవిష్టాస్తే సురాశ్చ మునయోఽపి చ ।
పృష్టాశ్చ స్వాగతప్రశ్నైః ఇదం వచనమబ్రువన్ ॥ 36

'స్వామిం స్తవైవ కృపయా న కుత్రాపి దురత్యయః ।
మఙ్గళం సర్వథాఽస్మాకం సర్వలోకపితామహ! ॥ 37

కిన్తు బాధా చ మహతీ రావణస్య దురాత్మనః ।
దైత్యాః కేచన సమ్భూతాః శ్రీ శైలస్య సమీపతః ॥ 38

బాధన్తే సర్వమనుజాన్ కర్మానుష్ఠానతత్పరాన్ ।
తపోవ్యయభయాత్సర్వే సహన్తే మునయోఽమలాః ॥ 39

ఇతః పరమశక్యం తత్ సోఢుం రావణచేష్టితమ్ ।
మాయావీ భగవాన్ విష్ణుః సర్వోపాయవిశారదః ॥ 40

ఏతేషాం హననే శక్తః సర్వశక్తిధరశ్చ సః ।
న పశ్యామశ్చ తం విష్ణుం కుత్రాపి భువనత్రయే ।
త్వమేవ గతిరస్మాకమస్మాంస్త్రాహి మహాభయాత్' ॥ 41





అతడత్తరి వేదశాస్త్రసముదాయ మంతయు మూర్తీభవించి నట్లుండెను.గాయత్రీ సావిత్రీ సరస్వతీ దేవులచే సేవింపబడుచుండెను. 33

అతడు, కిన్నర, నాగ, గంధర్వ, సిద్ధ సంఘముల చేతనూ, రూపములు దాల్చిన వేదశాస్త్రాదులచేతను, సేవింపబడుచుండెను. 34

దిక్పాలురచేతగూడ సేవింపబడుచు, నుత్తమాసనమున నాసీనుడైయున్న చతుర్ముఖుని గాంచి సమీపించి నమస్కరించిరి. 35

వారందరును బ్రహ్మచే స్వాగత ప్రశ్నాదుల నడుగబడి ఆసనములయందు గూర్చుండి బ్రహ్మతో నిట్లనిరి. 36

సర్వలోక పితామహా! నీ దయవలన మాకెట్టి యనర్థములును లేవు. మేము సురక్షితముగానున్నాము. 37

కాని దుర్మార్గుడగు రావణుని వలని బాధ చెప్పతరము కాకున్నది. శ్రీశైల సమీపమున కొందరు రాక్షసులుగూడ 38

నిత్యకర్మానుష్ఠాన తత్పరులగు సకల మనుజులను బాధించుచున్నారు. తపశ్శక్తి నశించునను భయముతో మునులందరును వారి బాధను సహించుచున్నారు. 39

ఇకపై రావణుని చేష్టలు సహించుట చాల కష్టము. ఆశ్చర్యచేష్టలు గల సకలోపాయ చతురుడగు శ్రీమన్నారాయణుడే 40

వీరిని సంహరించుటకు సమర్థుడు. సకల శక్తులను ధరించు వాడాతడే కాని యా మహావిష్ణువు ముల్లోకముల గానరాకున్నాడు. నీవే మాకు శరణు. ఈ మహాభయమునుండి మమ్ము రక్షింపుమ"ని ప్రార్థించిరి. 41

ఇతీరితో యోగివరైశ్చ తాపసైః
బుధోత్తమైః శక్రపురోగమైశ్చ।
ధ్యాత్వాஉథ దేవః కమలాసనోஉపి
ప్రోవాచ దేవాన్మునిపుఙ్గవాంశ్చ॥ 42

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే రావణాదిపీడితదేవర్షీణాం క్షీరార్ణవబ్రహ్మలోకాదిగమనవర్ణనం నామ త్రిచత్వారింశోஉధ్యాయః.

# అథ చతుశ్చత్వారింశోஉధ్యాయః

## బ్రహ్మాదీనాం శ్రీవేంకటాచలాగమనమ్

శ్రీ బ్రహ్మో :-
'అతితీవ్రం తపస్తప్తం రావణేన పురా సురాః ।
తేన లబ్ధమవధ్యత్వం ఘోరేణ తపసా తదా ॥ 1

మానుషేభ్యో వధస్తేన నిశ్చితో న విముహ్య తా ।
తస్యోపాయమహం వక్ష్యే విష్ణురేవ పరా గతిః ॥ 2

స చేదానీం గిరావాస్తే భూమౌ శ్రీవేఙ్కటాభిదే ।
స ప్రార్థనీయః సర్వైశ్చ దైత్యౌఘానాం నిబర్హణే ॥ 3

అహమప్యాగమిష్యామి గమ్యతామవిలమ్బతః ।
న శక్యమచిరాద్ద్రష్టుం విచేతవ్యమితస్తతః ॥ 4

సానవః సరితశ్చాపి నిర్ఝరాశ్చ గుహా అపి ।
విచేతవ్యాః సదా సర్వైః యుష్మాభిశ్చ విశేషతః ॥ 5

తస్యాత్యన్త ప్రియతమో భూధరో వేఙ్కటాభిధః ।
శుకపక్షిమృగాదీనాం రూపం ధృత్వా పరాత్పరః ॥ 6





చతుర్ముఖుడిట్లు యోగిపుంగవులచేతను, పండితులగు తాపసులచేతను, దేవేంద్రాది దేవతలచేతను ప్రార్థింపబడి ధ్యానించి దేవతలతోను మునిపుంగవులతో నిట్లు పలికెను. 42

ఇది శ్రీవరాహపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున రావణాదులచే పీడింపబడిన దేవర్షులు క్షీరాబ్ధి బ్రహ్మలోకాదులకేగుట యనెడు నలుబదిమూడవ అధ్యాయము.

# నలుబదినాల్గవ అధ్యాయము

## బ్రహ్మాదులు తిరుమలకు వచ్చుట:

శ్రీ బ్రహ్మదేవుడు :-
మునిపుంగవులారా! సురేంద్రులారా! పూర్వము రావణుడతి తీవ్రమగు తపము నాచరించి తపస్సిద్ధిచే మృత్యువు లేకుండునట్లు వరము బడసెను. 1

కాని మనుష్యులవలన నాతనికి చావు నిక్కము. సందియము వలదు. దానికి నేనుపాయమును తెలిపెదను. విష్ణువే మనకు పరమోపాయము. 2

అతడిప్పుడు భూలోకమున వేంకటాచలమున విహరించుచున్నాడు. రాక్షస సంహారమున కందరు నాతనినే శరణు వేడవలెను. 3

నేనును రాగలను. ఆలసించక పోవలెను. మనమేగినంతనే యాతడు కానరాడు. ఇటు నటు వెదుకవలయును. 4

కొండచరియలయందు, నదులయందు, సెలయేళ్ళయందు, గుహల యందును నిరంతరముగా మీరందరు వెదుకవలయును. 5

శ్రియఃపతికి వేంకటాచలము మిక్కిలి ప్రియమైనది. అచ్చట నా పరాత్పరుడు మృగ, పక్షి రూపముల ధరించి 6

క్రీడతే రమయా సార్ధం సూరిభిస్తత్ర పర్వతే ।
గిరిప్రదక్షిణే ప్రీతిః మహతీ తస్య వర్తతే ॥ 7

ప్రదక్షిణవిధానేన విచేతవ్యః స భూధరః ।
ఇక్ష్వాకువంశప్రభవో రాజా దశరథో మహాన్ ॥ 8

వేఙ్కటాద్రిం సమాగత్య పుత్రార్థీ తప ఉత్తమమ్ ।
కరిష్యతి మహాభాగః స్వామిపుష్కరిణీతటే ॥ 9

దర్శయిష్యతి రూపం స్వం తస్య రాజ్ఞః శ్రియఃపతిః ।
ఇత్యుక్తా బ్రహ్మణా సర్వే మునయశ్చ దివౌకసః ॥ 10

యోగినోఽపి మహాత్మానః తస్మాల్లోకాద్వినిర్యయుః ।
నిర్గత్య సహసా శేషభూధరేన్ద్రం సమాశ్రితాః ॥ 11

నానామృగగణాకీర్ణమనేకఝషసఙ్కులమ్ ।
తాలహిన్తాలపున్నాగచమ్పకాశోకశోభితమ్ ॥ 12

కున్దమన్దారపనసపూగకైతకసంయుతమ్ ।
తిమిశైశ్చిరిబిల్వైశ్చ నక్తమాలైశ్చ పుష్పితైః ॥ 13

చమ్పకైః పనసైరామ్రైః నారికేళైశ్చ శోభితమ్ ।
కోవిదారకరఞ్జైశ్చ పాటలాశ్వత్థపాదపైః ॥ 14

ప్లక్షోదుమ్బరజమ్బూభిః కపిత్థకలిభూరుహైః ।
చమ్పకైః సిన్దువారైశ్చ శోభితం రక్తచన్దనైః ॥ 15

భూలోకదుర్లభైర్ద్వీపసమ్భవైః పాదపైరపి ।
ఖర్జూరైః కింశుకైశ్చైవ స్యన్దనైః పద్మకైస్తథా ॥ 16

అఙ్కోలైర్ముచుకున్దైశ్చ శింశుపాభూరుహైస్తథా ।
మధూకశాల్మలీభిశ్చ పుష్పితాభిః సుశోభితమ్ ॥ 17





లక్ష్మీదేవితోను, నిత్యసూరులతోను క్రీడించుచుండును. గిరి ప్రదక్షిణముజేసినచో నాతడు మిగుల సంతసించును. 7

ప్రదక్షిణ మాచరించు పద్ధతిలో నా పర్వతమునందు వెదుకవలెను. ఇక్ష్వాకు వంశ సంభూతుడగు మహానుభావుడైన దశరథ చక్రవర్తి, 8

వేంకటాద్రి కేతెంచి స్వామిపుష్కరిణీ తీరమున పుత్రులకొఱకై గొప్ప తపమాచరించును. 9

అపుడు శ్రియఃపతి తనరూపము నా చక్రవర్తికి చూపించున"ని బ్రహ్మతెలుపగా మునులందరును, దేవతలందరును బ్రహ్మతో కలసి 10

బ్రహ్మలోకమునుండి బయలుదేరి శేషాచలమున(తిరుమల) కేగిరి. 11

ఆ పర్వతమనేక మృగయూథములతో నిండియుండెను. అనేకములగు పెద్దపెద్ద చేపలచే పరిపూరితమై, తాటి చెట్లతోను, పున్నాగ, చంపక, అశోక వృక్షరాజములతోను రంజిల్లుచుండెను. 12

మల్లె, మందార, పనస, పోక, మొగలి జాతులతో కూడియుండెను. తినిశ(నెమ్మి) చెట్ల చేతను గానుగ చెట్లచేతను, పూచిన జమ్మిచెట్ల చేతను, 13

సంపంగి, పనస, మామిడి, కొబ్బరి వృక్షములతోడను విరాజిల్లు చుండెను. ఎఱ్ఱకాంచన వృక్షములతోను, పులిగోరు చెట్లతోను, పాటలీ, రావి, తరువులతోను శోభిల్లుచుండెను. 14

జువ్వి, మేడి, నేరేడు, వెలగ, తాండ్ర, సంపెంగ, వావిలి, ఎఱ్ఱచందనవృక్షములతో ప్రకాశించుచుండెను. 15

భూలోకములో దుర్లభములు, ద్వీపాంతరములలో లభించే వృక్షములతోను, ఖర్జూరము, మోదుగ, తినిశవృక్షములతోను, మెట్టదామరలతోను 16

పుష్పించిన ఊడుగు, ఎఱ్ఱమల్లె, ఇరుగుడు, ఇప్ప, బూరుగు వృక్షములతో మిక్కిలి మనోహరముగా నుండెను. 17

సర్వకాలఫలైర్వృక్షైః స్రవన్మధుసుశోభితైః ।
మత్తకోకిలసన్నాదైః షట్పదస్వనసమ్భ్రమైః॥ 18

శుకమఞ్జులసన్నాదైః శారికాలాపవిభ్రమైః ।
మయూరాణాం నినాదైశ్చ శోభితప్రస్థసానుకమ్ ॥ 19

అన్యేషామపి దివ్యానాం పక్షిణాం మఞ్జులస్వనైః ।
శోభితానన్దజనకం గిరిశృఙ్గం మనోహరమ్ ॥ 20

మత్తమాతఙ్గశరభసింహవ్యాఘ్ర నిషేవితమ్ ।
మహాక్రోడశతైశ్చైవ మహిషైర్వనవాసిభిః ॥ 21

వృకైర్భల్లూకముఖ్యైశ్చ వానరైశ్చాపి సఙ్కులమ్ ।
కస్తూరీమృగసఙ్ఘైశ్చ కృష్ణసారైశ్చ శోభితమ్ ॥ 22

చమరీమృగసఙ్ఘైశ్చ గవయైశ్చ మహామృగైః ।
శోభితం పర్వతశ్రేష్ఠం వనమార్జారసఙ్కులమ్ ॥ 23

గుహాశతసమాకీర్ణం సిద్ధగన్ధర్వసేవితమ్ ।
గన్ధర్వీణాం చ నారీణాం కిన్నరీణాం తథైవ చ ॥ 24

అప్సరస్సు చ ముఖ్యానాం వీణానాదైర్మనోహరై ః ।
హ్లాదయన్తం హృదమ్భోజం పశ్యతాం హర్షవర్ధనమ్ ॥ 25

గరుత్మతా వేగవతా త్వానీతం పర్వతోత్తమమ్ ।
దదృశుర్మునయో దేవా యోగినః శుద్ధచేతసః ॥ 26

దృష్ట్వా శ్రీవేఙ్కటం శైలమపనిన్యుః శ్రమం బుధాః ।
శృఙ్గాచ్ఛృఙ్గం సమారుహ్య వనాద్వనమితస్తతః ॥ 27





ఇంకను అన్ని కాలములయందు ఫలించు వృక్షములతోను, మధువును స్రవించు పుష్పములతోను, మత్తకోకిలల మధుర స్వరము తోను, తుమ్మెదల ఝంకార రవములతోను నిండియుండెను, 18

ఆ పర్వత చరియలయందు మనోహరమైన చిలుకల గోరువంకల కలస్వనములును, నెమళుల కేకాస్వనములును ధ్వనించుచుండెను. 19

ఆ గిరి శృంగములందలి దివ్యములైన పక్షుల గుంపుల కలకల ధ్వనులు ఆనందదాయకమై యుండెను. 20

అనేకములైన అడవియందుండు మదించిన యేనుగులు, శరభ మృగములు సింహ, వ్యాఘ్ర వరాహ మహిషములచేతను, 21

తోడేళ్లు, భల్లూకములు మొదలగు మృగములచేతను, వానరములచే నిండియుండెను. కస్తూరీ మృగసంఘములతోను, జింకలతోను ప్రకాశించుచుండెను. 22

చమరీమృగములతోను గవయములతోను మహా మృగములతోను, అడవి పిల్లులతో నిండియుండెను. 23

ఆ పర్వతము సిద్ధగంధర్వులతో నిండియుండు అనేక గుహలు గలిగియుండెను. గంధర్వ కిన్నర స్త్రీలయొక్కయు, 24

ప్రేక్షకులకానంద జనకమగు అప్సరసలలో ప్రధానులచే వాయింపబడు మనోహరము లగు వీణానాదములతో హృత్పద్మములను వికసింపజేయుచుండెను. 25

మహా వేగముగల గరుత్మంతునిచే కొనిరాబడిన ఆ వేంకటా చలమును నిర్మలాంతః కరణులగు మునులు, యోగులు దేవతలును, కనులార గాంచిరి. 26

శ్రీ వేంకటాచలమును గని ప్రయాణ బడలిక నంతను పోగొట్టుకొని యొక శిఖరము నుండి మరియొక శిఖరమునకేగుచు ఒక వనము నుండి మరియొక వనమున కిటు నటు పయనించిరి. 27

నదీషు పుణ్యతోయాసు హ్రదేషు సరసీషు చ ।
వాపికాసు ప్రవాహేషు తథా పుష్కరిణీషు చ ॥ 28

స్నాత్వా స్నాత్వా శ్రీనివాసం పుష్పైరభ్యర్చ్య సాదరమ్ ।
ఫలాన్యమృతకల్పాని నివేద్య సుసమాహితాః ॥ 29

న తత్ర దేవం కఞ్చిచ్చ నాఽలయం న చ గోపురమ్ ।
దదృశుర్యోగినస్తత్ర యోగనిష్ఠాన్ మునీనపి ॥ 30

తత్ర స్థితాన్ మునీన్ దృష్ట్వా చేరుస్తత్ర మహౌజసః ।
లోకోత్తరాతిలావణ్యం నానావర్ణం మనోహరమ్ ॥ 31

మృగం వా పక్షిణం దృష్ట్వా గన్ధర్వం వా దివౌకసః ।
అసావేవ హరిశ్చేతి విస్మయోత్ఫుల్లమానసాః ।
అనుజగ్ముర్గిరౌ తస్మిన్ దిదృక్షాऽఽసక్తచేతసః ॥ 32

## పుత్రార్థినో దశరథస్య శ్రీవేఙ్కటాచలగమనమ్

తస్మిన్ కాలే తు ధర్మాత్మా రాజా దశరథః ప్రభుః ।
శశాస మేదినీం కృత్స్నామయోధ్యాం మహాయశాః ॥ 33

వర్ణాశ్రమాచారయుతాః ప్రజా ధర్మేణ పాలయన్ ।
చిరకాలం మహీం రాజా బుభుజే భూరివిక్రమః ॥ 34

న చాద్రాక్షీత్కుమారస్య శుచిస్మేరముఖామ్బుజమ్ ।
వసిష్ఠమబ్రవీద్దుఃఖాత్ బ్రహ్మర్షిమమితౌజసమ్ ॥ 35

'పురోహితోఽస్య వంశస్య విశేషేణ భవాన్ మునే ।
చిరం లాలప్యమానస్య నాఽసీద్వంశకరః సుతః ॥ 36





పవిత్రోదకములు కల నదులయందును, చిన్న మడుగుల యందును, సరస్సులయందును, దిగుడు బావులయందును, ప్రవాహములయందును, చెరువుల యందును 28

స్నానముల నాచరించి, పుష్పములతో శ్రీనివాసునర్చించి, చక్కని శ్రద్ధతో మంచి రుచిగల ఫలములనుతెచ్చి నివేదించిరి. 29

శ్రియఃపతిని గాని, మరియే దేవునిగాని, ఆలయమునుగాని, గోపురమును కాని, యోగనిష్ఠలోనుండు మునులనుగాని ఎవరినీ గాంచరైరి. 30

అంత చేరువలోనున్న మునులనుగాంచి వారిని సమీపించిరి. ఆపర్వతమున మిక్కిలి విలక్షణమగు సౌందర్యము గలిగినట్టియు, అనేకరంగులు కలిగినట్టియు, మనోరంజకమునగు

అచ్చటనున్న మునులనుగాంచి వారిని సమీపించిరి, ఆ పర్వతమున విలక్షణమగు మృగమునుగాని, మనోహరమగు పక్షినిగాని, మనోహరుడగు గంధర్వునిగాని గాంచినంతనే యాతడే హరియని ఆశ్చర్యచకిత మనస్కులై యాతనిని జూచువేడ్కతో ననుసరించిరి. 32

## పుత్రులనుగోరి దరశథుడు వేంకటాచలమునకు వచ్చుట

ఆ కాలమున దశరథుడను చక్రవర్తి అయోధ్యను రాజధానిగా చేసికొని భూమి నంతను పాలించుచుండెను. 33

వర్ణాశ్రమాచార వ్యవహారములతో వర్తించు ప్రజలను ధర్మమార్గమున పాలించుచు నతుల పరాక్రమముతో చాలకాలము రాజ్యము ననుభవించెను. 34

కాని యారాజునకు చిరునవ్వు చిందులాడు ముఖపద్మముగల సంతానముమాత్రము లేకుండెను. మహాతేజశ్శాలియు, బ్రహ్మర్షి యునగు వసిష్ఠునితో నా దశరథుడు మిక్కిలి దుఃఖించుచు నిట్లనియెను. 35

వసిష్ఠా! మా వంశమునకు నీవే ప్రధాన పురోహితుడవు. చాలకాలము నుండి కుతూహలపడుచున్న నాకు వంశకరుడగు సుతుడు జనింపలేదు కదా! 36

పాపినో మమ తు బ్రహ్మన్! మయా పాపం కృతం బహు।
పాపస్య నిష్కృతిః కస్మాత్ కథం పుత్రో భవిష్యతి?' ॥ 37

ఇతి ప్రోక్తో వసిష్ఠస్తు క్షణం ధ్యాత్వా ప్రసన్నధీః ।
ప్రాహ చైనం నృపం ధీరం వసిష్ఠో భగవానృషిః ॥ 38

'పుణ్యశ్లోకస్య భవతః కథం పాపం భవిష్యతి? ।
తథాఽపి తవ రాజేన్ద్ర! పుత్రప్రాప్తివిరోధకృత్ ॥ 39

దుష్కృతం కిఞ్చిదస్తీతి ధ్యానేన ప్రతిభాతి మే ।
తస్య పాపస్య శాన్త్యర్థం పుత్త్రాణాం ప్రాప్తయే తథా ॥ 40

సేవ్యః శ్రీవేఙ్కటాధీశః క్షీరాబ్ధితనయాపతిః' ।
ఇత్యుక్తః ప్రాహ రాజాఽపి బ్రహ్మన్! కుత్ర శ్రియఃపతిః॥ 41

ఇదానీం వర్తతే విష్ణుః? కథం దృశ్యో మయా ప్రభుః? ।
ఇతి పృష్టః పునః ప్రాహ వసిష్ఠోఽపి మహామునిః ॥ 42

'శృణు రాజన్! మహాభాగ! భాగీరథ్యాశ్చ దక్షిణే ।
వర్తతే వేఙ్కటః శైలో యోజనానాం శతద్వయే ॥ 43

సువర్ణముఖరీతీరాత్ ఉత్తరే క్రోశమాత్రకే ।
అనేకపుణ్యతోయైశ్చ పుణ్యైశ్చైవ మహాహ్రదైః ॥ 44

అనేకకిన్నరీభిశ్చ శోభితః పర్వతోత్తమః ।
దివ్యోఽయం పర్వతేన్ద్రస్తు న పునః ప్రాకృతో గిరిః ॥ 45

స్వరూపం తస్య శైలస్య న తు జానన్తి మానుషాః ।
నారాయణస్య దేవస్య వైకుణ్ఠపురవాసినః ॥ 46





నేను పాపాత్ముడను, చాల పాపముల నాచరించి యుంటిని, ఈ పాపమునకు ప్రాయశ్చిత్తమెట్లు ? సంతాన మెట్లు కలుగును? 37

అని యడుగగా పూజ్యుడగు వసిష్ఠుడు క్షణకాలమాలోచించి నిర్మలాంతః కరణుడై రాజుతో నిట్లనియెను, 38

రాజా ! నీవు పుణ్యచరితుడవు. నీకు పాపమెట్లు సంభవించును? అయినను రాజా ! నీకు పుత్రప్రాప్తికి ప్రతిబంధకమగు 39

నేదియో కొంత పాపముండియే తీరవలెనని నా బుద్ధికి గోచరించుచున్నది, ఆ పాప పరిహారమునకును, సంతానము కొరకును, 40

వేంకటాచలమున నివసించియున్న శ్రియఃపతి సేవించతగినవాడ" ని తెలుపగా దశరథుడు మహానుభావా! శ్రియఃపతి యెచ్చట నున్నాడు. 41

ఇపుడు విష్ణువునెట్లు నేను దర్శింతును ? తెలుపుమని యడుగగా వసిష్ఠుడు తిరిగి యిట్లనియెను. 42

రాజా! వినుము, భాగీరథీనదికి దక్షిణతీరమునకు రెండువందల యోజనముల దూరమున వేంకటాచలమను పర్వతము కలదు. 43

ఇయ్యది సువర్ణ ముఖరీ నదీతీరమునుండి యుత్తరమున క్రోశ మాత్ర దూరమున నున్నది. ఇదియనేక పుణ్యోదకములతోను, పుణ్యములగు మహాహ్రదములతోను గూడియున్నది. 44

కిన్నర స్త్రీలతోను కూడియున్న దివ్యమగు నీ పర్వతము. ప్రాకృత పర్వతము కాదు. 45

మనుష్యులు దాని స్వరూపము నెఱుంగజాలరు. వైకుంఠపుర వాసుడగు శ్రీమన్నారాయణునకు 46

సూర్యవైకుణ్ఠనాకేభ్యః ప్రియోఽయం వేఙ్కటాచలః ।
తస్మిన్ హి రమతే నిత్యం శ్రీనివాసః శ్రియా సహ ॥ 47

దర్శనార్థం హరే స్తత్ర యజన్తే మునయోఽమలాః ।
యోగినస్త్రిదశాశ్చాపి తపః కుర్వన్తి సన్తతమ్ ॥ 48

స్వయమ్భూః భగవాన్ బ్రహ్మా తస్మిన్ గిరివరోత్తమే ।
లోకానుగ్రహ సిద్ధర్థం కరిష్యతి తపో మహత్ ॥ 49

దర్శయిష్యతి తస్మై చ స్వస్యరూపం మహద్ధరిః ।
దాస్యత్యభీష్టం సర్వేభ్యో దర్శనాదేవ మాధవః ॥ 50

కూలఙ్కషమహౌదార్యగుణసిన్ధుః శ్రియః పతిః ।
తవాప్యభీష్టం గోవిన్దో దాస్యత్యేవ న సంశయః ॥ 51

ఏవముక్తో వసిష్ఠేన చక్రవర్తీ గుణాకరః ।
రాజా దశరథో హృష్టః ప్రసన్నముఖపఙ్కజః ॥ 52

ప్రయయౌ చ వసిష్ఠేన వేఙ్కటాఖ్యం గిరిం ప్రతి ।
గఙ్గాం గోదావరీం రమ్యాం కృష్ణాం వేణీమనన్తరామ్ ॥ 53

మలాపహారిణీం భద్రాం తుఙ్గాం పమ్పాం మనోహరామ్ ।
భవనాశీం చ సమ్ప్రాప్య స్నాత్వా స్నాత్వా మహారథః ॥ 54

వేఙ్కటాద్రిం దదర్శాథ తుఙ్గశృంగసమన్వితమ్ ।
ఉద్యానం నన్దనం చైత్రరథం సమ్భూయ తిష్ఠతి ॥ 55

ఇత్యుత్ప్రేక్ష్య మనోహారివృక్షగుల్మలతాయుతమ్ ।
యువానఙ్చ మహామేరుమివ చక్షుష్పదం గిరిమ్ ॥ 56





సూర్యలోక వైకుంఠ స్వర్గలోకములకంటె నీ వేంకటాచల మతి ప్రియమైన వాసస్థానము. ఆ పర్వతముపై నెల్లపుడును శ్రీనివాసుడు శ్రీదేవితో విహరించుచుండును. 47

నిర్మలాంతః కరణులైన మునీంద్రులా దేవుని దర్శించుటకై యచ్చట యజ్ఞములనాచరింతురు. యోగులు, దేవతలును అచ్చట నిరంతరముగా తపమాచరింతురు. 48

స్వయంభువుడగు బ్రహ్మ ఆ పర్వత శ్రేష్ఠమున లోకానుగ్రహ సిద్ధికై గొప్ప తపమాచరించును. 49

అతనికి శ్రీమన్నారాయణుడు తన గొప్పదియగు స్వరూపమును సాక్షాత్కరింప జేయును. శ్రియఃపతిని దర్శనము నొనరించుకొనిన మాత్రముననే అందరకును సకలాభీష్టములును ప్రసాదించును. 50

శ్రియఃపతి ఔదార్యగుణమునకు సముద్రమువంటివాడు. నీకును నాతడు సంతానము నొసంగును. ఇందు సందియుము లేదు. 51

అని తెలుపగా గుణాఢ్యుడగు నా దశరథ చక్రవర్తి మిక్కిలి సంతసించి వికసిత ముఖారవిందుడాయెను. 52

వసిష్ఠునితోగూడి వేంకటాచలమునకు పయనమై, మొదట గంగను, గోదావరిని పిమ్మట రమ్యమగు కృష్ణానదిని. 53

పాపహారిణియగు తుంగభద్రను, మనోహరమగు పంపానదిని, భవనాశినిని సేవించి అందు స్నానమాచరించి, యాచరించి. 54

ఎత్తగు శిఖరములతో గూడినట్టియు, ఇంద్ర కుబేరుల ఆరామ ములగు నందన, చైత్ర రథోద్యానములన్నియును నొక్కచో చేరి యున్నవోయనునట్లు మనోహరమైయున్నదియు, 55

మనోహరములగు వృక్షములతో, పొదరిండ్లతో, లతలతోను గూడి నదియు, పశువులువేయుదగిన పచ్చికబయుళ్ళుగలదై మహా మేరువు వలె నయనానందకరమునగు మనోహరమగు వేంకటా చలము 56

ఆరుహ్య నయనానన్దం హృదయాహ్లాదకారకమ్ ।
నిర్ఝరేషు తటాకేషు సరస్సు సరసీషు చ ॥ 57

నదీషు దేవఖాతేషు తథా పుష్కరిణీషు చ ।
స్నాత్వా నిర్మలసర్వాఙ్గః క్షాళితాఘో మహాబలః ॥ 58

లబ్ధ్వా చిత్తస్య సంశుద్ధిం పీతామృత ఇవ ప్రభుః ।
ముముదే చ మహారాజో భోక్తుకామః సుతోత్సవమ్ ॥ 59

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే బ్రహ్మాదీనాం
శ్రీవేఙ్కటాచలాగమనాది వర్ణనం నామ చతుశ్చత్వారింశోఽధ్యాయః

# అథ పఞ్చచత్వారింశోఽధ్యాయః

## దశరథేన శ్రీ వేఙ్కటాచలవాసి మహర్షిచరిత్రదర్శనమ్

శ్రీ సూతః-
తతో రాజా దశరథో వసిష్ఠేన సహ ప్రభుః ।
పశ్యన్ పశ్యన్ వనం రమ్యం సానూని శిఖరాణి చ ॥ 1

ప్రాప తత్ర గిరౌ పుణ్యాం స్వామిపుష్కరిణీం శుభామ్ ।
ఫుల్లకల్హారకుముదపుణ్డరీకమహోత్పలామ్ ॥ 2

నీలోత్పలగణోపేతాం రక్తోత్పలసుశోభితామ్ ।
వఞ్జులైర్వకులైశ్చాన్యైః సేవితాం కాననోద్భవైః ॥ 3

హంసకారణ్డవాకీర్ణాం బకభేకవిఘూర్ణితామ్ ।
సారసారవసమ్పూర్ణాం భ్రమరారవనాదితామ్ ॥ 4





నధిరోహించి సెలయేరులలో, తటాకములలో, సరస్సులలో, చిన్న నదులలో57

పెద్దనదులలో, దేవనదులలో (స్వతః ఏర్పడిన గుంటలలో) పుష్కరిణులలో స్నానమాచరించి, నిర్మలమైన శరీరము కలిగి పాపములు నశింపజేసికొనెను. 58

మనోనైర్మల్యమును పొంది అమృతమును ఆస్వాదించినట్లు సంతసించి పుత్రప్రాప్తి సుఖములననుభవించ గోరుచున్నవాడై దశరథ మహారాజు మిక్కిలి సంతసించెను. 59

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
బ్రహ్మాదులును దశరథ చక్రవర్తియు శ్రీవేంకటాచలమునకు
వచ్చుటయనెడు నలుబదినాల్గవ అధ్యాయము.

# నలుబదియైదవ అధ్యాయము

## దశరథుడు శ్రీ వేంకటాచలమున వసించిన మహర్షుల చరిత్రను చూచుట

శ్రీ సూతుడు-
అనంతరము దశరథుడు వసిష్ఠునితో గూడ రమ్యమగు వనమును, పర్వత చరియలను శిఖరములను చూచుచు చూచుచు 1

నా పర్వతమున వికసించిన నల్ల కలువలు, తెల్ల కలువలు తెల్ల తామర పుష్పములచేతను ఇతర తామర పువ్వులతోను నింపగునట్టి స్వామి పుష్కరిణిని దర్శించెను. 2

నల్లకలువలు, ఎర్రకలువల సమూహములచే రమణీయమైనట్టియు, అడవి యందుబుట్టిన అశోక చెట్లతోను, పగడ వృక్షముల తోను సేవింపబడుచున్నట్టియు.

హంసల చేతను, నీటి పక్షులచేతను నిండినట్టియు, కొంగలు కప్పల యొక్క అరపులచే శబ్దించుచున్నట్టియు, బెగ్గురు పక్షుల ధ్వనులచే నిండి నట్టియు, తుమ్మెదల ఝుంకారములచే ధ్వనించుచున్నట్టియు, 4

మత్స్యకచ్ఛపసమ్బాధాం శింశుమారనిషేవితామ్ ।
నక్రైః కర్కటకైశ్చాన్యైః జలజైర్వనజైరపి ॥ 5

సేవితాం తీరజైర్వృక్షైః నారికేళరసాలకైః ।
పూగచమ్పకపున్నాగకేతకైః స్వర్ణకేతకైః ॥ 6

అశోకకదలీభిశ్చ మాతులుఙ్గైశ్చ శోభితామ్ ।
లికుచైర్బీజపూరైశ్చ నిరన్తరతటద్రుమైః ॥ 7

శోభితాం సరసీం దృష్ట్వా ముమోద స మహాద్యుతి ః ।
మునీన్ దదర్శ తత్రైవ తపతో యోగినోఽమలాన్ ॥ 8

వీరాసనే సమాసీనాన్ బద్ధపద్మాసనే స్థితాన్ ।
భద్రాసనగతాన్ కాంశ్చిత్ సింహాసనగతాన్ పరాన్ ॥ 9

సిద్ధాసనగతాన్ కాంశ్చిత్ స్వస్తికాసనమాశ్రితాన్ ।
పర్ణాశనాన్ వాయుభక్షాన్ గోముఖాసనసంస్థితాన్ ॥ 10

అఙ్గుష్ఠాగ్రస్థితాన్ కాంశ్చిత్ ఏకపాదేన విష్ఠితాన్ ।
సూర్యోన్ముఖాన్ మునీనన్యాన్ కాంశ్చిత్పఞ్చాగ్నిమధ్యగాన్॥ 11

భూశయ్యాన్ జలశయ్యాంశ్చ ఫలమూలజలాశనాన్
కేవలం కుమ్భకే సక్తాన్ కేవలం రేచకే రతాన్ ॥ 12

కేవలం పూరకే సక్తాన్ కేవలం ప్రాణరోధకాన్
నాడీశుద్ధౌ మహావ్యగ్రాన్ శుద్ధనాడీగణానపి ॥ 13

సుషుమ్నాసఙ్గతప్రాణాన్ షట్కర్మరతానపి
దశధాఽనుష్ఠితే యోగకరణే సుసమాహితాన్ ॥ 14





చేపలు, తాబేలులచే నిండియున్నట్టియు, పెద్దమొసళ్ళు, చిన్నమొసళ్ళను కలిగియున్నట్టియు, ఇంకను ఎండ్రకాయలు, మొదలగు నీటి జంతువులతోను, అడవి జంతువులతోను 5

కూడినట్టియు, తీరమున కొబ్బరిచెట్లు మామిడిచెట్లు కలిగినట్టియు, పోకచెట్లు, సంపెంగి, కొండగోగుపూలు, మొగలిపూవులు బంగరురంగుగల మొగలిపూల పొదలతో కూడినట్టియు, 6

అశోక, అరటి మాదీఫల వృక్షములతోను జలాశయముల ఒడ్డయందు దట్టముగ నున్న నిమ్మచెట్లు, విత్తనము లధికముగా నుండు మాదీఫలాది చెట్లతోను 7

ప్రకాశించుచున్న పవిత్ర స్వామిపుష్కరిణీ నదిని అచటనే తపమాచరించుచు నిర్మలులైయున్న యోగులను, మునులను గాంచి మిక్కిలి సంతోషించెను. 8

అందు కొందరు యోగులు వీరాసనమునందు, పద్మాసనము నందు కొందరు భద్రాసనమునను కూర్చుండిరి. మరి కొందరు సింహాసనమున కూర్చుండినటుల నుండిరి. 9

మరికొందరు సిద్ధాసనమున, స్వస్తికాసనమున నుండిరి. కొందరు ఆకులను మాత్రమే భుజించువారు. కొందరు గాలిని మాత్రవే పీల్చువారు. కొందరు గోముఖాసనావిష్టులు. 10

కొందరు కాలి బొటన వ్రేలిపై నిలిచియుండువారు, కొందరు ఒంటి కాలిపై నిలచువారు. కొందరు సూర్యునికెదురుగా నిలచువారు, పంచాగ్నుల మధ్య నిలచువారు. 11

కొందరు భూమిపై పరుండియు, కొందరు నీటిపై పవళించియు, కొందరు ఫలముల జలములనాహారముగా గ్రోలువారును, కేవల కుమ్భక ప్రాణాయామపరులును, కొందరు రేచకప్రాణాయామ పరులును, 12

కొందరు పూరక ప్రాణాయామ పరులును, కొందరు ప్రాణము లను బంధించువారును, కొందరు నాడులను నిర్మల మొనరించుటలో తత్పరులును స్వాభావికమైన నాడీ శుద్ధి కలవారును. 13

కొందరు సుషుమ్నానాడి వద్ద నిలపిన ప్రాణవాయువులు కలవారును షట్కర్మ నిరతులును, అని యిట్లు పది విధములుగ చేయదగు యోగాభ్యాసమునందు నిష్ఠకలవారును. 14

వ్యాఘ్రాజినధరానన్యాన్ కృష్ణాజినవరామ్బరాన్
వల్కలావసనానన్యాన్ కాషాయవసనానపి ॥ 15

జలతర్పణసంసక్తాన్ హోమకర్మసు నిష్ఠితాన్
బిల్వహోమరతానన్యాన్ శమీహోమరతానపి ॥ 16

తథాఽఽమలకహోమేషు నిష్ఠితాన్ నిర్మలాన్ మునీన్ ।
తిలాక్షతైర్యవైః పుష్పైః తిలవ్రీహిభిరేవ చ ॥ 17

పద్మేన్దీవరకల్హారైః పుణ్డరీకైశ్చ పాయసైః ।
ఘృతైః పుష్పైర్మధుయుతైః ఫలైశ్చ కదలీగతైః ॥ 18

ముద్గాన్నైశ్చ తిలాన్నైశ్చ గుడాన్నైః మాషసంయుతైః ।
అపూపైర్మణ్డకైశ్చాపి తిలపిష్టైస్తథైవ చ ॥ 19

హోమఞ్చ కుర్వతః కాంశ్చిత్ తత్ర తత్ర సునిష్ఠితాన్ ।
హృదమ్బుజగతం శ్రీశం విష్ణుమర్చయతోఽపరాన్ ॥ 20

దదర్శ పురుషవ్యాఘ్రః పునస్తత్రైవ కేచన ।
అర్చయన్తి జగన్నాథం సూర్యమణ్డలవర్తినమ్ ॥ 21

శ్రీనివాసం తథా కేచిత్ జలమధ్యగతం హరిమ్ ।
కేచిద్బిమ్బం హరేః సౌమ్యం అర్చయన్తి చ సర్వదా ॥ 22

త్రివిక్రమం తథా చాన్యే నృసింహం భీషణం హరిమ్
అర్చయన్తి తిలైః పుష్పైః అక్షతైశ్చ ఫలైరపి ॥ 23

కేచిద్దూర్వాభిరన్యే చ పల్లవైశ్చ తథాఽపరే ।
అన్యే చమ్పకపుష్పైశ్చ పద్మైరన్యే చ తాపసాః ॥ 24





పులి చర్మధారులు కొందరు, జింక చర్మధారులు కొందరు, వృక్షముల పట్టలను
ధరించువారు, కాషాయ వస్త్రముల ధరించువారు కొందరు, 15

జలములచే తర్పణముల నొసంగువారు. హోమముల నాచరించువారు, మారేడు
పత్ర హోమముల నాచరించువారు. జమ్మితో హోమముల నాచరించువారునూ,16

ఉసిరికలతో హోమము నాచరించువారు, నువ్వులు కలిపిన అక్షతల తోను
యవలతోను పుష్పములతోను, నువ్వులు కలిపిన ధాన్యముల తోను, 17

పద్మములతోను, నల్ల కలువలతోను, కలువలతోను, తెల్ల తామర పువ్వులతోను,
పాయసములతోను, నేతులతోను, తేనెలతో కలసిన పువ్వులతోను, అరటి పండ్లతోను.

పెసరపప్పుతో వండిన అన్నముతోను, నువ్వులతో వండిన అన్నముతోను, బెల్లముతో
వండిన అన్నముతోను, మినుము లతో వండిన అన్నముతోను, అప్పములతోను,
మీగడ మొదలగు వాటితోను, తెలగపిండితోను, 19

అచ్చటచ్చట నుండి హోమములను చేయునట్టివారిని, అచ్చటనే యుండి
శ్రీమన్నారాయణుని హృత్పుండరీకముల యందు నిలిపి యర్చించువారిని,20

ఇంక నచ్చటనే కొందరిని సూర్యమండల మధ్యవర్తియగు శ్రీమన్నారాయణు
నారాధించు వారిని గూడ జూచెను. 21

జలమధ్యముననున్న శ్రీనివాసుని పూజించువారిని, శ్రీమన్నారా యణుని శాంతమైన
బింబము నందర్చించు వారినిన్నీ గాంచెను. 22

వామనుని పూజించువారు, భయంకర స్వరూపుడగు నృసింహు నారాధించు వారు,
నువ్వులు, పుష్పములు, అక్షతలు, ఫలములచే నారాధించువారు. 23

కొందరు గరికతోను, కొందరు చిగురులతోను, మరికొందరు సంపెంగ పూలతోను,
కొందరు తాపసులు తామరపూల తోను అర్చిస్తున్నారు. 24

అర్చయన్తి తథా కేచిత్ పుణ్డరీకైస్తథాఽపరే।
అశోకతరుపుష్పైశ్చ నన్ద్యా వర్తైశ్చ కేచన ॥ 25

అర్చయన్తి జగన్నాథం తథా బిల్వదళైరపి।
తులస్యాః సుదళైశ్చాపి కృష్ణశ్వేతైశ్చ యోగినః॥ 26

అర్చయన్తి తథా కేచిత్ మల్లికాకుసుమైరపి ।
కేచిచ్చ జాతికుసుమైః మాలతీపుష్పసఞ్చయైః॥ 27

కరవీరైస్తథా కేచిత్ పారిజాతోద్భవైరపి।
కేచిద్దమనకైశ్చైవ తథా మరువకైః పరే ॥ 28

ఏవమర్చయతో నిత్యం దదర్శ మునిపుఙ్గవాన్।
నృసింహానుష్టుభం కేచిత్ జపన్తశ్చ తపోధనాః ॥ 29

తారకబ్రహ్మసంజ్ఞం చ మనుం ప్రణవపూర్వకమ్ ।
కేచిద్గోపాలబీజం చ భుక్తిముక్తిఫలప్రదమ్ ॥ 30

కేచిద్వారాహమన్త్రం చ జపన్తి మునయోఽమలాః ।
ద్వాదశాక్షరమన్యే చ వాసుదేవం మహామనుమ్ ॥ 31

అష్టాక్షరం తథా కేచిత్ నారాయణమనుం పరమ్ ।
జపన్తి ముక్తిబీజం చ భుక్తేరపి చ సాధనమ్ ॥ 32

న్యాసద్వాదశకం కృత్వా వేదసారం మహామనుమ్।
నీలమేఘనిభం శ్యామం పీతవాససమచ్యుతమ్॥ 33

చతుర్భుజముదారాఙ్గం శ్రీభూమిసహితం పరమ్।
ధ్యాత్వా నారాయణం మన్త్రం జపన్తి జ్ఞానినోఽమలాః॥ 34





ఇంకను కొందరు తాపసులు తెల్లదామరలతోను, అశోక పుష్పములతోను, నందివర్ధన పుష్పములతోను పూజిస్తున్నారు. 25

మరికొందరు యోగులు జగత్ప్రభువును బిల్వదళములతోను, తులసీదళములతోను ఆరాధిస్తున్నారు. 26

ఇంకొందరు మల్లెపూలతోను, జాజిపూలతోను, మాలతీ పూగుత్తులతోను,27

మరికొందరు గన్నేరు పూలతోను, పారిజాత కుసుమముల తోను, దవనముతోను, మరువముతోను. 28

ఈ విధంగా నిత్యం పూజిస్తున్న మునిశ్రేష్ఠులను దర్శించెను. కొందరు తపోధనులు నృసింహానుష్టుప్పును జపిస్తున్నారు. 29

కొందరు ఓంకారంతో తారక బ్రహ్మమంత్రమును, భుక్తిముక్తు లను ప్రసాదించే గోపాలబీజమంత్రమును, 30

ఇంకొందరు నిర్మలులైన మునులు వరాహమంత్రమును జపిస్తున్నారు. మరికొందరు ద్వాదశాక్షరీ మహామంత్రమును జపిస్తూ మహామునులైన వాసుదేవుని ఆరాధిస్తున్నారు. 31

"ఓం నమో నారాయణాయ" అను ముక్తి, భుక్తి దాయక అష్టాక్షరీ మంత్రమును జపించువారు. 32

వేద స్వరూపుడు మహామనువు నీలమేఘశ్యాముడు, పీతాంబరధారి అయిన అచ్యుతుని ద్వాదశన్యాస పూర్వకంగా 33

నిర్మలులైన జ్ఞానులు చతుర్భుజుడు, విశ్వరూపుడు, శ్రీదేవి, భూదేవులతో కూడియున్న పరాత్పరుడైన శ్రీమన్నారాయణుని ధ్యానించి, మంత్ర జపం చేస్తున్నారు. 34

కుశగ్రన్థికృతాం మాలాం పద్మబీజభవాం తథా ।
తులసీకాష్ఠసమ్భూతాం ప్రవాళమణిసమ్భవామ్ ॥ 35

స్ఫాటికీం స్వర్ణవికృతిం పుత్రజీవభవాం తథా ।
కృత్వాఽక్షమాలాం వివిధాం మన్త్రసిద్ధ్యర్థమేవ చ ॥ 36

ధ్యాత్వా దదర్శ జపతో మునీన్ పరమభాస్వరాన్ ।
తేషాం మధ్యే మహాత్మానం బ్రహ్మాణం కమలాసనమ్ ॥ 37

చతుర్ముఖం చతుర్బాహుం జపన్తం జ్వలనోపమమ్ ।
స్ఫాటికీమక్షమాలాం చ ధారయన్తం మహౌజసమ్ ॥ 38

ధ్యాయన్తం మనసా శ్రీశం నాసాగ్రన్యస్తలోచనమ్ ।
వ్యాఘ్రత్వచి సమాసీనం నిశ్చలం ధ్యానయోగతః ॥ 39

నివాతస్థం మహాదీపం నిష్కమ్పమివ చ స్థితమ్ ।
దదర్శ రాజా సంహృష్టో వసిష్ఠేన మహాత్మనా ॥ 40

తత్ర యోగిమునీన్ సర్వాన్ దేవాన్ నత్వా యథావిధి
అతిష్ఠచ్చ మహారాజో విస్మయోత్ఫుల్లలోచనః ॥ 41

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవేఙ్కటాచల వాసిమహర్షి దివ్యచరిత్రానువర్ణనం నామ
పఞ్చచత్వారింశోఽధ్యాయః





దర్భలముడులతో చేయబడిన జపమాలలు, తామరపూసలతో నమర్చినజపమాలలు, తులసికర్రలపూసలతో చేసిన జపమా లలు, పగడములజపమాలలు మణులతోగూర్చినజపమాలలు 35

మంత్రము శీఘ్రముగా ఫలము నిచ్చుటకై స్ఫటిక నిర్మిత జపమా లలు, బంగారు జపమాలలు, మొదలగు అనేక రీతుల మాలలను ధరించి 36

ధ్యానించి జపించుచున్న తేజశ్శాలులగు మునీశ్వరులను దర్శించెను. వారి మధ్యలో కమలాసనమున గూర్చుండిన, మహాత్ముడైన చతుర్ముఖబ్రహ్మను దర్శించెను. 37

జపించుచు రెండవ యగ్నిహోత్రమువలె వెలుగొందు చున్నట్టియు, చతుర్భుజములుకలిగి తెల్లని స్ఫటిక జపమాలను ధరించి మిక్కిలి కాంతితో తేజరిల్లు చున్నట్టియు. 38

మనస్సులో శ్రియఃపతిని ధ్యానించుచు ముక్కు కొన భాగమున చూపును నిలపియున్నట్టియు, వ్యాఘ్రాసనమున కూర్చుండి ధ్యాన ముద్రాముద్రితుడై యున్నట్టియు, 39

గాలిలేనిచోట వెలింగెడు దీపమువలె నిశ్చలముగా వెలుంగు చున్న చతుర్ముఖుని వసిష్ఠునితో గూడి దర్శించి. 40

అచ్చటనున్న యోగులకు, మునులకు యథావిధిగ నందరు దేవతలకును నమస్కరించి విస్మయవికసితనేత్రుడై యుండెను. 41

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
శ్రీవేంకటాచలమున వసించు మహర్షుల దివ్యచరిత్రను వర్ణించుటయనెడు నలుబదియైదవ
అధ్యాయము.

# అథ షట్చత్వారింశోఽధ్యాయః

## శ్రీ భగవదావిర్భావఘట్టః

**శ్రీ సూతః :-**

వసిష్ఠోఽపి మహాతేజాః రాజానమిదమబ్రవీత్ ।
శ్రూయతాం రాజశార్దూల! బ్రహ్మో లోకపితామహః ॥ 1

అయమత్ర తపస్తీవ్రం కరోతి మునిభిః సహ
అచిరాచ్ఛ్రీపతిర్విష్ణుః ఆవిర్భూతో భవిష్యతి ॥ 2

త్వమప్యత్ర శుచిర్భూత్వా స్నాత్వా పుష్కరిణీజలే ।
జపం కుర్వన్ మహీపాల! నివస త్వమిహైవ భోః' ॥ 3

ఇత్యుక్తః ప్రాహ రాజాఽపి 'మన్త్రం కఞ్చిత్ ప్రయచ్ఛ భోః'
ఇతి పృష్టో వసిష్ఠశ్చ ప్రాదాన్మన్త్రమనుత్తమమ్ ॥ 4

యోఽసావష్టాక్షరో మన్త్రో వేఙ్కటేశపరాయణః ।
లబ్ధ్వా తం మన్త్రమతులం పార్థివో యన్త్రసంయుతమ్ ॥ 5

స్వామిపుష్కరిణీతోయే స్నాత్వా విధివదాదరాత్
క్వచిత్త్ర సమే దేశే లిఖిత్వా యన్త్రముత్తమమ్ ॥ 6

తత్ర విష్ణుం సమభ్యర్చ్య శ్రీనివాసం జగత్పతిమ్ ।
తదగ్రతో జపం కుర్వన్ అతిష్ఠత్పరమాసనే ॥ 7

వసిష్ఠోఽపి జపన్మన్త్రం ఆసనే కుశవిస్తృతే
అత్రాన్తరే మహాన్ శబ్దః కశ్చిత్ సముదపద్యత ॥ 8

కిమిత్యేవాకులైః సర్వైః వీక్షితం మునిసత్తమైః ।
దుర్నిరీక్ష్యం మహత్తేజో దృష్టం చ సురసత్తమైః ॥ 9





# నలుబదియారవ అధ్యాయము

## శ్రీ భగవదవతార ఘట్టము

**శ్రీ సూతుడు :-**

అంతట మహాతేజశ్శాలియగు వసిష్ఠుడు దశరథ మహారాజుతో "రాజా" వినుము. లోకపితామహుడగు బ్రహ్మ 1

మునులతోగూడ నిచ్చట తీవ్రముగా తపమాచరించుచున్నాడు. త్వరలోనే శ్రియః పతి సాక్షాత్కరించగలడు. 2

నీవును స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి శుచివై జప మాచరించుచు నిచ్చటనే యుండుమని తెలిపెను. 3

అంత నా మహారాజు "అయ్యా! నాకేదేని మంత్రము నుపదేశం పుమ"ని యడుగగా వసిష్ఠుడష్టాక్షరీ మంత్రరాజము నుపదేశించెను. 4

వేంకటేశుని రూపములోనున్న నారాయణునే తెలుపు అద్వితీయ మైన అష్టాక్షరీ మహామంత్రమును యన్త్రముతోగూడ పొంది 5

స్వామిపుష్కరిణిలో యథావిధిగ భక్తితో స్నానమాచరించి, దాని యొద్దన సమమగు నొకప్రదేశమున నా గొప్ప యంత్రమును లిఖించి 6

అచ్చట సర్వవ్యాపకుడైన జగత్పతియగు శ్రీనివాసుని పూజించి ఆయన దాని కెదురుగా జపించుచు పరమాసనమున కూర్చుండెను. 7

వసిష్ఠుడును దర్భాసనమున కూర్చుండి మంత్రమును జపించు చుండెను. ఇంతలో నొక గొప్ప శబ్దమాయెను. 8

అందరు నిదియేమి యని సంభ్రమించి చూచుచుండిరి. చూడ శక్యము కాని యొక గొప్ప తేజము దేవతలకు కనుపించెను. 9

సమస్తవిద్యుతాం కూటమావిర్భూతి మివాభవత్
జ్యోతిర్గణానాం సఙ్ఘాత ఇవ తేజః సముద్యతమ్ ॥ 10

అనేకకోటిసూర్యాశ్చ పూర్ణచన్ద్రాశ్చ కోటయః
ఏకీభూయ సముద్భూతా ఇవ తేజః సముత్థితమ్ ॥ 11

ఇదం కిమితి తద్ద్రష్టుమశక్తాః సహసైవ తు
న్యమీలయన్త నేత్రాణి సముత్తస్థుశ్చ తే సురాః ॥ 12

సమ్భ్రాన్తమనసః సర్వే సమూహీభూయ సాదరమ్ ।
అతిష్ఠన్ వివిధాన్ మన్త్రాన్ జపన్తో యోగినోఽమలాః ॥ 13

తత్తేజసా జగత్సర్వం ప్రదీప్తమివ చ స్థితమ్ ।
తేజోమధ్యే సముద్భూతం విమానం సూర్యభాస్వరమ్ ॥ 14

అనేకగోపురైర్యుక్తమనేకావరణైర్యుతమ్ ।
తప్తహాటకనిర్వృత్తకవాటగణశోభితమ్ ॥ 15

నీలైర్మరకతైశ్చైవ కృతతోరణసఞ్చయమ్ ।
సముచ్ఛ్రితపతాకాభిః శోభితం వివిధైర్ధ్వజైః ॥ 16

శాతకుమ్భమయైః కుంభైః శోభితాగ్రైశ్చ గోపురైః ।
అలఙ్కృతం వితానైశ్చ విచిత్రైర్వర్ణభేదతః ॥ 17

లమ్బమానైస్తత్ర ముక్తాదామభిర్దివిసమ్భవై ।
మల్లికామాలతీజాతిపుష్పాణాం చ సరైస్తథా ॥ 18

స్వర్ణ చిత్రితవస్త్రైశ్చ లమ్బమానైరలఙ్కృతమ్ ।
అనేకమణిరత్నాఢ్యం క్రీడామణ్డపసంయుతమ్ ॥ 19

ఆస్థానమణ్డపాన్తఃస్థమణిస్తమ్భసుశోభితమ్ ।
చతుర్దిక్షు చతుర్ద్వారం ద్వారపాలైశ్చ సేవితమ్ ॥ 20





ఆ తేజము సకల మెరుపులొకచో గూడినటులను, తేజస్సులన్నిటి యొక్క సముదాయ మావరించినటులను, 10

అనేక కోటిసూర్యు లావిర్భవించినటుల తీక్షణముగను, కోటి పూర్ణచంద్రులుదయించి నటుల చల్లగను, ప్రపంచము నందలి తేజమంతయు నొకేచోట నిమిడి యున్నటుల ప్రకాశించుచుండెను. 11

'ఇది యేమి'' యని దానిని చూడజాలక వెంటనే కనులను మూసికొని సురగణాదులందరును లేచి నిలచిరి. 12

పాపరహితులగు యోగీంద్రులందరు కలత చెందిన మనస్సులతో నొకచోటజేరి వివిధ మంత్రములను జపించుచు నిలచియుండిరి. 13

జగత్తునంతను ప్రజ్వలింప జేయునటులనున్న నా తేజో మధ్యమున సూర్యునివలె కాంతికలిగిన నొక విమానము గోచరించెను. 14

అది యనేక గోపురములతో కూడి, అనేకావరణలతో నిండి పుటము పెట్టిన బంగరువంటికాంతిగల కవాటములతో ప్రకాశించుచు, 15

నీలమణులు, మరకతమణులతో తోరణములమర్చబడి మిక్కిలి ఎత్తుగా నెగురుచున్నగుడ్డలుగల రకరకముల జెండాలతో శోభించుచుండెను. 16

బంగరు కలశములచే శోభించు గోపురములు కలిగి రంగు రంగుల చాందినీలచే నలంకరింపబడి, 17

దివ్యములగు ముత్యముల జాలరులతోగూడి మల్లిక , మాలతి, జాజి పుష్ప మాలాలంకృతమై, 18

బంగరుతో చిత్రించబడిన బొమ్మలుగల వస్త్రములచే కూర్పబడి మణిరత్న నిర్మితములగు క్రీడామంటపములు కలిగి, 19

ఆస్థానమండపమునందలి మణిస్థంభములు కలిగి, నాలుగు దిక్కు లందు ద్వారములును, వాటిని పాలించు ద్వారపాలకులునూకలిగి, 20

సహస్రరత్నసుస్తమ్భమణిమణ్డపశోభితమ్
రథాశ్వగజముఖ్యైశ్చ దివ్యయానైరలఙ్కృతమ్ ॥ 21

శారికాశుకహంసానాం మయూరాణాం స్వనైర్యుతమ్ ।
కపోతమధురాలాపైః విచిత్రమృగపక్షిభిః ॥ 22

శోభితం చ సుగన్ధైస్సుధూపైశ్చాపి విరాజితమ్
భేరీమృదఙ్గపణవమురజస్వనసమ్భృతమ్ ॥ 23

ఢక్కానిస్సాణసన్నాదసమ్పూరితదిగన్తరమ్।
వీణాకిన్నరభేదానాం మఞ్జులస్వనసంయుతమ్॥ 24

రూపయౌవనసమ్పన్నదివ్యస్త్రీలాస్యలాలితమ్ ।
శ్రవణానందజననం హృదయాహ్లాదకారకమ్ ॥ 25

నయనానందజనకం సర్వమంగళశోభితమ్।
చామరగ్రాహిణీభిశ్చ సురూపాభిః సుచారుభిః॥ 26

గృహీతవ్యజనాభిశ్చ రూపయౌవనచారుభిః ।
నీరాజనకరాగ్రాభిః శ్యామాభిశ్చ నిషేవితమ్ ॥ 27

ఛత్రధ్వజధరాభిశ్చ స్త్రీభిః సేవితమాదరాత్ ।
ఏవమత్యద్భుతం దివ్యం విమానం దదృశుర్బుధాః ॥ 28

బ్రహ్మాదయస్తథా దేవాః సనకాద్యాశ్చ యోగినః।
మునయోఽగస్త్యముఖ్యాశ్చ దృష్ట్వా తత్పరమాద్భుతమ్॥ 29

ఇతికర్తవ్యతామూఢాః సమ్పూర్ణాహ్లాదమానసాః
తస్థుస్తత్రైవ పశ్యన్తో విస్మయోత్ఫుల్లలోచనాః ॥ 30





అనేక వేలరత్నఖచిత స్తంభములు కల మణి మండపములు కలిగి, అశ్వ, గజములతోను, దివ్యములగు ప్రయాణ సాధనములతో నలంకరింపబడినదియు. 21

గోరువంక, చిలుక, హంస, మయూరములు మొదలగు పక్షుల యొక్క గాన రంజితమై, కపోత మధుర స్వరములతోను, విచిత్రము లగు మృగ, పక్షి గణములతోను కూడియుండియును, 22

సుగంధములతోను, అగరు ధూపములచే పరిమళించుచు, భేరీ మృదంగములు తప్పెట మద్దెల ధ్వనులతోను గూడియుండినదియు. 23

ఢక్కా వాద్య ధ్వనులతో దిక్కులు నిండిపోగా, వీణాస్వనములతోను, కిన్నర గంధర్వుల మంజుల ధ్వానములతో కూడిన 24

మిక్కిలి యందమై నవయౌవనములోనున్న దేవతా స్త్రీల నృత్యములతో గూడి చెవులకింపొనరించుచు హృదయాహ్లాదకారియై, 25

మంచిరూపము, సౌందర్యముగల స్త్రీలు వింజామరలు వీచుచుండగా నేత్రానందమును కలిగించుచు, అన్ని విధములా శుభప్రదంగా ప్రకాశిస్తున్న 26

రూపయౌవనసంపన్నులగు స్త్రీలు చామరములుతీసికొని విసురుచుండ చేతులలోనున్న హారతిపళ్ళెరములతో సుందరీమణులు నిలచియుండగా, 27

గొడుగులను, ధ్వజములను ధరించిన సుందరనారీమణి సంసేవితమై యుండి యత్యద్భుతముగా నున్న విమానమును గాంచిరి. 28

ఆ విధంగా బ్రహ్మాది దేవతలు, సనకసనందనాది యోగులు, అగస్త్యాది మహర్షులు ఆ పరమాద్భుతమును దర్శించి 29

ఏమి చేయవలెనో తోచనీయని అత్యంతాహ్లాద చిత్తులై ఆశ్చర్య చకితనేత్రులైయట్లె తిలకించుచుండిరి. 30

ఆకాశచారిణో దేవా విహగాః పక్షిణ స్తథా।
మృగాశ్చ పశవః సర్వే విమానం దివ్యముత్తమమ్॥ 31

దృష్ట్వా విస్మయసమ్ఫుల్లలోచనాః పూర్ణమానసాః ।
చేలుస్తస్మాత్పదం నైవ తస్థుస్తత్రైవ సాదరమ్ ॥ 32

అత్యద్భుతం విమానం తత్ దృష్ట్వా లోకపితామహః ।
పరమానన్దభరితముఖలోచనపఙ్కజః ॥ 33

అగస్త్యం చ వసిష్ఠం చ వామదేవం చ కాశ్యపమ్ ।
జాబాలిమథ కణ్వం చ దేవలం దేవదర్శనమ్ ॥ 34

స్వపుత్రం నారదం చైవ పరాశరమృషిం తథా ।
వ్యాసం శుకం తథా గార్గ్యం భార్గవం చ్యవనం తథా ॥ 35

అన్యానపి మునీన్ పుణ్యాన్ ఇన్ద్రాద్యాంశ్చ సురాంస్తథాం
సనకాదీంశ్చ యోగీన్ద్రాన్ సమాహూయేదమబ్రవీత్ ॥ 36

'ఇదం తు దివ్యం పరమాద్భుతం శుభం
విమానమిన్ద్రాదినిషేవ్యమాణమ్ ।
విభాతి విష్ణోరివ మన్దిరం పరం
పశ్యామ సర్వే వయమద్భుతం గృహమ్' ॥ 37

ఇతీరయిత్వా ప్రవివేశ తద్గృహం పితామహః సర్వజగత్పతిస్తథా
తథైవ సర్వే విబుధాస్తపోధనాః తథైవ గేహం వివిశుశ్చ యోగినః ॥ 38

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీభగవదావిర్భవాది వర్ణనమ్ నామ షట్చత్వారింశోఽధ్యాయః





ఆకాశంలో సంచరించే దేవతలు, పక్షులు, మృగములు, పశువులు, అందరు దివ్యము, శ్రేష్ఠమునైన ఆ విమానమును 31

చూచి ఆశ్చర్యచకిత నేత్రులై, పూర్ణమనస్కులై, అక్కడ నుండి ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేక ఆదరంతో అక్కడే ఉండిపోయిరి. 32

అట్టి అద్భుత విమానమునుగాంచి చతుర్ముఖుడు పరమానందముతో నిండిన పద్మములవంటి ముఖము, నేత్రములు కలవాడాయెను. 33

అగస్త్య, వసిష్ఠ, వామదేవ, కాశ్యప, జాబాలి, కణ్వ, దేవల, దేవదర్శన, 34

తన పుత్రుడగు నారదుని, పరాశర, వ్యాస, శుక, గార్గ్య, భార్గవ, చ్యవనాది35

మునులను ఇంద్రాది దేవతలను, సనకాది యోగీంద్రుల నందరను జేరబిలచి యిట్లనియెను. 36

"దివ్యమును, పరమాద్భుతమును, శుభమును, ఇంద్రాది సేవితమును, దేవతలను, విష్ణుమందిరమువలె యద్భుత గృహమైయున్న యీ విమానమును మనమందరము చూచుచున్నాము కదా ! 37

అని పలికి సకలలోకాధిపతియగు బ్రహ్మ యాగృహమున ప్రవేశిం పగా దేవతలు, మహర్షులు, యోగులందరునందట్లె ప్రవేశించిరి. 38

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
శ్రీభగవదవతారమును వర్ణించుటయనెడు
నలుబదియారవ యధ్యాయము.

# అథ సప్తచత్వారింశోఽధ్యాయః

## బ్రహ్మాదీనాం భగవన్మన్దిర ప్రవేశాదివర్ణనమ్

**శ్రీ సూతః :-**

అతీత్య ప్రథమద్వారం రత్నతోరణభూషితమ్ ।
తప్తహాటకనిష్పన్నకవాటద్వయశోభితమ్॥ 1

చణ్డప్రచణ్డౌ ।పాగ్ద్వారే శఙ్ఖచక్రగదాన్వితౌ ।
ద్వారపాలౌ ప్రణమ్యైవ ద్వితీయం ద్వారమావిశన్ ॥ 2

తథైవ సప్త ద్వారాణి సమతీత్య మహాభుజాః ।
చతుర్ముఖముఖాః సర్వే తత్ర దేవం శ్రియఃపతిమ్ ॥ 3

అపశ్యన్నతిసంహృష్టాః సహ రాజ్ఞా మహాత్మనా ।
విమానే బహువిస్తీర్ణే సిద్ధచారణసేవితే ॥ 4

పుష్పవృష్టిర్మహత్యాసీత్ దేవదున్దుభినిర్గతః ।
ఆకాశే సుమహానాసీత్ రమ్యమఙ్గళనిస్వనః ॥ 5

తుష్టువుర్దేవగన్ధర్వా విమానస్థాఽప్సరోగణాః
ననృతుర్గీతవాదిత్రసమ్భ్రమః సుమహానభూత్ ॥ 6

త్రైలోక్యం పూరితం తేన సమ్భ్రమేణ తదాఽభవత్ ।
విదిత్వా లోకపాలాశ్చ వసవో మునయస్తథా ॥ 7

సర్వే గ్రహాస్తథా రుద్రా ధాతారో దేవతాగణాః ।
నాగా యక్షా స్తథా సర్వే యే చా న్యే సాత్త్వికామతాః ॥ 8

ఆజగ్ముర్జగదీశానం ద్రష్టుమచ్యుతమీశ్వరమ్ ।
బ్రహ్మాణం తే పురస్కృత్య దదృశుః భాస్కరోపమమ్ ॥ 9





# నలుబది యేడవ అధ్యాయము

## బ్రహ్మాదులు భగవన్మందిరము ప్రవేశించుట

**శ్రీ సూతుడు :-**

రత్న తోరణాలంకృతమై(పుటమువేసిన)మేలిమి బంగారముతో నిర్మించిన కవాట
ద్వయముతో గూడిన ప్రథమ ద్వారమును అతిక్రమించిరి. 1

శంఖ చక్ర గదాన్వితులగు చండప్రచండులను ద్వారపాలకులను ముందరి
ద్వారమువద్ద నమస్కరించి రెండవద్వారమును ప్రవేశించిరి. 2

అట్లే బ్రహ్మాది దేవతలందరును సప్తద్వారములను దాటి అచ్చుటి శ్రియఃపతిని
సేవించుకొనిరి. 3

సిద్దులచేతను చారణులచేతను, సేవింపబడు నా దివ్యవిమానము నందు దశరథ
చక్రవర్తీసమేతులైయందఱును దర్శించి సంతసించిరి. 4

అప్పుడు గొప్ప పుష్పవర్షము కురిసెను. దేవదుందుభుల నుండి బయలుదేరిన
రమ్యమగు మంగళనాదమాకాశమున మారుమ్రోగెను. 5

దేవగంధర్వులు స్తుతించిరి. విమానము నందలి అప్సరోగణములు నాట్యము చేసిరి.
గీతములు వాయిద్యముల ధ్వని దిక్కులు పిక్కటిల్ల చేయుచుండెను. 6

ముల్లోకములానాదముతో నింపబడెను. లోకపాలురు, వసువులు, మునులు,7

సర్వగ్రహాధిపతులు, రుద్రులు, బ్రహ్మలు, దేవతాగణములు, నాగులు యక్షులు
మొదలు సాత్విక జనులందరును, 8

సర్వలోక నియన్తయగు జగత్ప్రభువగు శ్రియఃపతిని దర్శింపగోరి బ్రహ్మను
పురస్కరించుకొని భాస్కరుని బోలిన యా తేజోరాశిని దర్శించిరి. 9

నీలమేఘనిభం శ్యామం నీలమాణిక్యవిగ్రహమ్ ।
తప్తహాటకసఙ్కాశాం చమ్పకోద్దామదామభామ్ ॥ 10

పఙ్కజోదరలావణ్యాం ఆర్ద్రహరిద్రసన్నిభామ్ ।
శరత్పూర్ణనిశాకాన్తమణ్డలోపమసన్ముఖామ్ ॥ 11

భృఙ్గపఙ్క్తిసమాకారదివ్యాలకసుశోభితామ్ ।
ప్రఫుల్లపఙ్కజస్మేరముఖమన్దస్మితోజ్జ్వలామ్ ॥ 12

తరుణారుణసఙ్కాశకుసుమ్భవసనోజ్జ్వలామ్।
కిరీటహారమకుటకేయూరాఙ్గదశోభితామ్ ॥ 13

వామహస్తే లసద్ధేమలీలామ్బుజమనోహరామ్ ।
వలయాఙ్గదసంశోభిలమ్బమానాన్యపాణికామ్ ॥ 14

పద్మాసనస్థితాం పద్మాం పార్శ్వం దక్షిణమాశ్రితామ్ ।
వీక్షమాణాం కటాక్షేణ ముహుః శ్రీవత్సలాఞ్ఛనమ్ ॥ 15

శ్రీధరం వామపార్శ్వస్థాం తులసీశ్యామలాఙ్గకామ్।
సర్వంసహాం వసుమతీం సర్వాభరణభూషితామ్ ॥ 16

ద్విజరాజజ్వలజ్జ్యోత్స్నామన్దహాసమనోహరామ్।
మదమత్తచకోరాక్షీం ఫుల్లపఙ్కజవక్త్రకామ్॥ 17

వామేతరకరామ్భోజధృతనీలసరోరుహామ్।
శ్యామామనుపమాం భూమిం స్వర్ణ పద్మాసనే స్థితామ్ ॥ 18

కటాక్షయన్తీం లోకేశమమృతస్రావివీక్షణైః ।
దదృశుః బ్రహ్మరుద్రాద్యాః త్రిదశా మునిసత్తమాః ॥ 19

యోగినశ్చ తథా రాజా కోసలేన్ద్రో మహాద్యుతిః ।
నానారత్నసమాకీర్ణజ్వలన్మకుటశోభితమ్ ॥ 20





నీలమేఘశ్యాముడును, నీలమణులవంటి శరీరము కలవాడును నగు శ్రియఃపతిని గాంచిరి. మఱియు పుటము వేసిన బంగరు వలెను, శ్రేష్ఠ సంపెంగి మాలవంటి కాంతి కలిగినట్టియు, 10

తామర పుష్ప మధ్యభాగమువలె లావణ్యము కలిగినట్టియు, పచ్చిపసుపు రంగువంటి కాంతి కలిగినట్టియు, శరదృతువు నందలి పూర్ణచంద్రసమానమగు నెమ్మోము కలిగినట్టియు. 11

తుమ్మెద పంక్తులను బోలిన ముంగురులు కలిగినట్టియు, వికసించిన పద్మమువంటి ముఖమున చిరునవ్వు చిందించుచున్నదియు, 12

కుసుమ పువ్వువలె లేత ఎఱుపురంగు వస్త్రముతో ప్రకాశించు చున్నదియు, కిరీటముతోను, ముత్యాల పేరులతోను, భుజకీర్తులతోను శోభిల్లుచున్నదియు,13

ఎడమ చేతియందు ప్రకాశించుచున్న సువర్ణ లీలాకమలము కలదియు, కంకణకేయూరాలంకృత దక్షిణ హస్తము కలిగినదానిని 14

పద్మాసనమునన్నుట్టియు, స్వామికి కుడిప్రక్క నున్నట్టియు, మాటి మాటికి శ్రీవత్సలాంఛనుడగు శ్రియఃపతిని క్రీగంటి ప్రసారములచే చూచుచున్నట్టి లక్ష్మీదేవిని దర్శించిరి. 15

ఎడమవైపున శ్రీధరుడుండగా, తులసివలె శ్యామలవర్ణ శరీరము కలిగి, సర్వాభరణ భూషితురాలైన భూదేవిని 16

ప్రకాశించుచున్న చంద్రుని వెన్నెలవంటి చిఱునవ్వుతో మనోహర మైనదియు, మదంతో మత్తెక్కిన చకోరమువంటి నేత్రములు కలదియు, వికసించిన పద్మమువంటి ముఖముకలదియు, 17

దక్షిణ హస్తమునందు నల్లని కలువను ధరించినదియు, నల్లనిదియు, నిరుపమానమైనదియు, బంగారు పదామాసనమునందున్న భూదేవిని 18

అమృతమును స్రవిస్తున్న దృక్కులతో లోకేశ్వరుని కటాక్షిస్తున్న (క్రీగంటి చూపులతో చూస్తున్న) భూదేవిని బ్రహ్మ రుద్రాది దేవతలు, మునిపుంగవులు దర్శించిరి. 19

ఆ విధముగ కోసలేంద్రుడు, మహా పరాక్రమవంతుడు అయిన దశరథ చక్రవర్తి, యోగులు కూడ అనేక రత్నములతో పొదగడబడి ప్రకాశిస్తున్న కిరీటముతో శోభిల్లుచున్నట్టియు 20

మన్దస్మితమనోహారి శ్రీమద్వదనపఙ్కజమ్ ।
దయారసతరఙ్గౌఘఫుల్లపఙ్కజలోచనమ్ ॥ 21

సునాసికాపుటస్మేరపూర్ణేన్దుముఖమణ్డలమ్।
కర్ణద్వయలసద్ధేమ మకరాభరణోజ్జ్వలమ్॥ 22

కణ్ఠలమ్బిలసద్ధేమగ్రైవేయకవిభూషితమ్ ।
తప్తకార్తస్వరోద్భూతబ్రహ్మసూత్రవిరాజితమ్॥ 23

కేయూరాఙ్గదసద్భూషం వృత్తాయతచతుర్భుజమ్ ।
జ్వాలాయుతసహస్రారసుదర్శనధరం వరమ్ ॥ 24

శరచ్చన్ద్రప్రతీకాశపాఞ్చజన్యధరం శుభమ్ ।
అశ్రాన్తవరదానోద్యద్దక్షపాణిసరోరుహమ్ ॥ 25

కటీతటసువిన్యస్తవామపాణిజలేరుహమ్ ।
లావణ్యసిన్ధులహరీమహావర్తసునాభికమ్ ॥ 26

సర్వలోకసమాధారజఠరాలఙ్కృతం హరిమ్।
కటిసూత్రవ్యతిస్యూతకిఙ్కిణీకవిరాజితమ్॥ 27

కటీతటసుసమ్బద్ధచ్ఛురికాయుధభూషితమ్।
మారద్విపమహాఽలానసమోరుద్వయశోభితమ్ ॥ 28

మదనేషుధిసంశోభిజఙ్ఘాద్వయవిరాజితమ్।
పీతామ్బరధరం కాన్త్యా పీతామ్బరజగత్త్రయమ్॥ 29

గుల్ఫదేశలసద్బద్ధకిఙ్కిణీకటకాదికమ్।
హంసశిఞ్జితమఞ్జీరనూపురాఢ్యపదామ్బుజమ్॥ 30





మందస్మితముచే మనోహర ముఖ కమలము కలిగినట్టియు, దయారస తరంగములచే వికసించిన పద్మపత్రములబోలిన నేత్రములు కలిగినట్టియు, 21

చక్కని నాసికాపుటముతో, చిఱునవ్వుతో పూర్ణచంద్రునివంటి ముఖము కలిగినట్టియు, బంగారు మకరకుండలములతో ఉజ్జ్వలముగా ప్రకాశిస్తున్న కర్ణద్వయము కలిగినట్టియు, 22

మెడలో వ్రేలాడుచు ప్రకాశిస్తున్న బంగారు ఆభరణముతో అలంకరింపబడినట్టియు, పుటం పెట్టిన బంగారుతో చేసిన బ్రహ్మసూత్రముతో విరాజిల్లుచున్నట్టియు,23

భుజకీర్తులు, దండ కడియములు మొదలగు ఆభరణములు కలిగి నట్టియు, గుండ్రని పొడవైన నాల్గుభుజములు కలిగినట్టియు, జ్వాలలతో గూడిన వేయి అంచులుగల శ్రేష్ఠమైన సుదర్శన చక్రమును ధరించినట్టియు, 24

శరచ్చంద్రునిబోలు శంఖమును ధరించినట్టియు, ఎల్లప్పుడును వరముల నిచ్చుటకైయెత్తబడిన సామర్థ్యముకలిగిన పాణిపద్మము కలిగినట్టియు, 25

కటిప్రదేశముననుంచబడిన పద్మమువంటి యెడమచేయి కలిగినట్టియు, లావణ్య సాగరతరంగములలో గొప్పసుడిగుండము వలెనుండు నాభి కలిగినట్టియు,26

అఖిల భువనములకు ఆధారభూతమైన ఉదరముతో అలంకృతుడును, మొలనూలులో కుట్టబడిన చిఱుగంటలతో విరాజిల్లుతున్న శ్రీహరిని 27

మొలలో చిరుకత్తిని ధరించిన వాడును, మదపుటేనుగులను బంధించే ఆలానస్తంభములవంటి ఊరువులతో శోభిల్లుచున్న వాడును, 28

మన్మథుని అమ్ములపొది వలెనున్న పిక్కలతో విరాజిల్లుచున్న వాడును, పసుపుపచ్చని వస్త్రమును ధరించిన వాడును, తన తేజస్సుతో ముల్లోకములను ప్రకాశింపజేయు చున్నవాడును, 29

చీలమండలలో చక్కగా కట్టబడిన చిఱుగంటలు, కడియములు గలవాడు, హంస ధ్వనము చేయుచున్న నూపురములు ధరించిన పాదపద్మములు గలవాడును,30

బాలచన్ద్రకలాశోభినఖపఙ్క్తివిరాజితమ్ ।
సహస్రపత్రపీఠస్థం సర్వాభరణభూషితమ్ ॥ 31

పారిజాతతరోర్మూలే భాసమాసనం శ్రియఃపతిమ్ ।
కోటికన్దర్పలావణ్యసమ్మోహితజగత్త్రయమ్ ॥ 32

యౌవనోద్దామలావణ్యం పఞ్చవింశతిహాయనమ్ ।
కుమారం రాజసింహస్య క్రీడమానమివాచ్యుతమ్ ॥ 33

మూర్తీభూతదయాసిన్ధుం మూర్తీభూతక్షమాగుణమ్ ।
మూర్తీభూతమహౌదార్యం మూర్తిమద్రూపసమ్పదమ్ ॥ 34

నారాయణమనాద్యన్తమవ్యయం పురుషోత్తమమ్ ।
దదృశుః దేవగన్ధర్వాః ప్రత్యక్షం సురసత్తమాః ॥ 35

ద్రష్టుం ప్రత్యక్షతో యస్య రూపం తేపుస్తపోధనాః ।
తమజం దేవదేవేశం శృఙ్గారరసవారిధిమ్ ॥ 36

చక్షుషాం ఫలమత్యర్థం దదృశుః ప్రీతమానసాః
నయనానన్దజననం దృష్ట్వా తం సూర్యతేజసమ్ ॥ 37

సర్వేషాం నేత్రపద్మాని వికాసం ప్రాపురఞ్జసా ।
హర్షావేశసమావిష్టా దర్శనాత్తస్య యోగినః ॥ 38

మునయశ్చ తథాఽన్యే చ ననృతుశ్చాప్సరోగణాః
నిపతన్తం పతన్త్యన్యే భ్రమన్తం భ్రామయన్తిచ ॥ 39





బాలచంద్రకళను బోలి ప్రకాశించు గోళ్ళవరుస కలిగినట్టియు, సహస్రకమల పీఠమున నున్నట్టియు, సర్వాభరణములచే నలంకరింపబడినట్టియు, 31

పారిజాత తరుమూలమున ప్రకాశించుచున్నట్టియు, కోటి మన్మథ లావణ్యముచే ముల్లోకముల మోహింపజేయు చున్నట్టియు, 32

యౌవనముచే నుత్కృష్టమగు లావణ్యము కలిగినట్టియు, ఇరువదియైదు సంవత్సరముల వయస్సును కలిగినట్టియు, రాజవర్యుని కుమారునివలె క్రీడించుచున్నట్టి భగవంతుని 33

దేహమును ధరించిన దయవలెనున్నట్టియు, క్షమాగుణమే శరీరమును ధరించి వచ్చెనో యనునటుల కన్పించుచున్నట్టియు, ఔదార్యమే శరీరధారియయ్యెనేమో యనునటులున్నట్టియు, సౌందర్యరాశివలె నున్నట్టియు, 34

ఆదిమధ్యాంతరహితుని, అవ్యయుడగు పురుషోత్తముడగు నారాయణుని దేవతలు ప్రత్యక్షముగా వీక్షించిరి. 35

తపోధనులందరు నెవ్వని సాక్షాత్కరింపవలెనని యట్టి పుట్టుకలేని శృంగారరస సముద్రుడై నట్టి దేవాది దేవుని చూచిరి. 36

కన్నులున్నందుకు సార్ధకముగా చక్షుః ప్రీతితోగాంచి భాస్కరునివంటి తేజముకలిగి నేత్ర పర్వమును గావించు నాభగవంతుని దర్శించి, 37

యోగుల నేత్రపద్మములు వెంటనే వికసించెను. మునులును, ఇతరులును, ఆతనిని దర్శించితిమను సంతోషముతో నుప్పొంగిరి. 38

అప్సరసలాడిరి, అందరు నానందాశ్రువులను విడచుచు మదోన్మత్తులవలె నుండిరి. 39

ఉత్పతన్తం పతన్త్యన్యే హర్షపర్యాకులేక్షణాః ।
ఆనన్దాశ్రు ప్రముఞ్చన్తో మదోన్మత్తా ఇవాభవన్ ॥ 40

అనుభూయ తమానన్దం చిరాత్ స్వస్థా గతజ్వరాః ।
తస్థుశ్చ దేవదేవేశం వీక్షమాణాః పునః పునః॥ 41

*ఇది శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే బ్రహ్మాదీనాం*
*భగవన్మందిరప్రవేశ ప్రణమనాదివర్ణనం*
*నామ సప్తచత్వారింశోఽధ్యాయః.*

# అథ అష్టచత్వారింశోఽధ్యాయః

## అగస్త్యాదికృత భగవత్స్తుతిః

**శ్రీసూత :-**
అథ తే మునయః సర్వే హర్షావిష్టాశ్చ యోగినః ।
స్తుత్యా గమ్యం స్తుతిప్రీతం ప్రీత్యర్థం తుష్టువు స్తదా ॥
**బ్రహ్మో :-**
ఉపక్రమ్య పరిచ్ఛేత్తుం తవాన న్తగుణార్ణవమ్
అజానన్తః పురా వేదాః తే చ నిత్యాః సహస్రథా ॥ 1

"నమస్తే యజ్ఞరూపాయ యజ్ఞభోక్త్రే నమో నమః ।
యజ్ఞకర్త్రే నమో యజ్ఞ ప్రియాయ నమో నమః ॥ 2

యజ్ఞగోప్త్రే నమో యజ్ఞఫలదాయ నమో నమః ।
విశ్వామిత్రమహాయజ్ఞపాలకాయ నమో నమః ॥ 3

యజ్ఞం శ్రాద్ధం చ దానం చ కర్మాణ్యన్యాని యాని చ ।
తేషామపి త్వమేవైకః సమస్తజపకర్మణామ్ ॥ 4





ఒడలెరుగక క్రిందపడుట, ఒరులను పడగొట్టుట, తాము భ్రాంతులగుట, ఇతరులను భ్రమింపచేయుట, ఎగురుట, ఎగురవేయుట మొదలైన వికృత చేష్టలను చేయుచు, హర్షాతిరేకము వలన కళ్ళలో ఆనందాశ్రువులు రాగా మదోన్మత్తులవలె నుండిరి.
40

ఆ ఆనందమును యథేచ్ఛగా అనుభవించి చాలాసేపటికి స్వస్థచిత్తులై వికారచేష్టలుమాని దేవదేవుని మరల మరల తదేకంగా దర్శిస్తూ ఉండిపోయిరి. 41

*ఇది శ్రీవరాహపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున బ్రహ్మాదులు భగవన్మందిరమున ప్రవేశించుట నమస్కరించుట మున్నగునవి వర్ణించుట యనెడు నలుబది యేడవ అధ్యాయము.*

# నలుబది యెనిమిదవయధ్యాయము

## అగస్త్యాది మహర్షులు చేసిన భగవత్స్తుతి

**శ్రీ సూతుడు :-**
అంత మునులును, యోగులును సంపూర్ణ హర్షావిష్టులై స్తుతి ప్రీతుడగు భగవంతుని నిట్లని బ్రహ్మను ముందిడుకొని స్తుతించిరి.
**బ్రహ్మ :-**
దేవా! పూర్వము నిత్యములైన అనేక వేదములు అనన్తములగు సముద్రమువలె యపారమగు నీ గుణముల అంతమును కనుగొన వలెనని ప్రయత్నించి అవధిని గానకపోయినవి.
1

యజ్ఞస్వరూపుడైన నీకు నమస్కారము. నీవు యజ్ఞఫలభోక్తవు. యజ్ఞకర్తవు. యజ్ఞప్రియుడవు.
2

నీవు యజ్ఞసంరక్షకుడవు. నీవే యజ్ఞఫల ప్రదాతవు. శ్రీరామావ తారంలో విశ్వామిత్రుని గొప్పయజ్ఞాన్ని కాపాడిన నీకు నమస్కారము.
3

మానవులాచరించే యజ్ఞము. శ్రాద్ధము, దానము మొదలైన కర్మలన్నింటికి 4

పాలనే ఫలదానే చ ప్రభురిత్యుచ్యసే బుధైః ।
న కేవలం త్వదుద్దేశకృతానాం కర్మణాం ప్రభుః ॥ 5

అన్యోద్దేశకృతానాం చ యజ్ఞానాం త్వం ప్రభుస్తథా ।
ఆదావన్తే తథా మధ్యే త్వద్జ్ఞానం త్వం న చేన్న తత్ ॥ 6

న్యూనం చాపి కృతం కర్మ త్వద్ధ్యానాత్ యాతి పూర్ణతామ్ ।
కర్మణైవ హి సుప్రీతః త్వం తు ధర్మం దదాసి చ ॥ 7

అర్థకామౌ తథా మోక్షం దదాసి చ తపః ప్రియః ।
వేదేషు బహవో భాగాః కర్మాణ్యేవ వదన్తి హి ॥ 8

తాన్యేవ హి తవ ప్రీతికారీణీతి పురావిదః ।
యథావత్ తాని కర్తుం చ న శక్యాని మనీషిభిః ॥ 9

అస్మాభిః క్రియతే యుష్మదాజ్ఞాబుద్ధ్యా హి కర్మ తత్ ।
కర్మచ్ఛిద్రం తపశ్ఛిద్రం త్యక్తం చోపేక్షితం చ యత్ ॥
తత్సర్వం క్షమ్యతాం దేవా! శ్రీనివాస క్షమానిధే! ॥ 10

ఇతి తస్మిన్ స్తుతే విష్ణౌ మునిభిశ్చ తపోధనైః।
ఇన్ద్రాద్యా దేవతాః సర్వాః తుష్టువుః జగదీశ్వరమ్ ॥ 11

ఇంద్రాద్యాః :-
"ఓం నమో వేఙ్కటేశాయ శేషాద్రినిలయాయ చ ।
సింహాచలనివాసాయ శ్రీమన్నారాయణాయ చ ॥ 12

కేశవాయ నమో నిత్యం వాసుదేవాయ తే నమః ।
హృషీకేశాయ మహతే వామనాయ నమో నమః ॥ 13





పాలకుడవు, ఫలప్రదాతవు కూడా నీవే. అందుచేత పండితులు నిన్ను ప్రభువుగా పేర్కొంటున్నారు. నీవు కేవలం నీ గురించి చేసే కర్మలకు మాత్రమే ప్రభువు కావు. 5

ఇతర దేవతలనుద్దేశించి చేసే యజ్ఞయాగాది కర్మలకు కూడా నీవే ప్రభువు. ఆయా కర్మలలో ఆది మధ్యాంతములందు నీ స్ఫురణలేక అవి పూర్తికాజాలవు. 6

కర్మాచరణలోని లోటుపాట్లన్నీ నీ ధ్యానంతో పూర్తిగా తొలగి కర్మ పరిపూర్తి కాగలదు. కర్మతో సంతృప్తుడవైన నీవు భక్తులకు ధర్మాన్నిస్తున్నావు. 7

తపః ప్రియుడవైన నీవు అర్థకామములను, మోక్షాన్ని కూడా ఇస్తున్నారు. వేదాలలో చాలా భాగము కర్మకాండేనని పెద్దలు చెబుతుంటారు. 8

ఆ కర్మలన్నీ నీకు ప్రీతికరములని మహర్షుల వాక్కు. శాస్త్రోక్తంగా ఆ కర్మలన్నింటినీ అనుష్ఠించుట మానవులకు సాధ్యం కాదు. 9

మేము ఆ కర్మలను నీ ఆజ్ఞగా ఆచరిస్తున్నాము. వాటిలో కర్మచ్ఛిద్రము, తపశ్ఛిద్రము వదిలివేయబడినది, ఉపేక్షచేయ బడినది ఏవైతే ఉన్నవో వాటినన్నిటిని ఓ దేవా! దయా సముద్రుడ వైన ఓ శ్రీనివాసా! క్షమించు' 10

అని తపోధనులైన మహర్షులు విష్ణువును స్తుతించగా ఇంద్రాది దేవతలందరు ఆ జగదీశ్వరుని ఈ విధంగా స్తుతించిరి. (ఇంద్రాది లిట్లు స్తుతించిరి.) 11

ఇంద్రాదులు :-
ఓ వేంకటేశ్వరా! శేషాద్రినిలయా! సింహాచలనివాసా! శ్రీమన్నారాయణా! నీకు నమస్కారము. 12

కేశవా! నీకు నిత్యము నమస్కారము. వాసుదేవా! నీకు నమస్కారము. హృషీకేశా! మహానుభావా! వామనా! నీకు పలుమార్లు నమస్కారము. 13

సర్వేషాం ప్రాణినాం స్వామిన్! నివాసార్థం యథాయథమ్ ।
ఉద్ధృత్య భూమిం పాతాలాత్ స్థాపయిత్వా దృఢం పునః॥ 14

అనుగృహ్ణన్ జనాన్ సర్వాన్ ప్రత్యక్షం దృశ్యసే గిరౌ ।
సురాణాముదధిం యత్నాత్ నిర్మథ్యోత్పాద్య చామృతమ్ ॥ 15

అరక్షస్త్వం సురాన్ సర్వాన్ దత్త్వా పీయూషమాదరాత్ ।
త్వదీహా సర్వథా స్వామిన్! పరార్థైవ సురేశ్వర! ॥ 16

త్వత్స్వరూపం యథావద్ధి జ్ఞాతుం శక్నోతి కః పుమాన్?
క్వచిత్సహస్రమూర్ధా త్వం సహస్రాక్షః సహస్రపాత్ ॥ 17

కదాచిత్ ద్విభుజస్త్వం తు కదాచిత్త్వం చతుర్భుజః ।
కదాచిచ్చ తవ స్వామిన్ । న కిఞ్చిచ్చరణాదికమ్ ॥ 18

ఆకాశమివ తే రూపం కదాచిత్ జ్ఞానగోచరమ్ ।
కదాచిత్ నిర్వికల్పేన వేద్యం యత్నేన కస్యచిత్ ॥ 19

ఆహుస్త్వాం సగుణం కేచిత్ నిర్గుణం జ్ఞానమాత్రకమ్ ।
కిఞ్చిదిత్యేవ కేచిత్తు సదిత్యేవ తు కేచన ॥ 20

దివ్యావయవసౌన్దర్యం నిత్యవిగ్రహయోగినమ్ ।
వదన్తి కేచిదస్మాకమపి తన్మతముత్తమమ్ ॥
హృద్యం ప్రమాణభూయిష్ఠం తం నతాస్మ జగద్గురుమ్ ॥” 21

ఏవం హి స్తూయమానే తు గోవిన్దే త్రిదశైరపి ।
తుష్టువుః సనకాద్యాశ్చ యోగినో విజితేన్ద్రియాః ॥ 22





ఓ స్వామీ! సర్వప్రాణులు సుఖంగా నివసించుటకై పాతాళము నుండి భూమిని పైకి తెచ్చి మరల దృఢంగా ప్రతిష్ఠించి, 14

అక్కడి జనులందరిని అనుగ్రహించుటకై నీవా భూలోకమునందే ఈ పర్వతమున వెలసినావు. గొప్ప ప్రయత్నముచే క్షీరసాగరమును మథించి, అందమృతమును పుట్టించి 15

దానిని దేవతలందరికి ప్రీతితో పంచిపెట్టావు. నీవు అవాప్త కాముడవు. నీకు కావలసినదేమో లేదు. నీవు చేసే పనులన్నీ సదా భక్తులననుగ్రహించడానికే. 16

నీ స్వరూపమును ఉన్నది ఉన్నట్లు ఎవరు తెలిసికోగలరు? ఒకప్పుడు నీవు వెయ్యి శిరస్సులు, వేయి కళ్ళు, వేయి పాదములు కలిగి విశ్వరూపుడవుగను, 17

మరొకప్పుడు రెండు భుజములు కలవాడవుగను, వేఱొకప్పుడు చతుర్భుజుడవుగను నుందువు. ఇంకొకప్పుడు స్వామీ! నీకు కరచరణాద్యవయవములే ఉండవు. 18

ఒకానొకప్పుడు నీ రూపము ఆకాశమువలె జ్ఞానగోచరమై ఉంటుంది. మరొకప్పుడు నిర్వికల్పజ్ఞానం చేత ఎవరికో ఒకరికి ప్రయత్నంచే తెలియబడతావు. 19

కొందరు నిన్ను సగుణుడవుగను, మరికొందరు నిర్గుణుడవుగను, జ్ఞానమాత్ర స్వరూపడవుగను చెప్పుదురు. ఇంకొందరు కించిత్తువుగను, మరికొందరు సత్తుగను ధ్యానింతురు. 20

కొందరు నిన్ను దివ్యావయవ సౌందర్యముగల దివ్యమంగళ విగ్రహము కలవాడవని చెప్పుదురు. మాకును ఆ అభిప్రాయము ఉత్తమముగా తోచుచున్నది. జగద్గురువైన నీ స్వరూపము హృద్యము, ప్రమాణభూయిష్ఠమగుటచే ఆ నీ దివ్యస్వరూపమునకు నమస్కరిస్తున్నాము. 21

ఈ విధంగా గోవిందుని దేవతలు స్తుతించగా, ఆపైన జితేంద్రియు లైన సనకాది యోగిపుంగవులు భగవంతుని ఇట్లు స్తుతించిరి. 22

## సనకాదికృతభగవత్స్తుతిః

సనకాద్యాః :-

"వైకుణ్ఠధామ విష్ణో! త్వం జగతామాదికారణమ్ ।
నమామి త్వం జగద్రూపం నమామి త్వామసఙ్గినమ్ ॥ 23

ఆధారపద్మే హృత్పద్మే భ్రూమధ్యే మూర్ధ్ని పఙ్కజే ।
నీవారశూకవత్సూక్ష్మం పీతాభం సర్వతోముఖమ్ ॥ 24

సుషుమ్నామార్గమధ్యేఽపి బిసతన్తునిభం పరమ్ ।
జ్ఞానాత్మకం మనోవేద్యం లయవాచ్యమరూపకమ్ ॥ 25

స్వయంప్రకాశరూపం చ సమాధౌ త్వాం నమామ్యహమ్।
యోగినాం పరమాధారం యోగీశం యోగదాయినమ్ ॥ 26

యోగినామప్యగమ్యం చ నమస్యామో జగద్గురుమ్ ।
హృత్పద్మకర్ణికామధ్యే శఙ్ఖచక్రగదాధరమ్ ॥ 27

నీలతోయదసఙ్కాశం పీతవాసమచ్యుతమ్ ।
త్వత్పాదం సర్వభావేన సర్వథా శరణం గతాః ॥ 28

ఇతి స్తుతే జగన్నాథే యోగిభిః కోసలాధిపః ।
తుష్టావ హృష్టస్తం దేవం రాజా దశరథస్తదా ॥ 29

## దశరథ కృత భగవత్స్తుతిః

దశరథః :-

బ్రహ్మేన్ద్రప్రముఖాః సర్వే తపః కుర్వన్తి యత్కృతే ।
త్వదధీనా రమా సా తు త్వత్ప్రసాదాభికాఙ్క్షిణీ" ॥ 30





## సనకాదులు చేసిన భగవత్స్తుతి

(సనకాదులిట్లు స్తుతించిరి)

'వైకుంఠవాసా! విష్ణుమూర్తీ! నీవీ లోకాలకు ఆది కారణము. జగద్రూపుడవైన నీకు నమస్కారము. సంగరహితుడవైన నీకు నమస్కారము. 23

మూలాధార పద్మమునందు హృదయపుండరీకమునందు, భ్రూమధ్యమునందు (కనుబొమల నడుమ) శిరస్సునందలి సహస్రార కమలమునందు తామరతూడువలె సూక్ష్మమై పసుపురంగు కలిగి సర్వతోముఖమై, 24

సుషుమ్నా నాడీ మార్గమధ్యంలో కూడా తామరతూడువలెనున్న పరమోత్కృష్ట జ్ఞానస్వరూపుడవై, మనస్సుచే తెలియదగినవాడవై ప్రణవశబ్దవాచ్యుడవై, రూపరహితుడవై 25

స్వయంగా ప్రకాశించే రూపంగల నిన్ను నమస్కరిస్తున్నాను. నీవు యోగులకు పరమాధారభూతుడవు. యోగీశ్వరుడవు, యోగ దాతవు. 26

నీవు యోగులకు కూడా పొందశక్యము కానివాడవు. అట్టి జగద్గురుడవైన, నీకు నమస్కరిస్తున్నాము. శంఖచక్రగదాధరుడవు, జీవుల హృదయపుండరీక కర్ణికామధ్యంలో 27

నీలిమేఘశ్యాముడవు, పీతాంబరధరుడవు, అచ్యుతుడవు, వేద వేద్యుడవైనను వేదమునకు విషయము కానివాడవు అయిన నీకు నమస్కరిస్తున్నాము. అన్ని విధములుగ నీ పాదపద్మములనే శరణుపొందినాము". 28

ఈ విధంగా సనకాది యోగులు భగవంతుని స్తుతించగా సంతోషించిన కోసలదేశాధీశుడైన దశరథచక్రవర్తి భగవంతుని ఈ విధంగా స్తుతించెను. 29

## దశరథుడుచేసిన భగవత్స్తుతి

**దశరథుడు : -**

బ్రహ్మేంద్రాది ప్రముఖులందరు ఎవరిగురించి తపస్సు చేస్తుంటారో, ఆ శ్రీమహాలక్ష్మి నీ అధీనంలో ఉండి, నీ అనుగ్రహ మును కోరుచున్నది. 30

త్రిపురారేర్మహావిష్ణో! లోకసంహారకారిణః ।
యేన దగ్ధా పురీ తత్తు త్వదాయుధమితి స్మృతిమ్ ॥ 31

సర్వసృష్టిక్రియాకర్తృబ్రహ్మాద్యా దేవతాగణాః ।
త్వదాజ్ఞాకారిణః శ్రీశ! నాస్తి కశ్చిత్త్వదాధికః ॥ 32

త్వదీయం ధామ వైకుణ్ఠం నిరపాయం నిరాకులమ్।
సర్వప్రార్థ్యం పరానన్దం వక్తవ్యం కిమతః పరమ్" ॥ 33

ఏవం నృపేణ గోవిన్దే స్తూయమానే చతుర్ముఖః ।
చతుర్భిః తోషయామాస ముఖైర్వేదసుగన్ధిభిః ॥ 34

## బ్రహ్మ కృత భగవత్స్తుతిః

బ్రహ్మో :-
"ఆసీదగ్రే సదేకస్తు స చ నారాయణః శ్రుతః ।
అపోఽసృజత్తతో వీర్యం విసృష్టం తాసు తేన వై ॥ 35

తదణ్డమభవత్పశ్చాత్ త్వయా సృష్టోఽహ మీశ్వర! ।
మయా సృష్టాః ప్రజాః సర్వాః సర్వమూలం త్వమేవ భోః ॥ 36

మాదృశా విధయో జాతాః త్వత్తః కతి కతీశ భోః ।
జీవైః సూక్ష్మప్రకృత్యా చ విశిష్టస్త్వం తు కారణమ్ ॥ 37

త్వమేవ సర్వభూతాత్మా 'జగ'దిత్యుచ్యసే శ్రుతౌ ।
ఏకం వృక్షం సమాసాతే సుపర్ణావయుతౌ హరే! ॥ 38

తయోరన్యః కర్మజన్యం ఫలమశ్నాతి సర్వదా ।
అస్పృష్టగన్ధస్తత్రైవ దీప్యసే త్వం యథా రవిః ॥ 39





ఓ మహావిష్ణూ! లోక సంహారకుడైన (ప్రళయకర్త, లయకర్తయైన) త్రిపురారి (శివుడు) త్రిపురాసుర సంహారకార్యంలో నీ ఆయుధంతోనే త్రిపురాలను దగ్ధంచేశాడు. 31

ఓ లక్ష్మీపతీ! బ్రహ్మాది దేవతాగణములు సర్వజగత్సృష్టి క్రియాకర్తవైన నీ ఆజ్ఞకు లోబడి ఆయాకార్యములను నిర్వహిస్తున్నారు. కావున నీకంటె గొప్పవారెవ్వరు లేరు. 32

నీ నివాసస్థానమైన శ్రీవైకుంఠము అపాయములేనిది, బాధారహితమైనది అది అందరికీ ప్రార్థనీయము పరమానందపదము. ఇంతకంటే చెప్పవలసినదేమున్నది? 33

దశరథమహారాజు ఈ విధంగా గోవిందుని స్తుతించగా చతుర్ముఖ బ్రహ్మ నిరంతర వేదాభ్యాసముతో సుగంధభరితములైన నాలుగు ముఖములతో భగవంతుని ఈ విధంగా స్తుతించి సంతోషపెట్టెను. 34

## బ్రహ్మదేవుడు చేసిన భగవత్స్తోత్రము

బ్రహ్మదేవుడు:-
ఈ జగత్సృష్టికి ముందు సచ్ఛబ్ద వాచ్యమైన వస్తువు ఒకటే ఉండేదని, ఆ వస్తువే శ్రీమన్నారాయణుడని వేదములు తెలియజేస్తున్నవి. ఆయన ఉదకములను పుట్టించి వాటిలో తన తేజస్సును విడిచెను. 35

అది అండముగా మారెను. ప్రభూ! ఆ తరువాత నీవు నన్ను పుట్టించితివి. నేను ప్రజలందరిని సృష్టించితిని. దీనికంతటికి నీవే మూలకారణము. 36

ఓ జగదీశ్వరా! ఇంతకుముందు నావంటి బ్రహ్మలెంతమంది నీనుండి పుట్టినారో! జీవులతోను, సూక్ష్మప్రకృతితోను కూడిన నీవు ఈ విశ్వానికి కారణము. 37

సర్వభూతములకు నీవే అంతరాత్మవై జగత్తుగా భాసిస్తున్నావని వేదములు చెబుతున్నవి. శ్రీహరీ! మంచి రెక్కలుగల రెండు పక్షులు ఒకే వృక్షమునాశ్రయించి కలిసి జీవిస్తున్నాయి. 38

వాటిలో ఒక పక్షి కర్మజన్యమైన ఫలమును తింటున్నది. నీవు జీవులకు అంతర్యామివై ఉండి, కర్మఫలములనంటకుండ సూర్యునివలె ప్రకాశిస్తున్నావు. 39

నియన్తా సర్వజీవానాం ప్రేరకశ్చానుమోదకః ।
సత్యం జ్ఞానమనన్తం చ త్వద్రూపం వై శ్రియః పతే! ॥ 40

నరానన్దాచ్ఛతగుణాత్ దేవగన్ధర్వసమ్మదాః' ।
ఇత్యారభ్య తవ స్తోతుమానన్దం కమలాపతే! ॥ 41

బ్రహ్మో :-
తూష్ణీంభావం యయుః సోఽహం త్వన్నాభికమలోద్భవః
కథం స్తౌమి గుణక్షీరపయోధిం త్వాం రమాపతే! ॥ 42

దయోద్రిక్తముఖామ్భోజ దర్శనాత్తే వయం సురా ః ।
అవాదిష్మ చ కిఞ్చిత్తు తత్సర్వం క్షమ్యతాం ప్రభోః ॥ 43

ప్రసీద పరమోదార ! ప్రసీద త్వం శ్రియోజ్జ్వల ! ।
ప్రసీద పరమానన్ద ! ప్రసీద సుముఖోజ్జ్వల" ॥ 44

ఇతి దేవగణాః సర్వే హర్షోత్ఫుల్లహృదమ్బుజాః ।
అస్తువన్ దేవదేవేశం యాథాత్మ్యాద్బహుధా తదా ॥ 45

ఇతి శ్రీవరాహపురాణే వేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యాదికృత
భగవత్స్తుత్యాదివర్ణనం నామ అష్టచత్వారింశోఽధ్యాయః





నీవు ప్రాణులందరికి నియామకుడవు, ప్రేరకుడవు, అనుమోదకు డవు, ఓ లక్ష్మీపతీ!
నీ స్వరూపము సత్యమైనది, జ్ఞానమైనది. అనంతమైనది. 40

ఓ కమలాపతీ! మానవానందము కంటే దేవగంధర్వా నందములు నూరురెట్లెక్కువ.
అని ఈ విధంగా వేదములు నీ ఆనందాన్ని స్తుతించుటకు ఆరంభించి 41

ఆ వేదము లసమర్ధములై మరలిపోయి మౌనము వహించెననిన శ్రియఃపతీ నీ నాభికములమునుండి పుట్టిన నేను పాలకడలివలె స్వచ్ఛమగు గుణరాశివగు నిన్ను వర్ణింపగలనా ? 42

ప్రభూ! నీ దయాపరిపూర్ణ ముఖ పంకజ దర్శనానందమున దేవతలమగు మేమొకింత పలికితిమి. దానినంతను క్షమింపుము. 43

ఔదార్యగుణ సంపన్నా! అనుగ్రహించుము. లావణ్యసింధో! దయజూడుము. పరమానందైక నిధే! రక్షింపుము. సురుచిరముఖ వికాసా! కటాక్షింపుము. 44

ఇట్లగస్త్యాదులును, దేవగణములందరును సంతోష వికసిత హృత్పుండరీకములు కలవారై యనేక విధములగు యదార్ధగుణములతో నాతని నపుడు స్తుతించిరి. 45

ఇది శ్రీవరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
అగస్త్యాదులు భగవంతుని వర్ణించుట యనెడు
నలుబది యెనిమిదవ యధ్యాయము.

# అథ ఏకోనపఞ్చాశోఽధ్యాయః

## బ్రహ్మాదీన్ ప్రతి భగవత్కృతకుశలానుయోగాదయః

**శ్రీ సూతః :-**

మునిభిర్దేవబృన్దైశ్చ స్తుతః శ్రీవేఙ్కటాధిపః ।
దయాప్రసన్నసమ్ఫుల్లనేత్రాబ్జాభ్యాం విలోకయన్ ॥ 1

తాన్సర్వాన్వై సుధావృష్ట్యాఽఽహ్లాదయన్నివ సోఽచ్యుతః ।
బభాషే మేఘగమ్భీరవాచా కర్ణామృతశ్రియా ॥ 2

**శ్రీభగవాన్ :-**

'బ్రహ్మన్ ! ప్రీతోఽస్మి తే భక్త్యా స్తుత్యా చ కమలాసనః ।
కిమాగమనకార్యం తే సురాణాఞ్చ తపస్వినామ్ ।
ఇతి పృష్టః పునః ప్రాహ బ్రహ్మా లోకపితామహః ॥ 3

## భగవతే బ్రహ్మాదిభిః రావణోపద్రవనివేదనమ్

**బ్రహ్మో :-**

'పూర్వం విశ్రవసః పుత్రో రావణో నామ రాక్షసః ।
తపః కృత్వా సుఘోరఞ్చ దేవదానవరాక్షసైః ॥ 4

మానుషాదితరైర్లబ్ధ్వా వరం చావధ్యతామయమ్ ।
బలదర్పాదిమాన్లోకాన్ బాధతే నితరాం మునీన్ ॥ 5

శ్రీశైలస్య సకాశే తు దైత్యాః కేచన సర్వదా ।
బలోద్ధతా మహావేగా నిత్యం బ్రాహ్మణకణ్టకాః' ॥ 6

బాధన్తే ప్రాణినః సర్వాన్ నిత్యోద్యతవరాయుధాః ।
వైకుణ్ఠను క్షీరసిం చ దృష్ట్వా త్వత్ప్రీతికారకమ్ ॥ 7





# నలుబది తొమ్మిదవ అధ్యాయము

## బ్రహ్మాదులను భగవంతుడు కుశలము నడుగుట

**శ్రీ సూతుడు :-**

మునులు, దేవగణములచేతనూ, శ్రీ వేంకటాచలపతి స్తుతింపబడి కరుణారస నిష్యంద నేత్ర కమలములతో వారిని గాంచెను. 1

వారినందర నమృతవర్ష ధారలచే నాహ్లాద పరచుచున్నాడో యనునట్లుగా మేఘ గర్జనమువలె గంభీర వాక్కుచే చెవుల కింపగునట్లు భాషించెను. 2

**శ్రీ భగవంతుడు :-**

చతురాననా! కమలాసనా! నీ భక్తికిని నీ స్తోత్రమునకును మెచ్చితిని. నీవును, దేవతలును, మునీంద్రులు నిచ్చటకు వచ్చుటకు హేతు వేమి"యని యడుగగా లోకపితామహుడగు బ్రహ్మ యిట్లనియెను. 3

## బ్రహ్మాదులు భగవానునికి రావణోపద్రవమును నివేదించుట

పూర్వము విశ్రవసుని పుత్రుడగు రావణుడు ఘోరమగు తపము నాచరించి దేవ దానవ రాక్షసులచేతను, 4

మనుష్యేతరులచేతను చంపబడకుండు వరమును బొంది, బల గర్వముచే లోకములను, మునులను మిక్కిలి బాధించుచున్నాడు. 5

అంతియేకాక శ్రీశైల సమీపమున కొందరు దైత్యులు బలగర్వితులై మహావేగవంతులై నిత్యము బ్రాహ్మణులకు కంటకప్రాయులై యుందురు. 6

వారు ఆయుధధారులై ప్రాణులందరను హింసించుచున్నారు. నీకొఱకై నీకు ప్రీతిపాత్రములగు వైకుంఠ క్షీరసాగరములయందు 7

తత్తత్స్థానం సమాలోక్య లీలాలోలహృదమ్బుజమ్ ।
త్వాం తు తత్ర శ్రియఃకాన్తమదృష్ట్వా చాత్ర తే వయమ్॥ 8

ఆగతాః శరణం నో హి త్వమేవ రిపుసూదన!
జగద్రక్షణకర్తా త్వం తద్విసృజ్య రమాసఖ! ॥ 9

అతిచైత్రరథే దివ్యే గిరావస్మిన్ వృషాభిధే ।
క్రీడసే పరమానన్దః క్రీడారసవశానుగః ॥ 10

అస్మాకం కా గతిర్విష్ణో! వద వేఙ్కటనాయక!
ఇత్యుక్తః ప్రాహ తాన్ సర్వాన్ కృపానిధిరధోక్షజః ॥ 11

శ్రీభగవాన్ :-
'అహమేవ గతిర్బ్రహ్మన్ ! భవతాం మాఽస్తు తద్భయమ్।
అభయం భవతాం దత్తం మయా హి కమలాసన! ॥ 12

అచిరాద్రాక్షసం క్రూరం రావణం లోకకణ్టకమ్ ।
సబన్ధుం సరథం సాశ్వం వధిష్యామి న సంశయః! ॥ 13

ఏవముక్త్వా విధిం శ్రీశః ప్రాహాగస్త్యం తపోధనమ్ ।
'అగస్త్య! స్వాగతం తే హి బ్రూహి కార్యం మహామునే' ॥ 14

ఇత్యుక్తః ప్రాహ తం విష్ణుం మునిః పరమపావనః ।
'మన్దస్మితమనోహారి త్వదీయముఖపఙ్కజమ్ ॥ 15

సద్యః సన్తాపహరణం హృదయాఽహ్లాదకారణమ్
అదృష్ట్వా తత్కథం స్థాతుం శక్నుయాం వేఙ్కటేశ్వర ॥ 16

త్వదీయం దర్శనం పుణ్యం మమోద్దేశ్యం ప్రధానతః
అన్యచ్చ కిఞ్చిద్వక్ష్యామి శ్రూయతాం పురుషోత్తమ ! ॥ 17





లీలారసానుభవమునందు లగ్నమైన హృత్పద్మముగల నిన్ను గానక యిచ్చటకు వచ్చితిమి. 8

శత్రు సంహారకా! నీవే మాకు రక్షకుడవు. జగద్రక్షణ మొనర్ప సమర్థుడవగు నీవు దానిని వదలి 9

కుబేరుని చైత్ర రథోద్యానమును మించిన నీ వృషాద్రియందు పరమానంద ధాముడవై క్రీడారస పరవశుడవై క్రీడించుచున్నావు. 10

రమాపతే! శ్రీ వేంకటేశా! మాకిక దిక్కెవ్వరో తెలుపుమని ప్రార్థింప దయాసముద్రుడగు శ్రీమన్నారాయణు డిట్లనతిచ్చెను. 11

**శ్రీభగవంతుడు :-**
"బ్రహ్మా! నేనే మీకు రక్షకుడను, భయపడవలదు, కమలాసనా! నాచే మీ కభయమీయబడినది. 12

త్వరలోనే క్రూరుడును లోక కంటకుడునగు రావణుని బంధువులతోను, రథతురగములతోను, సంహరింతును. సందియ ములేద"ని పలికెను. అంత శ్రీశుం డగస్త్య మునితో నిట్లనియెను. 13

అగస్త్యా! మహామునే! స్వాగతము. నీరాకకు కారణమేమి? చెప్పుము. 14

అనవుడు పరమపావనుడగు అగస్త్యుడు ఓ వేంకటేశ్వరా! చిరునగవుచే మనోహరమును, 15

చూచినంతనే సంతాపముల బాపునట్టియు, హృదయమున కానందమునొనగూర్చు నీ ముఖపద్మమును గాంచక బ్రతుకగలనా! 16

పవిత్రమును పాపహరమునగు నీదర్శనమే నాకు ప్రధానోద్దేశ్యము. పురుషోత్తమా! ఇంకొక విషయమును విన్నవింతును వినుము. 17

అసురాః కేచిదుద్భూతాః శ్రీశైలస్య సమీపతః ।
వరదానోద్ధతాః సర్వే బాధన్తే ప్రాణినః సదా ॥ 18

సత్యత్ర తవ సాన్నిధ్యే దేశపీడా కథం భవేత్ ?
విషయోఽయం త్వదీయస్తు బాలవృద్ధద్విజాకులః ॥ 19

దస్యుభిః పీడ్యమానశ్చేత్ ఉపేక్షావిషయః కథమ్? ।
దుష్టానాం నిగ్రహః కార్యః శిష్టానాం రక్షణం తథా ॥ 20

భవద్దేశజనాః సర్వే నీరోగా నిరుపద్రవాః ।
దీర్ఘాయుషస్తథా సర్వే శ్రీమన్తః పుత్రపౌత్రిణః ॥ 21

నిర్మత్సరా భవేయుశ్చ భవదీయకటాక్షతః ।
వరమేతద్దేహి దేవ మమావశ్యం శ్రియఃపతే' ।
ఇతి పృష్టః పునః ప్రాహ పరమాత్మానః సనాతవః ॥ 22

'దత్తమేతద్వరం చాద్య మయా మునివరోత్తమ ।
హనిష్యే సర్వదుష్టాంశ్చ కరిష్యే నిరుపద్రవమ్ ॥ 23

ఆరోగ్యం సమ్పదం దాస్యే సన్తతీశ్చ శతాయుషః ।
దాస్యామి సర్వదా తేషామేతద్విషయవాసినామ్ ॥ 24

అయాచితం చ యచ్చాన్యత్ కాఙ్క్షితం తద్దదామి వః' ।
ఇతి దత్వా వరం సమ్యక్ మునయే కమలాపతిః ॥ 25

సనకాదీనువాచేదం 'స్వాగతం భవతా' మితి ।
ఇతి పృష్టాః పునః ప్రోచుః యోగినస్తం రమాపతిమ్ ॥ 26

'స్వామిన్ ! ఇయం పుణ్యభూమిః తపః సిద్ధ్యతి శీఘ్రతః।
కిం తు బాధా చ మహతీ దుస్సహా కలహార్థినామ్ ॥ 27





శ్రీశైల సమీపమున వరదాన గర్వితులైన గొందరు రాక్షసులు బయలుదేరిరి. వారు ఎల్లప్పుడును ప్రాణులను హింసించుచున్నారు. 18

నీవిచ్చటనుండగా దేశమున కరిష్టము వాటిల్లుటయెట్లు? బాలలు, వృద్ధులు, బ్రాహ్మణులతో నిండియున్న యీస్థానము నీయధీనమే గదా. 19

దీనిని చోరులు పీడించుచుండ, నుపేక్షించుట కేమిహేతువు? దుష్టుల శిక్షించుట, శిష్టులరక్షించుట అను నీకర్తవ్యమును నీవు నిర్వహింపుము. 20

నీ సాన్నిధ్య దేశమున నివసించు వారందరును నీ కటాక్షముచే రోగములు లేక యుపద్రవముల గాంచక దీర్ఘాయుష్మంతులై, శ్రీమంతులై, పుత్రపౌత్ర సమృద్ధి కలవారై యుండవలెను. 21

నీ కరుణచేత మాత్సర్య విదూరులై జనులెల్లరుందురుగాక. ఇట్టి వరమును లక్ష్మీశా! నాకనుగ్రహింపుమ"ని ప్రార్థించెను. 22

ఇట్లర్థింపబడిన పరమాత్మ యిట్లనిపలికెను. "మునివరా! అట్లే వరమొసంగితిని, దుర్మార్గులనందరను వధించి యుపద్రవముల బాపెదను. 23

ఈ వేంకటాద్రియందు నివసించువారి కారోగ్యమును, సంపదను, సంతానమును, సంపూర్ణ ఆయుర్దాయము నొసంగగలను. 24

మీకు మీరు కోరిన శుభములను, కోరని శుభములనుకూడ సమకూర్తునని వరమొసంగి, శ్రియఃపతి సనకాది మునులంగాంచి 25

సనకాదులారా! మీరు క్షేమముగా వచ్చితిరి గదా! యని యడుగగా వారు శ్రియః పతితో నిట్లు విన్నవించిరి. 26

"స్వామీ! ఇది పుణ్యభూమి. ఇచ్చట శీఘ్రముగా తపము ఫలించును. కలహ ప్రియులగు దుర్మార్గులవలన బాధమాత్రమిచట భరింపరానిదైయున్నది. 27

నిర్బాధం కుర్విమం దేశం శీఘ్రం శేషగిరీశ్వర ।
త్యక్త్వా వైకుణ్ఠమస్మిన్ హి స్థీయసే పర్వతోత్తమే ॥ 28

త్వమత్ర వేఙ్కటాధీశ ! స్థిత్వా ఽపి ప్రాణిసౌఖ్యదః
అదృశ్యః సర్వభూతైశ్చేత్ తావతా కిం ప్రయోజనమ్? ॥ 29

స్థాతవ్యం హి త్వయా తాత ! సర్వప్రత్యక్షగోచరమ్ ।
ఇదమేవ హరే స్వామిన్ ! పరమం నః ప్రయోజనమ్" ॥ 30

ఏవమభ్యర్థితః శ్రీశః సనకాదితపోధనైః ।
'తథైవ కుర్వే యోగీన్ద్రా' ఇతి చోక్త్వా మునీంస్తదా ॥ 31

ప్రాహ చేన్ద్రం వచో విష్ణుః 'కిం తే కార్యం వదే' తి చ
ఇతి పృష్టః పునః ప్రాహ దేవేన్ద్రో విష్ణుమవ్యయమ్ ॥ 32

' స్వామిన్ ! అచ్యుత గోవిన్ద రావణేన దురాత్మనా! ।
పీడితాశ్చ వయం సర్వే స్థానాత్ స్థానం భ్రమామహే' ॥ 33

ఇత్యుక్తః ప్రాహ దేవోఽపి దేవేన్ద్రం కమలాపతిః ।
'స్వస్థా భవత దేవాశ్చ సర్వే యూయం గతజ్వరాః ॥ 34

హత ఏవ దురాత్మాచ రావణో లోకకణ్టకః! ।
అచిరాత్ తం వధిష్యామి సత్యమిత్యవధార్యతామ్' ॥ 35

## శఙ్కరస్య శేషాచలాఽగ్నేయదిగవస్థానప్రాప్తిః

ఇత్యుక్త్వా కమలానాథః ప్రాహేశానం శుచిస్మితః ।
'కిమాగమనకార్యం తే వద శఙ్కర సత్వరమ్' ॥ 36

ఇతి పృష్టః శివః ప్రాహ 'స్వామిన్' ఇత్యచ్యుతం వచః ।
'స్వామిం స్త్వయా సదా యత్ర స్థీయతే వేఙ్కటేశ్వర! ॥ 37





ఈ దేశమును బాధారహితముగా నొనర్పుము. వైకుంఠమును వీడి యోగిరివరమున వర్తించుచున్నావు. 28

ప్రాణులకు సౌఖ్యము నిచ్చువాడవగు నీవు ఇచ్చటనే యుండికూడ ఎవ్వరికిని కానరాకుండిన నేమి ప్రయోజనము ? 29

నాయనా! నీ విచ్చటందరకు దర్శన మొసంగుచు నుండవలెననియే మా ముఖ్య ప్రయోజనమ"ని తెలిపిరి. 30

ఇట్లు సనకాది యోగీంద్రులచే ప్రార్థింపబడి "యోగీంద్రులారా! అట్లె యొనర్తున"ని వారలకు దెలిపి, 31

దేవేంద్రునిగాంచి యిట్లనియెను. "నీవేమి పనికై వచ్చితివని" యడుగగా దేవేంద్రుడు శ్రీమహావిష్ణువుతో నిట్లుగా విన్నవించెను. 32

స్వామీ! అచ్యుతా! గోవిందా! మేము దురాత్ముడగు రావణునిచే పీడింపబడి ఇటు నటు తిరుగుచు స్థిరనివాసము లేక యున్నామ"ని తెలిపెను. 33

అంతట శ్రియఃపతి దేవేంద్రునితో "దేవతలారా ! మీరందరు భయమును వీడి స్వస్థ చిత్తులుకండు. 34

ఆ దురాత్ముడు లోక కంటకుడగు రావణుడు మరణించిన వానిగనే భావించుడు. వాడచిర కాలముననే చంపబడును. నిజమని నమ్ముడు. 35

## శంకరుడు శేషాచలమున నాగ్నేయ దిక్కున నివసించుట

తరువాత మందస్మిత మొనరించుచు "శంకరా ! నీవు వచ్చుటకు కారణంబేమి? త్వరగా వినుపింపుమ"ని యడుగగా 36

రుద్రుడు నారాయణునితో స్వామీ! మీరెల్లపుడు యెచటనుండిన నేను నచ్చటనే 37

తత్రైవ దేవ స్థాతవ్యం మయా వృషగిరీశ్వర'! ।
ఇతి పృష్టః పునః ప్రాహ నీలమేఘసమద్యుతిః ॥ 38

'ఆకల్పం చ వసామీహ వేఙ్కటాహ్వయభూధరే ।
త్వమప్యత్ర మృడానీశ మహాదేవ వస ప్రభో! ॥ 39

ఉపత్యకాయామస్యాద్రేః శోచిష్కేశదిశీశ్వర! ।
ఇత్యాదిశ్య నృపం ప్రాహ కోసలాధిపమీశ్వరః ॥ 40

'చిరకాలేన దృష్టోఽసి కిం తే కార్యం వద ప్రభో' ।
కేశవేనైవముక్తస్తు ప్రాహ రాజా మనోగతమ్ ॥ 41

## భగవన్తముద్దిశ్య దశరథకృతపుత్రప్రార్థనా

స్వామిన్ పురుషశార్దూల! త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత!
రాజ్యం భుక్తం చిరం దత్తం బ్రాహ్మణేభ్యో మహద్ధనమ్ ॥ 42

అనుభూతం సుఖం సర్వం జితాశ్చ రిపవస్తథా।
నానుభూతం సుఖం పుత్రజన్మసమ్భవమచ్యుత! ॥ 43

న లోకః పుత్రహీనస్య వదన్తీతి ద్విజాతయః
దేహి మే పుత్రమోజిష్ఠం లోకవిఖ్యాతపౌరుషమ్ ॥ 44

ఇతి పృష్టః పునః ప్రాహ రాజానం వేఙ్కటాధిపః
'రాజంస్త్వయా కృతం పూర్వం దుస్సహంబహుదుష్కృతమ్॥ 45

కిం కర్తవ్యం మయా రాజన్! ఇత్యుక్తః ప్రాహ వై నృపః
'స్వామిన్! అభ్యుదితే సూర్యే తమస్తిష్ఠేత్కథం ప్రభో! ॥ 46

'క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' ।
ఇతి వక్తి శ్రుతిః స్వామిన్ త్వయి దృష్టే న చాస్త్యఘమ్॥ 47





యుండునటుల వరమొసంగుమ"ని ప్రార్థింపగా నీల మేఘకాంతిగల వేంకటాచలపతి 38

"పార్వతీపతే! నేనీ వేంకటాచలమున కల్పాంతము వరకు వసింపగలను. నీవును 39

ఈ పర్వతమునకు సమీప ప్రదేశమున నాగ్నేయదిశలో నుండు" మని యాజ్ఞాపించి కోసలాధీశ్వరునితో 40

"రాజా! నీవు చాలకాలమునకు కనబడితివి. నీపనియేమి"? అని యడిగెను. దశరథుడంతట తనమనస్సులోనున్నదానినిట్లనిపలికెను. 41

## దశరథుడు పుత్రుల కొఱకు భగవంతుని ప్రార్థించుట

స్వామీ! నీ దయవలన రాజ్యమును చిరకాలమనుభవించితిని. బ్రాహ్మణులకు చాల ధనము నొసంగితిని. 42

అన్ని సుఖముల ననుభవించితిని. శత్రువులను జయించితిని. కాని పుత్రప్రాప్తి సుఖమును పొందజాలనైతిని. 43

పుత్రులు లేనివారికి గతులు లేవని ద్విజులు చెప్పుదురు. కావున నాకు బలశాలియును, లోక ప్రఖ్యాతిని గడించు పౌరుషముగల పుత్రుని ప్రసాదింపుమ"ని ప్రార్థించెను. 44

ఆ ప్రార్థనను విని వేంకటాచలపతి "రాజా ! నీవు పూర్వజన్మమున సహింపరాని పలువిధముల పాపముల నొనర్చితివి. 45

"రాజా! నే నేమి చేయుదున"నగా దశరథుడు ప్రభూ ! సూర్యు డుదయించిన నంధకార మెట్లుండును ? 46

పరాత్పరుడగు శ్రియఃపతిని జూచినంతనే వీని పుణ్య పాప కర్మణ నశించున"ని వేదము తెలుపుచుండగా నిన్ను దర్శించిన నాకు పాప మెట్లుండును? నాకు పాపమే లేదు. 47

ఇత్యతో మమ గోవిన్ద! కథం పాపం త్వయి స్థితే'
ప్రాహ చైవం నృపేణోక్తః శ్రీశః పాపవినాశనః ॥ 48

'రాజన్! ప్రీతో భవద్భక్త్యా చతుఃశ్లోక్యా త్వదీయయా ।
స్తుత్యా చ పరమప్రీతః తవ దాస్యే వరోత్తమమ్ ॥ 49

యస్మాత్ప్రీత్యా చతుఃశ్లోకీ త్వయోక్తా మమ భూపతే! ।
తస్మాత్తు తవ పుత్రాశ్చ చత్వారోఽమితవిక్రమాః ॥ 50

శూరాశ్చ బలవన్తశ్చ మత్తుల్యబలవిక్రమాః ।
దత్తా రాజంస్త్వయాఽయోధ్యాం గత్వా యష్టవ్యమాదరాత్'॥ 51

ఇత్యుక్తః సోఽథ రాజేన్ద్రో బభూవ పులకాఙ్కితః ।
స్తుత్వా నత్వా తు బహుధా దేవదేవం రమాపతిమ్ ॥ 52

ప్రదక్షిణం తతః కృత్వా పునః స్తుత్వా ప్రణమ్య చ ।
ఆమన్త్ర్య శేషశైలేన్ద్రనిలయం సపురోహితః ॥
యయౌ దశరథః శ్రీమాన్ అయోధ్యాం సహ బన్ధుభిః ॥ 53

ఇతి శ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
బ్రహ్మాదీన్ ప్రతి భగవత్కృతకుశలానుయోగాదివర్ణనం నామ
ఏకోనపఞ్చాశోఽధ్యాయః





నీ వుండగా నాకు పాప మెట్లుండును ? అని రాజు తెలుపగా పాపపరిహర్తయగు శ్రియఃపతి 48

రాజా! నీవు నన్ను నాలుగు శ్లోకములచే స్తుతించితివి. నీ భక్తికిని నీ స్తోత్రమునకును సంతసించితిని, నీకు గొప్పవరము నొసంగెదను. 49

రాజా! నీవు ప్రీతితో నాల్గు శ్లోకములచే నన్ను స్తుతించితివి గాన నీ కమిత బలశాలురగు నలుగురు పుత్రులు కలుగుదురు. 50

శూరులు, బలవంతులు, నావంటి బల పరాక్రమములు కలవారు నీకు కలుగునటు లనుగ్రహించితిని. నీ వయోధ్యకేగి యాదరముతో యజ్ఞము నొనరింపుము. 51

అని యనుగ్రహింపగా రాజు పులకాంకిత గాత్రుడై శ్రియఃపతి ననేక విధములస్తుతించి, నమస్కరించి, 52

పిమ్మట ప్రదక్షిణమాచరించి, మరల స్తుతించి, మరల నమస్కరించి, శ్రీనివాసుని యనుజ్ఞ బడసి వసిష్ఠునితోను బంధువులతోను గూడి అయోధ్య కేగెను. 53

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున బ్రహ్మాదులను శ్రీనివాసుడు
కుశలాదుల నడుగుటను వర్ణించుటయనెడు
నలుబది తొమ్మిదివ యధ్యాయము.

# అథ పఞ్చాశోఽధ్యాయః

## భగవన్తం ప్రతి చతుర్ముఖకృత ప్రార్థనాదిః

శ్రీ సూతః :-

ఇతి దత్త్వా వరం తస్మై నృపాయ కమలాపతిః ।
కమలాసనమాహూయ వచనం చేదమబ్రవీత్ ॥ 1

'బ్రహ్మన్! కాలస్త్వతిక్రాన్తః కిమర్థం స్థీయతే త్వయా ।
కిమభీష్టం వద క్షిప్రం సత్యం దాస్యామి తద్వరమ్' ॥ 2

ఇతి పృష్టః పునః ప్రాహ బ్రహ్మా లోకపితామహః ।
'యది దాస్యసి విశ్వేశ మమాభీష్టం రమాపతే! ॥ 3

త్వమేవంభూత ఏవాత్ర సర్వప్రత్యక్షగోచరః ।
కేవలం దర్శనాదేవ సర్వేషాం సర్వదః సదా ॥ 4

భగవన్! అర్హసి స్థాతుం లోకానుగ్రహకామ్యయా ।
కలౌ యుగే జనాః సర్వే శిశ్నోదరపరాయణాః ॥ 5

న జానన్తి నరా ధర్మమధర్మం వాఽపి భూతలే ।
ప్రాయశో దుర్బలాః సర్వే రోగిణః కామమోహితాః ॥ 6

పశుప్రాయా మనుష్యా హి న జానన్త్యాత్మనో హితమ్ ।
ప్రాయశః పాపినామేవ యుగే జన్మ కలౌ హరే ॥ 7

క్షుత్తృష్ణోపహతాః సర్వే న త్వాం జానన్తి కిఞ్చన ।
తే యద్యుపేక్షితాః సర్వే నరకా రౌరవాదయః ॥ 8

న పర్యాప్తాః పునః సృజ్యా నరకాస్తే సహస్రధా ।
భవేయుర్వేఙ్కటాధీశ దయాలోలహృదమ్బుజ! ॥ 9





# ఏబదియవ అధ్యాయము

## భగవంతునిగూర్చి చతుర్ముఖుడు ప్రార్థించుట

**శ్రీసూతుడు :-**

ఇట్లు శ్రియఃపతి దశరథ మహారాజునకు వరము నొసంగి బ్రహ్మను బిలచి యాతనితో నిట్లు బలికెను. 1

చతురాననా! కాలమతిక్రమించినది. ఇంకను ఉన్నావేల? నీ యభీష్టమేమి? తొందరగా తెలుపుము. తప్పక యిచ్చెదనని పలికెను. 2

అంత నా లోకతాతయగు బ్రహ్మ, రమాపతే ! నా కోరిక నిచ్చెదవేని 3

నీ విట్లే యిచ్చట సర్వప్రాణి కోటులకు దర్శన మొసంగుచు నీ దర్శన మాత్రముననే మనుజుల కెల్లప్పుడును సర్వము నొసంగుచు" 4

ప్రజల ననుగ్రహించు కోరికతో నిచ్చటనే నిలువ వలెనని ప్రార్థించు చున్నాను. కలియుగమున జనులందరును గ్రామ్యవృత్తియందును, ఉదర పోషణయందును ఆసక్తి కలిగి యుందురు. గదా! 5

వారికి ధర్మముగాని యధర్మముగాని తెలియదు. భూలోకవాసు లందరును తరచుగా దుర్బలులు, రోగులు, కామమోహితులై యందురు. 6

పశుప్రాయులై మనుష్యులు తమ హితము నెఱుంగజాలరు. తరుచుగ నిట్టి పాపాత్ములు మాత్రమే కలియుగమున జన్మింతురు. 7

ఆకలిదప్పుల పాలై నిన్ను కొంచెమైనను నెఱుంగ జాలరు. వారినట్లే యుపేక్షించిన రౌరవాది నరకములు 8

చాలకుండును. మరల ననేక వేల నరకములను సృజింపవలసి యుండును. వేంకటేశా! దయారస తరంగిత హృత్పంకజా! 9

తేషామనుగ్రహార్థాయ స్థాతవ్యం భవతా హరే! ।
బ్రహ్మణాఽభ్యర్థితస్త్వేవం కృపానిధిరువాచ హ ॥ 10

'బ్రహ్మన్నభ్యర్థితం త్వేతత్ మహద్వరమనుత్తమమ్ ।
సర్వజీవదయాలుత్వమహో తవ చతుర్ముఖ ! ॥ 11

అనేన సుతరాం ప్రీతస్తవ దాస్యే యథేప్సితమ్ ।
స్థాస్యామ్యత్రైవ సర్వేషాం ప్రత్యక్షః సర్వకామదః ॥ 12

ఆకల్పం చ వసామీహ శ్రియా సార్థం చతుర్ముఖ! ।
శేషేణ గరుడేనైవ విష్వక్సేనేన సర్వదా ॥ 13

భూమ్యా చ నీలయా సార్థం సర్వైః పారిషదైః సహ ।
యే కేచిదత్ర కుర్వన్తి తపాంసి వివిధాని చ ॥ 14

తేషాం తపాంసి సిధ్యన్తు సులభేనాఽశు వర్త్మనా ।
తథైవ యజ్ఞకర్మాణి యోగాశ్చాపి చ యోగినామ్ ॥ 15

స్వామిపుష్కరిణీ చేయం బ్రహ్మన్ లోకపితామహ! ।
తీర్థానాం స్వామిభూతత్వాదుచ్యతేఽన్వర్థనామతః॥। 16

యాని కాని చ తీర్థాని గఙ్గాదీని మహీతలే ।
తాని సర్వాణి చోత్పన్నాన్యస్మాత్తీర్థాత్ పితామహ! ॥ 17

ఐరంమదతటాకశ్చ వైకుణ్ఠే యస్తు తిష్ఠతి ।
స ఏవ గీయతే చాత్ర స్వామిపుష్కరిణీతి చ ॥ 18

అత్ర స్నానేన నశ్యన్తి మహాపాతకకోటయః! ।
ఉపపాతకసఙ్ఘాశ్చ రహస్యే చ ప్రకాశతః ॥ 19

కృతాని యాని పాపాని నశ్యన్త్యేవ న సంశయః ।
యం యం కామం సముద్దిశ్య స్నాత్యస్మింస్తు సరోవరే॥ 20





వారిననుగ్రహించుటకై నీ విటనే వెలసియుండమని ప్రార్థింపగా కరుణానిధియగు శ్రీనివాసుడిట్లనియెను. 10

చతుర్ముఖా! మహా శ్రేష్ఠమగు వరమును కోరితివి. నీ సర్వ భూతదయాతత్పరత మిక్కిలి యాశ్చర్యకరమైనది. 11

దీనివలన నేను చాల సంతసించితిని. నీకు నీవు కోరిన యభీష్టము నొసంగ గలను. ఇచ్చటనే యందరకు ప్రత్యక్ష మగుచు సకలా భీష్టముల నొసంగుచు నుండగలను. 12

కల్పాంతము వరకు శ్రీదేవితో గూడిన వాడనై శేష, గరుడ, విష్వక్సే నాదులతో నిచటనే వసించెదను. 13

భూనీళాదేవులతోను, నాపరివారమగు ద్వారపాలకులతోను నిచ్చట నుండగలను. ఇచ్చట పలువిధముల తపముల నాచరించు వారి 14

తపములు, సుకరముగాను, శీఘ్రముగను ఫలించునుగాక! అట్లె యజ్ఞకర్మలు, యోగుల యోగములు సిద్ధించునుగాక! 15

ఈ స్వామి పుష్కరిణియు తీర్థరాజ మగుటచే సార్థక నామధేయము కలదగుచున్నది. 16

భూలోకమున గంగాది తీర్థములెన్ని కలవో యవి యన్నియు నీ తీర్థమునుండియే పుట్టినవి. 17

వైకుంఠమునగల ఐరంమదమను తటాకమే యిచ్చట స్వామి పుష్కరిణియని స్తుతింపబడుచున్నది. 18

ఇచ్చట స్నానమాచరించిన రహస్యముగాగాని, బహిర్గతముగా గాని యొనరించిన మహాపాతకములు, నుపపాతక సంఘములును నశించును. 19

ఇందుకు సందేహం లేదు. ఏ ఏ కోరికలతో ఈ సరోవరంలో స్నానం చేస్తారో వారు 20

తం తం కామమవాప్నోతి నాత్ర కార్యా విచారణా
కాణః కఞ్జః కృశః కుబ్జో మూకో బధిర ఏవ చ ॥ 21

అనపత్యో దరిద్రో వా కుష్ఠీ వా వ్యాధిపీడితః ।
మయి చానుత్తమాం భక్తిం కృత్వా మద్దర్శనోత్సుకః ॥ 22

ఆయాతి చేద్యథాకామం ప్రాప్నోతి హి న సంశయః ।
అద్య ప్రభృతి నిశ్శంకా జనాః కమలసమ్భవ! ॥ 23
విచరన్తు దివారాత్రం నిర్బాధాశ్చ మహీతలే' ॥

## శ్రీ వేంకటాద్రినికటస్థాసురవధార్థం చక్రప్రేషణమ్

ఇత్థమాశ్వాస్య దుర్దైత్యవినాశాభ్యర్థినం విధిమ్ ।
సుదర్శనం హేతిరాజం సమాహూయాన్వశాత్తదా ॥ 24

'సుదర్శన సహస్రార జ్వాలామాలావిభీషణ! ।
ఆగచ్ఛ త్వం మహాభాగ శృణు మద్వచనం శుభమ్ ।
కుముదాదిగణైః సార్ధం సర్వాయుధపరిచ్ఛదైః ॥ 25

ఇతో నిర్గత్య సహసా యత్ర దైత్యా మహాబలాః ।
యక్షరాక్షసనాగాశ్చ దుష్టా బ్రాహ్మణహింసకాః ॥ 26

యే చోరా వసుహర్తారో దేశోపప్లవకారకాః ।
యత్ర యత్ర గిరౌ వాఽపి దేశే వా కాననేఽపి వా ॥ 27

పరితోఽస్య గిరేస్త్వం తు గత్వా దుష్టాన్ మహాబలాన్ ।
నిశ్శేషం భస్మసాత్కృత్వా దేశం చ నిరుపద్రవమ్ ॥ 28

కృత్వా తు తత్ర తత్రాపి జనరక్షాం విధాయ చ ।
ఆగచ్ఛ త్వం మహాభాగే' త్యాజ్ఞప్తశ్చక్రరాడపి ॥ 29





ఆ యా ఫలములను పొందునుటలో సందియములేదు. గ్రుడ్డి వాడు, కుంటివాడు, నీరసించినవాడు, గూనివాడు, మూగవాడు, చెవిటివాడు, 21

సంతానము లేనివాడు, దరిద్రుడు, కుష్ఠురోగి, ఇతరరోగ పీడితుడు మొదలగు వాడెవడైనను సరియే నాయందు మిక్కిలి భక్తికలిగి నన్ను గాంచవలెనను నుత్సాహము కలవాడై 22

వచ్చినచో తన కోర్కెలను పొందును, సందియములేదు. నేటినుండి భూమియందున్న ప్రజలు అందరును నిర్భయులై రాత్రింబవళ్ళు భూమియందు సంచరింతురుగాక!

## శ్రీవేంకటాద్రిసమీపమునందలి రాక్షసులనుచంపుటకు చక్రమునుపంపుట

ఈ విధముగా దుర్మార్గులగు రాక్షసులను నశింప జేయుమని ప్రార్థించు బ్రహ్మ నూరడించి ఆయుధ శ్రేష్ఠమైన సుదర్శన చక్రమును ఆహ్వానించి యిట్లని శాసించెను. 24

సుదర్శనా! వేయి పదునగు అంచులు కలవాడా! ప్రజ్వలించు జ్వాలలచే భయంకరుడా! నీవు వచ్చి శుభమగు నా మాటను వినుము. కుముదాది గణములతో సర్వాయుధ సంపదతో 25

నిటనుండి బయలుదేరి మహాబలులగు రాక్షసులు, బ్రాహ్మణులను, హింసించు యక్ష రాక్షస నాగులున్ను, 26

దొంగలు, ధనమును దొంగిలించువారు దేశోప ద్రవముల నొనర్చువారునే యే కొండలయందుకాని, దేశమందుకాని, యడవి యందుకాని కానుపించినచో,27

నీ వీ పర్వతముచుట్టు నేగి నిశ్శేషముగా భస్మమొనరించి దేశమును నిరుపద్రవముగా. 28

నొనరించి, యచ్చటచ్చట జనులను రక్షించిరమ్మని" యాజ్ఞాపించెను. అంత గొప్పదగు చక్రాయుధము గూడ 29

వినిర్గత్య గిరేస్తస్మాత్ దైత్యసఙ్ఘాన్ సుదుర్జయాన్ ।
అన్యానపి జనాన్ హత్వా దేశబాధావిధాయకాన్ ॥ 30

క్షణేన సర్వాన్ దుష్టౌఘాన్ నిశ్శేషం భస్మసాత్తదా ।
కృత్వాఽఽగచ్ఛన్మహాచక్రం సర్వేషాం పశ్యతాం హరేః ॥ 31

సన్నిధౌ తత్సమాగత్య వ్యజిజ్ఞపదిదం వచః ।
'నిహతా దుష్టదైత్యాస్తే ప్రతాపాచ్చక్రిణస్తవ ॥ 32

ఇతి తస్మిన్ సమాయాతే చక్రరాజే హరిః స్వయమ్ ।
పునరాహ సురశ్రేష్ఠం 'కర్తవ్యం కిమితః ప్రభో! ॥ 33

వదే'తి పృష్టః ప్రాహాఽసౌ బ్రహ్మా హర్షసమాకులః ।
'బిభేమి వక్తుం దేవేశ ప్రసన్నముఖపఙ్కజ'! ॥ 34

ఇత్యుక్తోఽథ హరిః ప్రాహ 'మా భైషీస్త్వం వదస్వ తత్' ।
ఇత్యాశ్వస్తః పునః ప్రాహ బ్రహ్మా బ్రహ్మవిదగ్రణీః ॥ 35

## శ్రీ వేంకటేశ్వరమహోత్సవఘట్టః

'ధ్వజారోహణపూర్వశ్చ కార్యస్తవ మహోత్సవః ।
స చ త్వయా మహాభూమన్ ! అఙ్గీకార్యః శ్రియా సహ'।
ఇతి బ్రువన్ విధిస్తేన చోదితః 'క్రియాతా' మితి ॥ 36

విధిశ్చకార మునిభిః వైఖానసముఖైః సహ ।
ఉత్సవం ధ్వజపూర్వం చ కన్యామాసం గతే రవౌ ॥ 37

ఆహూతాశ్చ సురాః సర్వే సర్వాభ్యో దిగ్భ్య ఏవ చ ।
ఆగతా విబుధాః సర్వే రాజానః పుణ్యకృత్తమాః ॥ 38

బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రాశ్చాన్త్యజనాస్తథా ।
నానాజాతిసముత్పన్నాః సముద్రవనవాసినః ॥ 39





ఆ గిరినుండి బయలుదేరి జయింపశక్యముగాని దైత్యసంఘము లను నితరులగు దేశబాధాకరులనుగూడ చంపి, 30

దుష్ట సమూహమునంతను క్షణకాలములో భస్మ మొనరించి యందరు చూచుచుండగా 31

శ్రీమన్నారాయణుని సన్నిధి కేతెంచి "స్వామీ! మీ ప్రతాపము వలన దుష్ట రాక్షసులందరును వధింపబడిరని విన్నవించెను. 32

అని చక్రరాజము వచ్చి తెలిపినంతనే శ్రీనివాసుడు బ్రహ్మతో "చతురాననా! ఇంకేమి చేయవలెను? చెప్పుము". 33

అని అడుగగా బ్రహ్మ మిక్కిలి సంతసించి "దేవేశా! ప్రసన్నమగు ముఖకమలముగల స్వామీ! చెప్పుటకు సంకోచించుచున్నాన"ని పలికెను. 34

అని చెప్పగా హరి "భయపడ వలదు. నీ మనసులోని మాటను తెలుపుమ"ని యూరడింపగా బ్రహ్మవేత్తలలో నుత్తముడగు చతురాననుడు మరల నిట్లని విజ్ఞాపించెను. 35

## శ్రీ వేంకటేశ్వర మహోత్సవఘట్టము

ధ్వజారోహణ పూర్వకముగా నీకు మహోత్సవ మొనరింపవలెనని యున్నది. మహాప్రభో! అది నీవు శ్రీదేవితోగూడ నంగీకరింపవలె' నని ప్రార్థించెను. శ్రీనివాసుడట్లెకానిమ్మనియంగీకరించెను. 36

అనంతరము బ్రహ్మ వైఖానసాదిమునులతో సూర్యుడు కన్యా మాసముననుండగా ధ్వజారోహణపూర్వకముగా నుత్సవ మొనరించెను. 37

అన్ని దిక్కులనుండి దేవతలందరాహ్వానింపబడిరి. దేవతలందరు విచ్చేసిరి. పుణ్యనిరతులగు రాజులందరు వేంచేసిరి. 38

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, ఇతర వర్ణముల వారు, నానాజాతులవారు ద్వీపాంతరవాసులు, అరణ్యవాసులు 39

అఙ్గవఙ్గకళిఙ్గేషు గౌడకాశ్మీరసిన్ధుషు।
చోళమాళవపాణ్డ్యేషు కోసలేషు కుశేషు చ ॥ 40

వసన్తస్తే జనాః సర్వే సకుటుమ్బాః సమాయయుః।
ఘుష్యన్తః సఙ్ఘశశ్చోచ్చైః "గోవి"న్దేతి పునః పునః ॥ 41

'యోగినామప్యదృశ్యోఽసౌ దయయా సర్వజన్తుషు ।
సర్వప్రత్యక్షతాం యాతః శ్రీనివాసః పరాత్పరః ॥ 42

అఙ్గీచకార విధినా నిర్మితఞ్చ మహోత్సవమ్ ।
ఉత్సవే దర్శనం పుణ్యం శ్రీనివాసస్య శార్ఙ్గిణః ॥ 43

ఇతి బ్రువన్తస్తే సర్వే మధ్యేమార్గం జనాస్తథా ।
చక్రుః పానీయశాలాశ్చ వివిధాన్నగృహాణి చ ॥ 44

వాహనాని చ వాసాంసి ఛత్రాణ్యాభరణాని చ ।
పాదుకాశ్చ జనాః సర్వే దధతః సర్వదైవ హి ॥ 45

నృత్యన్తో వాదయన్తశ్చ గాయన్తశ్చ పరస్పరమ్ ।
ఆజగ్ముః సేవితుం సర్వే వేఙ్కటాహ్వయభూధరమ్ ॥ 46

బ్రహ్మా చ కారయామాస సమాగతజనాన్ ప్రతి ।
విశ్వకర్మాణమాహూయ సమర్థం శిల్పినాం వరమ్ ॥ 47

అన్నశాలాశ్చ వివిధాః ప్రపాశ్చ బహుధా తదా ।
ఉపకార్యాశ్చ బహుధా కారితాస్తత్ర తత్ర వై ॥ 48

గిరేశ్చ పరితస్తత్ర నగరాణి చకార హ ।
విశ్వకర్మా తు విధివత్ మనోజ్ఞాని పురాణి చ ॥ 49

పురే పురే చ వివిధా వీథయః పణ్యవీథయః ।
శోభన్తే గణికానాం చ వణిజాం పుణ్యసమ్పదః ॥ 50





అంగ, వంగ, కళింగ, గౌడ, కాశ్మీర, సింధు, చోళ, మాళవ పాండ్య, కోసల, కుశ దేశములయందు 40

నివసించు జనులు సకుటుంబముగా "గోవిందా గోవిందా!" యని యుచ్చైస్స్వరమున ఘోషించుచుండిరి. 41

"యోగివరులకైన కన్నులకు కానరాని పరాత్పరుడగు శ్రీనివాసుడు సర్వప్రాణుల యందలి దయతో నందరకు ప్రత్యక్షభూతుడై నిలచి యున్నాడు. 42

శ్రీనివాసుడు ఉత్సవమొనరించుకొనుట కంగీకరించెను. పితామహుడే యుత్సవమును చక్కగా నిర్వహించెను. ఉత్సవ దినములలో శ్రీనివాసుని దర్శనము మహాపుణ్యప్రదము." 43

అనుచు మార్గమధ్యముననొండొరులతో జెప్పికొనుచు పానీయశాలలను, అన్నసత్రములను ఏర్పాటు చేసికొనిరి. 44

వాహనములను, వస్త్రములను, ఛత్రములను, ఆభరణములను, పాదుకలను ధరించి, 45

నృత్యమొనరించుచు, వాద్యముల మ్రోగించుచు, పాడుచు, వేంకటాచలమును సేవింప విచ్చేసిరి. 46

బ్రహ్మయు శిల్పులలో శ్రేష్ఠుడగు విశ్వకర్మను రావించి వచ్చిన వారికై 47

అనేకములగు అన్నశాలలను, పానశాలలను (చలివేంద్రలను) విడిది గృహములను, అచ్చటచ్చట నిర్మింప జేసెను. 48

విశ్వకర్మయు యథాశాస్త్రముగ కొండచుట్టును నందమగు నగరములను నిర్మించెను.

ప్రతి పట్టణమునకుననేక వీధులను, బజారు వీధులను, నిర్మించెను. అందు వేశ్యలయొక్కయు, వర్తకులయొక్కయు, పుణ్య సంపదలు ప్రకాశించుచుండెను. 50

తత్ర తత్ర చ శోభన్తే ముక్తావిద్రుమరాశయః ।
సర్వే చ ధర్మనిరతాః సర్వే చ ధనినస్తదా ॥ 51

సేవార్థమాగతానాం తు దదుర్వస్త్రాణ్యనేకశః ।
సద్మాని చ దదుః సర్వే పానీయాన్నం చ సర్వదా ॥ 52

బ్రహ్మా చ దేవదేవస్య చకార పరమోత్సవమ్ ।
జగుః కలం చ గన్ధర్వా ననృతుశ్చాప్సరోగణాః ॥ 53

భేరీమృదఙ్గమురజాః పణవానకగోముఖాః ।
ఢక్కాఝర్ఝరినిస్సాణవాద్యభేదాస్త్వనేకధా ॥ 54

వాదయామాసురవ్యగ్రం నాదయన్తో దిశో దశ ।
విమానం పరితస్తత్ర వీథయో భాన్తి సర్వతః ॥ 55

విశ్వకర్మా స్వసామర్థ్యం ప్రకటీకృతవాంస్తదా ।
తుఙ్గప్రాసాదసమ్బాధం విచిత్రగృహభిత్తికమ్ ॥ 56

చన్ద్రాకాన్తశిలోపేతం సూర్యకాన్తసమన్వితమ్
అనేకరత్నఖచితం తప్తహాటకనిర్మితమ్ ॥ 57

తుఙ్గధ్వజసమోపేతం రత్నతోరణసంయుతమ్ ।
జలసిక్తం పుష్పకీర్ణం దివ్యధూపసుధూపితమ్ ।
చకార నగరం తత్ర గన్ధర్వనగరం యథా ॥ 58

ఇతి శ్రీ వారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
భగవన్తం ప్రతి చతుర్ముఖకృతప్రార్థనాదివర్ణనం నామ పఞ్చాశోఽధ్యాయః





అచ్చటచ్చట ముత్యముల పగడములరాశులు రాజిల్లుచుండెను. అందరును ధర్మ తత్పరులే. అందరును ధనికులుగానేయుండిరి. 51

ఆ పట్టణము నందలి వారందరును సేవకై వచ్చిన వారికందరకును అనేక వస్త్రములనొసంగిరి, ఇండ్లనిచ్చిరి, పానీయములను భక్ష్యములనర్పించిరి. 52

బ్రహ్మయును, దేవదేవుని మహోత్సవమును చక్కగా సంపూర్తి నొనరించెను. గంధర్వులుఇంపుగా పాడిరి. అప్సరోగణము లాడిరి. 53

దుందుభి, మృదంగము, మురజము, తప్పెటలు, గోముఖములు, ఢంకా మొదలగు వాద్య విశేషములను ప్రోగించిరి. 54

ఆ శబ్దములతో దిక్కులు పిక్కటిల్లెను. ఆనందనిలయ విమానం పరిసరములు, మాడవీధులు దివ్యకాంతులతో దేదీప్యమానముగ వెలుగొందెను. 55

విశ్వకర్మ అప్పుడు తనసామర్థ్యమును చూపించుచు నెత్తగు మేడలతో నిండి యున్నట్టియు విచిత్రమగు గోడలుగల యిండ్లుకలిగి యున్నట్టియు, 56

చంద్రకాంతశిలలు (చలవరాళ్ళ)తోను సూర్యకాంత శిలలతోను, జటితమై అనేక రత్నములచే చెక్కబడినట్టియు, మేలిమి బంగరుచే నిర్మింపబడినట్టియు 57

ఎత్తగు జెండాలచే కూర్చబడినట్టియు రత్న తోరణములతో కూడినట్టియు, జలముచే తడుపబడినట్టియు, పుష్పములంతటను జల్లబడినట్టియు, దివ్య ధూపములచే పరిమళింప చేయబడు చున్నట్టియు నగరమును గంధర్వనగరమువలె నిర్మించెను. 58

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
భగవంతునితో చతుర్ముఖు డొనరించిన ప్రార్థనాదులను
వర్ణించుట యనెడు యేబదియవ యధ్యాయము.

# అథ ఏకపఞ్చాశోఽధ్యాయః

## శ్రీ వేఙ్కటేశమహోత్సవ వైభవవర్ణనమ్

శ్రీ సూతః :-

బ్రహ్మా చ వేఙ్కటేశస్య దివ్యోత్సవదినేషు వై ।
నైవేద్యం బహుధా చక్రే ఘృతసూపగుడోత్తరమ్ ॥ 1

గుడాన్నం పాయసాన్నఞ్చ ముద్గాన్నఞ్చ తిలోదనమ్ ।
శాల్యన్నం కృసరాన్నఞ్చ మరీచ్యన్నం తథైవ చ ॥ 2

గోధూమాన్నఞ్చ మాషాన్నం మధురాన్నం ఘృతోత్తమమ్।
ఏవం బహువిధాన్నం చ ఫలాని వివిధాని చ ॥ 3

వ్యఞ్జనాని విచిత్రాణి మనస్తోషకరాణి చ ।
దివ్యాన్యమృతకల్పాని సుస్వాదురసవన్తి చ ॥ 4

ఉచ్చైశ్శ్రవసమశ్వఞ్చ గజమైరావతం తథా ।
అనన్తం నాగరాజఞ్చ గరుడఞ్చ త్రయీమయమ్ ॥ 5

ఏకైకం సమధిష్ఠాయ వేఙ్కటాద్రిశిఖామణిః ।
దినే దినే సురాన్సర్వాన్ ఉత్సవార్థం సమాగతాన్ ॥ 6

అనుజగ్రాహ రథ్యాయాం అటన్ భూమ్యా శ్రియాఽన్వితః।
సమస్తవాద్యఘోషైశ్చ గజాశ్వైః సమలఙ్కృతైః ॥ 7

చిత్రధ్వజపతాకాభిః ఛత్రచామరరాజిభిః ।
సహితో నృత్తవాదిత్రైః వరనారీగణైః సహ ॥ 8





# ఏబదిఒకటవ అధ్యాయము

## శ్రీ వేంకటేశ మహోత్సవ వైభవ వర్ణనము

**శ్రీ సూతుడు చెప్పుచున్నాడు :-**

వేంకటేశుని దివ్యోత్సవ దినములలో బ్రహ్మ నెయ్యి పప్పు బెల్లములతో కలసిన నైవేద్యములనేకముల నర్పించెను. 1

బెల్లముతో వండిన యన్నము (శర్కరపొంగలి) పాయసము, పెసరపప్పుతో వండినయన్నము (వెణ్‌పొంగలి), నువ్వులతో వండిన అన్నము (నూబింది పులిహార) శాలి ధాన్యముతో వండిన యన్నము (మిరియపు పొంగళి, 2

గోధుమలతో వండిన అన్నము, మినుములతో వండిన అన్నము (వడ పణ్యారము) మధురమై నేతితోగూడినయన్నము(అక్కారరిశ) ఈ విధముగా ననేక విధములయన్నమును, వివిధములగు ఫలములను(ఇచ్చట అన్నమనగా తినబడునదియని యర్థము. అద్యతే ఇతి అన్నం), 3

అనేక విచిత్రములగు, మనోహరములును, దివ్యములును, అమృతోపమానము లును, మంచి రుచికరములగు పదార్థములను నైవేద్యమొనరించెను. 4

ఒకదినమున నుచ్చైశ్రవసమను నశ్వరాజముపైనను, ఒకదినమున నైరావతమను గజేంద్రముపైనను, ఒకదినమున నాదిశేషుని పైనను, నొక దినమున వేదస్వరూపుడగు గరుడుని పైనను ఇట్లొక్కనా డొక్కొక్క వాహనముపై 5

నధిష్టించి శ్రీవేంకటాద్రి శిరోరత్నమైన శ్రీనివాసుడు ప్రతిరోజు ఉత్సవంలో పాల్గొనుటకు వచ్చిన దేవతలందరిని 6

శ్రీ, భూదేవీ సహితుడై తిరువీధులలో సంచరిస్తూ అనుగ్రహించెను. అప్పుడు అనేక వాద్యఘోషలతోను, చక్కగ అలంకరింపబడిన గజములతోను, అశ్వములతోను, 7

చిత్రములగు ధ్వజములచేతను, జండాలచేతను, చామరముల చేతను, నృత్త వాద్యములతోను సుందర నారీమణులతోను, 8

కవిభిర్వన్దిభిశ్చైవ గాయకైః పాఠకైస్తథా ।
నిత్యం వేదైః స్తూయమానః శ్రీనివాసః పరాత్పరః ॥ 9

ప్రాతర్దేవగణైః కైశ్చిదుపదాభిశ్చ పూజితః ।
తథైవ సాయం దేవైశ్చోపదయా పూజితో హరిః ॥ 10

వవృధే లోకవృద్ధ్యర్థముత్సవే బ్రహ్మనిర్మితే ।
జుహువుర్యాగశాలాయాం మునయో వీతకల్మషాః ॥ 11

విధివత్ స్థాపయామాసుః పూర్ణకుమ్భాన్ మనోహరాన్ ।
దిగ్బలిం విధివచ్చక్రుః వైఖానసతపోధనాః॥ 12

శ్రీనివాసోత్సవదినం పుణ్యం పాపప్రణాశనమ్ ।
ఇత్యాగతా జనాః సర్వే చక్రుర్దానాన్యనేకశః ॥ 13

అన్నదానం స్వర్ణదానం వస్త్రదానం తథైవ చ ।
గృహదానం మహాపుణ్యమితి మత్వా మహాజనాః ॥ 14

ఇష్టకాదారుభిశ్చైవ నిర్మితం హర్మ్యసంయుతమ్ ।
దదుః ప్రత్యేకశో వేశ్మ సోపస్కరమలఙ్కృతమ్ః ॥ 15

రాజానః స్థాపయామాసుః విప్రేన్ద్రాస్త్రత్ర భూధరే ।
వైశ్యానన్యాంశ్చ మనుజాన్ స్థాపయామాస వై విధిః ॥ 16

అత్రైవ వాసః కర్తవ్యః సర్వదేతి వినిశ్చితాః ।
వాసం చక్రుశ్చ తత్రైవ విప్రాద్యా మానవాః సదా ॥ 17

ఏవం శ్రీవేంకటేశస్య వర్తమానే మహోత్సవే ।
కదాచిత్ స్యన్దనం దివ్యం నానారత్నవిరాజితమ్ ॥ 18





కవులతోను, స్తోత్ర పాఠకులతోను, గాయకులతోను, (దివ్యప్రబంధ) పాఠకులతోను, వేదసూక్తులచే నెల్లప్పుడు స్తుతింపబడుచు శ్రీనివాసుడు 9

ఉదయమున దేవగణములర్పించిన కొన్ని కానుకలచేతను, సాయంసమయమున దేవతలచే మరికొన్ని కానుకలచే పూజింప బడెను. 10

లోకకల్యాణార్థమై బ్రహ్మ నిర్మితమగు ఉత్సవమున శ్రీనివాసుడు ప్రకాశించెను. యాగశాలలో వీతపాపులగు మునులు హోమములునాచరించిరి. 11

వైఖానస మహర్షులు మనోహరములగు పూర్ణకుంభముల శాస్త్ర విధిగా స్థాపించిరి. దిక్కులయందు బలిని, యథాశాస్త్రముగా సమర్పించిరి. 12

శ్రీనివాసుని యుత్సవదినము పుణ్య ప్రదము పాపవినాశకరమని వచ్చిన జనులందరుననేక దానములను చేసిరి. 13

అన్నదానము, సువర్ణదానము, వస్త్రదానము, గృహదానము, మహాపుణ్యమని తలంచి కొందరు దానముల నొనరించిరి. 14

ఇటుకలతోను, కర్రలతోను, నిర్మించినట్టి మేడలతో కూడిన ఇండ్లను చక్కగా నలంకరించి వేరు వేరుగా నొసంగిరి. 15

రాజులు, బ్రాహ్మణుల కాపర్వతముపై వసతులను కల్పించి యుంచిరి. బ్రహ్మ కొందరు వైశ్యులకు ఇతర మనుష్యుల కచట నివాసమేర్పరచెను. 16

బ్రాహ్మణాది మనుజులందరునూ, నిచటనే నిత్యనివాసముగ యుండవలెనని నిశ్చయించి యచటనే వసించిరి. 17

ఇట్లు శ్రీనివాసుని మహోత్సవము జరుగుచుండగా నొకనాడు నానారత్న విరాజితము, 18

తప్తజామ్బూనదమయముచ్ఛ్రితధ్వజశోభితమ్ ।
నానాకుసుమమాల్యైశ్చ ముక్తామాల్యైశ్చ శోభితమ్ ॥ 19

హైమవస్త్రవితానాఢ్యం సిద్ధగన్ధర్వసేవితమ్ ।
విమానం పుష్పకం కాన్త్యా స్మారయన్తం మనోహరమ్ ॥ 20

రథం తం సమధిష్ఠాయ శ్రీభూమిసహితః పరః ।
శ్రీనివాసః స్ఫురద్రత్నకిరీటమకుటోజ్జ్వలః ॥ 21

బ్రహ్మాదిదేవబృన్దైశ్చ సేవ్యమాన్యస్తపోధనైః ।
పరిక్రమ్య మహావీథీం, రాజవీథీం శ్రియోజ్జ్వలామ్ ॥ 22

పునరాగత్య తం దివ్యం వితానాసనశోభితమ్ ।
ఆస్థానమణ్డపం తత్ర మణిస్తంభశతైర్యుతమ్ ॥ 23

హిరణ్మయమధిష్ఠాయ స్వయమ్భువమకల్మషమ్ ।
ఆహూయ వాచా భగవాన్ అబ్రవీన్మధురాం గిరమ్ ॥ 24

## మహోత్సవ సేవాఫలదానఫలప్రశంసాదికమ్

**శ్రీభగవాన్ :-**

'బ్రహ్మన్! ప్రీతోఽస్మి నితరాం త్వద్భక్త్యా చోత్సవేన చ ।
శృణుధ్వం మునయో దేవా రాజానో యోగినశ్చ యే ॥ 25

వర్షే వర్షేతు మాసే ఽస్మిన్ కన్యారాశిం గతే రవౌ ।
యే కేచిదత్ర కుర్వన్తి బ్రహ్మక్లప్తోత్సవం మమ॥ 26

తే యాన్తి బ్రహ్మణో లోకం భూమౌ కామానవాప్య చ ।
ఇమముత్సవముద్దిశ్య సేవార్థం యస్తు వాసతః॥ 27





మేలిమి బంగరుమయమును, ఎత్తగు పతాక విరాజితమును, అనేక పూలమాలికల చేతను ముత్తెపుసరులచేతనూ నలంకృతమును, 19

బంగరు వస్త్రముల చాందనీలచే నలంకరింపబడినదియును, సిద్ధులచేతను గంధర్వులచేతను సేవింపబడుచున్నట్టియు, కాంతితో పుష్పకవిమానమును తలంపునకు తెచ్చుచున్నట్టి యొక 20

రథమునందధివసించి శ్రీభూసహితుడై, ప్రకాశించు రత్నకిరీటముచే, తేజరిల్లుచు, 21

బ్రహ్మాది దేవ బృందములచేతను తపోధనులచేతను సేవింప బడుచు, శోభాయుతమగు మహారాజ వీధిని ప్రదక్షిణముగా నేగి, 22

చాందినీలతోను సింహాసనములతోను నలంకరింపబడిన, అనేక మణిస్తంభములతో శోభిల్లుచున్న ఆస్థాన మండపమునకు తిరిగివచ్చి 23

బంగరుసింహాసనమున వేంచేసియుండి పాపరహితుడగు చతుర్ముఖుని పిలచి మధురవాక్కులతో నిట్లనియెను. 24

## మహోత్సవ సేవాసందర్శనముచే కలుగు ఫలితమును, అట్టి సమయమున దానమొనరించిన ఫలితమును ప్రశంసించుట

**శ్రీభగవానుడు:-**

పితామహా నీభక్తికిని నీవొనరించిన యుత్సవ విశేషమునకును మిక్కిలి సంతసించితిని. మునులారా! దేవతలారా! రాజులార యోగులార వినుడు. 25

సూర్యుడు కన్యారాశియందుండగా ప్రతి సంవత్సరమున నీమాసమున నా బ్రహ్మోత్సవము నెవ్వరొనరించినను. 26

వారిలోకమున సకల భోగములననుభవించి బ్రహ్మలోకమును పొందుదురు. ఈ బ్రహ్మోత్సవ దర్శనార్థమై తమ గృహము నుండి కాని(తమరు నివసించు స్థానము నుండి కాని) 27

క్రమతే పదమేకం  తు గన్తుం శేషగిరిం ప్రతి ।
పదస్యైకస్య తస్యైవ ఫలం భవతి మత్పదమ్॥ 28

ఐహికం తు ఫలం తస్య హ్యవాన్తరఫలం భవేత్ ।
సేవన్తే యే హి మామస్మిన్నుత్సవే బ్రహ్మకల్పితే ॥ 29

సేవన్తే తాన్ మహీపాలాః స్నేహోద్దద్యుశ్చ వాఞ్ఛితమ్ ।
ప్రపాముత్సవకాలే హి యే తు కుర్వన్తి దేహినః ॥ 30

మచ్చిత్తం తాన్సముద్దిశ్య శీతలం భవతి క్షణాత్ ।
అన్నదానం ప్రశస్తం స్యాత్ విశేషేణ మహోత్సవే ॥ 31

యేఽపి చాన్నం ప్రయచ్ఛన్తి తేషాం సప్తకులావధి ।
అన్నం బహువిధం చిత్రం దీయతే హి మయా విధే! ॥ 32

తే తు భుక్త్వా బహూ౯ భోగాన్ మయా దత్తానభీప్సితాన్ ।
అన్తే హి మత్పదం యాన్తి స్వర్గం భుక్త్వా తు మధ్యతః ॥ 33

కాణాన్ధపఙ్గుమూకానామన్యేషాం  వికలాఙ్గినామ్।
అన్నవస్త్రహిరణ్యాదిదాతౄణాం సమ్పదః సదా ॥ 34

అనాయాసేన సిధ్యన్తి మచ్ఛన్దాత్ పద్మసమ్భవ।
యే హి చాత్ర స్థితిం నిత్యం వాఞ్ఛన్తి మనుజా భువి ॥ 35

తేషామిహైవ దాస్యామి సమ్పదం సన్తతిం తథా ।
తారతమ్యవశాద్భక్తేః తేషాం సిధ్యన్తి సమ్పదః ॥ 36

జననం మరణం యేషాం స్థితిర్వాఽస్మిన్మహీధరే ॥
తేషాం ముక్తిః కరస్థా హి జ్ఞానసాధ్యా హి దుర్లభా ॥ 37





వేంకటాచలమున కేతెంచుటకై  ఒక అడుగు వేసినను ఆ ఒక్కొక్క పాదమునకే నా పరమపద భాగ్యము ప్రధాన ఫలముగ నంద గలుగుదురు. 28

ఐహికఫల మవాన్తరఫలముగా లభించును. ఈ బ్రహ్మోత్సవమున నన్ను సేవించువారిని 29

రాజులు సేవించి స్నేహభావముతో వారు కోరిన వాటినిచ్చెదరు. ఉత్సవకాలమున ప్రసాదము చేయించిన మనుష్యుల విషయమై 30

వెంటనే నా మనస్సార్ద్రత నొందును. విశేషించి యీ మహోత్సవ దినములలో నన్నదానము చాలా గొప్పది. 31

అన్నదాన మొనర్చినవారి కేడు తరముల వారికి సైతము నేను బహువిధములగు నన్నము సమకూర్తును. 32

వారిచ్చట అనేక భోగముల ననుభవించి నాచే నొసంగబడిన కోర్కెలననుభవించి మధ్యలో స్వర్లోకసుఖము ననుభవించి తుదకు నా పరమపదమునందుదురు. 33

పుట్టుగ్రుడ్డి, కుంటి, మూగ వారలకును, వికలాంగులకు అన్న వస్త్ర హిరణ్యాదులనొసంగు వారికి సంపదలెల్లపుడు సంభవించును. 34

నా అనుగ్రహమున నవియన్నియు సులభముగా సిద్ధించును. భూమియందున ఏమనుజులు వేంకటాచలమున నిత్యనివాసమును కాంక్షింతురో 35

వారి కిచ్చటనే సంపదను సంతానమును ప్రసాదింతును. భక్తియొక్క తారతమ్యమువలన వారికి సంపదలును తరతమముగా సిద్ధించును. 36

ఈ పర్వతమున పుట్టినవారికిని, చనిపోయినవారికిని, కాపురమున్న వారికిని ముక్తి కరతలామలకము. ముక్తి జ్ఞానయోగమున సాధించుట దుర్లభము. 37

యాని కాని చ దానాని సన్తి శాస్త్రోదితాని చ ।
తాని సర్వాణి దానాని క్రియమాణాని చేదిహ ॥ 38

ఐహికఞ్చ ఫలం దత్త్వా స్వర్గమీప్సితమేవ వా ।
మత్పదఞ్చ శరీరాన్తే దదామ్యేషాం న సంశయః ॥ 39

గిరేశ్చ పరితో భూమౌ గ్రామాన్వా పత్తనాని వా ।
కరోతి శ్రద్ధయా రాజా బ్రాహ్మణో యోఽపి కోఽపి వా ॥ 40

స వై రాజ్యశ్రియం భుక్త్వా భుక్త్వా స్వర్గాదికం చిరమ్ ।
మత్సాయుజ్యం వ్రజత్యేవ నాత్ర కార్యా విచారణా ॥ 41

'పుణ్యం క్షేత్రమిదం భూమౌ స్థాతవ్యం హి సదాఽత్ర తు'
ఇతి బుద్ధ్యాఽత్ర వసతాం గృహక్షేత్రాదికం తు యే ॥ 42

దదతీహ నరాస్తే వై లబ్ధ్వా వాసఫలాని చ ।
ప్రాప్నువన్తి పునశ్చైవ మామకఞ్చ పదం ధ్రువమ్ ॥ 43

అత్ర యే వసతాం ప్రాజ్ఞా విద్యాదానమనుత్తమమ్ ।
కుర్వన్తి తేషాం విదుషాం కీర్తిస్త్రైలోక్యగామినీ ॥ 44

తద్బన్ధుబన్ధుతద్బన్ధుతద్బన్ధుజనబాన్ధవాః ।
సర్వేఽపి తత్ఫలం లబ్ధ్వా మోదన్తే దివి దేవతాః ॥ 45

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవేఙ్కటేశ్వర మహోత్సవవైభవవర్ణనం నామ ఏకపఞ్చాశోఽధ్యాయః.





శాస్త్రములో చెప్పబడిన దానము లెన్నికలవో యవియన్నియు నీ పర్వతమున చేయబడినచో 38

ఐహిక ఫలమును, స్వర్గమును, లేక వారు కోరిన దానిని యిచ్చి శరీరాంతమున మోక్షము నిచ్చెదననుటలో సందియము లేదు 39.

పర్వతము చుట్టునుండు ప్రదేశములో గ్రామములను కాని పట్టణములనుకాని రాజుకాని, బ్రాహ్మణుడుకాని యెవరైనను శ్రద్ధతో నిర్మించిన 40

జీవించి యుండగా రాజ్యలక్ష్మి ననుభవించి మరణానంతరము స్వర్గాది ఫలముల ననుభవించి, నా సాయుజ్యమునందుననుటలో సంశయమువలదు. 41

భూలోకమున నీ క్షేత్రము పవిత్రమైనది. ఎప్పుడు నిచ్చటనే నివ సింపవలెనను బుద్ధితో నిచ్చటనుండువారికిని, గృహక్షేత్రాదికముల 42

దాన మొనరించిన వారికీ క్షేత్ర నివాసఫలములను, చివరకు నా పరమపదమును అనుగ్రహింపగలను. 43

ఈ పర్వతమున నివసించు వారికి విద్యాదాన మొసంగిన పండితుల కీర్తి ముల్లోకముల వ్యాపించును. 44

వారి బంధువులు, వారి బంధువులు, వారి బంధువులు, వారి బంధువులు పైన చెప్పిన ఫలమునంది దేవతలై సంతసింతురు. 45

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
శ్రీవేంకటేశ్వర మహోత్సవవైభవమును వర్ణించుట యనెడు
యేబది యొకటవ అధ్యాయము.

# అథ ద్విపఞ్చాశోఽధ్యాయః

## వేంకటాద్రౌ పుష్పోద్యాననిర్మాణాదిప్రశంసా

శ్రీ సూతః :-
ఉక్త్వా చైవం వేఙ్కటేశః పునః ప్రీత్యా జగాద చ । 1

శ్రీ భగవాన్ :-
శృణుధ్వం విబుధా యూయమన్యత్కిఞ్చిద్బ్రవీమి వః ।
యే హి చాత్ర ప్రకుర్వన్తి బృన్దావనమనుత్తమమ్ ॥ 2

ఉద్యానాని చ పుణ్యాని నానావృక్షయుతాని చ ।
పుష్పోద్యానాని కృత్వా చ తత్పుష్పైరర్చయన్తి మామ్ ॥ 3

దళస్యైకస్య దివ్యాని వత్సరాణ్యర్బుదాని చ ।
స్వర్గే భుక్త్వా పరాన్ భోగాన్ అన్తే యాన్తి చ మత్పదమ్॥ 4

అవాన్తరఫలం తేషామీప్సితం హి మహీతలే ।
న చ సన్తతివిచ్ఛేదః తేషాం పుణ్యకృతాం భువి ॥ 5

ఫలపుష్పాణి పత్రాణి యావన్తి ప్రతివత్సరమ్ ।
ఉద్భవన్తి తథా కామాః తేషామపి మహీతలే ॥ 6

ప్రత్యహం మమ నైవేద్యం యావత్ప్రస్థచతుష్టయమ్ ।
సవ్యఞ్జనం కల్పయన్తి తే హి పుణ్యతమా భువి ॥ 7

బ్రహ్మేన్ద్రలోకప్రముఖాః తైః సుఖేన జితా నరైః ।
తదీయదర్శనాత్పుంసో భవన్తి మహిమాదయః ॥ 8

తేషామైశ్వర్యసంపత్తౌ వక్తవ్యం నావశిష్యతే ।
అన్తే యాన్తి పరం ధామ పునరావృత్తివర్జితమ్ ॥ 9





# ఏబదిరెండవ యధ్యాయము

## శ్రీవేంకటాద్రియందు పుష్పోద్యానమును నిర్మించుటను ప్రశంసించుట

**శ్రీసూతుడు :-**
శ్రీనివాసుడిట్లు పలికి మరల ప్రీతితో నిట్లానతిచ్చెను. 1

**శ్రీ భగవానుడు :-**
దేవతలారా! ఇంకను చెప్పెదను వినుడు. ఇచ్చట పుష్పోద్యానమును నిర్మించిన వారును, 2

అనేక వృక్షములతో కూడిన పవిత్రోద్యానములను, పుష్పోద్యానము లను నిర్మించి ఆ పుష్పములతో నన్నారాధించువారు, 3

వారర్చించిన, ఒక్కొక్కదళమునకే అనేక వత్సరములు కోటిసంవత్సరములు స్వర్గలోకమున ననేకభోగముల ననుభవించి తుదకు నా పరమపదమునందుదురు. 4

అవాంతర ఫలములుగా వారికి ఐహికాభీష్టములు సిద్ధించును. అట్టి పుణ్యాత్ములకు సంతాన విచ్ఛేదము కలుగజాలదు. 5

వారు వేసిన యుద్యాన వనమున నెన్నెన్ని ఫలములు, పుష్పములు, పత్రములు ప్రతి సంవత్సరము ఫలించి, పుష్పించి, చిగురించునో వారికి భూలోకమున అన్ని యన్ని కోరికలు సిద్ధించును. 6

ప్రతి దినమును నాలుగు కుంభముల నైవేద్యమును కూరలు, పచ్చళ్ళు, పిండివంటలతో నాకు నర్పించువారు భూలోకమున మహాపుణ్యాత్ములు. 7

బ్రహ్మేంద్ర లోకము లామనుజులచే సుఖముగా జయించబడును. అట్టి మనుష్య లను చూచిన మాత్రముననే పురుషునకు మహిమాది సిద్ధులు లభించును. 8

అట్టివారికి సిద్ధించు నైశ్వర్య విషయము వర్ణింప నశక్యము. తుదకు పునరావృత్తి రహితమగు మోక్షము నందుదురు. 9

భూషణం స్వర్ణఖచితం వజ్రమాణిక్యసంయుతమ్ ।
ప్రయచ్ఛన్తి చ యే పుణ్యా మాముద్దిశ్య మహీతలే ॥ 10

రూపలావణ్యసమ్పన్నా విద్యావన్తశ్చిరాయుషః।
భవన్తి పుత్రాస్తేషాఞ్చ మచ్ఛన్దాత్సమ్పదోఽపి చ ॥ 11

పద్మకల్హారతులసీచమ్పకైర్ధామకారిణః ।
మదర్చననిమిత్తం యే ప్రత్యహం శ్రద్ధయాఽన్వితాః ॥ 12

లక్ష్మ్యా సమేతస్తేషాం హి గృహే వత్స్యామ్యహం సురాః।
తేషాం యేఽపి చ సాహాయ్యం కుర్వతే శ్రద్ధయాఽన్వితాః॥ 13

తేషామపి సదా సమ్పత్ప్రదోఽహం కమలాసన! ।
భోః సురా యోగినః సర్వే యేఽపి చాత్ర సమాగతాః ॥ 14

యుష్మాకం యద్యదిష్టం తత్ దాస్యేఽహం సకలం వరమ్।
పుత్రాన్ పౌత్రాన్శ్రియం వాఽపి రాజ్యమారోగ్యమేవ వా॥ 15

ఆయుః కీర్తిఞ్చ యచ్చాన్యత్ మత్తో వాఞ్ఛతి యః పుమాన్।
తత్తద్దదామ్యహం తస్మై సత్యం సత్యం న సంశయః ॥ 16

బహునేహ కిముక్తేన యే చాత్ర వసతాం పునః।
కుర్వన్తి చానుకూల్యం వై తే మే ప్రియతరా మతాః ॥ 17

నివసద్భ్యోఽత్ర మనుజా ద్రుహ్యన్తి విబుధాశ్చ యే ।
అసురా రాక్షసా యక్షాః పిశాచాః ప్రాణినోఽపి వా ॥ 18

తానహం నాశయిష్యామి సపుత్రపశుబాన్ధవాన్।
నియతోఽనియతో వాఽపి వేఙ్కటాద్రిమిమం జనః ॥ 19



వజ్రములు మాణిక్యములచే పొదగబడిన స్వర్ణాభరణములను, నాకు సమర్పించునట్టి పుణ్యాత్ములగు మనుష్యులు 10

రూపలావణ్య సంపన్నులై, విద్యావంతులై, చిరంజీవులై వర్ధిల్లు సంతానవంతులగుదురు. నా అనుగ్రహమున సంపదలు కూడ సిద్ధించును. 11

నా పూజకై తామర కలువ తులసీ సంపెంగ పువ్వులతో కూర్చిన మాలల యనుదినము శ్రద్ధతో సమర్చించువారి 12

గృహమున లక్ష్మీసమేతుడనై నేను నివసింతును. వారికి శ్రద్ధతో సహాయమునొనరించువారికిని 13

ఓ చతుర్ముఖా! ఎల్లప్పుడు సంపదల నిచ్చుచుందును. సురలారా! యోగులారా! ఇచ్చటకు వచ్చిన జనులారా! 14

మీ యిష్టము వచ్చిన వరము లన్నియును సమకూర్తును. పుత్ర, పౌత్ర, ధన, రాజ్య, ఆరోగ్యములను, 15

ఆయుర్దాయ, కీర్త్యాదు లెవ్వియైనను నానుండి కోరినవాటినన్నిటిని తప్పక ప్రసాదించగలను. ఇది సత్యము. ఇందుసందేహములేదు. 16

పెక్కుమాటలేల? ఇచ్చట నివసించు వారికై తగునట్లు సహాయము నొనరించు వారందరుగూడ నాకు మిక్కిలి ప్రీతిపాత్రులగుదురు. 17

ఓ మానవులారా! ఇచ్చట నివసించు వారిని ద్వేషించువారు, దేవతలైనను, అసుర, రాక్షస, యక్ష, పిశాచ జంతుజాతులకు చెందినవారైనను, 18

వారినందరను పుత్రపశుపుబంధువులతో నశింపజేతును. నియమపరుడైనను, కాకున్నను 19

వ్యాజాద్వా యః సమారుహ్య స్నాత్వా స్వామిసరోజలే।
నమస్యతి చ మాం సోఽపి సకామః సర్వథా సురాః ॥ 20

కూలఙ్కషమహౌదార్యగుణక్షీరపయోనిధిః।
ఇతి శ్రీ వేఙ్కటాధీశః తేభ్యో దత్త్వా వరాణ్యహో! ॥ 21

భేరీమృదఙ్గపణవమఙ్గళస్వనసంయుతః।
పుష్పవృష్ట్యా యుతః శ్రీమాన్ శ్రీభూమిసహితస్తదా।
వివేశాన్తర్మహద్దివ్యం విమానం రత్నతోరణమ్ ॥ 22

బ్రహ్మాదయో దేవగణాః సమ్భూయ ప్రీతమానసాః ।
జయేతి చాస్తువంస్తేన ఘోషేణాఽపూరితం జగత్ ॥ 23

బ్రహ్మాఽపి వేఙ్కటేశస్య దివ్యమఙ్గళసమ్భ్రమమ్ ।
ఋషిభిః సహ ధర్మాత్మా యథాశాస్త్రమకారయత్ ॥ 24

## మహోత్సవావభృథస్నానప్రశంసా

తతః శ్రవణనక్షత్రే దేవదేవస్య శార్ఙ్గిణః ।
చకారావభృథం పుణ్యం పవిత్రం పాపనాశనమ్ ॥ 25

స్వామిపుష్కరిణీపుణ్యసలిలే లోకపూజితే ।
సస్నుర్బ్రహ్మాదిదేవాశ్చ మునయో యోగినోఽపి చ ॥ 26

రాజానశ్చ తథా విప్రాః సర్వే చైవ నరాస్తదా ।
తత్ర స్నాత్వా తు యోగీన్ద్రః సనకః సర్వవిత్ స్వయమ్॥ 27

సర్వేషాం పురతశ్చేదమువాచ వచనం తదా ।
'సర్వే శృణ్వన్తు మద్వాక్యముద్ధృత్య భుజముచ్యతే ॥ 28





ఏదో యొక మిషచేనైనను వేంకటాద్రి నారోహించి స్వామి పుష్కరిణిలో స్నానమాడి నన్ను నమస్కరించు మనుజుడు సమస్త కోరికలను బడయగలడు. 20

ఆహా! అనుపమౌదార్యగుణపయోనిధియగు శ్రీనివాసుడిట్లు వారికి వరముల నొసంగెను. 21

భేరీ మృదంగ పణవాది మంగళ వాయిద్యములతో గూడి పుష్పవర్షము కురియు చుండగా శ్రీభూదేవీసహితుడై రత్నతోరణము లచే భాసిల్లుచున్న దివ్య విమానము లోపల ప్రవేశించెను. 22

బ్రహ్మాది దేవగణములు సంతోషముతో జయ జయ శబ్దములు సలుపుచుండగా నాధ్వనితో ప్రపంచము మార్మోగెను. 23

అనంతరము బ్రహ్మదేవుడును ఋషులతో గూడి యథాశాస్త్రముగా వేంకటేశుని దివ్యమంగళ మహోత్సవమును చేయించెను. 24

## మహోత్సవ అవభృథస్నాన వర్ణనము

పిమ్మట శ్రవణానక్షత్రమున దేవాదిదేవుడగు శ్రీనివాసుని పవిత్రమును, పుణ్యప్రదమును పాపనాశనకరమునునగు అవభృథస్నానమును జరుపబడెను. 25

లోకపూజితమగు నా స్వామి పుష్కరిణీ పుణ్య సలిలమున బ్రహ్మాది దేవతలు, మునులు యోగులును స్నాతులైరి. 26

రాజులు, బ్రాహ్మణులు సమస్త మనుజులును స్నాన మాచరించిరి. సర్వవేత్తయగు సనకమహర్షి 27

అందరు వినుచుండగా "అందరు నా మాట నాకర్ణింపుడు. చేయియెత్తి (ప్రమాణమును చేసి) చెప్పుచున్నాను. 28

జ్ఞాతఞ్చ ధ్యానయోగేన సమ్యక్ఛాస్త్రైశ్చ చిన్తితమ్ ।
సమస్తతీర్థభూతస్య దేవదేవస్య చక్రిణః ॥ 29

యః స్నాత్యవభృథే పుణ్యే తస్య తత్పూర్వజన్మసు ।
అనన్తేషు కృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి' ॥ 30

ఇతి శ్రుత్వా మహాదేవః 'తత్తథైవే'తి చాబ్రవీత్ ।
'ఏవమేవే'తి భగవాన్! విష్ణురప్యబ్రవీత్తదా ॥ 31

ప్రశశంసుస్తదా దేవాః స్వామిపుష్కరిణీం తదా ।
వివిధైర్దివ్యకుసుమైః రాశీభూతైః సుగన్ధిభిః ॥ 32

ఉపచారైరనేకైశ్చ వేదఘోషైః సుఖశ్రవైః ।
నృత్యగీతాదివాదిత్రైః దివ్యమఙ్గళనిస్స్వనైః ॥ 33

ఇష్ట్వా ప్రసూనయాగఞ్చ తోషయిత్వా జనార్దనమ్ ।
ప్రణామమకరోద్బ్రహ్మా సర్వదేవైః సమన్వితః ॥ 34

తతః ప్రీతిసమాయుక్తో బ్రహ్మకపోత్సవేన సః।
'ఉవాచ చ విధిం విష్ణుః బ్రహ్మన్! ప్రీతోఽస్మిక్లసామ్ప్రతమ్॥ 35

ఏతత్ప్రీతిసమం కిఞ్చిత్ దాతుం తవ న విద్యతే।
బ్రహ్మన్! యద్వాఽథ కిం దాస్యం జగత్సృష్టిపటో!విధే॥ 36

త్వమేవాహమహం త్వం హి యద్యస్త్యన్యద్వదస్వ తత్ ।
ఇతి పృష్టోఽవదద్బ్రహ్మా 'స్వామిన్ యద్యస్తి తే కృపా ॥ 37

కృతార్థోఽస్మి వరం నాన్యత్ లోకస్యానుగ్రహం వినా ।
ఏవమేవ హరే స్వామిన్ దద చేప్సితమర్థినే ॥ 38





నే జెప్పునది ధ్యాన యోగముచే నెఱుంగబడినది. శాస్త్ర ప్రమాణములచే నిశ్చయింపబడినది." "సమస్త తీర్థరాజమై నట్టియు, దేవదేవుడగు శ్రీనివాసుని 29

అవభృథమున (ఉత్సవాంతమున) స్నానమాచరించు వాని పూర్వజన్మ కృత పాపములన్నియు తక్షణమే నశించున"ని పలికెను. 30

దానిని విని రుద్రుడును, విష్ణువు నట్లెయగుగాక యని పలికిరి. 31

దేవతలందరును స్వామిపుష్కరిణిని స్తుతించిరి. అనేక విధములగు దివ్య పుష్పములతోను, సుగంధ ద్రవ్యరాశులతోను, 32

అనేకోపచారముల చేతను, వేదఘోషముల చేతను, నృత్తగీతాది వాద్యములతోను, దివ్యమంగళ ధ్వనులతోను 33

ప్రసూనయాగము (శ్రీపుష్పయాగము) నాచరించి జనార్దనుని సంతోషపరచి దేవతలందరితో కలసి బ్రహ్మ శ్రీనివాసునకు నమస్కరించెను. 34

బ్రహ్మచే నాచరింపబడిన నాబ్రహ్మోత్సవముచే సంతోషించి శ్రీనివాసుడు బ్రహ్మతో చతుర్ముఖా ! సంతసించితిని అని పలికెను. 35

నాసంతోషమును వ్యక్తపరచుచు దీనికి సరియగు నీ కిచ్చువస్తువే మియు నావద్ద లేదు. అయినను నీకీయదగిన దేమున్నది? నీవు జగత్తును సృజించు సామర్థ్యశాలివి గదా! 36

నీవే నేను (నీవు నన్నాత్మగా కలవాడవు) నేనే నీవు (నీవు నాకు శరీర భూతుడవు) ఇతర మెద్దియైన నున్నచో తెలుపుమ"ని యడిగెను. 37

అది విని బ్రహ్మ "స్వామీ! మీకు దయయున్నచో లోకానుగ్రహము తప్ప నాకితర కోరికలేమియును లేవు. కృతార్థుడ నయితిని. ఇట్లే నీవు కోరిన వారి కోర్కెలను తీర్చుచుండుము. 38

స్థాతవ్యం భవతా విష్ణో ! లోకానుగ్రహకామ్యయా ।
ఇదమేవ మమాభీష్టం యాచనీయం పునః పునః' ॥ 39

ఇతి పృష్టో రమాధీశః 'తథైవా' స్త్వితి చావదత్ ।
ఉక్త్వా చైవం పునః ప్రాఽహ బ్రహ్మాణమమితౌజసమ్ ॥ 40

## బ్రహ్మాదీనాం స్వావాసగమనార్థం భగవదభ్యనుజ్ఞా

'బ్రహ్మం స్త్వం సృష్టికార్యేషు నియుక్తః పూర్వమేవ హి ।
గత్వా త్వదీయలోకఞ్చ కురు సృష్టిం సుఖీ భవ' ॥ 41

'ఇన్ద్ర గచ్ఛ స్వకం లోకం శాధి రాజ్యం స్వకీయకమ్' ।
పినాకపాణే భూతేశ లోకం గత్వా త్వదీయకమ్ ॥ 42

ఉమయా విహరస్వ త్వమవాప్తసకలేప్సితః' ।
'అగస్త్య మునిశార్దూల శిష్యైః సహ తపోధన ॥ 43

స్వమాశ్రమం ప్రవిశ్యైవ కురు నిత్యాన్యతన్ద్రితః ।
యోగినశ్చ యథాయోగ్యం గచ్ఛతాఽవాసముత్తమమ్ ॥ 44

ధ్యానామృతసుతృప్తైశ్చ స్థాతవ్యం యోగిభిశ్చిరమ్ ।
ఇతి శ్రీవేఙ్కటాధీశః సర్వానుత్సవసఙ్గతాన్ ॥ 45

తత్తత్థ్సానం సముద్దిశ్య విసృజ్య ప్రీతిపూర్వకమ్ ।
అన్తర్విమానం శ్రీభూమిసహితః ప్రవివేశ హ ॥ 46

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీవేఙ్కటాద్రౌ
పుష్పోద్యాననిర్మాణాదిప్రశంసావర్ణనం నామ ద్విపఞ్చాశోఽధ్యాయః





లోకానుగ్రహమునకై నీవిచట వేంచేసి యుండుటయే నాకు మాటి మాటికి కోరదగిన వరము. 39

అని శ్రీనివాసుడు ప్రార్థింప బడినవాడై యది యట్లే యగుగాక! యని పలికి మరల తేజోరాశియగు బ్రహ్మతో నిట్లనియెను. 40

## బ్రహ్మాదులను నిజనివాసముల కేగుడని యనుజ్ఞనొసంగుట

చతురాననా! నీవు సృష్టికార్యములలో మున్ను నియోగింప బడితివి కదా! నీవు నీలోకమున కేగి సృష్టినొనరించుచు సుఖముగా నుండుము. 41

ఇంద్రా! నీవు నీలోకమునకేగి నీరాజ్యమును పాలించుకొనుము. ఈశ్వరా నీలోకమునకేగి 42

నీ యభీష్టములను బడయుచు పార్వతితో సుఖముగా నుండుము. తపోధనా! అగస్త్యమహర్షీ! నీవు శిష్యులతో 43

నీ యాశ్రమమునకేగి, నిత్యవిధులను జాగరూకతతో నిర్వహించుము. యోగులారా! మీరు మీ మీ నివాసస్థానములకు విచ్చేయుడు. 44

మీరందరును భగవద్ధ్యాన రసపాన తృప్తులై యుందురుగాక! అని యుత్సవమునకై వచ్చినవారినందరను 45

వారి వారి స్థానములకు పంపి శ్రీభూదేవులతో విమానములోని కేగెను. 46

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
శ్రీవేంకటాద్రియందు పుష్పోద్యాన నిర్మాణాదులను వర్ణించుట యనెడు
యేబది రెండవ అధ్యాయము.

# అథ త్రిపఞ్చాశోఽధ్యాయః

## శ్రీ వేంకటాద్రీశవైభవప్రశంసా

మునయః :-
'భగవన్ వేదశాస్త్రార్థతత్త్వజ్ఞానసునిష్ఠిత! ।
శ్రుతం సూత! మహాశ్చర్యమిహాఽఖ్యానమనుత్తమమ్ ॥ 1

వేఙ్కటాద్రిప్రభావోఽయమీదృశః పాపనాశనః ।
తత్రైవ భగవత్ప్రీతిరీదృశీ నిస్తులా ఖలు ॥ 2

వేఙ్కటేశో మహాశ్చర్యదివ్యచారిత్రభూషణః ।
ఆశ్చర్యం తస్య చారిత్రమద్భుతం పరమాద్భుతమ్ ॥ 3

అదృష్టాశ్రుతపూర్వం తత్ కుత్రాఽపి జగతీతలే ।
శృణ్వతామిదమాఖ్యానం నాస్తి తృప్తిస్తపోధన ॥ 4

విసృజ్యవిబుధాన్ విష్ణురకరోత్కిం రమాపతిః? ।
విసృష్టాస్తేన దేవాశ్చ కిమకుర్వన్ మునే వద'! ।
ఇతి పృష్టోఽవదత్సూతః 'శ్రూయతా'మితి తాన్ మునీన్॥ 5

## బ్రహ్మాదీనాం స్వావాసగమనమ్

శ్రీసూతః-
ఆరుహ్య హంసం బ్రహ్మా తు స్తూయమానః సురైస్తథా ।
సత్యలోకం జగామాఽఽశు సర్వలోకపితామహః ॥ 6

దివ్యం విమానమాస్థాయ సహస్రాక్షః పురన్దరః ।
గన్ధర్వైర్గీయమానశ్చ ప్రవివేశామరావతీమ్ ॥ 7

నన్దికేశ్వరముఖ్యైశ్చ గణైః ప్రమథసంజ్ఞకైః ।
సహితః పార్వతీనాథః పర్వతం వేఙ్కటాభిధమ్ ॥ 8





# ఏబది మూడవ అధ్యాయము

## శ్రీ వేంకటాచలపతి వైభవమును ప్రశంసించుట

శౌనకాది మహామునులు సూతునితో "పూజ్యుడా! వేదశాస్త్రార్థ తత్త్వ జ్ఞానవిశారదా! మహాశ్చర్య కరమును శ్రేష్ఠమగు నీ చరిత్రను వింటిమి. 1

ఇట్టి వేంకటాచల ప్రభావము పాపవినాశకరము. ఆ విషయమున భగవత్ప్రీతి యీ విధముగా సాటిలేనిదికదా ! 2

వేంకటేశుడు మహాశ్చర్య దివ్యచరిత్రచేనలరారువాడు. ఆతని చరిత్ర మిక్కిలి యాశ్చర్యకరమైనది. అద్భుతమైనది. పరమాద్భుతమైనది. 3

ప్రపంచమునందెచ్చటను చూడబడనిది. వినబడనిది. ఈ చరిత్రను వినుచున్న మాకు తృప్తికలుగుటలేదు. 4

అట్లు దేవతల నందఱను బంపివైచి శ్రీనివాసు దేమిచేసెను? దేవతలేమిచేసిరి? మునీ! ఆచరిత్రను మాకెఱింగింపమ"ని యడుగగా సూతుడు - వినుడని యిట్లు చెప్పుట కారంభించెను. 5

## బ్రహ్మాదులు నిజనివాసములకరుగుట

అంత, దేవతలందరు స్తుతించుచుండగా బ్రహ్మ హంసవాహనా రూఢుడై సత్య లోకమున కేగెను. 6

దేవేంద్రుడు గంధర్వులచే స్తుతింపబడుచు దివ్య విమానముతో అమరావతి కేగెను. 7

నందికేశ్వరాది ప్రమథగణసహితుడై పార్వతీపతి వేంకటా చలమునకు 8

కుర్వన్ ప్రదక్షిణం పశ్యన్ వస్తుం స్థలమనుత్తమమ్ ।
ఆగ్నేయ్యాం దిశి చాద్రాక్షీత్ వేఙ్కటాద్రేః సరః శివమ్ ॥ 9

తత్ర దృష్ట్వా సరః పుణ్యం కాపిలం లోకపావనమ్ ।
'రమణీయమిదం స్థానం స్థాతవ్యముమయా సహ ॥ 10

అత్రై' వేతి వినిశ్చిత్య జగామ రజతాచలమ్ ।
యోగినః సనకాద్యాశ్చ పాపనాశనతీరతః ॥ 11

అతిష్ఠన్ పరమప్రీతాః కాననేషు మహత్సు వై ।
ఋషయః సప్త తత్రైవ దిశి చోత్తరపూర్వత ః ॥ 12

ఫల్గుణీర్ఝరతీరే తు స్వాశ్రమేష్వవసన్ సుఖమ్ ।
ఫాల్గున్యాం పూర్ణిమాయాం తు తత్తీరే కమలాలయా ।
అరున్ధతీతపఃప్రీతా ప్రాదురాసీత్పురా కిల ॥ 13

## ఫల్గుణీతీర్థమాహాత్మ్యమ్

తస్యై దత్త్వా వరం చేష్టం ప్రార్థితా చ తయా రమా ।
దదౌ చ సరితో నామ ఫల్గుణీశబ్దపూర్వకమ్ ॥ 14

'ఫాల్గునే మాసి రాకాఽఽఖ్యే ఫల్గుణీతారకే తిథౌ ।
స్నాస్యన్త్యత్ర తు యే కేచిత్ జనాస్తేషామహం సదా ॥ 15

ప్రీతో గృహే నివత్స్యామి సర్వకామఫలప్రదా' ।
ఇతి దత్త్వా వరం తస్యై పునః శ్రీ కమలాసనా ।
అన్తర్ధానం గతా తత్ర తత్తీరే మునయోఽవసన్ ॥ 16

దేవాః కేచన సమ్భూయ వినిశ్చిత్య విచార్య చ ।
'అత్రైవ వర్తతే శ్రీశః తస్మాదత్రైవ సర్వదా ।
సేవమానా వేఙ్కటేశం స్థాస్యామ' ఇతి నిశ్చితాః ॥ 17





ప్రదక్షిణ మొనరించుచు, తనకు నివాసయోగ్యమగు స్థానమును చూచుకొనుచు నాగ్నేయదిశలో శుభకరమగు నొక సరస్సును గాంచెను. 9

లోకపావనమగు కపిలతీర్థమను సరోవరమును గాంచెను. అది సకల జనులను పవిత్రుల గావించును. ఈ స్థానము పార్వతితోనే నుండుటకు తగియున్నది. 10

అని నిశ్చయించి కైలాసమున కేగెను. సనకాది యోగులందరును పాపనాశన తీరమున 11

మిక్కిలి సంతసించినవారై నివసించిరి. సప్తఋషులునూ నా పర్వతముననే ఈశాన్యదిగ్భాగమునందలి మహా వనములందు నివాస మేర్పరచు కొని, 12

ఫల్గుణీనదీ తీరమున తమ యాశ్రమములయందు నివసించిరి. ఫాల్గుణ పౌర్ణమియందాతీరముననే లక్ష్మీదేవి యరుంధతి తపమునకు మెచ్చి ప్రత్యక్షమాయెనట. 13

## ఫల్గుణీతీర్థ మహాత్మ్యము

శ్రీదేవి యరుంధతికభీష్టవరము నొసంగి యామెచే ప్రార్థింపబడి యా సరోవరమునకు ఫల్గుణీతీర్థమను నామమునుంచెను. 14

ఫాల్గుణ మాసము పౌర్ణమి రోజున ఫల్గుణీ నక్షత్ర దివసమున నీ సరోవరమున స్నానమాచరించిన వారిని 15

నేననుగ్రహించి వారి గృహమున నభీష్టముల నొసంగుచు నివసించి యందునని పలికి యంతర్ధానమాయెను. ఆ తీరముననే నిపుడు మునులు నివసించిరి. 16

కొందఱు దేవతలు చక్కగా నాలోచించి, శ్రీనివాసు డిచ్చటనే నివసించియున్నాడు కావున మన మిచ్చటనే వేంకటేశుని సేవించుచు నెల్లప్పుడు నివసింతుమని నిశ్చయించి, 17

ఉత్తరే స్వామితీర్థస్య దేవనద్యాస్తథోత్తరే ।
కృత్వాఽఽశ్రమం సుఖం తత్ర న్యవసంస్తే దివౌకసః॥ 18

## జాబాలితీర్థమాహాత్మ్యమ్

తత ఉత్తరదిగ్భాగే సరసః పశ్చిమే తటే ।
జాబాలిః స్వాశ్రమే శిష్యైః న్యవసద్విగతశ్రమః ॥ 19

కేచిద్గిరౌ స్థితాశ్చైవ నిత్యమీశం నమన్తి చ ।
గిరేః పరిసరే కేచిత్ న్యవసన్నిత్యమేవ హి ॥ 20

'పునరప్యాగమిష్యామ' ఇతి జగ్ముః పరే తదా ।
అగస్త్యో భగవాన్స్తత్ర శ్రీమద్వేఙ్కటనాయకమ్॥ 21

అర్చయన్ వివిధైః పుష్పైః కృత్వా చోద్యానముత్తమమ్।
చిరకాలం మహాభాగ సహశిష్యైర్మహామునిః॥ 22

పిబన్నానన్దపీయూషం న్యవసద్వేఙ్కటాచలే ।
వేఙ్కటేశః శ్రియా భూమ్యా సమేతః పురుషోత్తమః॥ 23

కృతత్రేతాద్వాపరేషు దేవరాజైర్మహీక్షితైః ।
కల్పితైర్వివిధైర్నిత్యముత్సవైః పరమాద్భుతైః ॥ 24

పూజితో మోదతే నిత్యం దదన్నిష్టం చ యాచతే ।
కలౌ యుగే తటిద్వృత్తిః ఆస్తే శ్రీ వేఙ్కటాచలే ॥ 25

ఏతద్వః సర్వమాఖ్యానం కథితం మునయోఽమలాః ।
శ్రోతుమిచ్ఛథ భూయోఽపి కిఞ్చిద్వక్ష్యామి శంసత ।
ఇత్యుక్తా మునయః సర్వే ప్రోచురేతద్వచస్తదా ॥ 26





స్వామి తీర్థమున కుత్తరముగానున్న దేవనది కుత్తరముగా నాశ్రమమును నిర్మించుకొని సుఖముగా నివసించిరి. 18

## జాబాలి తీర్థ మాహాత్మ్యము

అనంతర ముత్తరదిక్కున సరస్సునకు పశ్చిమతీరమున జాబాలి తన శిష్యులతో నాశ్రమమున సుఖముగానుండెను. 19

కొందరు పర్వతముననేయుండి శ్రీనివాసుని సేవించుకొనుచుండిరి. కొందరు గిరికి పరిసర ప్రాంతములయందుండి ప్రతిదినము శ్రీనివాసుని సేవించుచు నివసించిరి. 20

ఇతరులు మరలవత్తుమని వెడలుచుండిరి. అగస్త్యు డచ్చట శ్రీ వేంకటాచలపతిని, 21

పలువిధముల పుష్పములచే నర్చించుచు చక్కని ఉద్యానవనమును నిర్మించి శిష్యులతోకూడ చాలకాలము 22

నానంద రసమును పానముచేయుచు వేంకటాచలముననే నివసించెను. శ్రీనివాసుడు శ్రీభూదేవిసహితుడై 23

కృత, త్రేతా, ద్వాపరయుగములందు దేవతలు రాజులు మొదలగు వారిచే కల్పించబడిన పరమాద్భుతములగు నుత్సవములతో 24

పూజింపబడి యాచించువారి కభీష్టముల నిచ్చుచు సంతసించు చుండెను. కలియుగమున శ్రీనివాసుడు శ్రీవేంకటాచలమున మెరుపు వలె దర్శనమిచ్చుచు వేంచేసి యున్నాడు. 25

నిర్మలచిత్తులగు మునులారా! మీకు చరిత్రనంతను సమగ్రముగా వినిపించితిని. మరల మీకేమి వినవలెననియున్నదో తెలుపుడు. చెప్పెదనని సూతుడడుగగా శౌనకాదిమహామునులు 26

## పూర్వస్యాం దిశి సుదర్శనకృతాసురవధప్రకారః

మునయః :-
'వేఙ్కటేశాభ్యనుజ్ఞాతః చక్రేణ నిహతా రణే ।
దుష్టదానవసఙ్ఘాశ్చ దుష్టచోరా మహీభృతః ॥ 27

ఇత్యుక్తం హి త్వయా పూర్వం కథం కే వా హతా మునే ।
శ్రోతుమిచ్ఛా హి మహతీ యద్యస్మాసు దయా తవ ॥ 28

శంస సూత ! రథాఙ్గస్య వృత్తాన్తం రణభూమిషు' ।
ఇతి పృష్టో జగాదాసౌ సూతః పరమధార్మిక ః ॥ 29

శ్రీ సూతః-
శ్రూయతాం చక్రరాజస్య చరిత్రం పరమాద్భుతమ్ ।
పరాక్రమం సఙ్గ్రహేణ వక్ష్యామి శృణుతామలాః ॥ 30

న శక్యం విస్తరాద్వక్తుం చక్రరాజస్య వైభవమ్ ।
'దుష్టాన్నిబర్హ' యేత్యుక్తః చక్రరాజో మహాద్యుతిః ॥ 31

ఆజ్ఞాం వేఙ్కటనాథస్య ధారయఞ్ఛిరసా తదా ।
నిర్జగామ గిరేః శృఙ్గాత్ గన్ధర్వగణసేవితః ॥ 32

'ఉద్యతాయుధశస్త్రైస్తైః మహాముసలపాణిభిః ।
ప్రాసతోమరహస్తైశ్చ శూలపట్టసధారిభిః ॥ 33

అసిచర్మవరైః శూరైః బాణశార్ఙ్గాసిధారిభిః ।
గజవాజిరథైరుస్త్రైః యుద్ధసన్నాహసమ్భ్రమైః ॥ 34

భేరీమృదఙ్గపటహైః ధక్కానిస్సాణమర్దలైః ।
జయవ్యంజకవాద్యైశ్చ సంయుతోఽయం పదాతిభిః ॥ 35





## తూర్పుదిక్కున సుదర్శనము అసురులను సంహరించుట

శ్రీవేంకటేశ్వరుని యాజ్ఞచే పంపబడిన సుదర్శనచక్రముచేత దుష్టదానవ సంఘములును దుష్టచోరులును, దుష్టులగు రాజులును సంహరింపబడిరిగదా. 27

ఈ విషయము నిదివరకే నీవే తెలిపితివి కదా ! మునే ! వారెవరెట్లు చంపబడిరో వినవలెననియున్నది. నీకు మాయందపరిమిత దయయున్నచో, 28

యుద్ధభూములయందు సుదర్శనవృత్తాంతము నెఱింగింపమని' యడుగగా పరమధార్మికుడగు సూతుడిట్లని పలికెను. 29

మునీంద్రులారా! పరమాద్భుతమగు చక్రరాజ వృత్తాంతమును వినుడు, దాని పరాక్రమమును సంగ్రహముగా తెలిపెద నాకర్ణింపుడు. 30

విస్తారముగా చక్రరాజ వృత్తాంతము నెఱింగించుట శక్యముకాదు. దుష్టులను శిక్షించుమ"ని యాజ్ఞాపింపబడి మహా కాంతివంతమగు చక్రరాజము 31

ఆ శ్రీనివాసుని యాజ్ఞను శిరసా వహించుచు, గంధర్వ గణములచే సేవింపబడుచు, పర్వతశిఖరము నుండి బయలు దేరెను. 32

ఎత్తిపట్టుకొనిన ఆయుధములుకల వారితోను, గొప్ప ముసలము లను చేత ధరించిన వారితోను, ప్రాసములు తోమరములను ఆయుధములను ధరించిన వారితోను, శూలమును, వెడల్పు కత్తులు ధరించినవారితోను, 33

శ్రేష్ఠములైన డాలులను, ఖడ్గములను, బాణములను, ధనుస్సులను, కత్తులను, ధరించిన వారితోను,గజ,అశ్వ, రథములతోను యుద్ధ సన్నాహమున త్వరగల ఒంటెలతోను 34

భేరీ పటహ ఢక్కామృదంగాది జయసూచక వాద్యములతోను కాల్బలముతోను కూడి 35

రాజవేషధరః శ్రీమాన్ సహస్రభుజమణ్డితః ।
కిరీటహారమకుటకేయూరాఙ్గదశోభితః ॥ 36

దంష్ట్రాకరాళవదనో జ్వలదగ్నిసమప్రభః ।
ప్రవర్తకాస్త్రసంయుక్తః పఞ్చాశచ్ఛతపాణికః ॥ 37

నివర్తకాస్త్రసంయుక్తః పఞ్చాశచ్ఛతహస్తకః ।
పద్మరాగసమోద్యోతరక్తవస్త్రవిభూషితః ॥ 38

అనేకతురగవ్యూఢం దివ్యం స్యన్దనమాస్థితః ।
ప్రాచీం దిశం యయౌ పూర్వం మహాఘోషసమన్వితః ॥ 39

తేన ఘోషేణ మహతా జగత్త్రస్తం చరాచరమ్ ।
'స్ఫుటితం వా మహద్వ్యోమ దారితాః కిము పర్వతాః ॥
ఇతి భూతాని సర్వాణి చుక్రుశుశ్చ భృశం తదా ॥ 40

ఇది శ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీ వేఙ్కటాద్రి వైభవప్రశంసాదివర్ణనం నామ త్రిపఞ్చాశోఽధ్యాయః.

# అథ చతుఃపఞ్చాశోఽధ్యాయః

## సుదర్శన సైన్యాసురసైన్యయోర్యుద్ధప్రశంసా

శేషాచలస్య పూర్వస్యాం దిశి కేచిన్మహానగాః ।
ఆసంస్తత్ర వనోద్దేశే దస్యవో బలదర్పితాః ॥ 1

ఉద్యతాయుధనిస్త్రింశాః ఖడ్గచర్మాసిపాణయః ।
మాయావినో మహాఘోరా వఞ్చకాః ప్రాణిహింసకాః ॥ 2

క్షేత్రవిత్తాపహారేణ నానాప్రాణిభయఙ్కరాః ।
అసాధ్యా నృపవర్యాణాం వనదుర్గసమాశ్రయాః ॥ 3





రాజవేషమును ధరించి సహస్రబాహువులు కలిగి కిరీట హారమకుటకేయూర అంగదములచే నలంకరింపబడి, 36

కోరలచే భయంకరమగు నోరుకలిగి, మండుచున్న అగ్నివలె నుండి ప్రయోగాస్త్రముతో గూడిన ఏబదివందల చేతులు కలిగి, 37

ఉపసంహారాస్త్రముతో గూడిన ఏబదివందల చేతులు కలిగి పద్మరాగమువలె యెఱ్ఱనగు వస్త్రముచే ప్రకాశించుచు, 38

అనేకములగు గుఱ్ఱములు పూన్చిన దివ్యరథము నధిష్ఠించి మహాఘోష నొనర్చుచు మునుముందు తూర్పు దిక్కునకేగెను. 39

ఆ ధ్వనితో చరాచర జగత్తంతయు భయపడిపోయెను. ఆకాశము బ్రద్దలాయెనా? పర్వతములు బ్రద్దలు చేయబడినవా? అని ప్రాణులన్నియు మిక్కిలి ఘోషించినవి. 40

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున శ్రీ వేంకటాద్రి వైభవప్రశంసాది వర్ణనమను యేబదిమూడవ అధ్యాయము.

# ఏబది నాల్గవ అధ్యాయము

## సుదర్శన సైన్య ఆసురసైన్య యుద్ధవర్ణనము

శేషాచలమునకు పూర్వదిక్కున కొన్ని మహాపర్వతములుండెను. ఆ పర్వత వనములలో బలగర్వితులైనట్టి చోరులుండిరి. 1

ఆయుధములను ధరించిన వారును, ఖడ్గచర్మ (డాలు) కృపాణధారు లును, మాయావులు, మహాఘోరమైనవారు, వంచకులు, ప్రాణిహింసకులును, 2

భూములను, ధనమును హరించువారు, సకల ప్రాణులకు భయంకరమైన వారు, ప్రముఖ రాజులకైనను నసాధ్యులై, చౌరశక్యము గానివనముల యందు నివసించుచుండిరి. 3

బాధమానా ద్విజాన్ నిత్యం సాధూంశ్చాఽసన్ విశేషతః।
గర్జన్తో మేఘసఙ్కాశా నీలాఞ్జనచయోపమాః ॥ 4

తేషాం శతసహస్రాణి చోరాణాం నిర్గతాని చ ।
సుదర్శనమహారాజసేనాయాం తు పురస్సరాః ॥ 5

కేచిద్విఖ్యాతసామర్థ్యా నిర్గతాశ్చ తయోర్మిథః ।
అభూతపూర్వం తుములమభూత్ యుద్ధమనుత్తమమ్॥ 6

సమాప్తాయుష్యశేషాస్తే శలభా ఇవ పావకమ్ ।
వివిశుశ్చక్రరాజస్య జ్వలన్తీం వాహినీం తదా ॥ 7

వినిర్దగ్ధాశ్చ తే సర్వే దస్యురూపా వనేచరాః ।
తద్వంశజాస్తాదృశాశ్చ శిశుబాలాః స్త్రియోఽపి చ॥ 8

యయుస్తే విలయం సర్వే చోరా మాయోపజీవినః ।
నిష్కణ్టకమభూత్తచ్చ వనం పక్షిమృగాఽకులమ్ ॥ 9

వేఙ్కటాద్రిం సమారభ్య యావద్వేలా మహోదధేః ।
తావాన్ దేశశ్చ సగ్రామః సపత్తనవనాలయః ॥ 10

సర్వబాధావినిర్ముక్తః సపర్వతనదీతటః।
బభూవ పరమానన్దో రాహుముక్త ఇవోడురాట్ ॥ 11

బభూవుర్ముదితాః సర్వే జనా జానపదాశ్చ యే।
తుష్టువుర్బ్రాహ్మణా : సర్వే మునయో యోగినోఽపి చ॥ 12

నివసన్తి తదారభ్య తస్మిన్ దేశే హి దేహినః।
తదా ప్రభృతి తద్దేశే వాసవశ్చక్రశాసనాత్ ॥ 13

కాలే వర్షతి సస్యాని ఫలన్తి బహుధా తదా।
బహుక్షీరదుహో గావః తథా స్వాదూదకం సరః ॥ 14





ప్రతి దినమునందును బ్రాహ్మణులను, అందును సజ్జనులను మిక్కిలి బాధించువారు, మేఘమువలె గర్జించువారు, కాటుకవంటి దేహము కలవారును 4

నగు లక్షలకొలది చోరులు బైలువెడలి సుదర్శనమహారాజుతో యుద్ధమునకు తలపడిరి. సుదర్శనమహారాజు సైన్యమున నగ్రేసరులగు 5

ప్రఖ్యాతసైనికులు బయలుదేరివెళ్ళి పోరుసల్పిరి. ఇదివరకెన్నడును జరుగని యుద్ధము జరిగెను. 6

ఆయువు ముగిసిన ఆ దస్యులు అగ్నిలో మిడుతలు పడునట్లు జ్వలించే చక్రరాజు సైన్యంతో తలపడ్డారు. 7

దస్యురూపులైన ఆ వనేచరులందరు, పిల్లలు, స్త్రీలతో సహా ఆ వంశంలోని వారంతా నిశ్శేషంగా దహించబడిరి. (సంహరించ బడిరి.) 8

మాయావ్యాపారమున జీవితమును గడుపు చోరులందరు నశించిరి. పక్షిమృగ సంకీర్ణమగు నా వనము నిష్కంటకమాయెను. 9

వేంకటాద్రి మొదలుకొని సముద్రము చెలియలి కట్టువరకుగల ప్రదేశంలోని గ్రామాలు, పట్టణాలు, వనాలలోని ప్రజలందరు, 10

పర్వతప్రాంతాలలోని వారు, నదీతీరములోని వారు సర్వబాధల నుండి, విముక్తులై రాహువువదలిన చంద్రునివలె పరమానందంగా నుండిరి. 11

పల్లెవాసులందరు సంతసించిరి. బ్రాహ్మణులు, మునులు, యోగులు స్తుతించిరి. 12

ఆనాటినుండియు నాదేశమున జనులు నివసించుచున్నారు. సుదర్శనాజ్ఞచే నాటినుండియు దేవేంద్రుడు 13

సకాలమున వర్షించునట్లు చేయును. పంటలనేకములు పండును. ఆవులు మిక్కుటముగా పాలిచ్చును. సరస్సులలో నీరు మధురముగా నుండును. 14

నీరోగాశ్చ జనాః సర్వే యథా కృతయుగే తథా ।
కుశలాః కృషివిద్యాయాం విప్రా వేదేషు నిష్ఠితా ః ॥ 15

తపస్వినస్తపోధర్మే యోగాభ్యాసే చ యోగినః ।
వాణిజ్యే వణిజః సర్వే స్వస్వధర్మేషు నిష్ఠితాః ॥ 16

దేశమధ్యే సమాగత్య సుదర్శనహరిః ప్రభుః।
సమాహూయ జనాన్సర్వాన్ వచనం చేదమబ్రవీత్ ।
'కర్తవ్యం భవతాం కిం తదస్తి చేద్వక్తుమర్హథ' ॥ 17

జనాః :-
'ఇతః పూర్వం వయం సర్వే పీడితాః సుభృశం ప్రభో! ।
దస్యుభిః తస్కరైశ్చోరైః చోరప్రాయైశ్చ రాజభిః ॥ 18

ప్రసాదాద్భవతః స్వామిన్! దేశోఽయం నిరుపద్రవః ।
ఆసీద్వయం కృతార్థాస్స్మ' త్యుక్తః ప్రాహ చ చక్రరాట్ ॥ 19

ధర్మాత్మానం నృపం కఞ్చిత్ కృత్వా దేశాధిపం పునః ।
న్యాయ్యే వర్త్మని వర్తధ్వం యూయం తేన గతశ్రమాః
ఏవం సురక్షితం చక్రే తం దేశం హేతిభూపతిః ॥ 20

## ఆగ్నేయదిశి సుదర్శనకృతాసురవధప్రకారః

ఆగ్నేయ్యాం దిశి శేషాద్రేః కేచిత్ దైత్యాంశసమ్భవాః ।
మహామాయావినో ఘోరా వఞ్చకాః క్షత్రబాన్ధవాః ॥ 21

బాధమానా ద్విజానాసన్ సాధూన్సర్వాన్ జనాంస్తథా ।
దేవబ్రాహ్మణవిశ్వాసః తేషాం నాఽసీత్కదాచన ॥ 22

వనే దుర్గం గిరౌ దుర్గం స్థలే దుర్గం తథైవ చ ।
ఏవమావాసదేశన్తు కృత్వాఽతిష్ఠంస్తు తత్ర హి ॥ 23





కృతయుగమునందువలె జనులారోగ్యవంతులైయుందురు. శూద్రులు వ్యవసాయ మందును బ్రాహ్మణులు వేదాధ్యయనమునందును నిమగ్నులై యుండిరి. 15

తపశ్శాలురు తపోధర్మముననును, యోగులు యోగాభ్యాసముననును, వర్తకులు వర్తకమున నిట్లందరు తమతమ వర్ణ ధర్మములయందు నిష్ఠకలవారై యుండిరి. 16

సుదర్శన మహారాజు దేశమధ్యమున కేతెంచి జనులనందరిని పిలచి "ఇంకను మీకేమైన చేయవలసియున్నచో తెలుపుడ"ని యడిగెను. 17

**జనులు:-**
అందులకు జనులందరును "స్వామీ ! ఇంతకుమున్ను మేమందరము చోరులచేతను, బందిపోటు దొంగలచేతను, దొంగలనుబోలిన రాజులచేతను మిక్కిలి పీడింపబడితిమి. 18

నీ అనుగ్రహమున నీదేశము నిరుపద్రవముగానున్నది. మేము కృతార్థులమైతిమి" అని తెలుపగా సుదర్శన చక్రవర్తి 19

"ధర్మాత్ముడగు నొక రాజును మరల దేశమునకు నాయకునిగా జేసికొని న్యాయమార్గమున ప్రవర్తింపుడు. మీకు దానివలన శ్రమలేకయుండును" అని యిట్లు చక్రదేవుడు వారిదేశమును సురక్షితమొనరించెను. 20

## ఆగ్నేయదిక్కున సుదర్శనముచే నసురులు వధింపబడుట

శేషాద్రి కాగ్నేయదిశలో రాక్షసాంశ సంభూతులు కొందరు మహామాయావులు, ఘోరులు, వంచకులు, క్షత్రబంధులు (అనగా భ్రష్టక్షత్రియులు) 21

బ్రాహ్మణులను సాధువులను జనులందరిని బాధించుచుండిరి. వారి కెన్నడును దేవతలందును, బ్రాహ్మణులందును విశ్వాసమే లేకుండెను. 22

వనమునందు, కొండయందు, స్థలమునందు దుర్గముల నిర్మించుకొని తమ నివాసము నేర్పరచుకొని యుండిరి. 23

తే హి జ్ఞాత్వా మహాసేనామాగతాముద్యతాయుధామ్ ।
అయుధ్యన్త మహాఘోరం శస్త్రైరస్త్రైః పరశ్వధైః ॥ 24

పాశైః ఖడ్గైః త్రిశూలైశ్చ తోమరైః ముద్గరైస్తథా।
నిఘ్నన్తి స్మ తథా యోధాన్ అశ్వానుష్ట్రాంశ్చ వారణాన్॥ 25

శిరాంసి బహుధా యుద్ధే పదాతీనాఞ్చ చిచ్ఛిదుః ।
కేచిత్ పాదేషు సమ్భిన్నాః కేచిద్ధస్తేష్వశేరత ॥ 26

శిరోభిశ్ఛిన్నపాదైశ్చ కబన్ధైశ్చ తథా కరైః ।
శస్త్రైరస్త్రైస్తనుత్రాణైః ఉష్ణీషైశ్చ శిరోరుహైః॥ 27

రక్తౌఘైః మాంసఖణ్డైశ్చ కీకసైరాన్త్రరాశిభిః ।
ఆస్తృతా యుద్ధభూమిః సా ప్రేతరాజస్య విస్తృతా ॥ 28

పురీ౾సీత్తదా తైస్తు సైన్యం సన్నఞ్చ తత్తదా ।
సేనైకదేశం క్షుభితం దృష్ట్వా దౌరాత్మ్యమేవ చ ॥ 29

కృద్ధో బభూవ హేతీనాం రాజా పరమకోపనః ।
త్రిపురారిర్యథా క్రుద్ధః పురాణాం సూదనే౾భవత్॥ 30

తాదృశానాఞ్చ చోరాణాం మాయినాం నిగ్రహే తథా।
జ్వాలాముఖం బలాధ్యక్షం ససైన్యం సన్దిదేశ హ ॥ 31

'నిశ్శేషం కురు రాజ్ఞస్తాన్ చోరాంశ్చ మదదుర్మదాన్' ।
ఇత్యాజ్ఞప్తస్తదా తేన చక్రరాజేన వై బలీ ॥ 32

జ్వాలాముఖ స్తథా చక్రే యుద్ధం పరమదారుణమ్ ।
తత్సైన్యం లోడయామాస మదమత్త ఇవ ద్విపః ॥ 33





వారు సుదర్శన చక్రవర్తి సైన్యము సర్వసన్నద్ధమై వచ్చెనని తెలిసికొని శస్త్రములతోను, అస్త్రములతోను, గండ్రగొడ్డళ్ళతోను మహాఘోర ముగా యుద్ధము నొనర్చిరి. 24

పాశములు, ఖడ్గములు, త్రిశూలములు, తోమరములు, ముద్గరములతో (శత్రుసైన్యములోని) యోధులను అశ్వములను, ఒంటెలను, ఏనుగులను చంపివేసిరి.

పదాతిసైన్యం శిరస్సులను ఛేదించిరి. అందులో కొందరికి పాదాలు తెగిపోయినవి. ఇంకొందరికి హస్తములు తెగిపోయినవి. 26

తెగిపడిన శిరస్సులు, పాదములు, మొండెములు, చేతులతోను, శస్త్రాస్త్రములు, కవచములు, కిరీటములు, కేశములతోను, 27

రక్తప్రవాహములు, మాంసఖండములు, ఎముకలు, ప్రేవులు గుట్టలతో నిండిన ఆ యుద్ధభూమి విశాలమైన యమలోకమువలె ఉన్నది. 28

అప్పుడు తన సైన్యము నష్టపడగా, హతశేషులైనవారు భయభ్రాంతులు కాగా శత్రుసేనల దుర్మార్గమును చూచి, 29

చక్రరాజు కోపోద్రిక్తుడై త్రిపురాసుర సంహార సమయంలో పరమశివునివలె మహాక్రోధంతో కనబడెను. 30

సుదర్శన చక్రవర్తి అట్టి మాయావులగు చోరులను నిగ్రహించుటకు సైన్యహితుడగు జ్వాలాముఖుడను సేనానాయకుని నియమించెను. 31

ఆసేనానాయకుని జూచి "నీవు మిక్కిలి దుర్మార్గులగు రాక్షసరాజ చోరులను నిశ్శేష మొనరించుము"ని యాజ్ఞాపించెను. అట్లొ చక్రరాజుచే నాజ్ఞాపింపబడిన జ్వాలాముఖుడు 32

మిక్కిలి భయంకర యుద్ధము నొనరించెను. మత్తమాతంగమువలె నాశత్రుసైన్యము నంతను గలచివైచెను. 33

ఛిన్నా భిన్నాస్తథా జగ్ముః చోరాస్తత్ర వనేచరాః ।
పలాయన్తే స్మ భీతాస్తే త్యక్తశస్త్రాఽఽయుధాస్తదా ॥ 34

త్యక్త్వా సమరభూమిఞ్చ వనే లీనాశ్చ సానుషు ।
న హి తత్ర జనః కశ్చిత్ దదృశే వనభూమిషు ॥ 35

గిరేర్దుర్గేషు సర్వేషు వనదుర్గేషు సానుషు ।
మహాబిలేషు కుఞ్జేషు కుటీరేషు గుహాసు చ ॥ 36

మృగయామాసురవ్యగ్రాః తస్య చానుచరాస్తదా ।
దదృశుర్నహి కఞ్చిచ్చ వినిర్గత్య తు విస్మితాః ॥ 37

జ్వాలాముఖాయ తే సర్వే ప్రోచురేవం పదాతయః ।
విస్మితః సోఽపి తాం మాయాం జ్ఞాత్వా పరమదుర్జయః॥ 38

తద్దేశవాసినః సాధూనాహూయేదం వచోఽబ్రవీత్ ।
'ఇమం దేశం విసృజ్యాఽఽశు గన్తవ్యం దేశమన్యకమ్ ॥ 39

క్షణమాత్రా' దితి ప్రోక్త్వా జగ్రాహ పరమం ధనుః ।
అస్త్రం చ సన్దధే తస్మిన్ ఆగ్నేయం మన్త్రవత్తదా ॥ 40

ప్రజజ్వాల చ తద్దివ్యమస్త్రం పరమభాస్వరమ్।
కృశానవస్తదస్త్రాచ్చ నిష్పేతుశ్చ సహస్రశః ॥ 41

విచుకృశుశ్చ భూతాని చుక్షుభుః సాగరాస్తదా ।
'అన్తర్ధానం గతా యత్ర చోరాస్తిష్ఠన్తి వఞ్చకాః ॥ 42

గత్వా చ దేశే తత్రాపి భస్మసాత్కురు తానరీన్' ।
ఇతి చిక్షేప తద్దివ్యమస్త్ర మాగ్నేయముత్తమమ్ ॥ 43

ఆక్రమ్య రోదసీ తచ్చ జ్వాలామాలాసమాకులమ్ ।
చోరదేశం సమాక్రమ్య గిరిదుర్గవనాని చ ॥ 44





అప్పుడావనచరులగు నాచోరులందరును ఛేదింపబడి భయపడిన వారై భగ్నము చేయబడి శస్త్రములను, ఆయుధములను వీడి పరుగెత్తనారంభించిరి. 34

సమరభూమిని వీడి పర్వత చరియలయందును, వనముల యందును వెతకిన నొకరైన కానరాకుండునట్లు దాగిపోయిరి. 35

గిరిదుర్గములయందు, వనదుర్గములయందు, కొండచరియల యందు, (మహాబిలములయందు)కుంజములయందు, కుటీరములయందు, గుహల యందును గనపడకుండునట్లు దాగిరి. 36

సుదర్శనసైన్యము వారి నతిజాగరూకతతో వెదకిరి. కాని యెుకరును కానరాకుండుటం జేసి యాశ్చర్యపడుచు తిరిగి వచ్చిరి. 37

జ్వాలాముఖున కాయోధు లెఱింగించిరి. శత్రుదుర్జయుడగు నాతడు యారాక్షసుల మాయనెఱింగి విస్మితుడై. 38

ఆ దేశవాసులగు సాధువుల నందరను పిలచి "మీరీదేశమును విడచి వెంటనే మరియొక దేశమున కేగుడు" అని పలికెను. 39

ఇట్లు వారితో బలికి గొప్ప ధనుస్సును తీసికొని దానియందు మంత్రాను సంధాన పూర్వకముగా నాగ్నేయాస్త్రమును సంధించెను. 40

పరమ భాస్వరమగు నాదివ్యాస్త్రము ప్రజ్వరిల్లెను. దానినుండి వేలకొలది మంటలు బయలు దేరెను. 41

సర్వ భూతములును శోకించి ఘోషించినవి. సాగరములు కలతపడెను. "వంచకులగు చోరులంతర్ధానమునొంది దాగియున్న 42

స్థలములకేగి, వారిని భస్మమొనరించుమ"ని యా యాగ్నే యాస్త్రమనుసంధించి విడచెను. 43

ఆ యస్త్రము భూమ్యాకాశములనిండిన జ్వాలా సముదాయముచే నిబిడమై చోరులు నివసించు పర్వతములను, దుర్గములను, అడవులను 44

యత్ర యత్ర చ తిష్ఠన్తి మాయినస్తే వనేచరాః ।
అదహత్తాని సర్వాణి స్థలాన్యన్యాని యాని చ ॥ 45

తే చ సర్వే దురాత్మానో దగ్ధకేశతనూరుహాః ।
తేషాం స్త్రియశ్చ బాలాశ్చ సర్వే దగ్ధాశ్చ వహ్నినా ॥ 46

బిలేభ్యః కన్దరేభ్యశ్చ నిష్పేతుః క్షత్రబాన్ధవాః।
వనం తదీయం తత్సర్వం భస్మీభూతశ్చ తత్క్షణాత్॥ 47

నిర్బీజం తత్కులం సర్వం దగ్ధమస్త్రస్య తేజసా ।
భస్మీకృత్య తు తాన్సర్వాన్ ప్రవివేశేషుధిం తదా ॥ 48

వృష్టిం సమానయామాస సద్యః శీతలకారిణీమ్ ।
'ఆప్లావయత తం దేవమాజగ్ముర్నిర్గతా జనాః ॥ 49

నిహతాః సర్వచోరాశ్చ తేజసా భవతః ప్రభో' ।
ఇతి విజ్ఞాపితస్తేన బలాధ్యక్షేణ స ప్రభుః ॥ 50

సన్తుష్టస్తత్ర తం దేశమాగత్య చ సుదర్శనః ।
తాని దుర్గాణి సర్వాణి స్థలీకృత్య వనాని చ ॥ 51

ప్రకాశాని తతశ్చక్రే దేశం ప్రహతమార్గకమ్ ।
తత్రత్యాన్ స్థాపయామాస సాధూన్ విప్రాదికానపి ॥ 52

స్థాపయిత్వా చ తద్దేశే ధర్మాధ్యక్షం దయాపరమ్ ।
వృష్టిశాల్యాదివృద్ధ్యా చ పోషయామాస దేశికాన్ ॥ 53

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
సుదర్శనసైన్యాసుర సైన్యయోః యుద్ధప్రశంసాదివర్ణనం నామ
చతుఃపఞ్చాశోఽధ్యాయః.





ప్రదేశములను వెదకి ఆ మాయావులున్న ఆయా ప్రదేశముల నన్నిటిని ఇతర స్థలముల నెన్నిటినో దహించి వేసెను. 45

ఆ దురాత్ములందరు తలవెంట్రుకలు ఒడలి వెంట్రుకలు కాల్చబడిన వారైరి. వారితోపాటు వారిస్త్రీలు, బాలురందరు వహ్నిచే దగ్ధులైరి. 46

బిలములనుండి, గుహలనుండి బయటపడిన రాజబంధువులు నశించిరి. క్షణంలో ఆ వనమంతా బూడిదైపోయింది. 47

అస్త్రతేజముచే వారికులమంతయు దహింపబడెను. అప్పుడట్లు వారినందరను దహించి ఆయస్త్రము మరల అంబుల పొదిలో ప్రవేశించెను. 48

సుదర్శనస్వామి వెంటనే చల్లబరచునట్టి వర్షమును రప్పించి యాదేశము నంతను తడిపించి వైచెను. మున్ను దేశమునువిడచి వెళ్ళిన జనులందరు మరల వచ్చిజేరిరి.

సుదర్శనరాజా! మీ తేజస్సువలన చోరులందరు వధింపబడిరి. అని సేనాధ్యక్షుడు విన్నవించగా సుదర్శనుడు 50

మిక్కిలి సంతసించి యాదుర్గములను, వనములను చక్కని సురక్షిత స్థలములుగా నొనర్చి, 51

ప్రకాశించునట్లు జేసి, దేశమును నిష్కంటక మొనర్చి యచ్చట సాధువులను, బ్రాహ్మణులను మరల నివసించునట్లొనర్చెను. 52

దయాపరుడగునొకని ధర్మాధ్యక్షునిగానచట స్థాపించి దేశములో నుండు వారినందరను సమృద్ధమైన వర్షములు శాలిధాన్యాది పంటలతో పోషించెను. 53

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
సుదర్శన ఆసురసైన్య యుద్ధప్రశంస యనెడు
యేబది నాల్గవ అధ్యాయము.

# అథ పఞ్చపఞ్చాశోఽధ్యాయః

## సుదర్శనస్యాసురవధార్థం దక్షిణదిగ్గమనమ్

**శ్రీసూతః :-**

సుదర్శనో మహారాజః కృత్వా దేశమకణ్టకమ్ ।
తస్మాద్దేశాదపక్రమ్య భాగం దక్షిణమాయయౌ ॥ 1

ఆగత్య దక్షిణం దేశం ససైన్యః సపరిచ్ఛదః ।
వాదయామాస వాద్యాని నిస్సాణప్రముఖాని చ ॥ 2

తేన శబ్దేన మహతా దారితా ఇవ భూధరాః ।
మదమత్తగజైరశ్వైః సున్దరైః పర్వతోపమైః ॥ 3

అనేకైశ్చ వనం తత్ర చూర్ణితం హి సహస్రధా ।
విపినాని ప్రకాశాని కృతాని గిరయస్తథా ॥ 4

వనదుర్గాణి తైః సర్వైః సుగమాని కృతాని వై ।
తత్ర దైత్యాంశసమ్భూతాః శూరాః శూద్రకులోద్భవాః ॥ 5

అఙ్కో పఙ్కః పులిన్దశ్చ బిడాలో వాలుకస్తథా ।
ఏతే శూరాః ప్రధానాశ్చ పఞ్చైతే పఞ్చపాపినః ॥ 6

బాధన్తే స్మ ద్విజాన్ నిత్యం క్షేత్రవిత్తాపహారతః ।
యోగనిష్ఠాన్ తపోనిష్ఠాన్ యజ్ఞకర్మసు నిష్ఠితాన్ ॥ 7

పీడయన్తి స్మ బాలాంశ్చ స్త్రియో వృద్ధాంశ్చ నిత్యశః ।
అగ్నిహోత్రాణి వేదాశ్చ యజ్ఞాశ్చోత్సవ ఏవ చ ॥ 8

ఆచారా వైదికాస్తత్ర ప్రావర్తన్త న చ క్వచిత్ ।
పీడ్యమానాః సదా చోరైః పఞ్చభిః ప్రాణినో భృశమ్ ॥ 9





# ఏబది యైదవ అధ్యాయము

## సుదర్శనము రాక్షససంహారమునకై దక్షిణదిక్కున కేగుట

**శ్రీసూతుడు :-**

సుదర్శన మహారాజు దేశమును నిష్కంటకముగా నొనర్చి యాదేశము నుండి వెడలి, దక్షిణదిక్కున కరిగెను. 1

సైన్యముతోను, సకల పరివారముతోను, దక్షిణదేశమున కేతెంచి భేర్యాది వాద్యముల మ్రోగించెను. 2

ఆ ధ్వనిచే పర్వతములు బ్రద్దలుచేయబడినట్లాయెను. మత్తమాతంగ ముల చేతను, పర్వతములవంటి అనేక గుఱ్ఱములచేతను, 3

వనమంతయు వేయివిధములుగా చూర్ణము చేయబడెను. అడవులు కొండలు ఈ పరివార ప్రకాశముచే కాంతివంతము లైనవి. 4

వనదుర్గములన్నియు రాజబాటలుగా నొనర్పబడెను. అచ్చట దైత్యాంశ సంభూతులును, శూరులును, 5

అంక, పంక, పుళింద, బిడాల వాలుక నామములతో శూద్రు లైదుగురు పాపాత్ములు, శూరులుండిరి. 6

వారు బ్రాహ్మణులను బాధించియు, భూములను, ధనములను హరించియు, యోగనిష్ఠులను, తపోనిష్ఠులను, యజ్ఞనిష్ఠులను బాధించుచుండిరి. 7

బాలురను, స్త్రీలను వృద్ధులను బాధించుచుండిరి. అగ్నిహోత్రములు, వేదములు, యజ్ఞములు, ఉత్సవములు, 8

వైదికాచారములనునని యచట జరుగకుండెను. ఈ యైదుగురు దొంగల చేతను అచటిప్రాణులు మిక్కిలి పీడింపబడు చుండిరి. 9

క్షుద్రాశ్చ బహవశ్చాసన్ ప్రాణిపీడాకరా అపి ।
తే సర్వే సహసా తత్ర విచార్య చ పునః పునః ॥ 10

సుదర్శనం చ రాజానం జ్ఞాత్వా తత్ర సమాగతమ్ ।
'సర్వైః సమ్భూయ యోద్ధవ్యం నాన్యథా గతిరస్తి నః ॥ 11

రాజా సుదర్శనో నామ సహస్రభుజమణ్డితః ।
విక్రమే స చ రాజా తు సహస్రకిరణోపమః ॥ 12

యత్ర యత్ర స వై రాజా క్రుద్ధః పశ్యతి సత్వరమ్ ।
తత్తత్సర్వఞ్చ సహసా దగ్ధం కిల భవిష్యతి ॥ 13

అతః సర్వే వయం చోరాః సావధానాశ్చ సర్వదా ।
యోత్స్యామ'ఇతి నిశ్చిత్య తేఽథ సమ్భూయ దస్యవః॥ 14

పరిఘాన్పట్టసాన్ప్రాసాన్ శక్తిశూలపరశ్వధాన్ ।
ధనూంషి చ సబాణాని ఖడ్గాంశ్చ విపులాన్ శుభాన్ ॥ 15

ప్రగృహ్య పరమక్రుద్ధా వరదానబలోద్ధతాః ।
విచిత్రవాససః సర్వే వివిధాః శస్త్రపాణయః ॥ 16

నిర్యయుర్మదమత్తాశ్చ చలన్త ఇవ పర్వతా ।
తే యుద్ధకుశలాః శూరాః తోమరాఙ్కుశపాణయః॥ 17

అన్యే లక్షణసంయుక్తా వరచర్మాసిపాణయః ।
'అహమేవ వధిష్యామి సర్వా' నితి బలోద్ధతాః ॥ 18

తత్ర సర్వే సమాజగ్ముః యుద్ధార్థం యమచోదితాః ।
సుదర్శనోఽపి తాన్ దృష్ట్వా క్రుద్ధో నాగ ఇవ శ్వసన్ ॥ 19





క్షుద్రులును, ప్రాణులను హింసించువారును అచట ఇంకను చాలమంది యుండిరి. వారందఱును 10

అచ్చటకు సుదర్శనుడనురాజు వచ్చెనని విని యెఱింగి మరల మరల చక్కగా నాలోచించి మనమందరము కలసియే యాతని నెదుర్కొనవలెను. మనకు వేరు గతిలేదు. 11

సుదర్శన మహారాజునకు వేయి భుజములుకలవు. పరాక్రమమున సూర్య ప్రచండతేజుడు. 12

ఆతడే ప్రదేశమును కోపముతో వీక్షించునో యది యంతయు వెంటనే భస్మమగును. 13

కావున మన దొంగల మందరము సావధానముగానుండి యుద్ధము నాచరింతమని తలంచి, వారందరేకీభవించి, 14

పరిఘములు, పట్టసములు, ప్రాసలు, శక్తులు, శూలములు, పరశ్వధములు, బాణములతో సహా ధనుస్సులు, శోభస్కరములైన పెద్ద ఖడ్గములను 15

పట్టుకొని మహాకోపంతో, వరదాన బలంతో గర్వితులైన వారంతా విచిత్రవస్త్రములను ధరించి బహువిధములైన వారంతా విచిత్ర వస్త్రములను ధరించి బహువిధములైన అస్త్రశస్త్రములను చేతిలో పట్టుకొని 16

మదమత్తులై కదులుచున్న పర్వతములవలె యుద్ధమునకేగిరి. శూరులు, యుద్ధ కుశలురు అయిన వారు తోమరములు, అంకుశములను చేతిలో ధరించిరి. 17

మరికొందరు లక్షణ సంయుక్తులై చర్మములను, ఖడ్గములను చేతిలో ధరించి "నేనొక్కడనే శత్రువులందరినీ చంపగలను" అని బలగర్వితులైరి. 18

యమధర్మరాజుచే ప్రేరేపింపబడినవారై యుద్ధరంగమున కందరు వచ్చిరి. సుదర్శనుడు వారినిగాంచినంతనే కోపించిన నాగుబాము వలె బుసలు కొట్టుచు 19

స్ఫులిఙ్గాక్షం బలాధ్యక్షం జ్వాలాకేశం మహాసటమ్ ।
కాలాన్తకం రణఘ్నఞ్చ పఞ్చ సృష్ట్వా తు మానసాన్ ॥ 20

ససైన్యాన్ ప్రేషయామాస చోరాణాం నిగ్రహే తథా ।
నిర్యయుస్తే రథైరశ్వైః నాగానీకైః సుసంవృతాః ॥ 21

పరిఘాన్ పట్టసాంశ్చైవ శూలఖడ్గపరశ్వధాన్ ।
గృహీత్వా వివిశుర్యుద్ధభూమిం జ్వలితకుణ్డలాః ॥ 22

చిక్షిపుర్దుష్టచోరేషు బాణాన్ ప్రాణహరాన్ రణే।
తే గదాభిర్విచిత్రాభిః ప్రాసైః ఖడ్గైః పరశ్వధైః ॥ 23

అన్యోన్యం సమరే జఘ్నుః అస్త్రైః శస్త్రైశ్చ యోధకాః ।
ఏవం ప్రవృతే సంగ్రామే నిర్ధూతం సుమహద్రజః ॥ 24

దుష్టానాం దైత్యజాతానాం శాన్తం శోణితవిస్రవైః ।
రథమాతఙ్గకూలాశ్చ హయమత్స్యా ధ్వజద్రుమాః ॥ 25

శరీరసఙ్ఘాతవహా సుస్రువూ రక్తనిమ్నగాః ।
స్ఫులిఙ్గాక్షో బలాధ్యక్షః శరైరఙ్కం జఘాన చ ॥ 26

వఙ్కం జఘాన సమరే జ్వాలాకేశః శితైః శరైః ।
మహాసటః పులిన్దఞ్చ జఘాన సమరే శరైః ॥ 27

కాలాన్తకో బిడాలఞ్చ వాలుకం రణహా యుధి ।
జఘాన సమరే క్రూరైః శరైరాశీవిషోపమైః ॥ 28

తతః సుదర్శనో రాజా హయశీర్షం మహాశరమ్ ।
'అన్తర్ధానం గతా యత్ర తిష్ఠన్తి గిరిసానుషు ॥ 29

ప్రాణిపీడాకరా యే తు యే తు దైత్యాంశసమ్భవాః ।
యత్ర కుత్ర చ తిష్ఠన్తి తాన్ జ' హీతి సుదారుణమ్ ॥ 30



సేనానాయకులనుగా స్ఫులింగాక్షుని, జ్వాలకేశుని, మహాసటుని, కాలాంతకుని, రణఘ్నుని (సంకల్ప మాత్రమున సృజించి) 20

సైన్యముతో గూడ దొంగలను సంహరించుటకు పంపెను. వారు రథాశ్వ గజయూధ సమేతులై వెడలిరి. 21

పరిఘములు, పట్టసములు శూలములు, ఖడ్గములు, పరశ్వధ ములు తీసుకొని, కుండలములు ప్రకాశిస్తుండగా వారందరు యుద్ధభూమిలో ప్రవేశించిరి. 22

ఆ యుద్ధంలో వారు దుష్టులైన చోరులపైకి ప్రాణములను పోగొట్టే బాణములను చేదిరి. 23

యుద్ధమున నిరుపక్షముల వారొకరినొకరు కొట్టుకొనిరి. సేనానాయకుడైన స్ఫులింగాక్షుడు అంకుడను వానిని సంహరించెను. 24

ఆ దుష్ట రాక్షసులయొక్క రక్తము ఏరులై ప్రవహించింది. రథాలు, ఏనుగులు, ఒడ్డులుగా, అశ్వములే చేపలుగా ధ్వజములే వృక్షములుగా 25

కుప్పలుగా పడిన శరీరాలనుండి కారే రక్తమే నీరుగా ప్రవహిం చింది. అప్పుడు సేనాధిపతియైన స్ఫులింగాక్షుడు బాణాలతో అర్కుని చంపెను. 26

జ్వాలాకేశుడు పంకుడను వానిని వాడిశరములచేతను, మహాసటుడు బాణములతో పుళిందుని చంపివేసెను. 27

కాలాంతకుడు బిడాలుని, వాలుకుని రణఘ్నుడును సర్పముల వంటి తీక్ష్ణ శరములచే సంహరించెను. 28

అనంతరము సుదర్శనుడు హయశీర్షమను మహాశరమును "అంతర్ధానమును చెంది 'గిరిచరియలయందు దాగియుండి, 29

ప్రాణులను హింసించుచు, రాక్షసాంశ సంభూతులగు వారినందర నెక్కడున్నను సరియే సంహరింపు, మని 30

సన్ధాయ ధనుషి క్షిప్రం విససర్జ మహాప్రభుః ।
తదస్త్రనిర్గమధ్వానైః భగ్నం సైన్యం దురాత్మనామ్ ॥ 31

దైత్యానశ్వాన్ ఖరానుష్ట్రాన్ రథాన్ యుద్ధసమాగతాన్।
ద్విధా చకార సమరే హయశీర్షం మహాశరః ॥ 32

వనేషు గిరిదుర్గేషు గ్రామే వా పత్తనేఽపి వా।
యత్ర యత్ర దురాత్మానః తే సర్వే చ ద్విధా కృతాః॥ 33

తజ్జాతీయాశ్చ శిశవః తేషాం దారాశ్చ బాలికాః ।
ద్విధా కృతాశ్చ తే సర్వే చిత్రమస్త్రస్య తేజసా॥ 34

తద్దృష్ట్వా దేవతాస్సర్వా దేశీయాశ్చ జనా అపి।
విస్మయః పరమం జగ్ముః కిమిదం చేతి తేజసా॥ 35

ఛిన్నం భిన్నం శరైర్దగ్ధం ప్రభగ్నం శరపీడితమ్ ।
బలం సర్వన్తు దుష్టానాం దదృశే రణభూమిషు ॥ 36

దేశబాధకదుష్టేషు న కశ్చిద్దదృశే తదా।
జలదుర్గం గిరౌ దుర్గం వనదుర్గం తథైవ చ॥ 37

స్థలదుర్గఞ్చ యశ్చాన్యో నివాసో దుష్టదేహినామ్ ।
తత్తత్సర్వం మహారాజో భగ్నం కృత్వా మహాగజైః॥ 38

కృత్వా ప్రకాశం తం దేశం కృత్వా ప్రహతమార్గకమ్ ।
మహామార్గఞ్చ సర్వత్ర కృత్వా నిహతకణ్టకమ్ ॥ 39

విప్రక్షత్రాదికాన్ సాధూన్ అన్యానపి జనాన్ బహూన్ ।
స్వే స్వే ధర్మే నియుజ్యైవ స్థాపయామాస వై సుఖమ్॥ 40





ధనుస్సునందు సంధించి వెంటనే విడచెను. ఆ యస్త్రమునుండి వెలువడిన ధ్వనులచేతనే దురాత్ముల సైన్యము నశింప చేయబడెను. 31

ఆ యుద్ధంలో హయశీర్షమనే మహాశరము భయంకరమైన ధ్వనితో వెళ్ళి, యుద్ధానికి వచ్చిన దైత్యులను, వారి అశ్వములను, గాడిదలను, ఒంటెలను, రథములను రెండుగా చీల్చివేసింది. 32

వనములయందు 'గిరిదుర్గములయందు, గ్రామములయందు, పట్టణముల యందున్న దురాత్ములందరు నశింప చేయబడిరి. 33

ఆ అస్త్రశక్తిచేత అసురజాతికి సంబంధించిన వారి పిల్లలు, భార్యలు, బిడ్డలు అందరూ రెండుగా ఖండించబడిరి. ఆ అస్త్రశక్తి మహాశ్చర్యముగా నుండెను. 34

ఆ అస్త్రతేజస్సును చూచి సర్వదేవతలు, పరిసరప్రాంత ప్రజలు, 'ఏమి ఈ శక్తి? అని మహాశ్చర్యము చెందిరి. 35

యుద్ధభూమియందు దుష్టరాక్షసుల బలమంతయు ఛిన్నాభిన్నమై, సుదర్శన ప్రభుసేన యొక్క బాణములతో దగ్ధమై, భగ్నమై, పీడింపబడినట్లు గోచరించింది. 36

అపుడు దేశమునకరిష్ట మొనరించు వారొకరును కానరైరి. ఆ దుర్మార్గుల యొక్క జలదుర్గ, గిరిదుర్గ, వనదుర్గములునూ, 37

స్థలదుర్గాది నివాసములేవేవి యున్నవో యవి యన్నియు మహాగజమాధములచే భగ్నము గావించి 38

సుదర్శనుడు నిష్కంటకమొనర్చి నలగిన దారులను, రాజమార్గములనంతట నేర్పరచి, 39

బ్రాహ్మణులు, క్షత్రియులు, సాధువులు మొదలగువారిని, బహుజనులను తమ తమ ధర్మములందు నియమించి సుఖముగా ఉండునట్లు వ్యవస్థ నేర్పరచెను. 40

నీరోగాశ్చ జనాః సర్వే కామక్రోధపరాఙ్ముఖాః ।
వేదశాస్త్రపరాః సర్వే సర్వే యజ్ఞైః సునిష్ఠితాః॥ 41

కాలే వర్షన్తు మేఘాశ్చ ఫలన్తు చ మహీరుహాః ।
సమృద్ధాని చ సస్యాని సన్తు నః శాసనా దితి॥ 42

అనుగృహ్య చ తాన్సర్వాన్ తస్థౌ తద్దేశవాసినః ।
వవృధే వేఙ్కటాధీశ కరపఙ్కజభానుమాన్ ॥ 43

తత్ర దేవాః సమాగత్య స్తుత్వా దేవం హరిం ప్రభుమ్ ।
వవర్షుః పుష్పవర్షాణి గన్ధర్వాశ్చ జగుః కలమ్॥ 44

ఇదానీమత్ర వసతాం లబ్ధం బ్రాహ్మణ్యముత్తమమ్ ।
ప్రసాదాద్భవతః సోఽయం కృతో దేశః సుఖీ ప్రభో॥ 45

ఇదానీం పశ్చిమే భాగే కిఞ్చిత్కార్యం భవిష్యతి ।
ఇతి విజ్ఞాప్య తే సర్వే దివం జగ్ముర్యథాగతమ్॥ 46

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే సుదర్శనస్యాసుర వధార్థం దక్షిణదిగ్గమనాదివర్ణనం నామ పఞ్చ పఞ్చాశోఽధ్యాయః.

## అథ షట్పఞ్చాశోఽధ్యాయః

### వరుణదిశ్యసురసుదర్శనసేనాయుద్ధప్రశంసా

శ్రీసూతః :-

రాజా సుదర్శనః శ్రీమాన్ ప్రతాపహతకణ్టకః ।
దక్షిణాం దిశమాసాద్య కృత్వా నిర్బాధమేవ తామ్॥ 1





జనులందరారోగ్యవంతులు, కామక్రోధములు లేనివారు, వేదశాస్త్ర నిరతులు యజ్ఞనిష్ఠులునై సుఖముగ నుండిరి. 41

అంత సుదర్శనుడు “మేఘములు సకాలమున వర్షించును గాక! వృక్షములు ఫలించును గాక! సస్యములు సమృద్ధములై యుండును గాక ఇది నాయాజ్ఞ” యని 42

ఆ దేశవాసులందరిని అభివృద్ధిచెందునట్లు అనుగ్రహించి, కృతకృత్యుడై తన ప్రభువైన శ్రీవేంకటాధీశుని కరకమలముల నలంకరించెను. 43

దేవతలచటి కేతెంచి పుష్పవర్షములను కురిపించిరి. హరిని స్తుతించిరి, గంధర్వులు మధురముగా పాడిరి. 44

ప్రభూ! ఇపుడిచ్చట నివసించు వారికి నీ దయవలన బ్రాహ్మణత్వమబ్బినది. దేశము సుఖవంతముగా జేయబడినది. 45

ఇపుడిక పశ్చిమ దిగ్భాగమున జరుగవలసిన కొంచెమంత రక్షణ యున్నది. అని పలికిన వారందరు వచ్చిన త్రోవన వెడలిపోయిరి. 46

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున సుదర్శనుడు అమాసురవధకై దక్షిణదిక్కునకేగుట యనెడు యేబదియైదవ యధ్యాయము.

## ఏబది యారవ అధ్యాయము

### వరుణుని దిక్కున అసుర సుదర్శన సేనాయుద్ధ ప్రశంస

శ్రీసూతుడు:-

సుదర్శన మహారాజు పరాక్రమముచే దక్షిణదిశను నిష్కంటక మొనర్చి శాంతియుతముగ నెలకొల్పి 1

దేశస్య రక్షణార్థాయ కఞ్చిన్నృపవరం తదా ।
ధర్మాత్మానం ప్రతిష్ఠాప్య ప్రతస్థే పశ్చిమాం దిశమ్॥ 2

శతం శతసహస్రాణి భేరీణాం వ్యనదంస్తదా ।
పతాకినో గజాస్తత్ర ధ్వజయుక్తాశ్చ వాజినః ॥ 3

మత్తేభాః కలభాశ్చైవ తథా గమ్భీరవేదినః ।
శస్త్రవర్మాయుధోపేతాః సన్నద్ధా యుద్ధకారణాత్॥ 4

ఘోటాశ్చ ద్వీపసమ్భూతా వాయువేగాస్తథాఽపరే ।
వర్మాస్త్రశస్త్రసమ్భిన్నా నిర్యయుశ్చ సహస్రశః॥ 5

శతాశ్వస్త్రిశతాశ్వాశ్చ సహస్రాశ్వాశ్చ యూథశః।
సర్వాయుధైశ్చ సమ్పూర్ణాః పతాకాలఙ్కృతాస్తథా ॥ 6

విమానానీవ సిద్ధానాం శతశోఽథ సహస్రశః ।
స్యన్దనాని విచిత్రాణి నిర్యయుర్భాస్వరాణి చ ॥ 7

ఉద్యతాయుధనిస్త్రింశాః తథోద్యతపరశ్వధాః ।
ఉద్యతాసిగదాశూలాః తథోద్యతకరాయుధాః ॥ 8

అట్టహాసాన్ విముఞ్చన్తో నిర్యయుశ్చ పదాతయః ।
మధ్యే రరాజ రాజాఽసౌ సహస్రభుజమణ్డితః ॥ 9

నిదాఘే ప్రతపన్ సూర్యః సహస్రాంశురివాఽబభౌ ।
తత్రాఽసీత్పశ్చిమే భాగే వేఙ్కటాద్రేరదూరతః ॥ 10

కాననం పర్వతాకీర్ణం సింహవ్యాఘ్రనిషేవితమ్ ।
మాతఙ్గైర్నర్దమానైశ్చ వరాహమహిషైస్తథా॥ 11





దేశరక్షణకై యొక ధర్మాత్ముడగు రాజును ప్రతిష్ఠించి పశ్చిమ దిక్కునకు బయలుదేరెను. 2

వేలకొలది భేరీ నినాదములు మ్రోగెను. పతాకములచే నలంక రించబడిన యేనుగులు ధ్వజాలంకృతములగు గుఱ్ఱములు. 3

మత్తేభములు గంభీరము నెఱుంగు ఏనుగు గున్నలు, శస్త్రకవచాయుధాలంకృతములై యుద్ధమునకు సన్నద్ధమాయెను. 4

ద్వీప సంభూతములగు గుఱ్ఱములు వాయువేగము కలవి. కవచఅస్త్రశస్త్ర సంపన్నములై వేలకొలది పయనమాయెను. 5

నూరు గుఱ్ఱములు, మూడువందల గుఱ్ఱములు, వేయిగుఱ్ఱములు ఒక్కొక్క గుంపుగా సర్వాయుధములతో సంపూర్ణులై, ధ్వజములతో అలంకరింపబడినవారై వెడలిరి. 6

సిద్ధుల విమానముల వలె వందలకొలది వేలకొలది ప్రకాశించు విచిత్ర రథములు బయలుదేరెను. 7

ఖడ్గములు, పరశువులు, ఇతర ఆయుధములు పట్టుకొని, ఖడ్గములు, గదలు, శూలములు, చేతులతో ధరించి, 8

కాల్బలములు అట్టహాసములు చేయుచు బయలుదేరినవి. ఆ సేనామధ్యంలో వేయిభుజములతో శోభిల్లుతున్న సుదర్శన మహారాజు ప్రకాశించెను. 9

ఆయన మండువేసవిలో ప్రపంచాన్ని తపింపజేసే సహస్రకిరణుడైన సూర్యునివలె వెలుగొందెను. అక్కడ వేంకటాద్రికి పడమటదిక్కున దగ్గరలోనే ఒక అడవి ఉన్నది. 10

అది పర్వతములలో వ్యాప్తమైనది, సింహములు పెద్దపులులతో సేవించబడుచున్నది. నర్తిస్తున్న ఏనుగులు, వరాహములు, మహిషములతో కూడియున్నది. 11

వృకభల్లూకంయుక్తం తస్మిన్ మహతి కాననే ।
దైత్యాంశః కశ్చిదుత్పన్నః కిరాతః పర్వతోపమః ॥ 12

నామ్నా కాననకర్తా చ రిపుఘ్నస్య సుతో బలీ ।
స తు శమ్భుం సముద్దిశ్య వ్రతచర్యాపరోఽభవత్ ॥ 13

యక్షరాక్షససిద్ధానాం మనుష్యాణాం మహాత్మనామ్ ।
దుర్జయత్వమసావిచ్ఛన్ సాహసీ తు కదాచన॥ 14

క్రతుధ్వంసకరం రుద్రం ధ్యాత్వా చ ధృతిమాన్ నర ।
ఖడ్గమాదాయ చిచ్ఛేద స్వశిరః పుష్పసమృతమ్ ॥ 15

అలఙ్కృతఞ్చ గన్ధాద్యైః శమ్భవేఽర్పయితుం తదా ।
ప్రసాదాత్తత్క్షణాద్రుద్రో జీవయిత్వా చ తం పునః ॥ 16

దదౌ చ తదభిప్రేతం లబ్ధ్వా సాదరముత్తమమ్ ।
వనకర్తా సమాగత్య వనే తస్మిన్ దురాసదమ్॥ 17

స్థానం దుర్గం పరాభేద్యమధిష్ఠాయ మహాబలః ।
అనేక శతసాహస్రైరనీకైః పరివారితః ॥ 18

లోకానుత్సాదయామాస వరదానబలోద్ధతః
చుక్రుశుః పీడితాః సర్వే విప్రాద్యాః ప్రాణినస్తదా ॥ 19

స తు జ్ఞాత్వా దురాత్మా చ సుదర్శనమహానృపమ్
నృప ఇత్యేవ తం మత్వా నిర్జగామ రణాయ సః ॥ 20

ఏకామక్షౌహిణీం సేనాం గృహీత్వా సశరాసనః ।
సన్నద్ధః కవచీ ఖడ్గీ దణ్డీ పరబలార్దనః ॥ 21





తోడేళ్ళు యెలుగుబంటులతో కూడిన నాభయంకరారణ్యమున పర్వత సమానుడగు నొక కిరాతుడు రాక్షసాంశమున జనించెను. 12

ఆతనిపేరు కాననకర్త. ఆతని తండ్రి రిపుఘ్నుడు. ఆతడు రుద్రుని గూర్చి వ్రతము నాచరించెను. 13

ఆ సాహసియగు దుష్టుడు యక్షరాక్షస సిద్ధమనుష్యులచే చావు లేనట్టి వరమును కోరుచు 14

ఆ ధైర్యవంతుడు దక్షుని యాగమును ధ్వంసమొనరించిన రుద్రుని ధ్యానించి పువ్వులచే నలంకరించబడిన తన శిరమును ఖడ్గమును తీసుకుని ఖండించుకొనెను. 15

గన్ధాదులచే నలంకరించబడిన స్వశిరమును రుద్రార్పణముగా ఛేదించుకొనెను. రుద్రుడు తన యనుగ్రహమున వెంటనే యాతని నుజ్జీవింపజేసి 16

యాతని కభీప్సిత వరము నొసంగెను. కాననకర్త వరమును సాదరముగా పొంది యా వనమున దుర్గమమును 17

శత్రువుల కభేద్యమునునగు దుర్గమును నిర్మించుకుని యనేక వేల సైన్యముతో కూడి 18

వరదాన బలముచే గర్వితుడై లోకులను బాధింపదొడంగెను. బ్రాహ్మణాదులందరు పీడింపబడి దుఃఖించిరి. 19

అతడు సుదర్శనుని లోకములోని సామాన్య రాజులవలెనే తలంచి యుద్ధమున కేతెంచెను. 20

ఒక అక్షౌహిణీసేనను వెంటనిడుకొని, ధనుర్బాణములు తీసుకొని, కవచము, ఖడ్గము, దండము మొదలగు ఆయుధములు ధరించి శత్రుసేనను సంహరించాలనే ఉత్సాహముతో ఆవనకర్త 21

రథమారుహ్య సజ్జశ్చ సర్వశస్త్రాస్త్రభూషితః ।
యయుశ్చ తస్య పురతస్తురగాశ్చ మహాగజాః ॥ 22

పదాతయశ్చ సరథా యయుః శస్త్రాస్త్రపాణయః ।
ప్రావర్తత మహద్యుద్ధం సేనయో రుభయోరపి ॥ 23

శస్త్రైరస్త్రైః శితైర్బాణైః భిణ్డిపాలైః పరశ్వధైః ।
కున్తతోమరచక్రైశ్చ పరిఘైః పట్టసైః సితైః ॥ 24

శక్తితోమరశూలైశ్చ గజచర్మాసిసాధనైః ।
శతఘ్నీపరిఘాభిశ్చ చిత్రైరన్యైశ్చ సాధనైః ॥ 25

అన్యోన్యఞ్చ యథాపూర్వం దేవదానవరాజయోః ।
సుదర్శనభటాశ్చాపి నిజఘ్నుస్తాన్ కిరాతకాన్ ॥ 26

వివిధాయుధహస్తాశ్చ శూలముద్గరపాణయః ।
గదాభిః పట్టసైర్దణ్డైః ఆయసైర్ముసలైర్భృశమ్ ॥ 27

పరిఘైర్భిణ్డిపాలైశ్చ భల్లైః ప్రాసైః పరశ్వధైః ।
రథైః కవచినస్త్వన్యే ధ్వజైశ్చ సమలఙ్కృతైః ॥ 28

హిరణ్యజాలవిహితైః ఖరైశ్చ వివిధాననైః ।
హయైః పరమశీఘ్రైశ్చ గజేన్ద్రైశ్చ మదోత్కటైః ॥ 29

సుదర్శనభటాంశ్చాపి నిర్జఘ్నుస్తే కిరాతకాః ।
తైర్గదాభిశ్చ భీమాభిః పట్టసైః కూటముద్గరైః ॥ 30

ఘోరైశ్చ పరిఘైశ్చిత్రైః త్రిశూలైరపి సంశితైః ।
విదార్యమాణాస్తే శూలా నిపేతుర్భువి సంయుగే ॥ 31





రథాన్ని అధిరోహించి, ధనుస్సునెక్కుపెట్టి, సర్వాశస్త్రాస్త్రములతో శోభితుడై యుద్ధానికి బయలుదేరెను. అతనిముందు గుఱ్ఱములు, ఏనుగులు, 22

పదాతిదళము, రథికులు, అస్త్రశస్త్రములు ధరించి వెడలిరి. అప్పుడు ఇరుసైన్యముల మధ్య ఘోరయుద్ధము జరిగినది. 23

శస్త్రములు, అస్త్రములు, వాడిబాణములు, భిండిపాలములు, పరశ్వధములు, కుంతములు, తోమరములు, చక్రములు, పరిఘములు, పట్టసములు, 24

శక్తులు, శూలములు, గజచర్మములు, ఖడ్గములు, శతఘ్నులు, పరిఘలు మొదలైన చిత్రవిచిత్రములైన ఆయుధములతో 25

పూర్వం దేవదానవ సంగ్రామమువలె ఆ ఉభయసేనలమధ్య పరస్పరం భయంకరయుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో సుదర్శనుని భటులు కిరాతకులను చంపిరి. 26

అనేకములైన ఆయుధములను, శూలములను, ముద్గరములను చేతబట్టి, గదల, పట్టసములు, దండములు, ఆయసములు, ముసలములు, 27

పరిఘములు, భిండిపాలములు, బల్లెములు, ప్రాసములు, పరశ్వధములు, రథములు, కవచములు ధరించి కొందరు, ధ్వజములతో అలంకరింపబడి మరికొందరు 28

బంగారుమాలలచే అలంకరింపబడి, బహుముఖములుగల గాడిదలతోను, అతివేగముగా వెళ్ళే గుఱ్ఱములతోను, మదించిన ఏనుగులతోను, 29

ఆ కిరాతకసేనలు సుదర్శనమహరాజు భటులను కొందరిని చంపిరి. సుదర్శన మహారాజుసేనలు వారిని భయంకరమైన గదలతోను, పట్టసములతోను, ముద్గరములతోను, 30

భయంకరములైన పరిఘలతోను, త్రిశూలములతోను కొట్టబడి ఛిన్నాభిన్నమైన వారంతా యుద్ధభూమిలో పడిపోయారు. 31

అమర్షాజ్జనితోద్ధర్షాః చక్రుః కర్మాణ్యభీతవత్ ।
శరనిర్భిన్నగాత్రాస్తే శూలనిర్భిన్నదేహినః ॥ 32

మమన్థుర్దుష్టచోరాంశ్చ నామాని చ బభాషిరే ।
తద్బభూవాద్భుతం ఘోరం యుద్ధం సైన్యద్వయస్య చ ॥ 33

వవర్షూ రుధిరం కేచిత్ ముఖైస్తే వనవాసినః ।
పార్శ్వేషు దారితాః కేచిత్ కేచిద్ధస్తేషు దారితాః॥ 34

పట్టసై శ్చూర్ణితాః కేచిత్ ప్రాసైః కేచిద్విదారితాః ।
ధ్వజైర్నిపతితైర్నాగైః అశ్వైశ్చ వినిపాతితైః ॥ 35

రథైర్విమృదితాః కేచిత్ వ్యథితాః కాననే స్థితాః ।
ముద్గరైరాహతాః కేచిత్ పతితా ధరణీతలే ॥ 36

పరిఘైర్మథితాః కేచిత్ భిణ్డిపాలైశ్చ దారితాః ।
కేచిద్వినిహతా భూమౌ రుధిరార్ద్రా వనౌకసః ॥ 37

కేచిద్విత్రాసితా నష్టాః కేచిత్పార్శ్వేన శాయితాః ।
విభిన్నహృదయాః కేచిత్ త్రిశూలైర్దారితాః పరే ॥ 38

ఏవం విద్రావితం సైన్యం వనకర్తా విలోక్య తత్ ।
బభూవ క్రోధతామ్రాక్షః సేనాధ్యక్షమువాచ హ ॥ 39

'జ్వాలాపాతం మహాశూరం జహి త్వం గచ్ఛ శీఘ్రతః ।
ఇత్యాజ్ఞప్తస్తతస్తూర్ణం జ్వాలాపాతః ప్రతాపవాన్ ॥ 40

ధనుర్విస్ఫారయామాస రథస్థః కనకాఙ్గదః ।
సుదర్శనమహారాజః సేనాధ్యక్షం సృజన్ రుషా ॥ 41





ఆ అవమానం వలన కలిగిన రోషంతో శత్రువులకు ప్రతిక్రియ చేసిరి. శత్రుశరములతో చీల్చబడిన దేహములు గలవారు, శూలములతో గ్రుచ్చబడిన శరీరములు గలవారు. 32

దుష్టచోరులను మథించారు. వారి పేర్లను కూడా చెప్పారు. ఇరుసైన్యములమధ్య ఈ విధంగా ఘోరయుద్ధం అత్యద్భుతంగా జరిగింది. 33

ఆ యుద్ధంలో వనవాసులు కొందరు నోటరక్తము క్రక్కిరి. కొందరికి పార్శ్వములు, మరికొందరికి హస్తములు తెగిపోయినవి. 34

కొందరు పట్టసములచేత చూర్ణమైరి. మరికొందరు ప్రాసములచేత నరకబడిరి. పడిపోయిన ధ్వజములు, చంపబడిన ఏనుగులు, గుఱ్ఱములు, 35

రథముల క్రిందబడి కొందరు, అడవిలో మరికొందరు చని పోయిరి. ఇంకొందరు ముద్గరములచే కొట్టబడి నేలకొరిగిరి. 36

పరిఘలచే మథించబడి కొందరు, భిండి పాలములచే చీల్చబడి మరికొందరు వనవాసులు రక్తంతో తడిసి నేలకూలిరి. ఆతడు సుదర్శనుని లోకములోని సామాన్య రాజుల వలెనే తలంచి యుద్ధమున కేతెంచెను. 37

కొందరు భయపెట్టబడియు, చంపి కొందరొక ప్రక్కగా పరుండబెట్ట బడియు, కొందరు వక్షస్థలములయందు భేదింపబడియు కొందరు త్రిశూలములచే కొట్టబడియు(వనకర్తసైన్య మల్లకల్లోల మాయెను.) 38

ఈ విధముగా పారద్రోలబడిన సైన్యమును వనకర్త వీక్షించి క్రోధారుణిత నేత్రుడై సేనాధ్యక్షునితో నిట్లనియెను. 39

మహాశూరుడగు జ్వాలాపాతుడను సేనాపతితో నీవు తొందరగనేగి జయించుమ"ని యాజ్ఞాపించగా ప్రతాపవంతుడగు జ్వాలాపాతుడు 40

కనకాంగద భూషణుడై రథముననుండి ధనుష్టంకారమును గావించెను. సుదర్శన మహారాజు మహాక్రోధమున సేనాధ్యక్షుని సృజించి 41

బడబాముఖనామానం బడబానలవిక్రమమ్ ।
'జహి త్వం సమరే గచ్ఛ శత్రుసైన్యమశేషతః' ॥ 42

ఇత్యబ్రవీత్తతః సోఽపి నిర్గతః సరథస్తథా' ।
శార్ఙ్గమాదాయ సుమహత్ తస్మిన్ బాణాన్ యుయోజ చ॥ 43

ముమోచ చ తతః సైన్యే శరసఙ్ఘాన్ మహారథః ।
శతం సహస్రమయుతం నరాణాం బడబాననః ॥ 44

బాణేనైకేన సహసా నిజఘాన మహారథః ।
దశ వా వింశతిం వాఽపి త్రిశతం వా రథాన్ హయాన్ ॥ 45

గజానాం చ ఘటామేకాం ఏకేన శితపత్రిణా ।
జఘాన స మహాతేజాః కాలానలయమోపమః ॥ 46

బడబాపావకో యద్వత్ అమ్భాంసి గ్రసతే క్షణాత్।
తద్వత్సైన్యం పరం చక్రే భస్మసాత్ బడబాననః ॥ 47

ఏకామక్షౌహిణీం సేనాం సుదర్శనబలాగ్రణీః
ప్రాపయద్యమలోకం హి ముహూర్తద్వయమాత్రతః ॥ 48

నిశ్శేషం స్వబలం సర్వం హతమాలోక్య వేగతః ।
దివ్యమస్త్రఞ్చ సన్ధాయ 'తిష్ఠతి'ష్ఠేతి చ బ్రువన్ ॥ 49

ఆజగామ రథాచ్ఛీఘ్రం కిరాతో లఘువిక్రమః ।
సుదర్శనమహాకోపసఞ్జాతో బడబాననః ॥ 50

విష్ణుచక్రేణ తం ఘోరం జఘాన వనగోచరమ్ ।
హతే కిరాతరాజే తు తద్వనం నిర్మలం బభౌ ॥ 51

ఇతి వారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వరుణదిశ్య సురసుదర్శన
సేనాయుద్ధప్రశంసాదివర్ణనం నామ షట్పఞ్చాశోఽధ్యాయః





బడబాముఖుడను పేరుగల నాతనితో "నీవు సమరమున శత్రు సైన్యమును దావాగ్ని వలె నిశ్శేష మొనర్చుమ"ని యాజ్ఞాపించెను. 42

ఇట్లా జ్ఞాపించబడిన నాసైన్యాధ్యక్షుడు రథముపై నేగి శార్ఙ్గమును వింటి యందు బాణములను సంధించి 43

శత్రుసైన్యముపై విడచెను. నూర్లకొలది, వేలకొలది లక్షల కొలది శత్రు సైన్యమును

ఆ మహారథుడు ఒకే ఒక్క బాణంతో పది, ఇరువది, మూడువందల రథములను, గుఱ్ఱములను పడగొట్టెను. 45

ఒక గజయూథమును నొకే బాణముతో ప్రళయాగ్ని వలెను యమధర్మరాజు వలెను సంహరించెను. 46

బడబానలము ఒక్కక్షణంలో నీటిని పీల్చివేయునట్లు, బడబాననుడు (బడబాముఖుడు) శత్రుసైన్యమును క్షణకాలంలో నాశనం చేసెను. 47

సుదర్శన సేనాధ్యక్షుడు రెండుక్షణములలో నొకయక్షౌహిణీ సైన్యమును యమలోకమునకు పంపించెను. 48

కాననకర్త తన సైన్యమంతయు నిశ్శేషముగా నశించుటను గాంచి వేగముగా దివ్యాస్త్రమును సంధించి "ఆగుమాగు' మనుచు 49

అతిత్వరితముగా రథమునుండి వచ్చెను. సుదర్శనుని మహాకోపమున పుట్టిన బడబాననుడు 50

విష్ణుచక్రముతో నాతనిని వధించెను. కిరాతరాజు చనిపోయి నంతనే యావనము నిర్మల మాయెను. 51

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
వరుణదిక్కున సుదర్శనాసుర యుద్ధ ప్రశంసయను
యేబది యారవ అధ్యాయము

# అథ సప్తపఞ్చాశోఽ ధ్యాయః

## సుదర్శనస్యాసురవధార్థముత్తరదిగ్గమనమ్

శ్రీ సూతః :-

సుదర్శనమహారాజః సహస్రకిరణోపమః ।
తం దేశం హతదుష్టఞ్చ హతావగ్రహకణ్టకమ్ ॥ 1

కృత్వా సర్వాణి దుర్గాణి గిరిస్థలవనాని చ ।
వినిహత్య గజైరశ్వైః సర్వదిక్షు మహాపథమ్ ॥ 2

కృత్వా చ తత్ర మనుజాన్ స్థాపయిత్వా యథాసుఖమ్ ।
తద్దేశరక్షకం కఞ్చిత్ ధర్మిష్ఠం సత్యవాదినమ్॥ 3

నివేశ్య దేశమధ్యేచ జనానామన్త్ర్య సత్వరమ్ ।
ప్రతస్థే సబలస్తస్మాత్ దుష్టచోరజిగీషయా ॥ 4

తతశ్చోత్తర దిగ్భాగం సహస్రకిరణో యథా।
నీహార శోషణార్థాయ శ్రీమాన్ భుజసహస్రవాన్॥ 5

ప్రతాపవిక్రమాదిత్యః సుదర్శనమహాప్రభుః ।
శ్రీవేఙ్కటనగాధీశ దివ్యాజ్ఞాపరిపాలకః ॥ 6

పదాతయో గజాశ్వాశ్చ రథాశ్చ గిరిసన్నిభాః ।
యయురగ్రే చ వాద్యాని వాదయన్తి స్మ సర్వతః ॥ 7

తతః ప్రచోదితా భేర్యో మర్దలానక పుష్కరాః ।
హేమకోణహతాస్తీవ్రం బలానాం చాగ్రతస్తదా ॥ 8

వినేదుశ్చ మహాఘోషాః శఙ్ఖాః శతసహస్రశః ।
తడిద్భాస్కరకల్పాశ్చ ఖడ్గాః ప్రాసాశ్చ పట్టసాః ॥ 9





# ఏబది యేడవ అధ్యాయము

## సుదర్శనుడు అసురవధకై ఉత్తరదిశకేగుట

**శ్రీసూతుడు:**

సహస్ర కిరణుని వలె ప్రకాశించు సుదర్శన మహారాజు పశ్చిమదిశ రాజ్యమున దుష్టశిక్షణ గావించి నిష్కంటక మొనర్చి 1

దుర్గములను పర్వత ప్రదేశములను రాజబాటకలవిగా సమకూర్చి2

మనుజులను సుఖముగా నుండునట్లాచరించి, ధర్మతత్పరుడును, సత్యవాదియునగు నొకపురుషుని దేశరక్షకునిగా నియమించి, దేశమధ్యమున నుంచి 3

జనులనందరనుండి వీడ్కొని తన సైన్యముతో మిగిలిన దుష్టచోర శిక్షణకై బయలు దేరెను. 4

ఆ తరువాత సుదర్శన మహాప్రభువు వేయి భుజములు కలవాడై సహస్రకిరణుడైన సూర్యుడు మంచును పోగొట్టుటకు బయలుదేరునట్లు ఉత్తర దిక్కుకు బయలుదేరెను. 5

ప్రతాపవిక్రముడైన సుదర్శన మహాప్రభువు శ్రీవేంకటాచలాధీశుని దివ్యాజ్ఞా పరిపాలకుడు. 6

పదాతులు గజములు అశ్వములు పర్వతముల వంటి రథములు ముందుగా నేగెను. అంతటను వాయిద్యములు మ్రోగుచుండెను. 7

అంతట మర్దలములు, ఆనకములు పుష్కరములనే యుద్ధభేరీలను బంగారు కఱ్ఱలతో గట్టిగా కొడుతూ మ్రోగించారు. 8

గొప్ప శబ్దముచేసే లక్షలాది శంఖములు పూరింపగా ఆ శంఖనాదము మహాఘోష అయ్యెను. మెరపుతీగవలెను, సూర్యుని వలెను ప్రకాశించే పదునైన ఖడ్గములు, ప్రాసములు, పట్టసములు 9

బుభుస్తస్మిన్ మహాసైన్యే యథా మేఘేషు విద్యుతః ।
ఉత్తరే వేఙ్కటాద్రేస్తు భాగే కశ్చిన్మహాసురః ॥ 10

భేరుణ్డో నామ దైత్యానాం ప్రవరో బలదర్పితః ।
బ్రహ్మణాऽ సీత్పురా దత్తవరః పర్వత సన్ని భః॥ 11

స తు తత్ర నివాసఞ్చ కృత్వా తు బహుభిర్వృతః ।
వేఙ్కటాద్రౌ తదన్యస్మిన్ గిరౌ వా కాననేऽపి వా ॥ 12

తపాంసి కుర్వతాం విఘ్నం కుర్వన్ ప్రాణిభయఙ్కరః ।
గ్రామే వా పత్తనే వాऽపి స్థితాన్ విప్రాద్రిమానుషాన్ ॥ 13

బబాధే సతతం తీక్ష్ణం తేన దేశః ప్రపీడితః ।
కామ్భోజా యవనాశ్చాపి మ్లేచ్ఛాః సఙ్కరజాతిజాః ॥ 14

భేరుణ్డస్య బలోద్రిక్తాః తత్రాऽసన్ ప్రాణిపీడకాః ।
తే సర్వే పాపకర్మాణః సమ్భూయ ముసలాయుధాః ॥ 15

భేరుణ్డమగ్రతః కృత్వా సరథాశ్వగజాస్తదా ।
యుద్ధార్థమాగతం జ్ఞాత్వా రాజానఞ్చ సుదర్శనమ్॥ 16

యుద్ధాయ నిర్యయుః సర్వే గదాశక్తిపరశ్వధాన్ ।
గృహీత్వాऽఙ్కుశపాశాంశ్చ ఖడ్గాంశ్చ కనకత్సరూన్ ॥ 17

కేచిచ్చర్మాయుధధరాః కేచిత్తోమరపాణయః ।
కేచిత్త్రిశూలహస్తాశ్చ శరచాపధరా అపి ॥ 18

అట్టహాసం విముఞ్చన్తో నర్దన్తస్తే మహాబలాః ।
వాద్యఘోషాంశ్చ మహతః కారయన్తి స్మ కేచన ॥ 19





ఆ మహా సైన్యమధ్యంలో వారి ఆయుధములు మేఘముల మధ్యలో మెరపులవలె మెరుస్తూ ఉండినవి. వేంకటాద్రికి ఉత్తర దిగ్భాగంలో ఒక పెద్ద రాక్షసుడుండెను. 10

భేరుండు దనువాడు రాక్షస శ్రేష్ఠుడొకడు బలగర్వితుడై బ్రహ్మచే వరము నీయబడి యుండెను. 11

ఆ వనమున ననేక సైన్యములతో నివాస మేర్పరచుకొని, వేంకటాద్రియందును, అనేకసైన్యముతో ప్రక్కనుండు అరణ్యములో పర్వతములందును. 12

తపమాచరించుకొనువారికి విఘ్నములనొనగూర్చుచు ప్రాణి భయంకరుడై గ్రామమున పట్టణముననుండు బ్రాహ్మణులను మనుష్యులను 13

బాధించుచుండెను. అతనిచే దేశము మిక్కిలి పీడించబడు చుండెను. కాంభోజులు యవనులు మ్లేచ్ఛులు సంకరజాతివారు 14

భేరుండుని బలములయందు చేరి గర్వించి ప్రాణిహింస నొనరించుచుండిరి. వారు సుదర్శనుడు యుద్ధమున కేతెంచెనని తెలిసికొని 15

### భేరుండాసురసేనకు, సుదర్శనసేనకు జరిగిన యుద్ధము

భేరుండాసురుని ముందుంచుకొని రథములు, అశ్వములు, గజములతో కూడినవారై సుదర్శన ప్రభువుపైకి యుద్ధమునకు వచ్చిరి. 16

గదలు, శక్తులు, పరశ్వథములు, అంకుశములు, పాశములు, బంగారు ఒరలతో కూడిన ఖడ్గములను చేతబట్టి యుద్ధానికి బయలుదేరిరి. 17

వారిలో కొందరు చర్మాయుధములను ధరించిరి. మరి కొందరు తోమరములను, ఇంకొందరు త్రిశూలములను, శరచాపములను ధరించిరి. 18

మహాబలసంపన్నులైన వారంతా అట్టహాసంగా జయ జయ ధ్వానములు చేయుచుండిరి. వారిలో కొందరు వాద్యవిశేషములను మ్రోగిస్తూ గొప్ప శబ్దము చేయుచుండిరి. 19

సన్నద్ధాశ్చైవమాగత్య చక్రుస్తే కదనం మహత్ ।
సుదర్శనభటాశ్చాపి భేరుణ్డస్య భటా అపి ॥ 20

హతాః సుదర్శనభటా కిరాతైరధికోర్జితైః ।
నికృత్తశిరసః కేచిత్ ఛిన్నపాదాస్తథాఽపరే ॥ 21

కేచిత్కృత్తశిరస్త్రాణాః కేచిద్వక్షసి తాడితాః ।
కేచిచ్ఛిన్నతనుత్రాణాః కేచిచ్ఛిన్నోరుబాహవః ॥ 22

ఏవం హతం బలం సర్వమసురేణ దురాత్మనా ।
తం దృష్ట్వా నిహతం సైన్యం సుదర్శనమహాప్రభుః ॥ 23

క్రోధేనారుణతామ్రాక్షః ప్రజజ్వాలాన్తకో యథా ।
కృద్ధే తస్మిన్ ప్రభౌ సర్వం న బభౌ కలుషం జగత్ ॥ 24

చన్ద్రసూర్యౌ తదాఽఽకాశే బభతుః న చ కిఞ్చన ।
నక్షత్రాణి న భాన్తి స్మ పేతురుల్కాః సహస్రశః ॥ 25

వాతి స్మ జవనోఽత్యర్థం సహ ధూల్యా ప్రభఞ్జనః ।
చకమ్పే వసుధా కృత్స్నా పేతుః శైలాశ్చ పాదపాః ॥ 26

చుక్షుభుః సాగరాః సర్వే సేదుర్భూతాని తత్క్షణాత్ ।
యుద్ధార్థమాగతా దైత్యాః కిరాతాః పుల్కసాస్తథా ॥ 27

కశ్మలోపహతాః సర్వే విషణ్ణవదనాస్తదా ।
తత్కోపాగ్నిసముత్థశ్చ పురుషః పరమాద్భుతః ॥ 28

చాపీ ఖడ్గీ రథీ తూణీ కశ్చిత్ కనకపిఙ్గళః ।
నామ్నా పావకసఙ్కాశః సాక్షాత్పావకవిక్రమః ॥ 29





యుద్ధసన్నద్ధులై వచ్చిరి. సుదర్శన భటులు భేరుండ భటులును గొప్ప యుద్ధమునొనరించిరి. 20

సుదర్శన భటులు మహాబలశాలులగు కిరాతకులచే వధింపబడుట గాంచి సుదర్శన మహారాజు 21

కొందరికి తలపాగలు, కిరీటములు పడగొట్టబడినవి. మరికొందరు వక్షఃస్థలములో కొట్టబడిరి. ఇంకొందరి కవచములు ఛేదింపబడినవి. కొందరికి తొడలు, చేతులు తెగినవి. 22

ఈ విధంగా దుర్మార్గుడైన ఆ రాక్షసుని వలన సుదర్శనుని సైన్యం చంపబడినది. నిహతమైన తన సైన్యమును చూచి సుదర్శన మహారాజు 23

కోపముచే నెఱ్ఱబారిన కనులు కలిగి యమధర్మరాజువలె ప్రజ్వలించెను. అతని కోపాగ్ని నుండి మిక్కిలి యద్భుతాకారము గల వాడై 24

అంతట ఆకాశంలో సూర్యచంద్రులు ప్రకాశించలేదు. నక్షత్రములు వెలుగొందలేదు. ఆకాశమునుండి వేలకొలది ఉల్కలు వ్రాలెను. 25

అంతటా ధూళితో కూడిన ప్రభంజనము వీచెను. సర్వభూమండ లము కంపించెను. పర్వతములు క్రుంగెను. వృక్షములు నేలకొరిగెను. 26

సముద్రములన్నీ క్షోభించినవి. ఒక్క క్షణంలో ప్రకృతి తల్లక్రిందులైనది. యుద్ధము కొఱకు వచ్చిన దైత్యులు, కిరాతులు, పుల్కసులు మొదలైన రాక్షసులు 27

మూర్ఛితులై దుఃఖితులైరి. అంతట సుదర్శనుని కోపాగ్నినుండి మహాద్భుతశక్తి సంపన్నుడైన పురుషుడుద్భవించెను. 28

చాపమును, ఖడ్గమును, విల్లును, బాణములను ధరించి పింగళవర్ణముకలిగి, ప్రావకసంకాశుడను పేరుకలిగి సాక్షాత్తుగా అగ్నిహోత్రునిబోలు పరాక్రమము కలిగిన పురుషుడుద్భవించెను. 29

స తమాజ్ఞాపయద్రాజా 'జహి దైత్యా' నితీశ్వరః ।
పావకః సర్వశస్త్రాస్త్రసమ్పన్నః సమరే బభౌ ॥ 30

ప్రళయాగ్నిరివాదిత్యసహస్రసదృశప్రభః ।
ముమోచ బాణవర్షాణి పరసైన్యేషు పావకః ॥ 31

వినోదం కారయామాస కఞ్చిద్విస్మయకారకమ్ ।
సమ్మోహనార్థం దైత్యానాం గాన్ధర్వం సమచోదయత్ ॥ 32

మోహితాః పరమాస్త్రేణ త్యక్త్వోద్యతవరాయుధాః ।
పరసైన్యఞ్చ తత్సర్వం మత్వా స్వజనసార్ధగమ్ ॥ 33

నాయుధ్యన్త తదా యోధా దృష్ట్వా సేనాపతిం పునః ।
నామ్నా పావకసఙ్కాశం జనకం స్వకులోద్భవమ్ ॥ 34

మత్వా సర్వే నమన్తి స్మ పతిత్వా వసుధాతలే ।
తద్దృష్ట్వా దేవగన్ధర్వాః సిద్ధవిద్యాధరాదయః ॥ 35

విస్మయం పరమం జగ్ముః 'సాధుసా'ధ్వితి చాబ్రువన్ ।
తాన్ దృష్ట్వా పావకప్రఖ్యో మోహితానాం ప్రమాపణమ్ ॥ 36

అయుక్తమపి తద్దివ్యం  ఉపసంహృతవాంస్తదా ।
విముక్తమోహాస్తే సర్వే గృహీత్వా శస్త్రబాణకాన్ ॥ 37

చక్రుస్తే కదనం ఘోరమసిభిః పట్టసాయుధైః ।
క్రౌఞ్చమస్త్రం సమాదాయ పరేషాం యుద్ధకాంక్షిణామ్ ॥ 38

'ఛిన్ది భోః కర్ణనాసే త్వ' మితి మన్త్రం జజాప హ ।
తత్క్షణాత్కృత్తనాసాశ్చ కృత్తకర్ణాశ్చ సంయుగే ॥ 39

విలోక్య తే హి తత్కర్మ క్రుద్ధా జఘ్నుశ్చ తద్బలమ్।
పునః పావకసఙ్కాశః సర్వాస్త్రకుశలో యుధి॥ 40





సుదర్శను డాతనిని "శత్రువులను జయించుమని" యాజ్ఞాపించెను. సర్వశస్త్రాస్త్రముల కూర్చుకుని యాతడు యుద్ధరంగమున ప్రకాశించెను. 30

పావకుడను నా మహాపురుషుడు ప్రళయాగ్ని వలెను వేయి సూర్యులవలెను వెలుంగుచు శత్రుసైన్యములపై బాణవర్షములను కురిపించెను. 31

ఆశ్చర్యకరమగు నొక వినోదము నొనరించుచు దైత్యులను మోహింపజేయుటకు సమ్మోహనాస్త్రమును ప్రయోగించెను. 32

దానిచే మోహించబడి శత్రుసైన్యము యుద్ధమును వీడి శత్రుసైన్యమును కూడ తన సైన్యమనియే భావించి మిన్నకుండెను. 33

అప్పుడు శత్రుయోధులు సుదర్శన సేనాపతిని తమ వంశమున నవతరించిన పావకసంకాశుని తండ్రిగా భావించి. 34

భూమియందుపడి సాష్టాంగ ప్రణామములు నొనరించుచుండిరి. దానిని జూచి, దేవగంధర్వ సిద్ధ విద్యాధరులు 35

మిక్కిలి యాశ్చర్యమును చెంది "బాగుబాగ"ని పలికిరి. పావక సంకాశుడట్టి శత్రు సైన్యమును గాంచి మోహములోనున్న వారిని వధించుట 36

అయుక్తమని యాయస్త్రము నుపసంహరించెను. మోహమును వీడి శత్రుసైన్యము శస్త్రాస్త్రములను స్వీకరించి. 37

ఖడ్గములతోను, గదలతోను ఘోరయుద్ధము నొనరించిరి. అంతట పావకసంకాశుడు క్రౌంచాస్త్రమును గొని యుద్ధకాంక్షులగు శత్రువుల 38

"ముక్కుచెవుల ఛేదించమ"ని మంత్రమును జపించెను. వెంటనే వారికి ముక్కు చెవులు ఛేదించబడెను. 39

ఆ అవమానమును చూచి క్రుద్ధులై శత్రుసైనికులు ధైర్యముతో తిరిగి తలపడిరి. మరల యుద్ధంలో సర్వాస్త్రకుశలుడైన పావక సంకాశుడు 40

ఖిణ్డిపాలేన సర్వేషాం బాహూన్ చిచ్ఛేద సర్వతః ।
సర్వే తే వీతహస్తాశ్చ పరాన్ ఖాదితుముద్యతాః ॥ 41

తచ్చ దృష్ట్వా తు పైశాచమస్త్రం మన్త్రేణ మన్త్రితమ్ ।
విససర్జ తదా ఘోరం సర్వవిస్మయకారకమ్ ॥ 42

గ్రస్తాః పిశాచభూతైశ్చ మ్లేచ్ఛా దైత్యాదయస్తథా ।
అన్యోన్యఖాదనే సక్తా యయుర్విలయమఞ్జసా ॥ 43

స్వసైన్యం నిహతం దృష్ట్వా నిశ్శేషం యుద్ధభూమిషు ।
భేరుణ్డస్తు తతః క్రుద్ధః శూలం పరమదారుణమ్ ॥ 44

గృహీత్వా పావకప్రఖ్యమభిదుద్రావ సంయుగే ।
యోజనత్రితయోత్సేధః కమ్పయన్ మేదినీం తదా । 45

వాయవ్యమస్త్రం ప్రాయుఙ్క్త పావకార్చిస్సమప్రభః ।
భ్రామయామాస వాత్యేవ తృణం పర్వతసన్నిభమ్ ॥ 46

ప్రదక్షిణం కారయిత్వా వేఙ్కటాద్రేశ్చ దానవమ్ ।
పునరుత్క్షిప్య తం దైత్యం ఆకాశే దశయోజనమ్ ॥ 47

పాతయామాస భూమౌ తత్ వాయవ్యం పరమాద్భుతమ్ ।
జీర్ణకూష్మాండవద్భూమౌ స శీర్ణః పర్వతోపమః॥ 48

ఏవం నిహత్య తం దైత్యం కృత్వా దేశమకణ్టకమ్ ।
వనదుర్గాణి సర్వాణి ఖిలీకృత్య తదా జనాన్ ॥ 49

ససుఖం స్థాపయామాస వేఙ్కటాద్రౌ సుదర్శనః ।
ఆకాశే దేవగన్ధర్వాః పుష్పవర్షం వికీర్య చ ॥ 50





భిండిపాలునితో గూడ నందరి బాహువులను పావక సంకాశుడు ఛేదించగా చేతులు లేకున్నను వారు శత్రువులను బాధించుటకు సిద్ధపడిరి. 41

దానినిగాంచి యందరునాశ్చర్యపడునట్లు మంత్రానుసంధా నముతో పైశాచికాస్త్రమును పావకసంకాశుడు ప్రయోగించెను. 42

ఆ అస్త్రశక్తి వలన శత్రుసైన్యంలోని మ్లేచ్ఛులు, దైత్యులు మొదలగువారు పిశాచములు, భూతములు పట్టిన వారివలె బుద్ధిహీనులై, ఒళ్ళుమరిచి తమలో తామే ఒకరినొకరు భక్షిస్తూ నాశనమైరి. 43

ఆయస్త్రముతో తన సైన్యమంతయు యుద్ధమున చంప బడుటను గాంచి భేరుండుడు కోపగించి పరమదారుణమగు శూలమును గొని 44

మూడు యోజనముల వరకు భూమిని కంపింప జేయుచు, పావకప్రఖ్యునిపైకి లంఘించెను. 45

పావకసంకాశనాముడునూ వాయవ్యాస్త్రమును ప్రయోగించెను. గాలి గడ్డిపరకను త్రిప్పినట్లు పర్వతాకారుడగునాతనిని వాయ వ్యాస్త్రము 46

వేంకటాద్రికి ప్రదక్షిణము చేయించి ఆకాశమున పది యోజనములవరకు నెత్తివైచి 47

భూమియందు పడవైచెను. పర్వత సంకాశుడగు భేరుండుడు క్రుళ్ళినగుమ్మడి పండువలె భూమిపై శిధిలుడై పడిపోయెను. 48

ఇట్లాదైత్యుని సంహరించి దేశమును నిష్కంటక మొనర్చి వనదుర్గములను చక్కబరచి 49

వేంకటాద్రియందు జనులను సుఖముగానుండు నట్లొనర్చెను. ఆకాశమున దేవ గంధర్వులు పుష్పవర్షమును కురిపించి 50

'సాధుసా' ధ్వితి తం దేవం అస్తువం స్తుతిభిస్తదా ।
స్వామిన్! జనపదాః సర్వే కృతాః స్వస్థాస్త్వయా ప్రభో ॥ 51

గచ్ఛ త్వం వేఙ్కటాధీశసమీపం త్వరితం పునః ।
ఇత్యుక్త్వా చ యయుః సర్వే దివం దేవా ముదాఽన్వితాః ॥ 52

స్వసైన్యేషు హతా యే తు జీవయిత్వా చ తాన్ పునః ।
స్వస్థం చకార తం దేశం వేఙ్కటేశాఽజ్ఞయా తదా ॥ 53

కాలే వవర్ష పర్జన్యః ఫలవన్తశ్చ పాదపాః ।
సర్వసస్యాని తత్ర స్మ ఫలన్తి సుతరాం తదా ॥ 54

నీరోగాశ్చ జనాః సర్వే దుష్టబాధా న చ క్వచిత్ ।
'వైకుణ్ఠోఽయమథాఽన్యో వా స్వర్గో వా భోగతః కిము' ॥ 55

ఇతి తం మేనిరే సర్వే దేశం శ్రీవేఙ్కటాభిధమ్ ।
వాఞ్ఛన్తి జన్మ తత్రైవ దేవా అపి దివౌకసః ॥ 56

సుదర్శనమహారాజః సహస్రభుజమణ్డితః ।
ఆజ్ఞాం వేఙ్కటనాథస్య కృత్వా సమ్యక్ ప్రతాపవాన్ ॥ 57

జయమఙ్గళఘోషైశ్చ కుసుమోత్కరవృష్టిభిః ।
సర్వసైన్యైశ్చ సంయుక్తః సర్వాభరణభూషితః ।
ప్రవివేశ విమానం తద్వేఙ్కటేశస్య మఙ్గళమ్ ॥ 58

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే సుదర్శనస్యాసుర వధార్థం
ఉత్తరదిగ్గమనాదివర్ణనం నామ సప్తపఞ్చాశోఽధ్యాయః





బాగుబాగని పొగడిరి. స్వామీ! జనపదములన్నియు నీవలన శాంతిని పొందినవి. 51

ఇక నీవు వేంకటేశుని సన్నిధానమునకేగుము. అనిపలికి దేవతలు సంతోషముతో నిజావాసముల కరిగిరి. 52

తన సైన్యమున చనిపోయిన వారిని సుదర్శన మహారాజు వేంకటేశుని యాజ్ఞచే మరల బ్రతికించి స్వస్థుల నొనర్చెను. 53

సకాలమున వర్షములు కురిసెను. వృక్షములు చక్కగా ఫలించెను. సస్యములన్నియు చక్కగా ఫలించెను. 54

జనులారోగ్యవంతులై యుండిరి. దుర్జనుల వలన బాధలేకుండెను. ఇది వైకుంఠమా? స్వర్గమా? కాక మరొకటియా" అని 55

జనులందరు తలంచిరి. స్వర్గవాసులును శ్రీవేంకటాచలముననే జనించుటకు కోరుచుండిరి. 56

ప్రతాపవంతుడును సహస్రభుజ విరాజితుడగు సుదర్శన మహారాజు వేంకటేశుని యాజ్ఞను చక్కగా పాలించి 57

జయ మంగళ ధ్వానములతో దేవతల పుష్పవర్షముతో సర్వసైన్య సమేతుడై సర్వాభరణ భూషితుడై మంగళకరమగు శ్రీవేంకటాచలపతి విమానమున ప్రవేశించెను. 58

ఇది శ్రీ వరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
సుదర్శనుడు అసురవధకై ఉత్తరదిక్కున కేగుట యనెడు
యేబదియేడవ అధ్యాయము